## ప్రభువు నామమునకు స్తుతి మహిమనొందు గాక!



నా ప్రభువు నా రక్షకుడైన క్రీస్తు నామములో మీకు శుభాకాంక్షలు. గత సంవత్సరాలలో నా కుటుంబ పరంగా కన్నీటి లోయలలో కష్టాల చీకటిలో కీర్తించి పాడుతూ నా కన్నీటిని ముత్యాలుగా మార్చి పరలోక ధ్యానమధికము చేసారు. ఈ 2023 సంవత్సరంలో రెండు పుస్తకాలు 54, 55 సాక్ష్యాల సేకరణలో అద్భుత రక్షణ సాక్ష్యాలను శక్తివంతమైనవి ప్రభువు నాకందించి నా పరిచర్య సరైనదని అభయమిచ్చి ప్రోత్సహించారు. దేవుని వాక్యం శక్తిగలదై ప్రతి సాక్ష్యము నిజ జీవితాలను గొప్పగా ప్రభావితం చేస్తూ పామరులు, విద్యావంతులు వివిధ పనులు చేయు వ్యక్తులతో క్రీస్తు తన దర్శనాలు, స్వరం వినిపించి ప్రతి చదువరులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించి ఆత్మీయ పరిణతతో ఆత్మ జాలరులుగా క్రీస్తు కోరిన రీతిగా భూదిగంత సాక్షులుగా జీవించు ధన్యతకై హృదయ పూర్వకంగా దేవుని స్తుతిస్తున్నాను.

ఈ పుస్తకము యేసు క్రీస్తు మలచిన జీవితాలు విభిన్న పరిస్థితులలో దేవుడిచ్చిన ఉచిత రక్షణ అనుభావాలు దేవుని కృపకు పాత్రులగు ధన్యత పొందినవారే.

**జీవ వాక్యమును గురించి ఆది నుండి ఏది ఉండెనో, మేమేది వింటిమో ఏది కన్నులారా చూచితిమో ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేని తాకి చూచెనో అది మీకు తెలియచేయుచున్నాను.**

**1యోహాను 1:1**

క్రీస్తును ప్రేమించిన శిష్యుని సాక్ష్యము యేసును అనుభవించిన వారే సాక్షులు కాగలరు. క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా కొందరు ఆత్మల జాలరులుగా కొందరు విభిన్న శ్రమలనెదుర్కొని నిరాదరణ పొంది క్రీస్తును వెంబడించిన రీతి నన్ను ఉజ్జీవపరచి మరెన్నో సాక్ష్యాలు సేకరించుటకు స్ఫూర్తినిస్తూ ఆత్మీయబలానందించగా చదువరులంతా ఈ 55వ పుస్తకములో సాక్ష్యాలు చదివి ఆత్మీయ మేలులు పొందాలని నా దీన ప్రార్థన. నాకు సాక్ష్యాలనందించిన భక్తులకు నా నిండు కృతజ్ఞతలు, పుస్తక ముద్రణకు సహకరించిన వారికి నా అభినందనలు కృతజ్ఞతలు. అన్నిటికి మించి నాకీపుస్తకంలో దర్శనమిచ్చి సదా నడిపించన నా రక్షకుని పాదాలకు నమస్కరిస్తూ నా కుటుంబం కొరకు, నా పరిచర్య కొరకు ప్రార్థించాలని నా మనవి.




సదా మీ సేవలో...

**సోదరి గ్రేస్ విజయ.**

యేసుక్రీస్తు మలచిన జీవితాలు

# యేసుక్రీస్తు మలచిన జీవితాలు







**సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్**

# యేసుక్రీస్తు మలచిన జీవితాలు

సేకరణ :

శ్రీమతి గ్రేస్ విజయ

**యేసు క్రీస్తు మలచిన జీవితాలు**

ప్రథమ ముద్రణ
జనవరి 2023

ప్రతులు
1000 కాపీలు

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
విజయవాడ, అమెరికా

# అభినందనలు



శ్రీమతి గంటా గ్రేస్ విజయ, గత 60 సంవత్సరాలుగా నాకు మంచిస్నేహితురాలిగా ఉన్నారు. వీరిలోని దైవ ప్రేమ, స్నేహభావం, దైవసేవ కులను ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న విధానమునుబట్టి దేవుని స్తుతించు చున్నాను. ఈమె దైవసేవపట్ల ఎంతో ఆసక్తి కలిగి, ప్రభువుకు సాక్షిగా అనేకరీతులుగా వాడబడుచున్నారు. వీరు అనేకుల ఆత్మీయ సాక్ష్యాలు సేకరించి చాలా పుస్తకాలు వ్రాసి, ప్రచురించి, ఉచితముగా పంచుచున్నారు. వాటిని చదివి చాలామంది ప్రభువును తెలుసుకొని, ఆత్మీయముగా బలపడుచున్నారు. వీరు ప్రచురించుచున్న దైవజనురాలు పెర్సి థెరిస్సా గారి ఆత్మీయ సాక్ష్యమునుబట్టి దేవునికి వందనాలు.

సహోదరి పెర్సి థెరిస్సాగారు క్రైస్తవ కుటుంబములో పుట్టి, దైవభక్తిలో పెరిగారు. వీరి తల్లిదండ్రులు రూబెన్ దంపతులు, దైవ సేవాసక్తి కలిగి ఉద్యోగము చేస్తూ దేవుని సేవ నిర్విరామంగా చేస్తూ, సంఘాలు స్థాపించారు. వీరి కుమార్తె పెర్సిగారు చిన్ననాటినుండి ప్రార్థనాశక్తి కలిగి, 40 రోజులు ఉపవాస ప్రార్థనలు చేసి పరిశుద్ధాత్మ, ఆత్మవరాలను పొందుకున్నారు. వాటిలో పాటలు వ్రాసే వరం, స్వరకల్పన ముఖ్యమైనవి. ఆమె 16వ ఏట వ్రాసి పాడిన పాట **"ఎంత మంచి దేవుడవయ్యా – ఎంత మంచి దేవుడవేసయ్యా"** ఎంతో ప్రజాదరణ పొందింది. ఈ పాటను అన్ని క్రైస్తవ సంఘాలలో పాడుకుంటూ, దేవుని స్తుతించుచున్నారు. ఈ పాటను వినిన అన్యులు ప్రభు యేసు ప్రేమను, గూర్చి తెలిసికొని ప్రభువును రక్షకునిగా అంగీకరించుచున్నారు. పరిశుద్ధాత్ముడే వీరికి ఈ అద్భుతమైన పాటను అను గ్రహించారని నమ్మి ప్రభువును స్తుతించుచూ, వీరిని అభినందించుచున్నాను.

ప్రభువు వీరు చేయుచున్న సంఘ సేవను, యౌవనస్థుల మధ్య పరిచర్యను ఫలింపజేసి ఈ కుటుంబమును అన్ని విధాలుగా ఆశీర్వదించాలని కోరి ప్రార్థిస్తూ...


ప్రభు సేవలో,

**బిషప్ రేచెల్ జ్యోతి కొమానపల్లి**

కో–ఫౌండర్, మన్నా గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీస్



## సేవలో అలుపెరుగని యోధురాలికి అభినందనలు



క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

యేసయ్య దివ్యనామమున శుభాకాంక్షలు.

అద్భుతమైన సాక్ష్యాలతో కూడిన మరో మంచి గ్రంథం మీ చేతుల్లోవుంది.

ఈ సాక్ష్యాలను సేకరించటంలో అలుపెరగని ఉత్తమ ధీరోత్తమురాలు మన ప్రియ సోదరి శ్రీమతి గ్రేస్ విజయగారు. సిస్టర్ గారు పట్టుపట్టారంటే ఆ పని అయిపోయే దాకా విశ్రమించరు, నిద్రపోరు! దేవుని సేవ పట్ల, సాక్ష్యాల సేకరణ, ప్రచురణ ప్రియసోదరికి దేవుడిచ్చిన భారాన్ని బట్టి, ఆసక్తిని బట్టి, అంకుఠిత దీక్షను బట్టి నేను దేవునికి ఎంత గానో స్తుతులు సమర్పిస్తుంటాను

దేవుని మహిమార్థమై తెలుగు వారికోసం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మన తెలుగు వారి కోసం గత 46 సం॥రాలుగా ప్రతి నెలా స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచరించబడుతున్న సంగతి పాఠకులకు విధితమే. ప్రతి నెలా గ్రేస్ విజయగారు గారు సేకరించిన సాక్ష్యాలలో ఒకటి మా పత్రికలో ప్రచురిస్తుంటాము. పాఠకుల వద్ద నుండి విశేషమైన ప్రతి స్పందన ఈ సాక్ష్యాలకు వస్తుంటుంది. దేవునికి స్తోత్రాలు!

మరిన్ని గ్రంథాలు మన ప్రియతమ సోదరి కలంనుండి వెలువడాలని, సార్వత్రిక సంఘాలకు ఈ ప్రచురణలు క్షేమాభివృద్ధి కరంగాను, ఆత్మీయ అభివృద్ధికి సాయకరంగాను ఉండాలని ప్రభువు కృపాసనం వద్ద విజ్ఞాపన చేస్తూ....

ప్రభువు సేవలో మీ ప్రియసోదరుడు

**దేవసహాయం దండల**

జనవరి 20, 2023

# ముందు మాట - మంచి మాట



**రెవరెండు భక్తవత్సలదాస్**, న్యూజెర్సీ, అమెరికా
గౌహతి (అస్సాం), తెలుగు ప్రజల తొలి మిషనెరి (1967-70)
వై.యం.సి.ఎ , రీజినల్ సెక్రటరీ,
ఆంధ్రప్రదేశ్(1975- 2000)
గౌరవ సంఘ కాపరి, గ్లోబల్ బాప్టిస్టు చర్చి, నెల్లూరు, 2003-2022

ప్రభువు నామములో అందరికి శుభములు. ఈ పుస్తకము అనేకులకు గొప్ప ఆత్మీయ మేలు కలిగిస్తుందని దృఢ నమ్మకంతో దేవునిని ప్రార్థిస్తూ అనేకులకు ఆత్మీయంగా గొప్ప ఆధ్యాత్మిక చైతన్యము కలిగించి క్రీస్తుకు సాక్షులుగా జీవించగలరని ఆశిస్తున్నాను. చాలామంది వ్యక్తులు దేవుని ద్వారా వారు పొందిన అనేక మేళ్ళను పొందుకుంటూనే, విద్యలేమి వల్ల లేదా రాతపూర్వకంగా తెలియపరచగల అవకాశాలు లేక లేదా బలహీనతల వల్ల ఆధునిక వనరులను ఉపయోగించే పరిజ్ఞానం లేక బయట ప్రపంచానికి తెలియజేయ లేకపోతున్నారు. దేవుడు ఎన్నిక లేని వారిని ఎన్నుకొని (1కొరింథీ 1:26) వారి ద్వారా గొప్ప కార్యాలు చేయించగలరని సోదరి **గ్రేస్ విజయ** గారిని సాక్ష్యాల సేకరణలో, బంగారు పరిగె రూపంలో ఆధ్యాత్మిక జీవిత సత్యాల వివరణలోనూ ప్రభువు ప్రేమించి, పని కల్పించి సఫలతనిస్తున్నారని తలంచుచున్నాను. ఈ పరిచర్యలో నిగూఢంగా చాలా శ్రమ దాగి ఉంది. విషయ సేకరణ, కూర్పు, నేర్పు, ఓర్పు ముద్రించుటకు ఆర్థిక వనరులు ఆమె పరిచర్యకు సహకరించే విశ్వాసులైన వ్యక్తులు తప్పక అవసరము. నేటి సమాజంలో, ప్రాంతీయ, కుల విచక్షణ, ధనాశపరుల చొఱవ, అస్మదీయులు, తస్మదీయులు పక్షపాత ధోరణి యీ పరిచర్యలో ప్రవేశము లేదు. గతంలో గ్రేస్ విజయ సోదరి 52 పుస్తకాలు ముద్రించారు. రెండు సాక్ష్యాలు పుస్తకాలుగా 54, 55, పుస్తకాలు ముద్రించుచు 53వ పుస్తకంగా ఆత్మీయ సత్యాల సేకరణ బంగారు పరిగెగా ముద్రణ చేయు బాధ్యత వహించారు. నా ముందు మాటలను కోరినందున నా భావాలు పంచుకొనుచు అభినందించే అవకాశం కలిగించిన సోదరి గ్రేస్ విజయకు నా ప్రేమపూర్వక కృతజ్ఞతాభివందనములు.



నేను గుంటూరు ఎ.సి. కాలేజీలో చదివే రోజుల్లో నా భార్య, ఆమె సోదరి ద్వారా గ్రేస్ విజయ సోదరి నాకు పరిచయం అయ్యింది. ఆమెకు 18 సంవత్సరాల వయస్సు నుండి నేటి వరకు సుపరిచితులము. ఆ రోజుల్లో గంటా గ్రేస్ విజయ సోదరుడు గంటా పీటర్ సింగ్ గారు నాకు స్నేహితులుగా ఉండేవారు. అప్పటి గ్రేస్ విజయకు నేటి పరిణతతో ఆధ్యాత్మికంగా, తెలుగు భాషాపరంగా క్రీస్తు సాక్షుల అన్వేషణలో నిమగ్నమై బైబిల్ బోధల పట్ల అధిక ఆసక్తితో కొనసాగు ఆమె జీవిత విధానము నన్ను ఆశ్చర్యపరచింది. ఆత్మల జాలరిగా అవిరామంగా చేస్తున్న నిండైన విగ్రహములో క్రీస్తు ప్రేమ కన్పిస్తునే ఉంటుంది. నాకు కీర్తనల పుస్తకంలో ఒక క్రైస్తవ విశ్వాసి కీ.శే. మల్లెల దావీదు గారు ఆంధ్ర క్రైస్తవ కీర్తన పుస్తకంలో 356వ పాటలో సాక్ష్యమును గూర్చి కొన్ని మంచి మాటలు వివరించారు.

పల్లెటూరి జనుల రక్షణ భారం నాపై ఉంది. పెద్దలకు, పిల్లలకు క్రీస్తు ప్రేమ యొక్క స్వానుభవాన్ని తెలియజేయాలి. దిక్కు, దెసయు తోచని పరిస్థితులలో మక్కువతో మనశ్శాంతినిచ్చేవాడు క్రీస్తే అని దు:ఖితులకు తెలుపవలెను. ఘోర పాపులైన చోరులైనా, జారులైనా, అనాచారులైనా క్రీస్తు కూరిమితో రక్షించును అని స్వీయానుభవములో నమ్మునట్లు చెప్పాలని తెలిపారు. ఈ రెండు సాక్ష్యాల పుస్తకాలల్లో వివిధ వ్యక్తుల అనుభవ సాక్ష్యాలు 100మంది స్వీకరించగా వాటిలో కొన్ని క్రీస్తును అసహ్యించుకొనే వారిగా నుండి, కులగర్వముతో విర్రవీగిన రోజుల్లో చెడు సహవాసాలతో అనారోగ్యమునకు గురియై రక్తము గ్రక్కుకొని ప్రాణాపాయ స్థితిలో నున్న వారు క్రీస్తు ప్రేమను గూర్చి స్నేహితులు లేదా క్రైస్తవ విశ్వాసులైన నర్సుల ప్రబోధమును విని ఆత్మ నింపుదల దర్శనాలు పొంది ఆత్మ జాలరిగా మారి పాస్టర్లుగా ఆయా ప్రాంతాలలో సేవ చేస్తున్న వారి విశ్వాస గాధలు ఆశ్చర్యము కల్గించగలవు. కొందరు వ్యాధిగ్రస్తులై కేన్సర్లు, ట్యూమర్లతో బాధలో నుండగా ప్రభువు పేర ప్రార్థించగా క్రీస్తు దర్శనమిచ్చుట స్వరముతో వాక్యము ద్వారా మాట్లాడుట, కారు ప్రమాదంలో కాలు చేయి పోగొట్టుకొనగా అద్భుత స్వస్థతల సాక్ష్యాలున్నాయి.

ఎంతగానో శ్రమించి యూట్యూబ్‌ల ద్వారా విని సంప్రదించి స్వీకరించి, సేకరించి, సంకలనం చేసి ప్రచురించు ఓర్పు, సహనము దేవుడిచ్చిన ప్రత్యేక కృపావరంగా తలంచగలను. పురుషోత్తమ చౌదరి గారు 347వ కీర్తనలో పలు శోధనలు బాధలు ఎదుర్కొనగా యేసు సమస్యలకు జవాబు సంరక్షించువాడని చాటి చెప్పి సాక్ష్యం వివరించారు. గ్రేస్ విజయ సోదరి తన కుమార్తె డా. బ్యూలా భర్త

డాక్టరు హేమంత్ గారి ప్రథమ పుత్రిక పుట్టిన సందర్భంలో అమెరికా విచ్చేసి తన 60వ ఏట ప్రభువు దివ్య దర్శనం ప్రవచనాత్మక నడిపింపుతో ఆరంభించిన సాక్ష్యాల సేకరణ నేటికి 55 పుస్తకాలుగా యు.యి.సి. ఎఫ్. వారి వెబ్‌సైట్ www.u.e.cf.netలో 52 పుస్తకాలు చేర్చగా 3 పుస్తకాలు త్వరలో చేరుటకు సిద్ధంగా నుండుటను బట్టి దేవునిని స్తుతిస్తూ, అభినందనలు తెలుపుచున్నాను. త్వరలో 60 పుస్తకాలు పూర్తి చేయాలని నా దీవెనలు అందిస్తున్నాను.

ఆమె ఆరంభించిన ఉత్తమ పరిచర్యను ప్రోత్సహించి ఆర్థిక సహకారమందించిన కుటుంబ సభ్యులు అభినందనీయులు. పుస్తకాల రూపమేర్పడుటకు శ్రమించిన డి.టి.పి. చేసిన డేవిడ్ మైకెల్, తప్పొప్పులు సవరించిన సోదరి జాయ్ గారు, సోదరి వసంతగార్లు బంగారు పరిగెను సవరించి సమకూర్చునిచ్చి శోభనిచ్చిన శ్రీ బెల్లంకొండ శివాజీగార్లు ప్రోత్సహించిన దండాల దేవసహాయం గారు, గఫూర్ గారు భారతదేశంలో వివిధ ప్రాంతాలలో గల విశ్వాసులు అమెరికాలో ప్రార్థనాసెల్ సభ్యులు, ప్రత్యేకంగా యు.యి.సి. ఎఫ్ వెబ్ సైటులో నిలిపి ఆయా ప్రాంతాల వారు చదువుటకు వీలు కల్పించిన ప్రముఖ సభ్యులందరినీ అభినందిస్తున్నాను. అన్నిటిని మించి దేవుని దీవెనలెన్నో నిండారుగా అందుకోవాలని మరెన్నో పుస్తకాలు వ్రాయు సామర్థ్యత ఆత్మ బలము ఆయురారోగ్యాలు దేవుడివ్వాలని నా ప్రార్థన.

ప్రేమతో అన్నయ్య

**భక్తవత్సలదాస్**



# ముందు మాట - మంచి మాట



ప్రభుని దివ్య చరణాలకు వినయంతో నమస్కరిస్తూ, నిండు కృతజ్ఞతతో ఈ సాక్షుల సేకరణ అనుభవాలన్ని దేవుని చిత్తములో నుండగా 54వ పుస్తకాన్ని ప్రచురించు ధన్యతకై దేవునిని స్తుతిస్తున్నాను. గొప్ప విశ్వాస వీరులు కూడా ఇతరంలో నున్నరని తెల్పుటకు నాకీ పరిచర్య భాద్యతలు ప్రభు విచ్చారు. వేలకొలది ప్రసంగాల కన్నా ఒక బలమైన సాక్ష్యము మిన్న. మనమే లోకం చదివే ప్రతి కలము గనుక యీ విలువైన సాక్ష్యాలను యుట్యూబు ద్వారా, వ్యక్తిగతంగా, స్నేహితులు సహవిశ్వాసుల ద్వారా మైవిటినెస్ టి.వి.ద్వారా సాక్షి దీపాల శీర్షికలో అవిరామముగా శ్రమించి సాక్ష్యుల నివాసాలను దర్శించి సేకరించిన భానుప్రకాశ్ గారు నెహ్రుగారికి నిండు కృతజ్ఞతలు ముందు మాట వ్రాసి అన్నయ్య భక్తవక్షలముగారికి, శ్రీ శివాజీగారికి, శ్రీమతి జాయ్ పిటర్ గారికి, కృతజ్ఞతాలు.

ఈ సం॥ 2022-2023 వరకు స్వీకరించిన 101 సాక్ష్యాలను రెండు పుస్తకాలుగా ప్రచురించు ధన్యతకై ఆనందిస్తున్నాను. బంగారు పరిగె అనే భావాలన్ని ఎందరికో ఆత్మీయమెళుకువుల నందిస్తున్నాయన్న ప్రేరణతో బ్రదర్ శ్రీ శివాజీ గారు 53 వ పుస్తకంగా అధిక శ్రమకోర్చి పాత భావలు సక్రమరీతిగా మంచి భాషలో మలచి ముద్రించే బాధ్యత చేపట్టిన ఔదార్యానికి వారికి నిండు కృతజ్ఞతాలు. రెండవ పుస్తకము ప్రచురణకై డాక్టరు దండల దేవ సహాయంగారు చేయుతనిచ్చుటను బట్టి వారికి కృతజ్ఞతలు. గతంలో ఎన్నో పుస్తకాలు ముద్రించి అనేకులకు పరిచయము చేయుటలో వీరు కృషి చేయగా అమెరికాలో www.u.e.cf.netలో 52 పుస్తకాలు క్రమంలో అనేకులు వీక్షించే కృప నిచ్చిన కుమారుడు జాషువా ఫణి పిల్లి గార్కి కృతజ్ఞతలు.

ప్రస్తుతము 54 వ పుస్తకము ముద్రణకై అకుంతత దీక్షతో తప్పొప్పులను సవరించిన కృషి ఫలితముగా నేను అభినందిస్తూ కృతజ్ఞత చెల్లించ దగిన సోదరీమణులు శ్రీమతి జోయ్ గాను, శ్రీమతి వసంత గారికి నిండు వందనములు. శ్రీమతి వసంతగారు వారి కుటుంబము గత మూడు పుస్తకములను అతి శ్రద్ధతో అతి శోభతో అందంగా ముద్రించి అనేకుల ప్రశంసల నందు కున్నారు వారి దీక్ష గొప్పది. దేవుని దీవెనలు మెండుగా వీరందరికి అందలాని నా దీన ప్రార్థన. డి.టి.పి చేయుటలో ఓర్పుతో ముగించిన కుమారుడు డేవిడ్ మైకిల్‌కు నా కృతజ్ఞతలు నా యీ మూడు పుస్తకాల ముద్రణలో ఆర్థిక సహాయ ముదించిన నా కుమార్తె డాక్టరు బ్యూలా, భర్త గారు డాక్టకు హెమంత్ గార్లుకు దీవెనలు, నా కుమారుడు ... కోడలు కవిత పేదలకు మా స్వంత సంఘ పరిచర్య కై సహకారమిచ్చారు. ప్రతి వ్యక్తి నా పరిచర్యకై సహకారమిచ్చారు వారికి నా కృతజ్ఞతలు సదా మీ సేవలో

**గ్రేస్ విజయ**

# అంకిత దైవసేవ



ప్రేమ నమ్మకముగల ప్రభువైన యేసుక్రీస్తు నామములో అందరికీ వందనాలు. 2023 నూతన సందత్సర శుభాశీస్సులు.

నన్ను యోగ్యునిగా భావించి అమ్మ గ్రేస్ విజయమ్మ గారు వారి పుస్తకాలకు ముందు మాటలు వ్రాయమని అడిగినందుకు కృతజ్ఞతలు. దేవాది దేవునికి స్తుతులు చెల్లిస్తున్నాను.

ఈ పుస్తకాలలోని భాషగాని, వాక్య నిర్మాణములు గాని ముఖ్యమని భావించకుండా మానవ ఆధ్యాత్మిక పరిపూర్ణ జీవితానికి దోహదపడే విధంగా 2023లో ముద్రించిన సాక్ష్యపు పుస్తకాలు, “ఆత్మీయ సత్యవాక్య పరిగెలు”(బంగారు పరిగె) చదివి అమ్మ యొక్క మంచి మనసును గ్రహించి దేవుడే నాకప్పగించిన బాధ్యతగా గ్రహించి ఈ పుస్తకాలకు ముందుమాటలు వ్రాయటానికి నేనెంతో సంతోషంగా భావిస్తున్నాను.

దేవుడు దీర్ఘదర్శి. ఆయన ప్రణాళికలు ఆయన చిత్తము. మొదటి వాడిని కడపటివాడుగాను, కడపటి వాడిని మొదటివానిగాను చేయగల సమర్ధుడు.

ఒక వ్యక్తి తన ప్రమేయం లేకుండా దేవుని పనిచేసుకుంటూ... తన కోసం, తన బిడ్డల కోసం ఏ రకమైన స్వార్థం లేకుండా, శారీరక, మానసిక, ఆర్థిక స్థితిని చూడక దేవుడు తనకప్పగించిన బాధ్యతగా స్వీకరించి పిచ్చిగా ముందుకు వెళ్ళిపోవడం అన్నది నిజమైన అంకిత దైవసేవ. ఇది అందరివల్ల సాధ్యంకాదు.

భారతదేశంలో నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దేవునిసేవ బహు కష్టతరంగా ఉన్న పేపథ్యంలో.. సువార్త సేవా ప్రమిద నిరంతర వెలుగు కోసం ఒత్తిలా, నూనెలా ఈ సాక్ష్యాల పుస్తక “సాక్షి దీపాలు” కొడిగట్టక ఏదో ఒక రూపంలో దైవాన్ని గూర్చి సాక్ష్యం పలుకుతూ ఉంటాయి. భారతదేశంలో క్రైస్తవ్యం ఎప్పటికీ ప్రబలుతూనే ఉంటుంది.



“నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు వేరొకడు కలడు; ఆయన నన్ను గూర్చి ఇచ్చు సాక్ష్యము సత్యమని నేనెరుగుదును. అతడు మండుచూ ప్రకాశించుచున్న దీపమై యుండెను. యోహాను 5: 33,36.

ప్రభువు ఎన్నో దీప స్థంభాలను వెలిగించి భవిష్యత్ తరాలకు “సాక్షి దీపాలను” నిలబెడుతున్నాడని ఎందరు గ్రహించగలరు?. వెలిగించబడిన దీపానికి తన వెలుతురును గూర్చి తెలియకపోవచ్చు. వెలిగించిన వ్యక్తికి భవిష్యత్‌లో తాను వెలిగించిన దీపం యొక్క శక్తిని ముందుగా గ్రహించలేకపోవచ్చు. కాని, దేవుని ప్రణాళిక ఉంటేనే ఇది జరుగుతుంది. ఇది సత్యం. దీపాన్ని వెలిగించిన వ్యక్తి అంతర్ధానమయ్యాడు. వెలిగించిన దీపం ఈ విశ్వానికి నిరంతర వెలుగులిస్తూనే ఉంది.

అవును, అమ్మ గ్రేస్ విజయమ్మ మరొకసారి మండుచూ వెలిగే దీపాలను ముందు తరాలకు పుస్తకాల ద్వారా అందించడం దేవుడు ఆమెకిచ్చిన ధన్యత. ప్రభువు ప్రణాళికలో ఆమె పని బాధ్యత పూర్తి చేయడం కూడ ఆయన చిత్తం. అమ్మ గ్రేస్ విజయమ్మ గారికి సదా ఆరోగ్యం దయచేయును గాక.

ఈ పుస్తకాలు చదివిన ప్రతి ఒక్కరి జీవితాన్ని ప్రభువు ప్రేమించి, ఉజ్జీవింప చేసి తన పనిలో ప్రజ్వలించు సేవను జరిగిస్తారని, భౌతిక, ఆధ్యాత్మిక జీవితాలలో పురోగతి సాధిస్తారని ఆశిస్తూ..

సదా ఆయన సేవలో మీ జత పనివాడు

**పాస్టర్ బెల్లంకొండ శివాజిరాజు**

ఎడిటర్ స్వర్ణదీపిక, విజయవాడ. 9392135100

# అంకిత దైవసేవ



"సాక్ష్యమిచ్చెద, మన స్వామి యేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెద – సాక్ష్యమనిన గనిన వినిన సంగతులను తెల్పుటయే" అని భక్తుడైన మల్లెల దావీదు రాసిన మాటలకు కనిన,వినిన మాత్రమే కాదు 'అనుభవించి' అని కూడా కలప వచ్చు సుమా అనిపించక మానదు, ఈ దేదీప్యమానమైన సాక్షి దీపాలను వాక్షిస్తూ ఉంటే! వీరిని వెలిగించినదెవరు మరి? సాక్షాత్తూ మన రక్షకుడూ, దేవాధి దేవుడూనైన యేసుక్రీస్తు ప్రభువుల వారు. ఒకరిని మించిన సాక్ష్యం మరొకరిది!

చదివే వారికి ఉత్తేజము, ప్రోత్సాహము, ధైర్యము, హెచ్చరికా పుట్టించే ఈ సాక్ష్య దీపాలు ఎక్కడెక్కడో మిణుకు మిణుకు మని ప్రకాశిస్తున్నాయి. అయితే వాటన్నిటినీ ఏర్చి కూర్చి దీపాల మాలగా తీర్చి యేసు క్రీస్తు ప్రభువును మహిమ పర్చడానికి అనేక వ్యయ ప్రయాసలకోర్చి సిద్ధపర్చిన ప్రియ సోదరి గంటా గ్రేస్ విజయ గారు ఎంతైనా అభినందనీయులు.

సంవత్సరానికోసారి స్వదేశానికి వచ్చి ఉండే కొన్ని రోజులూ బంధు మిత్రులతో సరదాగా కాల క్షేపం చెయ్యకుండా సోదరి గ్రేస్ గారు వీరి సాక్షాలను ఎంతో మందికి పరిచయం చేయాలన్న ఆరాటమూ, తపనా చూస్తుంటే ప్రభువువారి హస్తాల నుండి ఈమె అందుకోబోయే బహుమానం ఎంత ప్రకాశమానమైన కాంతులు విరజిమ్ముతుందో ఊహ కందడం లేదు, చూసి తీరాల్సిందే!

ఇలాంటి మరిన్ని కాంతులీనే సాక్ష్య పుంజాలతో యేసు ప్రభువు రాకడ వరకూ ఏటేటా క్రీస్తు పాదార్చన చేయడానికిగాను అవసరమైన ఆరోగ్యమూ, ఐశ్వర్యము సమృద్ధిగా సోదరి గ్రేస్ విజయ గారికి అనుగ్రహించి ఆశీర్వదించును గాక!

**కొత్తపల్లి జోయ్ మనోరమ**
**క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్**
**ఎస్. ఆర్. నగర్**
**హైదరాబాద్ - 500038**



ముందు మాట

ఉపోద్ఘాతము

స్వీయ సాక్ష్యాలు:

1. ఆత్మీయ వరాల పంటగా గణనీయ సేవ చేసిన పాస్టరు గారు దైవజనుని జీవిత గాథను సంఘస్తులు కుటుంబీకులు సేకరించగా ఈ సాక్ష్యం ప్రచురించుట దీవెనగా భావిస్తున్నాను.
పాస్టరు గంటా పీటరు సింగు గారు, ఫోను : **9963674526**

2. క్రైస్తవులను గురించి వినని గ్రామంలో హైందవ ఆచారాలు పూజలు చేసేవాడిని. మంచి స్నేహితుని సాక్ష్యం, ప్రేమ నన్ను క్రైస్తవునిగా మార్చింది. క్రీస్తుకు సాక్షిగా నిలిపింది.
బ్రదర్. మేడా జాషువ, ఫోను : **6309733083**

3. క్రీస్తు తెలియని హిదువుగా జీవించాను. చదువుకొను రోజుల్లో స్నెహితుని ద్వారా వారి భక్తి ప్రేమ ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. చదువులో ఉద్యోగం రానపుడు దేవుడు మంచి ఉద్యోగమిచ్చి మంచి కుటుంబమిచ్చి సేవలో ఉంచారు. బ్రదర్. డి. రాజు గారు, ఫోను : **9573104497**

4. హిందూ సాంప్రదాయాలలో జన్మించాను. అనారోగ్య పరిస్థితిలో నన్ను బాధించిన భర్త క్రీస్తును నమ్మాడు. సేవ పిలుపు నిర్లక్ష్యం వల్ల పాప మరణించింది. నేను నా తల్లి బాధలో ప్రభువును నమ్మాము. నేను నా కుమారుడుసేవలో ఉన్నాము.
సిస్టర్ సలోమి గారు, పోలవరం ఫోను : **9440413175**

5. క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మంచి విధ్యాభ్యాసం చేసాను సేవకుని వివాహమాడాను. మంచి బిడ్డలను పొందాను. రక్త కాన్సరు బాధించగా రాయవేల్లురులో చికిత్స సమయంలో దేవుడు దర్శించి స్వస్థపరిచాడు. నేడు అనేకులకు ఆత్మల జాలరిగా ప్రభువును వెంబడిస్తున్నాను.
శ్రీమతి వనజాక్షి గారు, కాకినాడ ఫోను : **2039199829**

6. హైందవ కుటుంబంలో జన్మించాను. గర్భం వచ్చినపుడ కడుపులో బిడ్డను పోగొట్టుకొని గర్భ స్రావాలతో దిగులుగా ఉండగా మా అన్న చెల్లి పాస్టరు గారిని పరిచయం చేసారు. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. ఇద్దరు

మగ బిడ్డలు కలిగారు 10, 12 సం॥లో కాలువలో పడి మరణించగా దేవుని ఆశ్రయించి ఆదరించబడి సాక్షిగా జీవిస్తున్నాను.

సిస్టరు వెంకట లక్ష్మి గారు, కాకినాడ ఫోను : **9640900546**

7. ప్రభువును వెంబడించని రోజుల్లో యవ్వనంలో ఉండగా నన్ను పేరు పెట్టి సేవకు పిలిచారు ఆయన పిలుపు వల్ల కృపకు ప్రేమకు సాటి ఎవరు లేరని పేదస్థితిలో పాట రాసాను. సేవలో దేవునికి సాక్షిగా జీవిస్తున్నాను.

సిస్టరు బెన్ని జాషువ గారు, చెన్నయి, ఫోను : **8452678003**

8. అన్యకుటుంబంలో జన్మించాను. తండ్రి తాగుబోతుగా ఉండగా నా కుటుంబం చాలా పేదరికం అనుభవించాము. నా తల్లి ప్రార్థన వల్ల విశ్వాసిగా మారాను. కాన్సరు రోగంతో ఉండగా దేవుడు స్వస్థపరిచాడు. స్వస్థత వరమిచ్చారు. ఆత్మజాలరిగా ఉన్నాను. సిస్టర్ కొర్నేలి గారు, **9171362727**

9. మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో సంతోషంగా గడిపాను. నా శరీరంపై తెల్లని మచ్చలు రాగ చాలా నిరాశలో ఉండి దేవునికి ప్రార్థించాను. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాను. వేదనతో వివాహం కొరకు ప్రార్థించగా మంచి విశ్వాసి భర్తగా దొరికాడు. మాకు బిడ్డల నిచ్చాడు దేవుని సేవలో ముందుకు సాగిపోతున్నాము.

సిస్టర్ కె. కె. ఐశ్వర్య నైసిల్ గారు, రాజమండ్రి ఫోను : **9171362727**

10. అన్య కుటుంబంలో జన్మించి బాల్యంలో పూజలు చేస్తూ గడిపాను. పేదరికంలో జీవించాము. నాన్న అకాల మరణం వల్ల అమ్మ నన్ను అక్కను కష్టపడి పెంచింది. నా బంధువుల ద్వారా క్రీస్తును నమ్ముకొని భక్తితో వెంబడించాము. ఆత్మీయంగా ఎదిగాము. మంచి భర్తను, పిల్లలను దేవుడు అనుగ్రహించాడు. నాకు సేవ పిలుపునిచ్చారు. నేను నా భర్త సేవలో సాగిపోతున్నాము.

సిస్టర్ కరుణ గ్రేస్ గారు,అనకాపల్లి ఫోను : **7032805191**

11. పల్లెటూరులో మిందువుగా జీవించాను చదువు లేనందున డ్రైవరుగా పనిలో చేరి వ్యసనాలకు గురయ్యాను. దురభ్యాసాలకు బానిసగా మారాను. విశ్వాసులాఉవార్త ద్వారా నా తల్లి రక్షించబడి నా కొరకు ప్రార్థించగా రక్షణ పొందాను. దేవుడు నన్ను సేవలో నిలిపారు.

బ్రదర్ స్టీఫెన్ గారు, ఫిరంగిపురం ఫోను : **9948432777**



12. పూజలు చేసే కుటుంబంలో జన్మించాను. అందరు ప్రేమించాలని ఆశించి ప్రేమకు దూరమై నిరాశలో ఉండగా బైబిలు పరిచయంతో విశ్వాసంతో క్రీస్తును ప్రేమించాను. దర్శనాల ద్వారా వాగ్దానాలు ఇచ్చారు. ఇంజనీరుగా విదేశాలలో ఉద్యోగిని అయ్యాను. ప్రభువు సేవకై పిలిచారు. విశ్వాసితో వివాహం జరిగింది. సేవలో స్థిరపడ్డాము.

బ్రదర్ దానియేలు గారు, రౌతులపుడి ఫోను : **7032805191**

13. ఒక యవ్వనస్తుల కూడికలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. భక్తసింగు గారి సహవాసంలో ఆత్మీయంగా ఎదిగాను. ఒక గుడ్డి గాయకుని స్ఫూర్తితో **30** పైగా పాటలు రచించి క్రీస్తును ఘనపర్చాను. మా పెద్దన్నయ్య జీవన జ్యోతి సంస్థ ద్వారా ఆనందించాను. ప్రబువు సేవలో సాగిపోతున్నాను..

బ్రదర్ హెన్రీ గారు, ఖమ్మం, తెలంగాణ ఫోను : **9948180898**

14. రాజా నీ సన్నిధిలో నేనుండాఅలయ్యా అనే పాట రాసే ధన్యతనిచ్చి గొప్ప సాక్షిగా జీవింపచేసిన క్రీస్తు గతంలో నా జీవితాన్ని మార్చిన సాక్ష్యం వివరించు కృపనిచ్చిన క్రీస్తుకే నా కృతజ్ఞతలు అమ్మ నాన్న గారికి స్వరంతో నా దీన స్థితిని తెలుపగా రక్షణ పొందాను. నేను సాక్షిగా జీవిస్తున్నాను.

బ్రదర్ జాన్ గారు, కల్వరి ప్రేమ మినిస్ట్రి ఫోను : **7286000071**

15. క్రీస్తు తెలియని అన్య కుటుంబంలో జన్మించాను. నాన్నకు చేతబడులు చేయగా ప్రార్థన శక్తి ద్వారా విడుదల క్రీస్తును నమ్మాము. క్రైస్తవ స్త్రీతో వివాహం జరిగింది. కాలేజిలో చెడు వ్యసనాలకు లోనై దొంగతనాలు చేసాను. క్రీస్తు నన్ను రక్షించి సేవకునిగా పర్చిలో వాడుకుంటున్నారు.

బ్రదర్ యోహాను గారు, భువనగిరి, హైదరాబాదు

16. భక్తి గల కుటుంబంలో జన్మించాను. గొప్ప స్థితిలో విద్యాభ్యాసం పూర్తి చేసాను. యోగ్యుడగు భర్తను పొందాను. అత్తమామల ఆప్యాయతతో ఇద్దరు బిడ్డలను పొందాను. నా జీవిత అనుభవాలను సాక్ష్యంగా అందించే కృపకై దేవుని స్తుతిస్తున్నాను.

సిస్టర్ వినీల అల్లూరి కాసరనేని గారు, మరనాథ టెంపుల్, విజయవాడ
ఫోను : **9394247333**

17. అన్య కుటుంబంలో ఏకైక పుత్రునిగా జన్మించాను. చాలా పూజలు ఆచారాలు చేసాను, ఉద్యోగం చేయు ప్రాంతంలో క్రైస్తవులు ఆహ్వానించగా బైబిలు

కాలేజిలో చేరాను. సేవకుల మాటల ద్వారా సేవ పిలుపు ఉందని చెప్పగా నమ్మలేదు ప్రభువు దర్శనం స్వరం ద్వారా సేవకు పిలిచారు. ఆత్మల జాలరిగా ఉన్నాను. బ్రదర్ జాషువా గారు, ఫోను : 9182305880

18. పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. పేదవారిగా జీవించే రోజుల్లో మా తల్లి పొలం పని చేయుచుండగా నేను సంవత్సరం వయసులో ఉన్నపుడు నన్ను వేరే పిల్లలకు అప్పగించగా కింద రాళ్ళ మీద పడ్డాను నా వెన్నెముక విరిగి 11 సంవత్సరాలు మంచంకు పరిమితమయ్యాను. ఒక నర్సు ద్వారా క్రీస్తును నమ్మి సేవలో ఉన్నాను.

బ్రదర్ బి.యస్ రాజు గారు, పెనమలూరు ఫోను : 9848616503

19. సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. త్రాగుబోతు భర్త నిరాదరణ చూపు అత్తగారి వద్ద శ్రమలు పడ్డాను. ఒక విశ్వాసి ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొని క్రీస్తును వెంబడించాను. కన్నీటి ప్రార్థన ద్వారా భర్తను క్రీస్తు రక్షించారు. నా బిడ్డలు దీవించబడ్డారు. నా కుటుంబం క్రీస్తుకు సాక్షులుగా ఉన్నాము.

సిస్టర్ మణి చౌదరి గారు, యేసుతో నా పయనం ఫోను : 9505298702

20. నామాకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మంచి ఉద్యోగం మంచి భార్యతో జీవిస్తూ స్నేహితుని ప్రభావం వల్ల క్రీస్తును నమ్మి 25 సంవత్సరాలు సంఘ పరిచర్య చేస్తూ దేవుని ఘనపరుస్తున్నాను. 250కి పైగా పాటలు రాసి గుర్తింపు పొందాను.

పాస్టర్ ఐజక్ గారు, భీమవరం ఫోను : 9912124011

21. అన్యుల సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. సత్యం కొరకు అన్వేషించాను. మా నాన్నగారు నఅఆరోగ్యం వల్ల క్రీస్తును నమ్మారు తరువాత మీటింగులలో వాక్య పరిచర్య ద్వారా క్రీస్తు నన్ను రక్షించి నాతో మాట్లాడి సేవకు పిలిచారు. ఆయన సేవచేయు భాగ్యమిచ్చారు.

బ్రదర్ అభిషేక్ పాల్ గారు, వాయిస్ ఆఫ్ పీస్ ఫోను : 7032430852

22. హిందువుగా దుష్ట శక్తులతో బాధపడ్డాను. క్రీస్తును ప్రార్థించుట క్రైస్తవ విశ్వాసి ద్వారా నేర్చుకొని అక్షరము రాని నాకు ప్రభువు చదువు నేర్పి బైబిలు చదువుటకు క్రీస్తు సహాయం చేసారు. రక్షించబడి ప్రభువు మాటలకు లోబడ్డాను. అవమానాలు ఎదుర్కొన్నాను. దేవుడు తలగా ఉంచాడు.

బ్రదర్ సమూయేలు గారు, ఫోను : 9396501517



23. హిందువు కుటుంబంలో పుట్టి బాల్యంలో పేదరికం అనుభవించాను. మళయాళి ప్రాంతం నుండి తెలుగు ప్రాంతానికి వచ్చి లిస్సి అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నా త్రాగుడు వల్ల భార్యబిడ్డలు బాధపెట్టను. భార్య ప్రార్థన ద్వారా క్రీస్తును నమ్మి సాక్షులుగా జీవిస్తున్నాము.

శ్రీమతి లిస్సి దాసన్ గారు, ఫోను : 9014497334

24. క్రీస్తు తెలియని కుటుంబంలో పుట్టి చెడు వ్యసనాలకు లోనై భార్యబిడ్డలను బాధించేవాడిని. మా తల్లి నా అనారోగ్య స్థితిలో ప్రార్థించగా అద్భుత స్వస్థత పొందగా క్రీస్తును నమ్మాను. బిడ్డను పోగొట్టుకున్నాను సేవా పిలుపునందుకొని సాక్షిగా జీవిస్తున్నాను.

బ్రదర్ నిరీక్షణ పాల్ గారు, ఫోను : 9701167024

25. పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. నాన్న పేరు ఉన్న ధనికుడు తాగుడు వ్యసనం వల్ల అమ్మ ప్రమాదంలో మరణించింది. నాన్నను కూడ కొల్పోయి అక్క నేను అన్న అనాధలుగా ఉన్నాము. క్రీస్తు ప్రేమను కనుగొని మారుమనసు పొందాను. ప్రేమ గల భర్త ద్వారా నేడు సేవలో ముందుకు సాగిపోతున్నాము.

బ్రదర్ అర్చనా రెడ్డి గారు, విజయవాడ ఫోను : 7095648776

26. మంచి క్రస్తవ జీవితంలో జన్మించాను, సమాధి కర్యక్రమంలో పాట ద్వారా క్రీస్తును అంగీకరించి రక్షణ పొంది పాటలు వ్రాయు తలాంతును పొంది మంచి పాటలు వ్రాసి దేవుని ఘనపరిచాను, జీవనజ్యోతి ప్రెస్ ద్వారా పుస్తకం గుర్తింపు పొందింది.

శ్రీ కె. విల్సన్ గారు, 9440656876

27. క్రీస్తును అసహ్యించుకొనే హిందూ కుటుంబములో జన్మించి, కుల గర్వంతో విర్రవీగాను. చెడు వ్యసనాల పాలై రక్తము కక్కే స్థితికి చేరాను. పూజారి వంశంలో నున్న స్నేహితుడు క్రీస్తును నమ్మి చూపిన ప్రేమ నన్ను తాకింది. క్రీస్తు గొప్ప జీవితం నన్ను ప్రభావితం చేయగా సాక్షిగా మారాను. బ్రదర్ రవిచంద్రారెడ్డి,

28. అశాంతిలోనుండి రక్షించి, దీవించి శాంతిలోనికి క్రీస్తు నన్ను నడిపించారు పి.శ్రీనివాసరావు ఐజక్. 9550071409

29. క్రీస్తు తెలియని రోజుల్లో లివరు పాడయి మరణించాలనే స్థితిలో ఉండగా ఒక విశ్వాసి నాకు క్రీస్తును పరిచయం చేసారు. విశ్వాసంతో ప్రార్ధన చేయగా స్వస్థత రక్షణ పొందాను. రెండు ప్రాంతాలలో సేవ చేస్తూ దేవుని మహిమపరుస్తున్నాను.

బ్రదర్ రాజు గారు, ఫోను : **9381762647**

30. ప్రభువు నన్ను ప్రేమించి నామకార్థ జీవితంలో నుండి దేవుని సేవ చేయుటకు రక్షణనిచ్చి వాక్యం ద్వారా సేవకు పిలిచారు. అనేకమైన పాలు వ్రాయు తలాంతునిచ్చారు. హెడ్ మాస్టరుగా ఉద్యోగం చేస్తూ అనేక ప్రాంతాలలో దేవుని సేవ చేసాను. ఆత్మల జాలరిగా నిలిపి దీవించారు. డాక్టర్ జెక్కి దేవరాజు గారు, ఫోను : **9849010452**

31. అతి పేదరికంలో నా బాల్యం గడిచింది. నాన్న బాల్యంలో చనిపోయారు. అమ్మ కష్టపడి చాపలమ్మి చదివించింది. స్నేహితుడు చర్చికి నడిపించగా వాక్యం విని దేవుని నమ్మాను. రక్షణ పొంది దేవుని సేవలో వాడబడు తున్నాను. బ్రదర్ గోగు రమేష్ గారు, ఫోను : **7318722489**

32. ప్రభువు నన్ను తన బిడ్డగా రక్షించుకొని ఆత్మల జాలరిగా ఎన్నో ప్రాంతాలలో సంఘాలు స్థాపించి దైవసేవలో లీనమయ్యాను. విలువైన భావం గల పాటను రాసి గుర్తింపు పొందాను. దేవుని కొరకు ప్రయాసపడి ఆయనను మహిమపరచు భాగ్యమిచ్చినందున ధన్యుడనయ్యాను.

బ్రదర్ కూరాకుల దేవిడ్ గారు, ఫోను : **9491666419**

33. అన్య కుటుంబంలో జన్మించాను. నా బిడ్డకు రక్త క్యాన్సరు రాగ ప్రార్థన ద్వారా రక్షణ లభించింది. క్రీస్తును నమ్మి నామకార్థంగా జీవించగా శోధనలు ఎదుర్కొన్నాము.దర్శనం ద్వారా ఆత్మీయ అనుభవాలు నేర్పారు. నేను సంఘం నడిపిస్తూ కుటుంబమంతా యెహోషువ వలె సేవిస్తున్నాము. ప్రభువుకే మహిమ. సిస్టరు దెబోరా గారు, ఫోను : **9642579811**

34. సాంప్రదాయ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. అపజయం ద్వారా ఆత్మహత్య ప్రయత్నంచేయగా దేవుడు వాక్యం ద్వారా రక్షించారు. చేతబడి ప్రబావం అని దైవజనుని ద్వారా తెలిసింది. ప్రార్థన ద్వారా విడుదల పొందాను. అమ్మ నాన్న భక్తి ఆధారంగా కుటుంబంగా నేడు దేవునిని సేవిస్తున్నాము.

శ్రీమతి సునీతా రమేష్ గారు, విజయవాడ, ఫోను : **7981117129**

35. అన్యుల కుటుంబంలో జన్మించాను. పూజలు అధికంగా చేస్తూ క్రీస్తును కూడ ఆరాధించేదానను. ఉద్యోగ సమయంలో ఒక మీటింగులో వాక్యం, పాటల ద్వారా క్రీస్తును నమ్మాను. చాలా ప్రాంతాలలో చివరకు లండనులో ఉద్యోగం చేసాను. పక్షవాతం వల్ల నేడు అసహాయ స్థితిలో సేవ చేస్తున్నాను. శ్రీమతి ఈశ్వరమ్మ జెక్కాని గారు, విశాఖపట్నం, ఫోను : **995170722**

36. అగ్ర కులంలో జన్మించాను. సంపదతో జీవించిన నా జీవితం అప్పుల పాలయింది. దరిద్రతలో ఉండగా విశ్వాసుల ద్వారా సువార్త విని క్రీస్తు దర్శనాల ద్వారా ధైర్యపరచి ఆదుకున్నారు. ప్రమాదాలలో స్వరంతో మాట్లాడి స్వస్థపరిచారు. నా కుటుంబమంతా దేవుని సేవిస్తు సాక్షులుగా జీవిస్తున్నాము

శ్రీమతి యం.ఎ. కళా ప్రకాష్ గారు, ఫోను : **9444914422**

38. భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. విద్యాభ్యాస సమయంలో లోకాశలకు లోనయ్యాను. బంధువుల హెచ్చరికతో క్రీస్తు స్వరం విని రక్షణ పొందాను. వివాహం కొరకు ఉపవాసంతో ప్రార్థించాను. దేవుని చిత్తంలో సేవకు సమర్పించుకొని ఆత్మల జాలరిగా మారాను.

సిస్టర్ సుధా సెల్వికా పాల్ గారు, మెదక్ తెలంగాణ ఫోను : **9390565392**

39. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. తల్లిదండ్రుల విడాకుల వల్ల కఠినమైన బాధతో కూడిన బాల్యం అనుభవించి వ్యసనాలకు గురయ్యాను. భక్తి గల భార్య ద్వారా రక్షింపబడ్డాను. ఉన్నత విద్య తరువాత ఉద్యోగం పొంది తరువాత దేవుని సేవ పిలుపుతో సేవలో ఉన్నాను.

బ్రదర్ దయాకర్ గారు, సూల్యూరుపేట ఫోను : **8331917891**

40. పూర్వీకులు కవులుగా ఉండినందున క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తరువాత పాటలు రచించి దేవుని ఘనపర్చాను. ఉద్యోగంలో నమ్మకంగా ఉంటూ విమర్శలు ఎదుర్కొన్నాను. ఆత్మల భారంతో జీవించాను. దేవుని నా కుటుంబాన్ని దీవించాడు భక్తసింగు గారి పరిచర్యలో సేవ చేస్తూ డాక్టరేటు పొందాను. దేవునికే స్తుతి చెల్లిస్తున్నాను.

డాక్టర్ పాస్టర్ మోహన్ రావు గారు, ఫోను : **9848872109**

**41.** ప్రభువును ప్రేమించుటకు నా తల్లి భక్తి జీవితం స్ఫూర్తినిచ్చింది. చిన్న గ్రామంలో జన్మించాను పాటలు పాడాలనే శ్రద్ధతో ప్రముఖ గాయకులను అనుసరించి నేర్చుకున్నాను. సువార్త సభలో రక్షణ పొంది అనేక ప్రాంతాలలో పాటల రచయితగా గాయకునిగా దేవుని ఘనపరచి సేవిస్తున్నాను.

బ్రదర్ ప్రభు భూషన్ గారు, పాటల రచయిత, ఫోను : **9848607868**

**42.** ప్రభువు శక్తిని బాల్యంలో తెలుసుకోలేదు. యుక్త వయసులో పెంతె కోస్తు సంఘంలో భక్తి నేర్చుకొని రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొని ఎదిగాను. రైలు కింద పడగా దేవుని హస్తం రక్షించింది దేవునికి సాక్షిగా జీవిస్తున్నాను.

సిస్టర్ సత్యవతి గారు గారు, ల్యాంప్ మినిస్ట్రీ ఫోను : **9491443335**

**43.** విగ్రహారాధన చేసే కుటుంబంలో జన్మించాను నాన్న డాక్టరు బిజీగా ఉండేవారు. నేను డాక్టరు చదివే రోజులో సినియరు విశ్వాసి ద్వారా మందిరానికి వెళ్ళి రక్షణ పొందాను. బాప్తిస్మం పొందాను. ఆత్మల జాలరిగా దేవుని సేవిస్తున్నాను.

సిస్టర్ తనూజ యంబి.బియస్, నెల్లూరు ఫోను : **9440278239**

**44.** పెంచలయ్య దేవుని పూజిస్తూ పూజలు చేసే కుటుంబంలో జన్మించాను క్రైస్తవులను ద్వేషించాను. గొన్నగా చదివి డాక్టరుఅయ్యాను. మా తల్లి రెండవ కూతురు క్రీస్తును నమ్మారు. నాకుమార్తె స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను. డాక్టర్ పెంచలయ్య గారు, చిన్న పిల్లల వైద్యులు నెల్లూరు ఫోను : **9440278239**

**45.** విగ్రహారాధన, జాతకాలు చూచుట మా కుటుంబంలో ప్రాముఖ్యంగా జీవించాము. అమ్మ ఇల్లు విడిచి పోవుటకు కారణం క్రీస్తును నమ్ముట, నాన్న తాగుడుకు బానిసగుట వల్ల అతి పేదరికం అనుభవిస్తూ అడుక్కునే స్థితిలో దొంగలుగా జైలు పాలయ్యాము. ఒక పోలీసు విశ్వాసి ద్వారా సువార్త విని రక్షణ పొంది సేవలో ఉన్నాను.

పాస్టర్ జోషి గారు, ఉయ్యూరు ల్యాంపు మినిస్ట్రి ఫోను : **9948087049**

**46.** విగ్రహారధన కుటుంబంలో జన్మించాను. మాఅన్న టి.బి. వచ్చి మరణ స్థితిలో ఉండగా క్రైస్తవ విశ్వాసుల సువార్త ద్వారా స్వస్థత పొంది దర్శనం పొంది సేవకుడయ్యాడు. అన్నయ్య హెచ్చరిక ద్వారా ప్రభువు వాగ్ధానం



ద్వారా రక్షించారు. పాటల రచయితగా దేవుడు దీవించారు. దేవుని సేవలో ఉన్నాను.

బ్రదర్ ముత్యాల సునిల్ గారు హైదరాబాదు ఫోను : **7729046127**

**47.** హిందూ సాంప్రదాయాలు పాటించే కుటుంబంలో జన్మించాను. ధనవంతులుగా జీవించి చివరకు పేద స్థితికి చేరాము. క్రీస్తు ప్రేమ అనుభవించి రక్షణ పొంది బాప్తిస్మం పొదాను. కామెర్ల వ్యాధిలో బాధలో ఉండగా క్రీస్తు స్వస్థపరిచారు. సేవకుని వివాహం చేసుకొని సేవలో ఉన్నాను.

సిస్టర్ యేసు కుమారి గారు, ఆంధ్రప్రదేశ్ ఫోను : **7036298762**

**48.** అగ్ర కులంలో జన్మించాను. శివ భక్తుడుగా చాలా పూజలు చేసేవాడిని. సాతాను శక్తుల వలన **14** యేట నుండి బాధింపబడగా స్నేహితుడు బైబిలు చదివి నమ్మగా స్వస్థత పొందాను. నాటి నుండి నేటి వరకు బైబిలు వాక్యం నేర్చుకొని నా బిడ్డలు నేను మేలులు పొందాము. ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

పాస్టర్ గాలి గంగరాజు గారు, తిరుపతి ఫోను : **9704585258**

**49.** విగ్రహారాధన పూజలు జోతిష్యము అంత్రాలు చేస్తూ చాలా కాలం జీవించాను. శాంతిలేని జీవితంలో విశ్వాసి పరిచయం ద్వారా మందిరం చేరి ప్రార్థన చేసుకొని వాక్యం ద్వారా స్వరం ద్వారా ప్రభువు దర్శించి సేవకై పిలుపునిచ్చారు. ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

బ్రదర్ అబ్రహాము గారు, యధార్ధ వార్త టి.వి. ఫోను : **9000083219**

**50.** హిందు కుటుంబంలో అంగవైకల్యంతో జన్మించాను. భూతవైద్యం ఆశ్రయించి విఫలమయ్యాము. క్రైస్తవ క్రైస్తవ సంస్థ వద్ద క్రీస్తు శిల్పంను కనుగొని ఆశతో ప్రార్థించగా స్వస్థత పొంది సేవలో ఉన్నాను.

బ్రదర్ లడ్డు లాల్ గారు, పాట్నా, బీహర్. ఫోను : **8340475638**

**51.** విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా అమ్మ ప్రార్థన ద్వారా యేసయ్యను రక్షకునిగా అంగీకరించాను. మా అమ్మ దైవికంగా పెంచారు. అనారోగ్యంలో దేవుడు స్వస్థపరచాడు. దేవుడు నాతో సువార్త చేయాలని చెప్పగా ఆయన మాటకు లోబడి క్రీస్తు సేవలో కొనసాగుతున్నాను.

సిస్టర్ ఆశా జ్యోతి గారు మా రక్షకుని స్వరం టి.వి.

# 1. ఆత్మీయ వరాల పంటగా గణనీయ సేవ చేసిన పాస్టరు గారు దైవజనుని జీవిత గాధను సంఘస్తులు కుటుంబీకులు సేకరించగా ఈ సాక్ష్యం ప్రచురించుట దీవెనగా భావిస్తున్నాను.

**పాస్టరు గంటా పీటరు సింగు గారు,**
**సుజాత రమేష్, శశి మోజెస్, సునిత రమేష్,**
**ఫోను : 9963674526**

**నీ ఉపదేశం వలన నీవు నన్ను బ్రతికించితివి. నెనెన్నడు వాటిని మరువలేదు. కీర్తనలు 119:93**



**1. పరిచయం:**

యేసు క్రీస్తు గొప్ప నామములో మీకు వందనాలు. దైవజనునిగా క్రీస్తుకు దాసునిగా తలాంతులతో క్రీస్తును ఘనపర్చిన దైవజనుడు గంటా పీటరు సింగ్‌గారి జీవితం వివరించుటలో ఆయన సంఘం సేకరించిన వివరాల ఆధారంగా ఈ సాక్ష్యం పొందుపర్చుట దేవుని చిత్తము. దైవజనుడు ఎన్నో తలాంతులతో సేవ చేసి 500పైగా పాటలు రచించారు. వివిధ ప్రాంతాల్లో ఆత్మల జాలరిగా నిర్విరామంగా పని చేసారు. సంఘాలు స్థాపించారు. ప్రసాదంపాడులో మంచి సంఘ కాపరిగా చాలా సంవత్సరాలు సేవ చేసారు.

వీరు గంటా జాన్‌గారు, సంతోషమ్మగార్లకు 1937లో మార్చి 5వ తేదిన జన్మించారు. అమ్మ నాన్నగారు కెనెడియన్ బాపిస్టు సంఘానికి చెందిన సంస్థలో పని చేసేవారు. నాన్నగారు హెడ్ మాస్టరుగా పని చేయగా అమ్మ టీచరుగా పని చేసారు. గొప్ప ఆత్మల జాలరులుగా జీవించారు గండిగుంటలో నివాసముంటూ ఉయ్యూరు వచ్చే రోజుల్లో ప్రథమ కుమారుడు పీటరు సింగ్ గారి పేరు ఎంపిక చేసారు. పేతురు అనే మాటకు



రాయి లేక బండ అని అర్థం. ఈ రాయిపై సంఘమును కట్టుదును అన్న క్రీస్తు మాటల ఆధారంగా నా కుమారుడు నెరవేర్చాలనే తల్లి కోరారు. తండ్రిగారు సాధు సుదర్ సింగ్ వంటి దైవజనునిగా గణనీయ సేవ చేయాలని వారి తండ్రి పేరు పేతురుకు జత చేసి పీటర్ సింగ్ అనే పేరు పెట్టారు. ఆ తరువాత దేవుడు ఆ దంపతులను ఆశీర్వదించి ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలను అనుగ్రహించారు. 9 మంది సంతానాన్ని దేవుని భయంలో పెంచారు. బాల్యంలో అమాయకంగా మిత భాషిగా ఉండేవారు. అన్ని బాధ్యతలు పట్టించుకునేవాడు. తమ్ముడి శ్రద్ధ చురుకుదనం పెద్దవానిలో లేదని తండ్రి బాధపడేవారు. ఇంటి పట్టున ఉండి స్నేహితులతో గడిపేవాడు. కుటుంబ ప్రార్థనా క్రమంలో పెరిగినా రక్షణ పొందలేదు. లయోలా డిగ్రీ కాలేజిలో బి.ఎ పూర్తి చేసాడు. ఫ్యాన్సీ డ్రస్ పోటీలలో చురుగ్గా పాల్గొని ఎన్నో బహుమతులు పొందేవాడు. పాములవాడి వేషంలో పామును పట్టుకొని ప్రదర్శనలో ప్రశంశ లందుకున్నాడు. లంబాడి అమ్మాయి వేషం వేసాడు, దేవుడు పీటర్ సింగ్ గారికి ప్రత్యే తలాంతులనిచ్చాడు.

అన్ని రకాల వాయిద్యాలను అవలీలగా వాయించేవాడు. హార్మోనియం తబల, ఫ్లూటు, గిటార్, అకార్డిన్ వాయించేవాడు. బాల్యంలో చిన్న చిన్న కవితలు రాసేవాడు. పాటలు రాసేవాడు. క్రైస్తవ సంగీతంలో 500 పాటలు రాసి గొప్ప ఘనత పొందాడు. క్రిస్మస్ సమయంలో ఊరంతా పాటలు పాడుగూ తిరిగేవాడు. చాలా మంది స్నేహితులుండేవారు. ఆయన తల్లి గొప్ప విశ్వాసి వివిధ ప్రాంతాలు దర్శించి సువార్త బోధించేది. పెద్ద కుమారుని సహకారంతో పాటలు వాయిద్యాలతో ఆరాధన ఆరంభించు క్రమంలో అతనిని దైవసేవకునిగా చూడాలని ఆరాటపడేది. లోక స్నేహాలు అతనిని ఆకర్షించినా తల్లి ప్రార్థన కంచెగా ఉండి కాపుదలనిచ్చాయి. గర్భఫలం యెహోవా ఇచ్చిన బహుమానంగా భావించి పెద్ద కుమారుని జ్ఞానమందును, విద్యనందును విధేయతయందును ఇతరులను దయతో చూసి ప్రేమించుటలో ఆథిత్యమిచ్చుటలో బహుగా వర్ధిల్లారు. డిగ్రీ తరువాత

సరైన ఉద్యోగం లేని కారణాన ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో సిజనల్ ఉద్యోగిగా చాలా కాలం పని చేసారు. ఆ రోజుల్లో 22 సంవత్సరాల వయసులో మంచి సాంప్రదాయమున్న గొప్ప విలువలు కలిగిన మనసున్న ఎ.ఇ.ఎల్.సిలో పెద్దగా ఉన్న ఈతకోటి ప్రకాశం గారి అన్నయ్య కుమార్తె ఎలిజబెత్ దేవదర్శిని గారు బి.ఎ. బి.ఇ.డి చదివిన వనితతో పీటర్ సింగు గారికి ఘనంగా వివాహం చేసారు. ఈమె సాధ్విగా అనుకూలవతిగా ఉండేవారు. ఇద్దరు తండ్రి గారి స్కూల్లో టీచర్లుగా పని చేసారు. ఆమె పెద్ద కోడలుగా అడుగపెట్టి ఆడపడుచుల గుండెల్లో గుప్పెడంతా ప్రేమను నింపింది. మా అందరి గౌరవాన్ని పొందింది. దేవుడు వారిని దీవించి ముచ్చటగా ముచ్చటైన కుమార్తెలు సుజాత, శశి, సునీతలు ప్రేమకు ప్రతినిధులుగా నిలిచారు. వారిని భక్తిలో పెంచారు. వారితో చాలా సరదాగా గడిపేవారు. ఉద్యోగరీత్యా ఊరు వదిలి వేరే ఊరు ప్రయాణం చేయవలసి వచ్చినపుడు పీటర్ సింగు గారి సతీమణి విజయవాడలో మంచి స్కూల్లో టీచరుగా స్థిరపడుట వల్ల పిల్లలను మంచి స్కూల్లో చదివించి మంచి అలవాట్లతో జీవిత విలువలు నేర్పారు. జ్ఞానవగాహనతో వర్ధిల్లారు.

దూర ప్రాంతాలు తిరుగుట అలవాటయిన పీటరు సింగు గారు దుర్వసనాలకు లోనై ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తల్లి కన్నీటి ప్రార్థనలకు ఆయన భార్య కన్నీరు తోడయింది. ఇద్దరు పీటర్ సింగు రక్షణ కొరకు ప్రార్థించుట మానలేదు. అది 1975 సంవత్సరంలో ఆగష్టు 15 తేది మరుపురాని రోజు. చిన్న పిల్లలతో ఆనందంగా గడిపేవారు భర్త రోత బ్రతుకు మార్చమని భార్య దేవునికి మొఱపెట్టేది. ఏనాడు ఆయన మీద విసుగు చెందక చాలా ప్రేమను కనబర్చేది. ఒక రిట్రీటుకు హాజరయ్యారు. ఆ మీటింగులో పీటరు సింగు గారు వాక్యం విని హృదయ స్పందన పశ్చాత్తాపం కలుగగా సినిమాలు షికారులు, జూదం, అల్లరి చిల్లర ఆట పాటలు మానుకొని దేవుని మెల్లని స్వరాన్ని విన్నారు. తన స్నేహితుడు రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా అతను దాటవలసిన సమయమైనా



దేవుడు తప్పించినందుకు కృతజ్ఞతతో దేవుని పాదాలు చేరి పాపాలన్నీ ఒప్పుకున్నారు. భార్యను కన్నీటితో క్షమించమని కోరాడు. ప్రభువు చెప్పనశక్యమైన ఆనందంతో నింపగా రక్షణ పొందారు. అన్యాయాన్ని అసలు సహించేవారు కాదు. తన ధ్యాసను దైవసేవకు మరల్చుకున్నారు. విలువైన సంస్థ ఇ.యస్.ఐ ఇ.యు సంస్థలలో గణనీయమైన సేవలందించారు. విజయవాడలో ఇ.యు సంస్తను నెలకొల్పి ఎందరో యువకులను క్రీస్తు కొరకు సేవచేయు వారిగా మార్చారు. ఆయన స్వంత ఇంటిలో గృహ కూడికలు నిర్వహించి ఆత్మల రక్షణ కొరకు కృషి చేయుటలో ఆయన సతీమణి మరియు కుమార్తెలు సహకరించేవారు.

**వీరు వ్రాసిన 'నీ జీవితంలో గమ్యంబు ఏదో ఒకసారి యోచించవా'** అనే పాట అనేకులను రక్షించింది.

**ఏ రీతి స్తుతియింతునో ఏ రీతి సేవింతునో నేరములెంచనివాగా నాదు నజరేయుడా, రోత బ్రతుకును మార్చితివి నీదు సుతునిగా చేసితివి.**

వీరు స్వీయ అనుభవాన్ని జోడించి పాటలు వ్రాసేవారు. మారని ప్రేమ పరలోక తండ్రి ప్రేమ అని కీర్తిస్తూ నశియించే ఆత్మలెన్నియో చేజారిపోవుచున్నవి అని ఆలపిస్తూ అనేక పాటలు రాసారు. స్వస్థతల ప్రార్థనలు ఫలించినాయి. సాతాను శక్తులపై విజయం పొందుచూ బలమైన ప్రార్థనలు చేసేవారు. ఏ హాని కలుగదు నీకు నీవున్నావు యేసు చేతిలో అనే పాటను రాసారు. అలనాడు క్రీస్తు శిష్యుడు పేతురు ఆత్మలను సంపాదించిన రీతిగా పీటరుగారు సుమారు 70 మంది యవ్వనస్థులను దేవుని చెంతకు నడిపించారు. నిరాశ నిస్పృహలో ఉన్న వారికి ఊరటనిచ్చే అనేక పాటలు రాస్తూ మధుర భావాలతో నింపేవి. క్రీస్తు ప్రేమను తలపోసే రీతిగా అలసిన ప్రాణాలకు పాటలు సేదతీర్చేవి. తిరస్కరించబడిన వ్యక్తులకు ఓదార్పునిచ్చేవి. శ్రమల సముద్రంలో కొట్టుకొనుపోవువారికి చుక్కానిగా నిలిచాయి. ఆయన రాసిన పాటలు అనేకులకు ఆదరణ ఇచ్చేవి. స్వంత

గృహంలోనే 5 మందితో ఆరాధన స్థాపించారు గృహ దర్శనాల ద్వారా ఎందరినో ఆత్మీయంగా బలపర్చారు. తన భార్య ముగ్గురు బిడ్డలతో సేవను ఆరంభించారు.

వీరి భార్య ఎలిజబెత్ గారికి నాలుకలో కాన్సర్ వ్యాధి ఆరంభమై భయంకరంగా బాధపడ్డారు. ముగ్గురు బిడ్లతో ప్రేమానురాగాలతో గొప్ప పరిచర్య చేసారు. ఎందరో విశ్వాసులు ఆమె స్వస్థత కొరకు ప్రార్థన చేసారు. ఆమె ఆరోగ్యంగా ఉన్నప్పుడు చుట్టుపక్కల స్త్రీలకు సువార్త సత్యాలను బోధించగా చాలా మంది రక్షణ పొందారు. భక్తసింగు గారి సేవకులతో వాక్యం చెప్పించి ఆత్మల అభివృద్ధి కొరకు ప్రయాస పడ్డారు. నేడు పెద్ద సంఘం హెబ్రోను సంఘముగా వృద్ధి చెందుట ఆమె కృషి ఫలితం. ఆమె నాలుక ఆపరేషన్ చేయడానికి ముందు పాడిన పాట దినదినంబు యేసుకు దగ్గరగా చేరుతా. ఆమె కోరినట్లే యేసుకు దగ్గరగా చేరింది. ఆమె అకాల మరణం మమ్ములను దు:ఖ సాగరంలో ముంచింది. పీటరు సింగ్ గారు ఒంటరిగా ఉన్న రోజుల్లో చాలా పాటలు రాసారు. ఆయన షాలోమ్ మినిస్ట్రీ సంస్థగా ఏర్పరచి స్వయంగా కృషి చేసారు. 700 మంది సభ్యులుగా గల సంఘం ప్రసాదంపాడులో నిర్మించుట దేవుని మహా కృపగా బావిస్తారు. ఎన్నో కష్టాలు కన్నీటి లోయలలో పెను తుఫానులలో ధైర్యంగా నిలబడ్డ పీటరు సింగుగారు సహృదయులు. నిర్మోహమాటంగా మాట్లాడేవారు సూటిగా హెచ్చరికలు చేసేవారు, డబ్బు కొరకు ఎవరిని చేయి చాపలేదు. ఎవరైనా వాక్యాన్ని పెడదారి పట్టిస్తే ఒప్పుకోలేదు. వాక్యన్ని సూటీగా తెటగా బోదించే వారు. కొందరు విమర్శించేవారు, ఆయన బిడ్డలకు మంచి భక్తి గల వ్యక్తులతో విలువైన కుటుంబములను ఎన్నుకొని భార్య లేకపోయినా తోబుట్టువులు సంఘస్తుల సహకారంతో వివాహాలు ఘనంగా జరిగించారు పీటరు సింగ్‌గారికి ద్వితీయ వివాహం ప్రభువే నిర్ణయించారు

షాలోము మినిస్ట్రీ సంస్థలో అనాధ శరణాలయాన్ని ఆరంభించారు, ఒంటరిగా పలు బాధ్యతలు నిర్వహించుట క్లిష్టంగా ఉన్న సమయంలో ఆయన తల్లిదండ్రులు రెండవ వివాహం కొరకు ప్రోత్సహించారు. కొందరు



పాస్టరు గార్ల సహకారంతో ఫిన్ ల్యాండు వనిత సేవలో ఇండియా సేవల కొరకు మిషనరీగా వచ్చారు. ఉత్తర భారత దశంలో ఉండగా ప్రభువు దర్శనం కలిగింది. ఒక నల్లని చేయి ఆమె చేతిని పట్టుకున్నట్లు చూచింది. పీటరు సింగు గారు ప్రార్థించారు. ప్రభువు సమ్మతించగా వివాహం జరిగింది. ఎల్విగారు గొప్ప విశ్వాసి భర్తను గౌరవించి సేవలో సహకరిస్తుంది. 1987లో వివాహం జరిగింది. ముస్సోరిలో సేవ ఆరంభించారు. హిందు ప్రజల మధ్య చాలా స్వస్థతలు జరిగించారు. ఆత్మలను రక్షించారు. చిన్న స్కూటరుపై ఆరంబించిన సేవ కార్లు వ్యాన్లు వరకు అభివృద్ధి చెందారు. దేశం కాని దేశంలో ఎల్వి తన సేవను ఆరంభించింది. నమ్మకంగా సేవ చేయగా పూరిపాకలో ఆరంభమైన సేవ నేడు 700 మందితో పెద్ద మందిరం నిర్మించుకున్నారు. పేద వారికి ఇండ్ల సదుపాయాలు వరల్డ్ విజన్ ద్వారా కలిగించారు. చాలా నిరాడంభరంగా సేవ కొనసాగించారు. ఎల్విగారు ఆత్మీయ వరాలు గల విశ్వాసి బండ సందున పావురమా అన్న పాటతో కొన్ని పాటలు రచించారు. స్వయం పోషణతో సేవ చేసారు. పరిశుద్ధాత్మ అభిషేకం పొందారు.

ఆయన సేవ ఆత్మీయ వరాల పంటగా నిలిచి అలలవలె శక్తి ప్రవహించేది. అపోస్తలుల కార్యములలో 29వ అధ్యాయంలో 5వ సువార్తగా దంపతులిద్దరు అద్భుతాలు నిండిన సేవను కొనసాగించారు వరాలు కలిగియుండట కన్నా ఉపయోగంచుట శ్రేష్టము. చీకటి కాంతిరేఖలుగా నిలిచారు. చాలా రకాల స్వస్థతలు జరిగించారు. 1989లో ప్రసాదంపాడులో పరచర్య ఆరంభమయింది. శ్రమల్లో ధైర్యంగా నిలబడ్డారు ఆయన కదిలినా మెదిలినా పాట రాసేవారు. శ్రమల్లో పాట పాడితే మనసంతా శాంతితో నిండిపోయేది. రాత్రి పగలు అని తేడా లేకుండా సాతాను పీడితుల కొరకు ప్రార్థించేవారు. వారంతా విడుదల పొందారు ఆయన భార్య వెన్నెముకవలె సేవలో సహకరించేది. కాళ్ళు నిసత్తువ గలవారు బలం పొందేవారు, క్యాన్సరు వ్యాధి గ్రస్థులు స్వస్థత పొందారు. మోషే వంటి నాయకుడని పీటరు సింగ్ గారిని చాలా గౌరవించేవారు. ఎన్నో అద్భుతాలను చూచి దేవుని

మహిమపర్చేవారు. దేవుని కార్యాలు సంఘస్తులు రుచి చూచారు. ఆయన సంఘస్తులను స్వంత బందువులన్నట్లు ప్రేమించేవారు. అహర్నిషలు కృషి చేసేవారు. వారు తమ బిడ్డగా రూతును పెంచుకొని ప్రేమ చూపారు. 1992లో బేతని చిల్డ్రన్ హోమ్ ఆరంభించి విద్యాబోధన కొనసాగిస్తూ వారికి స్కూలు టీచర్లను ఏర్పరచారు. కొందరికి వివాహాలు జరిపించారు, మరి కొందరు సేవకులయ్యారు. లంబాడి తాండకు దేవుడు అవసరం లేదా అని తలంచి వారి మధ్య సేవను కొనసాగించారు. వారిలో ఒకరు వంద మందికి పాస్టరుగా నిలిచారు. చిన్న సంఘాలు వెలిసాయి. ప్రతి గ్రామము దర్శించేవారు 50 మందికి పైగా పాస్టర్లకు సహాయమందిస్తూ అందరి ప్రేమ పాత్రుడయ్యారు. అవిరామంగా సేవ చేసేవారు. వీరిద్దరి సేవా ఫలితాలలో ఎల్వి సోదరికి 4 ఆపరేషన్లు జరిగిననూ ఊచక్రలో నడిచిన దర్శనం కలిగి స్వస్తత పొందడం దేవుడు కృప. బిడ్డలు లేని వారికోసం ప్రార్థన చేయగా మగ బిడ్డలను పొందారు. పీటరుసింగు గారి గుండె బలహీనమయింది. ప్రభువు స్వస్థతనిచ్చారు, ప్రతివారం బాప్తిస్మ కార్యక్రమాలు కొనసాగాయి. బలహీన స్థితిలో ఒక సంవత్సరం మంచం మీద పోరాడారు. ఆయన ఉన్నపుడు జరిగినట్లే ప్రతి కార్యక్రమం క్రమంగా జరుగుట చూచి ప్రోత్సహించారు. సంఘం అత్యాసక్తితో ప్రార్థించినా దేవుని చిత్తంలో ప్రభువు సన్నిధి చేరి విశ్రాంతి పొందుచున్నారు. తల్లి తన కుమారులు గొప్ప దైవజనునిగా చూడలన్నా కోరిక నెరవేరింది. గొప్ప సేవ చేసిన పాస్టరు గారు చిరస్మరణీయులు. సాక్షి శేషులు కీర్తి శేషులువారి పాటలతో నిరంతరం జీవిస్తున్నారు.

యెహోవా విమోచించినవారు పాటలుపాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు, వారి తలలమీద నిత్యానందముండును వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చెదరు. దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును.

హల్లెలూయా ఆమెన్!

























## 2. క్రైస్తవులను గురించి వినని గ్రామంలో హైందవ ఆచారాలు పూజలు చేసేవాడిని. మంచి స్నేహితుని సాక్ష్యం, ప్రేమ నన్ను క్రైస్తవునిగా మార్చింది. క్రీస్తుకు సాక్షిగా నిలిపింది.

బ్రదర్. మేడా జాషువ గారు,
హైదరాబాద్
ఫోను : 6309733083

నేను ఆరోగ్యమును స్వస్థతను మరలా రప్పించుచున్నాను.

యిర్మీయా 33:6

### 1. పరిచయం:



యేసు ప్రభువు నామములో మీకు వందనాలు. నేను హిందూ సాంప్రదాయాలలో జీవించాను. గతంలో నా పేరు శ్రీనివాస్ మాది కృష్ణా జిల్లా మేడూరు మండలంలో ఒక చిన్న గ్రామంలో నివసించేవారము. హిందూ సాంప్రదాయంలో విగ్రహారాధికులుగా ఉండేవారము. ఆ ప్రాంతంలో క్రైస్తవులు లేరు. ఏ బోధకులు మా ఊరిలో ప్రవేశించినట్లు తెలియదు. స్కూలు వెళ్ళే దారిలో ఒక స్నేహితుడు పరిచయమయ్యాడు. అతడు మా స్కూలు హెడ్ మాస్టరు గారి సోదరుడు. నాకు క్రీస్తు సువార్తను కథలుగా వివరించి చెప్పేవాడు. చాలా మంచి స్నేహితుగా ఉండేవారము. ఆ స్నేహితుడు క్రీస్తును బాగా ఎరిగినవాడు. ఒక కార్యక్రమంలో పూజలు మంత్రాలు చదువుతూ యేసుక్రీస్తు విగ్రహం కూడ పెట్టారు. సర్వమతాల సమానత్వం అనే భావంతో విగ్రహాలతో విగ్రహారాధన చేసేవాడను. అతని కుటుంబీకులు హిందువులుగా జీవించేవారు. అతని తల్లికి కడుపులో పుండు ఏర్పడింది. ఆసుపత్రిలో చేర్పించగా ఆమెకు ఆపరేషన్ చేయాలి లేదంటే మరణిస్తుందని తెలిపారట. తండ్రి తన తల్లిని పట్టించుకునేవాడు కాదట ఒకవేళ ఆపరేషన్ విజయవంతం కానిచో ఆమె మరణిస్తుంది. తీవ్రంగా భయపడేవారట. ఆ సమయంలో అక్కడ పనిచేసే నర్సు చెప్పిన సువార్త ఆమె సాక్ష్యం వివరించగా

ప్రభువా నన్ను స్వస్థపరిస్తే నిన్ను నమ్ముకుంటానయ్యా అని తల్లి ప్రార్థించిందట. ఆమెను ప్రభువు దర్శించారు. ఆ రాత్రి క్రీస్తు దర్శించి స్వయంగా ఆయన ఆపరేషన్ చేసి పుండు తొలగించినట్లు చూచిందట. తరువాత ఆమెను డాక్టర్లు పరీక్షించగా పుండు లేదని తెలిపి ఇంటికి పంపివేసారట. నర్సు చెప్పిన క్రీస్తు ఆమెను స్వస్థపరిచాడని నమ్మి ఆయనను రక్షకునిగా స్వీకరించి చర్చికి వెళ్తూ విశ్వాసిగా మారిందట. తల్లి కొడుకులు క్రీస్తు చేసిన మేలుల గురించి అనేకులకు వివరించి చెప్పేవాడు. నాకు కూడ రెండు సంవత్సరాలు పదే పదే చెప్పేవాడు. నేను చిరాకు పడి తిరస్కరించేవాడిని. నన్ను ఒకరోజు ప్రార్థనకు వస్తావా అని అడిగాడు స్నేహితుని మాట కాదనలేక అతని సంతోషపెట్టుటకు ఒకరోజు చర్చికి వెళ్ళాను. గతంలో 3 నెలలుగా పార్శ్వపు నొప్పి భయంకరంగా నన్ను కృంగదీసింది.

రెండవ సారి చర్చికి వెళ్ళి కళ్ళు మూసుకొని ధ్యానంలో ఉండగా దేవుని స్వరం విన్నాను. నిన్ను స్వస్థపరచు దేవుడను నేనే అని మాట్లాడారు. ఎంతో కాలంగా 36 దేవుళ్ళను పూజించి భజనలు చేయగా ఎవరు మాట్లాడలేదు గానీ క్రీస్తు మాట్లాడినందు జీవం గల దేవుడని నమ్ముటకారంభించాను. 1987 సం॥ నుండి నేటి వరకు పూర్తి స్వస్థతను దయచేసాడు. నా జీవితంలో ధైర్యం లేదు పిరికివాడిగా ఉండేవాడిని. అంచెలంచెలుగా నన్ను బలపరచి ధైర్యమిచ్చారు. నా జీవిత విదానాన్ని మార్చి వేసారు. మా ఊరివారంతా హిందువులు మా నాన్నను సమీపించి క్రైస్తవుడగుట సరికాదు అన్నారు. కత్తితో నరికివేస్తామన్నారు. ప్రబువులో వాస్తవముందని దేవుని నమ్మాను. తరువాత మా స్వకీయులంతా దేవుని నమ్మారు. మా ఊరి వారిలో కొందరు నమ్మారు. ఒక సంఘం నిర్మించాము. నాకు అమెరికా నుండి సహాయం లభిస్తుందని తలంచేవారు. నేను 24 సంవత్సరాల వయస్సులో హైదరాబాదు చేరాను. హైదరాబాదు వచ్చినపుడు నాకు కుమారుడు కలిగాడు. పెరుగు అమ్మే స్త్రీ నా కుమారుడు మూత్రము చేసినపుడు గమనించి కామెర్లు వచ్చాయి బాగా ముదిరిపోయాయి అన్నది. ఆ రోజు రాత్రి ప్రార్థన చేసాను. ఆ రాత్రి సమయంలో క్రీస్తు స్వరం విన్నాను. నీ కుమారుని స్వస్థపరుస్తాను అని తెలిపారు. ఆ తరువాత రోజు పెరుగు అమ్మే ఆమె వచ్చి బాబు స్వస్థత పొందుట చూచి ఆశ్చర్యపడింది. ఈ విధంగా చాలా స్వస్థతలు దేవుడు మా యెడల జరిగించాడు. ఆ తరువాత నేను నా కుటుంబం క్రీస్తును వెంబడించాము. దేవుని సేవలో సాగిపోవుచున్నాము. దేవుడు మిమ్మును దీవించును గాక ఆమెన్.



# 3. క్రీస్తు తెలియని హిందువుగా జీవించాను. చదువుకొను రోజుల్లో స్నేహితుని ద్వారా వారి భక్తి ప్రేమ ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. చదువులో ఉద్యోగం రానపుడు దేవుడు మంచి ఉద్యోగమిచ్చి మంచి కుటుంబమిచ్చి సేవలో ఉంచారు.

**బ్రదర్. డి. రాజు గారు,**
**తాడేపల్లిగూడెం**
**ఫోను : 9573104497**

**దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. యోహాను 3:16**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. ప్రభువు నాకిచ్చిన భాగ్యమును బట్టి సాక్ష్యము పంచుకొను రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. నా జీవితం గతంలో ఏ విధంగా ఉన్నదో తెలియచేస్తాను. రెంటచింతల మండలం పాలవాయి గ్రామం నాకు ఇద్దరు అక్క చెల్లి ఉన్నారు. నేను దేవుని తెలిసికొనక ముందు హిందూ సాంప్రదాయంలో జీవించాను. ఆయనను తెలుసుకొనకపోవుట పాపమని తలంచాను. 1989లో డిగ్రీలో చేరాను. వదిన ద్వారా క్రీస్తును గురించి విన్నాను. నా స్నేహితుడు మార్కు క్రైస్తవుడు వారి మాటలు హెచ్చరిక ద్వారా ఇంటిలో ప్రార్థనలు జరిగే చోటికి వెళ్ళాను. అక్కడ మందిరానికి వెళ్ళాను. రాజరత్నం గారు ప్రతిభ గారి ఇంటిలో ప్రార్థనలో పాల్గొన్నాను. వారు చూపిన క్రీస్తు ప్రేమను బట్టి ఆకర్షించబడ్డాను. క్రీస్తు లోకమును ఎంతో ప్రేమించాడు. మనము నీతిమంతులము కాదు గనుక దేవుడనుగ్రహించే మహిమను పొందలేకపోవు చున్నాము. క్రీస్తు కలిగిన లక్షణాలు కలిగి ఉండాలి, దేవునితో సహవాసం చేస్తూ క్రీస్తు పోలి జీవించాలని నమ్మాను. వారు చూపే ప్రేమను బట్టి

వారం వారం కూడికకు వెళ్ళాను. దేవుడు మొదటిగా నా స్థితిని చూపించారు. ఆయన నన్ను దర్శించి రక్షించి ఆయన కొరకు జీవింపచేసాడు. ఆయన తన ప్రజలను దర్శించి ప్రతి పరిస్థితి నుండి విమోచిస్తాడు. పాస్టరు గారు డ్యూటి చేసి సాయంత్రం 10 మంది విధ్యార్థులను కలిసి సహకరించి వెళ్ళేవారము. వారంటే ఇష్టం ఉండుటను బట్టి నేను వారిని వెంబడించేవాడిని. వారి పరిచయం ద్వారా దేవుని గురించి తెలుసుకున్నాను. దేవునిని వెంబడించదలిచాను. వాక్యం వినుటను బట్టి ఆ సంఘంలో వ్యక్తుల ప్రేమను బట్టి ఆయన చేసిన కార్యాలను బట్టి ప్రార్ధనలో ఏకీభవించుటకారంభించాను. 1992లో బాప్తిస్మమునకు సిద్దపడమన్నారు. నేను లోకంలో సినిమాల పిచ్చితో కాలం గడిపిన రోజులు తలంచుకొని పశ్చాత్తాపపడ్డాను. రక్షణ మారుమనసు పొందాను. దర్శనముల ద్వారా మాట్లాడే దేవుడు నన్ను కనికరించాడు. 1992లో రక్షింపబడ్డాను. పరమానందభరితుడనయ్యాను.

వాక్యం అద్దం వంటిది మనలను సరిచేసేది వాక్యమే. దేవునికి ఇష్టముగా జీవించుచూ నీటి బాప్తిస్మం తీసుకున్నాను. నాకు కొన్ని కష్టాలు ఆవరించాయి. సమస్యలు చెలరేగాయి. డిగ్రీ 3 సం11లో పూర్తి చేయాలి కానీ నేను అపజయం ఎదుర్కొన్నాను. ఒక సబ్జెక్టు రెండు సార్లు రాసి 1996లో డిగ్రీ పూర్తి చేసాను. ఒకసారి రక్షించిన తరువాత దేవుడు విడిచిపెట్టే దేవుడు కాదు. కన్నీటితో ప్రార్థించిన వారిని విమర్శించినా తరువాత క్రీస్తులో జీవిస్తూ అపజయాలను బట్టి ఏడ్చేవాడిని. డిగ్రీ పూర్తి చేసి యం.ఎ పూర్తి చేసాను. దేవునివైపు చూచాను దేవుడు నన్ను బలపర్చాడు. నా వివాహం కొరకు ప్రయత్నాలు జరిగాయి. నాలుగు సంవత్సరాలు కనిపెట్టాను. మా బంధువుల అమ్మాయి చిన్న వయసులో ఉండగా చూచాము. ఎక్కడికి వెళ్ళినా ప్రార్థన చేసుకునేవాడిని. 7వ తరగతి చదివిన అమ్మాయి నాకు అనుకూలంగా జీవించిన యువతితో నా పరిస్థితి తెలిపాను. ఆ అమ్మాయి హిందువుగా విగ్రహారాధన చేసేది. ఒక్క వారంలో వివాహం ఏర్పాట్లు జరిగాయి. చాలా జయకరంగా జరిగాయి. పెండ్లి పోటోల ఫిలిం నా కొరకు చూడడానికి



తీయగా పోయిందట మరలా రెండు నెలల తరువాత చెత్త కుండిలో దొరికింది. నా దేవుడు గొప్పవాడు అన్నారు. ఉద్యోగం లభించలేదు చాలా దు:ఖ పడ్డాను. ఎంత ప్రార్ధన చేసినా నాలో లోపములు ఉన్నాయని చూపేవాడు. దేవుడే ధైర్యం చెప్పి బలపర్చారు. నా స్నేహితులంతా మంచి ఉద్యోగం చేసేవారు. నా స్థితి ఏమని బాధపడేవాడిని. నా పరిస్థితులు అనుకూలంగా లేవు. 2004లో అటెండరు పోస్టు వచ్చింది. అటెండరుగా స్థిరపడ్డాను. ఎలక్ట్రిసిటి చిన్న పనులు చేసేవాడిని. ఆశ్చర్యకరంగా 2009లో ప్రమోషన్ ఇచ్చారు. మాచర్లలో చేరగా ముస్లిం పాస్టరుగారు బలపర్చారు. మా నాన్నగారు ప్రభువును నమ్మారు. నాకు సీనియర్ అకౌంటెంటుగా ప్రమోషన్ ఇచ్చారు. పిడుగురాళ్ళ వెళ్ళాను. మాచర్లలో దేవుడు అద్భుతకార్యాలు చేసాడు. తరువాత గుంటూరు మార్చారు.

నాకు నలుగురు పిల్లలు ముగ్గురు అమ్మాయిలు ఒక బాబు కలిగారు. నా బిడ్డల చదువులలో దేవుడు సహాయం చేసారు. ఉన్నత విద్యను ఇచ్చారు. నా రక్షణను బట్టి బంధువులు, స్వకీయులు రక్షణ పొందారు. గిడియన్ సంస్థలో సభ్యుడుగా ఉన్నాను. దేవుడు నన్ను నడిపిస్తూ బలపరుస్తున్నారు. నేను పరిచర్య చేయాలని ఆశించాను. ప్రభువును సమీపించినచో ఆయన చిత్తానుసారంగా జీవించినచో తప్పక దీవిస్తాడు. గిడియన్ సంస్థ పరిచర్యలో ఈ ప్రాంతానికి వచ్చినందున సాక్ష్యం పంచుకొనుటకు వీలు కలిగింది. దేవుని స్తుతిస్తున్నాను మీరంతా సాక్షులుగా జీవించాలని నా ప్రార్థన. నా జీవితంలో అపజయాలు అవమానాలు ఎదుర్కొన్నాను. సరైన ఉద్యోగం లేక దు:ఖపడ్డాను. అటెండరు ఉద్యోగంలో నమ్మకంగా ఉన్నందున ఉన్నత ఉద్యోగమిచ్చారు. మంచి సాక్షి జీవితంలో ఆత్మల జాలరిగా మార్చారు. ప్రభువునకే స్తుతి కలుగును గాక. ఆమెన్

# 4. హిందూ సాంప్రదాయాలలో జన్మించాను. అనారోగ్య పరిస్థితిలో నన్ను బాధించిన భర్త క్రీస్తును నమ్మాడు. సేవ పిలుపు నిర్లక్ష్యం వల్ల పాప మరణించింది. నేను నా తల్లి బాధలో ప్రభువును నమ్మాము. నేను నా కుమారుడు సేవలో ఉన్నాము.

**సిస్టర్ సలోమి గారు,**
**పోలవరం**
**ఫోను : 9440413175**

**మై విట్‌నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.**

యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు కీర్తన 23:1



**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనాలు నా పేరు సలోమి నా సాక్ష్యం మైవిట్‌నెస్ టి.వి. ద్వారా వివరించు ధన్యత దేవుడిచ్చారు. నా గ్రామం మచిలీపట్నం దగ్గర పోలవరము. బాల్యంలో హిందూ కుటుంబంలో జీవించాను. మా తండ్రి పాండు, మా అమ్మ అంకమ్మ. వారు మమ్ములను ప్రేమగా పెంచారు. పూజలు చేసేవారము. నా తండ్రి తాగుబోతు అయినందున నా 14వ యేట విజయవాడలో మా దగ్గరి బంధువుల అబ్బాయితో వివాహం జరిపించారు. నా భర్త సరిగా ప్రేమించేవాడు కాదు. నా భర్తకు అనారోగ్యం కలిగి చాలా బాధపడే రోజుల్లో మా అత్తగారు క్రీస్తును నమ్మిన విశ్వాసి కాబట్టి వచ్చి క్రీస్తు నామంలో ప్రార్థన చేసారు. నా భర్త స్వస్థత పొంది ఆయన క్రీస్తును నమ్మాడు. నేను హిందువుగా ఉండి విగ్రహారాధన చేసేదాన్ని బొట్టు పెట్టుకోవడం అంటే నాకు ఇష్టం. నా భర్తతో మాట్లాడినా మాట్లాడకపోయినా కొట్టేవాడు. నేను సహించేదాన్ని.



మా తల్లి భర్తను వదిలిపెట్టరాదు. నీవు గుట్టుగా కాపురం చేసుకో అని ధైర్యం చెప్పింది. నేను నా బిడ్డలు రోజు గడగడ వణికేవారం. భయంతో బ్రతికేవారం, అమ్మ వచ్చినా బయట ఉండేది. నాకు క్రైస్తవులంటే ఇష్టముండేది కాని వారి ప్రవర్తన నచ్చేది కాదు. నా భర్తకు తెలియకుండ పూజలు చేసేదాన్ని. నా తల్లికి ఏకైక కూతురును అయినా భర్తను వదిలి పెట్టరాదని మంచిగా చెప్పేది. నా భర్త బాగా తాగేవాడు. ఎప్పుడూ భయంతో గడిపేవారం. మా తల్లి ఏనాడు నా భర్తను ప్రశ్నించలేదు. నా పుట్టింటికి వెళ్ళేదాన్ని కాదు. నా తల్లి నా గురించి ఆలోచించి రక్తపోటు వచ్చి అనారోగ్యం పాలయింది. నా తల్లిని నేను ఆసుపత్రిలో చేర్చాను. నా తల్లి కొరకు పాస్టర్లు ప్రార్థన చేయగా స్వస్థత పొందింది. అప్పుడు నేను నా తల్లి యేసు ప్రభువును నమ్మాము. నా భర్త కూడా ప్రభువును నమ్ముకున్నాడు. ప్రభువు నాకు సేవా పిలుపునిచ్చారు. నేడు కొవ్వూరు దగ్గర శ్రీనివాసపురం దగ్గర సేవలో ఉన్నాను.

నేను నా భర్త కలిసి వ్యాపారం ఆరంభించాము. నా భర్తకు డెంగు జ్వరం వచ్చింది దేవుడు బాగు చేసాడు. మా వ్యాపారాన్ని దేవుడు దీవించాడు. ఇద్దరం డ్యూటిలో ఉండేవారం. బజ్జిల వ్యాపారం వల్ల ఇంత గొప్పగా ఎదిగానని అతిశయం కలిగింది. నా భర్తకు టి.బి. వచ్చింది. 6 నెలలు ఆసుపత్రిలో ఉండి కనిపెట్టుకుని చూసుకున్నాము. 3 నెలల మందులు 6 నెలల్లో వాడారు. దేవుడు స్వస్థతపరిచారు. నా కుమార్తె తండ్రిని జాగ్రత్తగా చూసుకున్నది. నా బిడ్డ చాలా ప్రార్థన చేసేది.

ప్రభువు దర్శనంలో ఒక గృహం ప్రాంతాన్ని చూపారు ఆ తరువాత రోజు ఆ ప్రాంతం వెళ్ళాము. ఆ స్థలం చూచి భయపడ్డాము కొత్త వాతావరణం గనుక విజయవాడలో ఉండి పిల్లలను చదివించుట అనుకూలమని తలంచాము. ఆ రోజుల్లో విశాఖలో ఉద్యోగమిస్తానన్నారు విజయవాడలో ఇల్లు అమ్మి అప్పులు తీర్చుకున్నాము. అపవాది చేత

కొన్ని శ్రమలు ఎదుర్కొన్నాము. మాకు ఒక కుమార్తె బాబు ఉన్నారు. అమ్మాయికి వివాహం చేసిన తరువాత సేవ చేయాలని నిర్ణయించుకున్నాము. నేను నా బర్త ఇద్దరు పిల్లలు నా తల్లి కలిసి విశాఖ వెళ్ళాము. కొంత కాలం తరువాత మా తల్లికి అనారోగ్యం వచ్చి కొన్ని రోజుల తరువాత మరణించింది.

మా అమ్మ నా భర్త చేతిలో చేయి వేసి ఈ ప్రాంతం వద్దు కొవ్వూరు ప్రాంతం వెళ్ళండని చనిపోయింది. మోజెస్ పాస్టరుగారు మేము ఎవరమో తెలియకపోయినా సమాధి స్థలమునకు సొమ్ము చెల్లించి సమాధి కార్యక్రమం జరిగించారు. దేవుడు మమ్ములను సిగ్గుపరచలేదు. మా బంధువులు వచ్చి ఉంటే క్రైస్తవ సమాధి జరుగకుండ ఆటంకపరిచేవారు. క్రీస్తును నమ్మిన మా కుటుంబాన్ని దేవుడు సంరక్షించారు. కూతురు వివాహం కొరకు డబ్బు సమకూర్చి తరువాత సేవకు వెళ్లాలని అనుకున్నాము. పాపకు చాలా జ్వరం వచ్చింది. నా భర్తకు ఉద్యోగం లేదు నా దగ్గర డబ్బు లేదు. బిడ్డను ఆసుపత్రికి అంబులెన్సులో తీసుకెళ్ళాము. ఆమె కళ్ళు తెలచేసింది. నోటి నుండి నురగ వచ్చేది 3 రోజులు అలాగే జరిగింది. తలకు యంఆర్ఐ స్కానింగు చేయాలన్నారు. ముక్కులో పైపు పెట్టి మందు పొడరు చేసి పంపారు. గుండెపై నొక్కి ఊపిరి కొరకు ప్రయత్నించారు. నా బిడ్డ స్థితి చెప్పడానికి నోరు లేదు కళ్ళకు గంతలు కట్టారు. జ్వరం తగ్గలేదు. దురదృష్టవశాత్తు నా బిడ్డ ప్రభువు వద్దకు చేరింది. వాళ్ల నాన్నపై చేయి పెట్టి కళ్ళలో నీరుండగా కళ్ళు మూసి ప్రభువును చేరింది. చాలా దు:ఖపడ్డాము. ఆ సమయంలో ప్రభువు మాట్లాడారు. నా భర్తకు సేవా పిలుపు జ్ఞాపకం చేస్తూ నీకు బాబు ఉన్నాడని ధైర్యం చెప్పారు.

గతంలో ఓనరుగారికి డబ్బులివ్వాలి. కాని ఆయన మంచి మనసుతో డబ్బులు వద్దు మీరు సేవ చేయండని తెలిపారు. మేము దేవుని మాటను మీరినందువల్ల చాలా నష్టపోయాము. స్వంత ఆలోచనలతో



అజ్ఞానంలో ఉండి కష్టాలు కొని తెచ్చుకున్నాము. ఆయన మాట వినాలి. గర్విష్టుల గర్వం దేవుడు అణచివేస్తాడు. అనేకుల ఆత్మల భారం మా మీద ఉన్నదని తలంచి కొవ్వూరు సమీపంలో ఒక ఊరికి చేరాము. ఎలా సేవ చేయాలో తెలియదు. పాపను పోగొట్టుకున్న దిగులు వల్ల భోజనం చేయనందున థైరాయిడ్ వచ్చి బాగా లావ్వయ్యాను. నాకు శరీరం బలహీన మయింది. శరీరంలో మంటలు ఆరంభమయ్యాయి. బాత్‌రూముకు కూడ వెళ్ళలేకపోయాను. మా బాబు అక్కను పోగొట్టు కున్నందున నిరుత్సాహంగా ఉండేవాడు. మా బాబుకు పచ్చ కామెర్లు వచ్చి శరీరమంతా పచ్చగా మారింది. డబ్బులు లేవు. రాజమండ్రి దగ్గర పసరు మందు పోయగా వాడాము. మజ్జిగ పెసరపప్పు ద్వారా పత్యం చేసాడు. ప్రార్థించి సేవలో ఉంటానని సమ్మతించాడు.

ముగ్గురుతో సేవ ఆరంభమయింది. డాక్టర్లు నాకు ఆపరేషన్ చేస్తామన్నారు. నా భర్త బాబు సేవ దగ్గర ఉండగా నేను ఆసుపత్రిలో ఉన్నాను. నాకు మత్తు మంది ఇస్తే రెండు మార్పులు జరుగవచ్చు అన్నారు నాకు మతి స్థిరత ఉండదు లేకుంటే కాళ్లతో నడవలేవన్నారు. నా స్థితి చూచి నేను నా ప్రాంతంలో సేవ చేయలేను గనుక నన్ను తీసుకో లేదా పూర్తిగా స్వస్థపరచు అన్నాను. అద్భుతంగా దేవుడు స్వస్థత పరచగా మూడవ రోజు నేను నిలువబడగలిగాను. కుట్లు కూడా విప్పలేదు. చాలా నీరసంగా ఉన్న రోజుల్లో ఇంటి ఓనరు వాళ్ళు నా సామాను బయట పారవేసి ఇల్లు ఖాళీ చేయమన్నారు. ఇంటి ముందు మోకాళ్ళ లోతు నీళ్ళు ఉన్నాయి. నేను నడువలేని స్థితిలో ఉన్నాను. రాత్రంతా బయట పడుకున్నాను. మా ఇంటి దగ్గర కోమటివారు జాలి దయ కలిగి వారింట్లో నన్ను ఉంచుకున్నారు. ఆ పక్కనే 700రూపాయలకు అద్దెకు ఇచ్చారు. అనేక మంది ప్రార్థనకు వచ్చేవారు. పాత ఇల్లు ముందు చిన్నగా పాక వేసుకున్నాము. కాని పాత ఇంటివారు ఖాళి చేయమన్నారు. మా సామాన్లు రోడ్డుపై పడేసారు. ఆ రోజుల్లో లైలా తుఫాను వచ్చింది. గాలి వర్షంలో గది మధ్యలో ఉండి

గడిపాము. పాకలో చుట్టు చీరలు కట్టి అద్దె స్థలంలో సేవ ఆరంభించాము. ప్రక్కనే పందులు ఉండేవి, దుర్వాసన వచ్చేది. ఆ స్థలము దేవుడే సేవకు చూపాడు. నాకు వెన్నుపూస ఆపరేషన్ చేసిన రెండు నెలలకు జారి పడిపోయాను. మా నాన్న నాన్నమ్మ దగ్గర ఉండేవారు. నన్ను చూడాలని కోరగా నేను కదలలేని స్థితిలో ఉన్నాను. నా భర్త నన్ను తీసుకొని వెళ్ళారు. నేను చూచిన తరువాత నాన్న మరణించాడు. చాలా దూర ప్రయాణము చేసాము అనేక ప్రాంతాలలో దైవ సేవ కొనసాగించాము. బైకు మీద సేవకు వెళ్ళేవారము. కాలు చేయి పని చేయనపుడు చికిత్స ద్వారా బలపర్చబడి దైవ సేవలో పాల్గొన్నాను. నా బాబు ఇంటరు తరువాత కేరళలో బైబిలు కోర్సు చేసాడు. నాలుగు సంవత్సరాల కోర్సు చేసి ఉత్తర భారత దేశంలో రెండు సంవత్సరాలు సేవ చేసాడు. దేవుని పని చేయాలి అనేక మందిని దేవుని వైపుకు నడిపించాలని భారం కలిగి ఉన్నాడు.

పాపను గారాభంగా పెంచినా నాకు దక్కలేదు. బాబు దేవుని పనిలో ఉన్నాడని దూర ప్రాంతం పంపాము. ఎక్కువ లోకాన్ని ప్రేమించకుండా దేవుని ప్రార్థించాము. నేడు నందిగామ ప్రాంతంలో వివాహం చేయుటకు దేవుడు సిద్ధపరిచాడు. మాకు గృహం ఇచ్చాడు దాని మీద మందిరం కట్టాము. నా కుమార్తె లాంటి కోడలు లభించింది. కొల్పోయినవన్నీ సమకూర్చాడు. దేవుడు ఆదరించి చేరదీసాడు. తల్లిదండ్రులు లేనప్పటికీ నా ప్రభువు తల్లి, తండ్రి ప్రేమతో ఆదరిస్తున్నాడు. గతంలో నా భర్త ఎంత బాధించారో ఇపుడు అంత ప్రేమిస్తూ గౌరవిస్తున్నారు. మా సేవ అనేక ప్రాంతాలలో విస్తరించింది. ఎన్నో చేదు అనుభవాలు ఎదుర్కొన్ననూ ప్రభువు మేలులుగా మార్చాడు. నా సాక్ష్యం వివరించే ధన్యత కొరకు దేవుని స్తుతిస్తున్నాను. అందరిని దేవుడు దీవించును గాక. ఆమెన్



## 5. క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మంచి విద్యాభ్యాసం చేసాను సేవకుని వివాహమాడాను. మంచి బిడ్డలను పొందాను. రక్త కాన్సరు బాధించగా రాయవేళ్లురులో చికిత్స సమయంలో దేవుడు దర్శించి స్వస్థపరిచాడు. నేడు అనేకులకు ఆత్మల జాలరిగా ప్రభువును వెంబడిస్తున్నాను.

**శ్రీమతి వనజాక్షి గారు,**
**కాకినాడ**
**ఫోను : 203-919-9829**

మీరు చూడగా మీ హృదయము ఉల్లసించును మీ యెముకలు లేతగడ్డివలె బలియును యెహోవా హస్తబలము ఆయన సేవకులయెడల కనుపరచబడును యెషయా 66:14



**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనాలు. నా సాక్ష్యం ద్వారా దేవునికి మహిమ కలుగాలని వివరిస్తున్నాను. వినుచున్న వారికి ఆశీర్వాదకరంగా ఉండాలని నా ప్రార్థన. నా పేరు వనజాక్షి. నేను దైవ భక్తి కలిగిన కుటుంబంలో జన్మించాను. కాకినాడ ప్రాంతంలో నాగుల పల్లి అనే చిన్న గ్రామంలో జన్మించాను. నా తల్లిదండ్రులు ముందుగా విగ్రహారాధికులు తరువాత క్రీస్తును నమ్మారు. నన్ను క్రైస్తవ భయంలో పెంచారు. నాకు ఒక అన్నయ్య ఇద్దరు అక్కలు ఉన్నారు. అందరం మంచి క్రమశిక్షణలో పెరిగాము. నేను విద్యార్థుల రిట్రీటుకు వెళ్లగా వాక్యం విన్నపుడు పాపినని గ్రహించాను. నాలో అహంభావం, గర్వము, వేషదారణ ఉన్నట్లు గ్రహించాను. పశ్చాత్తాపంతో ప్రార్థన చేసాను. ఎఫెసీ 2లో ప్రకారం రక్షణ స్థిర పొందాను.

నేను బి.ఇ.డి కోర్సుపూర్తి చేసి నా స్వగ్రామంలో టీచరుగా ఉద్యోగంలో చేరాను, నేను ఉద్యోగంలో చేరిన తరువాత తనువు నాదిదిగో గైకొనుమి యో ప్రభువా అనే పాట ద్వారా ప్రభువు మాట్లాడారు. రక్షింపబడిన నాటి నుండి నేటి వరకు ప్రభువిచ్చిన వాక్యం ద్వారా బలపర్చబడుచున్నాను. ఇశ్రాయేలియులు ఆభరణాలు ధరించారు కదా నేను కూడ ధరించవచ్చు అనుకున్నాను.

కాబట్టి ఇశ్రాయేలీయులు హోరేబు కొండయొద్ద తమ ఆభరణములను తీసివేసిరి. నిర్గమ 33:6 ద్వారా ప్రభువు నాతో మాట్లాడారు. నా మనసాక్షి చేత ఒప్పించబడి నా ఆభరణములను తీసివేసాను. అప్పటి నుండి ఆభరణములు ధరించాలన్న ఆశ కలుగలేదు. 1982లో జోసఫ్ బెన్ని గారితో వివాహం జరిగింది. మాకొక కుమార్తె షారోన్ రోజ్. ఒక కుమారుడు మోజెస్ బెన్ని జన్మించారు చిన్న వయసులోనే రక్షణ అనుభవం పొందారు. నీటి బాప్తిస్మం కూడ తీసుకున్నారు, నేను కాకినాడలో హైస్కూలుకు బదిలీ అయ్యాను. ఆ స్కూలు విద్యార్థులకు అసిస్టెంటు, యన్‌సిసి ఆఫీసరుగా నియమించబడ్డాను. స్కూల్లో పని ఇంట్లో పని వల్ల చాలా నీరసమయ్యాను. నాలో రక్తము తక్కువైంది. నాకు వివిధ పరీక్షలు చేసిన తరువాత మల్లిఫల్ మైలోమా అనే రక్త క్యాన్సరు ఉందని తెలిపారు. రక్త కాన్సరు అని బయట పడిన వెంటనే వెల్లూరుకు చికిత్స కొరకు పంపారు. నా కుమార్తె అమెరికాలో భర్తతో ఉంటుంది. నా పరిస్థితి తెలిసన నా కూతురు తల్లడిల్లిపోయింది. కుటుంబమంతా ప్రార్థన చేయడం తప్ప వేరే దారి లేదన్నారు. నా కుమార్తె నా కొరకు ప్రార్థించి, స్వస్థత పొందుతావు అని ధైర్యనరచింది. అద్భుతంగా దేవుడు స్వస్థపరిచాడు, డాక్టరు ఆశ్చర్యపడ్డారు. దేవుడు నన్ను కనికరించాడు.

2008లో మరలా స్కూల్లో చేరాను. వాలంటరీ విరమణ ప్రయత్నించాను. 2011లో వాలంటరి విరమణ కొరకు అప్లై చేసాను. నా శరీరంలో గజ్జి పుండ్లు వచ్చాయి. సి.యం.సిలో పరీక్షలు చేసారు. ఏమి



లేదని పంపావేసారు, నా బిడ్డలకు వివాహాలు చేసాము. నా తల వెంట్రుకలు ఊడిపోయాయి. శరీరం నల్లబడింది. క్రీస్తు నన్ను మరలా స్వస్థపరిచారు. చాలా ఆరోగ్యంగా జీవిస్తున్నాను. 2022లో అమెరికాలో కుమార్తెను దర్శించు కృపనిచ్చారు. ఆరోగ్యంతో ఉండి నా భర్త గారి సేవలో సహకరిస్తున్నాను. నా కొరకు ప్రార్థించండి.

అనేక విజయాలు సాధించాను, అనుదినం నూతనంగా విశ్వాసంలో బలపడి ఆత్మీయ మేలులు పొందాను. ఈ రీతిగా ఈ జీవితం దిగ్విజయంగా కొనసాగింది. నా పట్ల నా తల్లిదండ్రులకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేరాయి.

**కుమార్తె మానోభావాల వివరణ :**

నా తల్లి పడుతున్న వేదన చూడలేకపోయాను. భయంకరమైన వ్యాధికి గురైనదని తెలిసిన రాత్రి దేవా ఎందుకింత కఠినమైన పరిస్థితి అనుభవించారని ఏడ్చాను. దిక్కుతోచని స్థితిలో దేవా అమ్మను స్వస్థపరచండి అమ్మను బ్రతికించండి అని రాత్రంతా ప్రార్థన చేసాను. దేవుడు స్వస్థపరుస్తాడని విశ్వాసం ఉంచాను. అమ్మకు ధైర్యం చెప్పాను. అమ్మను దేవుడు అద్భుత రీతిగా స్వస్థపరిచాడు.

**ఆమె కుమారుని మనోభావాలు :**

నా తల్లికి కాన్సరు అని తెలిసిన తరువాత చాలా కృంగిపోయాను. నేను చదువుకునే రోజుల్లో ఈ వార్త నన్ను చాలా బాధించింది. ఏమి చేయాలో తెలియని పరిస్థితి, నన్ను నేను దేవునికి సమర్పించుకొని కన్నీటితో అమ్మ స్వస్థత కొరకు ప్రార్థించాను. అందరం కలిసి ప్రార్థించాము.

**పాస్టరు జోసఫ్ బెన్ని గారి మాటలు :**

నేను నా కుమార్తె డాక్టరు గారి దగ్గరకు ఆతృతతో వెళ్ళాము. రిపోర్టు ఎలా ఉంటుందో అని ఆందోళన చెందాము. డాక్టరు గారు లోపలికి తీసుకొని వెళ్ళి అరగంట పాటు చర్చించారు. నీ భార్యకు రక్త కాన్సరు

వచ్చింది. దానిని మల్లిపుల్ మైలోమా అంటారు. అది తీవ్రమైన వ్యాధి అని తెలిపారు. నా భార్యను తీసుకొని కారులో రాయలేలూరు బయలుదేరాము.

నా భార్య నన్ను అడిగింది డాక్టరు గారు ఏమి చెప్పారని నా కన్నీళ్ళతో నిండిన కళ్ళతో జవాబివ్వలేకపోయాను. దేవుడు ఎందుకు ఇలా చేసాడు అని నాకుమార్తె నన్ను ప్రశ్నించింది. ఈ వ్యాధి నుండి బయటకు రావవడం కష్టమన్నారు. ఆసుపత్రికి చేరాము ఇది బయంకర వ్యాధి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యాధికి చికిత్స లేదని తెలిపారు. అందుకే రాయవేలూరు చేరాము. ఆమె బ్రతికే అవకాశాలు 10% మాత్రమే ఉన్నవి అన్నారు. చికిత్స తట్టుకోగలదా అని అడిగారు. చికిత్స కొరకు 10 లక్షలు కావాలన్నారు. చికిత్స సమయంలో నేను దగ్గర ఉండి చూసుకున్నాను. నిరాశలో నుండి ప్రార్థన చేస్తూ అపవాదితో పోరాడేవాడిని. దేశ విదేశాలలో ఎందరో కన్నీటి ప్రార్థనలు చేసేవారు. మన దేవుడు సజీవుడు నమ్మ దగినవాడు, సర్వశక్తి మంతుడు, ఆయన అసాధ్యమైనది ఏది లేదు. ఆయన చేసే ఆశ్చర్య కార్యాలు లెక్కించలేము. ఆమె రక్తం తగ్గిపోయింది ప్లెట్ లెట్లు పడిపోయాయి. కీమో థెరపి చేయాలన్నారు.

16 ఇంజక్షన్లలో 4 ఇంజక్షన్లు ఇవ్వగానే విరోచనాలు ఆరంభమయ్యాయి. అదే స్థితిలో పక్క బెడ్‌పై ఉన్న వ్యక్తి మరణించగా చాలా కృంగిపోయి కన్నీటితో ప్రార్థించాము. ఈ లోగా బి.పి. పెరిగిపోయింది. డాక్టరు నా బుజంపై చేయి వేసి ఏ పరిస్థితి అయినా సంభవించవచ్చు, ధైర్యంగా ఉండండి అన్నారు. ప్రతి దినం బాధ, వేదన ఉండేది నా బార్య జుట్టు అంతా ఊడిపోయింది. శరారమంతా నల్లగా మారింది, నాతో పాటు 25 సంవత్సరాలు జీవనం కొనసాగించింది. నన్ను నాబిడ్డలను ప్రేమతో చూసుకున్నది. ఈ వ్యాధి చాలా కృంగదీసింది. ఎంత పరిచర్య చేయాలో అంత చేసాను. ప్రభువే కన్నీటి ప్రార్థనల ద్వారా విశ్వాసంతో ధైర్యం నింపాడు.



**శ్రీమతి వనజాక్షి గారి మాటల్లో వివరణ :**

నాకు నీరసంగా ఉండి పరీక్షలు చేయించు వరకు తెలుసు తరువాత వెల్లూరు తీసుకొని వెళ్ళారు. అక్కడ అన్ని పరీక్షలు చేసి అడ్మిట్ చేసుకున్నారు 2007 ఆగష్టు 10వ తేది చికిత్స ఆరంభించారు. షగరు లెవల్స్ ఎక్కువ అయ్యాయి 2 గంటలకు ఒకసారి ఇన్సులిన్ వేసేవారు. నా శరీరం నల్లబడింది నా ఎముకలు నొప్పిగా ఉండేవి. ఎపుడైన విరిగిపోవచ్చని కుటుంబ సభ్యులకు తెలియజేశారు, వారు నాకు తెలియనివ్వలేదు. అద్భుతంగా వాక్యంలో నాకు ఎముకల గురించి తెలుపబడింది. వాగ్దానమిచ్చిన దేవుడు నా యెముకలను బలపర్చాడు. నా విశ్వాసమును సడలింపచేయాలని అపవాది పలురకాలుగా శోధించినా ప్రభువు నన్ను ఆదుకొని బలపర్చారు. ఆసుపత్రిలో చేరింది మొదలు మానసిక హింస, శారీరక వేదన అనుభవించాను. ప్రసన్నకుమార్ మా అన్నయ్య, వదినగారు నన్ను చూడడానికి వచ్చారు.

**ప్రశాంత కుమార్ గారి మాటలు :**

మేము ఆసుపత్రికి వెళ్ళి దర్శించాము. ఆమెకు విపరీతంగా విరోచనాలు అవడం వల్ల నీరసమయింది. ప్రభువు నా చెల్లి విశ్వాసాన్ని బలపర్చారు. సాతాను చాలా రకాలుగా శోధించారు. పరలోకంలో సంతోషం ఆమె ముఖంలో కనిపించింది. మరణించి తిరిగి లేచినట్లు నాకేమయింది అని అడిగింది. ఆమె పరలోకం దర్శించి తిరిగి వచ్చిందని నమ్మాము. ఆమె కుమార్తె షారోను చాలా ధైర్యపరచింది. చాలా నమ్మకంగా పరిచర్య ప్రార్థనా పూర్వకంగా అందించింది.

**ఆమె మాటల వివరాలు :**

ఆ రోజు రాత్రి 9 గంటలకు నాలో చల్లని ద్రవం స్రవించుచున్నదన్న భావం కలిగింది. క్రీస్తు రక్తం నాలో చేరి పరిశుద్ధపరచి స్వస్థపరచాలడని నమ్మాను. ఆ తరువాత డాక్టర్లు రక్త పరీక్షలు చేయగా 75% కాన్సరు

కణాలు మాయమైనట్లు తెలిపారు. చాలా అద్భుతం నా జీవితంలో దేవుడు చేయగా దేవుని స్తుతించాను. నా శ్రమలో కుటుంబ సభ్యులు నాకు చాలా అండగా నిలిచారు. నా కుమార్తె ప్రేమ ఆమె పరిచర్య విధానం వర్ణించలేను. అట్టి బిడ్డను దేవుడు నాకిచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నేను శారీరకంగా ఆధ్యాత్మికంగా చేయు పోరాటంలో నా కుటుంబం నాకు కొండంత అండగా నిలిచింది. నాకు కీమో థెరపి ఇచ్చారు. రెండవ సారి బోన్ మోరో పరీక్ష జరిపారు. ఆశ్చర్యకరుడైన రక్షకుడు నాకు అండగా ఉండగా 98% కాన్సరు బాగయింది. నాకు ఆశ్చర్యం ఆనందం కలుగగా దేవుని వందనాలు తెలిపాను. నేను నమ్మిన దేవుడు సజీవుడు నాలో కాన్సరును తొలగించాడు. మరలా అన్ని పరీక్షలు చేసారు. మరణం వాకిట్లో పొంచియున్నా నా దేవుడు దానిని నా దరికి చేరనివ్వలేదు.. గతంలో చాలా నీరసించి 10 కేజిలు బరువు తగ్గాను. నా శరీరం నల్లబడింది. నా తల వెంట్రుకలు ఊడిపోయాయి. 20 రోజల వరకు ఆహారం తీసుకోలేక పోయాను. చాలా బలహీనమై పోయాను. ఆ రోజుల్లో అందరి ప్రార్థనలు నాకు ప్రాకారంగా నిలిచాయి. నా సర్వస్వం దేవునికి సమర్పించినా నా ఋణం తీరదు.

**క్యాన్సరు డాక్టరు ఇచ్చిన రిపోర్టు వివరాలు :**

నా జీవితంలో జరిగిన అద్భుతం డాక్టర్లను కూడ ఆశ్చర్యపరచింది. డాక్టర్ విక్టర్ మ్యాథుస్ గారు చెప్పిన వివరాలు ఏమనగా 2007లో సి.యం.సికి వచ్చిన రోజుల్లో చాలా రోగగ్రస్తురాలిగా ఉండేవారు. కిమో, బోన్‌మోరో మొదలైన చికిత్సల ద్వారా పూర్తి స్వస్థత పొందారు. దేవుడే ఆమెను స్వస్థత పరిచారు. దేవుడు ఆమెకు మంచి ఆరోగ్యం, ఆయుష్షు ఇవ్వాలని నా ప్రార్థన.

డాక్టరు స్పర్జన్ గారి మాటల్లో వనజాక్షి గారు కాకినాడ నుండి రక్త కాన్సరుతో మా ఆసుపత్రికి వచ్చారు. చికిత్సలో భాగంగా పరీక్ష చేసిన



తరువాత రక్త కాన్సరు అని నిర్ధారణ చేసాము. కొమో థెరపీ చేసాము. 5 నెలలుగా మరణపు అంచుటకు చేరి ఇపుడు పూర్తిగా స్వస్థత పొందారు.

డాక్టరు వర్మగారి మాటల్లో

గతంలో ఆమెను పరీక్షించి సి.యం.సికి పంపాను. అక్కడ మంచి చికిత్స పొందారు. భగవంతుని ఆశీర్వాదం వల్ల పూర్తి స్వస్థత పొందారు. భగవంతుని ఆశీర్వాదం వల్ల మరింత కాలం ఆయురారోగ్యాలు పొందాలని నా కోరిక.

సోషల్ వర్కరు గారైన పద్మాకర్ గారు జారెడు కుర్చిలో సి.యం.సి ఆసుపత్రికి తానే స్వీకరించి తెచ్చారు. ఆమె స్థితి చాలా బలహీనంగా ఉంది అన్నారు. తిరిగి ప్రాణం వెళ్ళుట దేవుడు చేసిన అద్భుతం అన్నారు. క్రైస్తవ డాక్టరుకు దేవుడే జ్ఞానమిచ్చి చికిత్స చేయించారు అని సాక్ష్యమిచ్చారు. యోహాను గారు తుని నుండి వచ్చారు, వనజాక్షి గారిని దేవుడు అద్భుతంగా కాపాడారని ప్రభువును స్తుతించారు. వనజాక్షి గారు వారి పరిచర్యలో ఇపుడు అనేక రోగుల కొరకు ప్రార్థిస్తున్నారు. బలమైన శక్తివంతమైన సేవ చేస్తున్నారు. ఇటివల భర్త గారితో కుమార్తె దగ్గరకు అమెరికా వచ్చి యు.ఇ.సి.యఫ్ చర్చిలో ఇంకా అనేక సంఘాలలో వాక్య పరిచర్య మరియు సాక్ష్యం పంచుకున్నారు. స్థానిక విశ్వాసులను దేవుడు బలపర్చారు. వీరి సేవను దేవుడు దీవించాలని ప్రార్థన చేయగలరు.

అందరిని దేవుడు దీవించును గాక. ఆమెన్

# 6. హైందవ కుటుంబంలో జన్మించాను. వివాహమైన తరువాత కడుపులో బిడ్డను పోగొట్టుకొని గర్భ స్రావాలతో దిగులుగా ఉండగా మా చెల్లి పాస్టరు గారిని పరిచయం చేసారు. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. ఇద్దరు మగ బిడ్డలు కలిగారు. 10, 12 సం॥లో కాలువలో పడి మరణించగా దేవుని ఆశ్రయించి ఆదరించబడి సాక్షిగా జీవిస్తున్నాను

**సిస్టరు వెంకట లక్ష్మీ గారు,**

**కాకినాడ ఫోను : 9640900546**

ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా, నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును నీలములతో నీ పునాదులను వేయుదును. యెషయా 54:11



**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనాలు. నా పేరు వెంకటలక్ష్మీ. నాకు ఇద్దరు మగ పిల్లలు కలిగారు. 10, 12 సంవత్సరాల వయసులో అనుకోని విధంగా కాలువలో పడి మరణించారు. ప్రమాదవశత్తు ఇద్దరు బిడ్డలను ఒకేసారి కొల్పోయాను. నేను విగ్రహారాధన చేసేదాన్ని పూజలు చేసేదాన్ని నా చెల్లి స్థానిక పాస్టరు గారి కుమార్తె గనుక నా చెల్లి నాకు సువార్త బోధించగా నేను క్రీస్తును నమ్ముకున్నాను. తనకు వివాహమయిన తరువాత నా భర్తకు సోడాబుడ్డి పగిలి ఎడమ కన్ను గుడ్డిగా మారింది. చాలా బాధపడ్డాను, పాస్టరు జోసప్ గారు, ఆమె సతిమణి వనజాక్షి గారు చాలా ప్రేమగలవారు అని మా అన్న నాకు పరిచరయం చేసాడు. పుడపుడు చర్చికి వెళ్ళి ప్రార్థన చేయించుకునే



దానిని. వారు నన్ను చాలా ధైర్యపరిచేవాళ్ళు. విగ్రహారాధనతో పాటు క్రీస్తును నమ్మి అంతా ఒక్కటే అని భావించేదాన్ని. నాకు గర్భ కావాలని కోరి ప్రార్థించుచుండగా యేసు ప్రభువు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. నీవు చేస్తున్న విగ్రహారాధన మంచి కాదు, యేసే నిజమైన దేవుడు సజీవుడు ఆయనను నమ్ముకోవాలని తెలిపాడు. వాక్యం ద్వారా నేను గ్రహించగలిగాను. అప్పటి నుండి ప్రార్థించుటకు ఆరంభించాను. ఆ తరువాత నెలకు గర్భవతినయ్యాను. ఒక బాబు పుట్టాడు ఆ తరువాత రెండుసార్లు గర్భస్రావం అయింది. ఆ తరువాత మరలా బాబు పట్టాడు. క్రీస్తును వెంబడించసాగాను. పాస్టరు గారు ఇద్దరు పిల్లలకు పేర్లు పెట్టారు. మేము జగ్గంపేటలో ఉండేవారం. తరువాత కాకినాడ వచ్చి స్థిరపడ్డాము. చిన్న పని చేసుకునేదాన్ని అంగనువాడిలో ఆయాగా చేరాను. జి.ఒ. వచ్చింది, బి.ఎ. చదివాను టీచరుగా ప్రమోషను వచ్చింది. నా భర్తకు కన్ను లేనందున నాకు ఉద్యోగం లభించింది. బెరాకా మందిరాకి వెళ్ళి ప్రార్థనలు చేసేదానిని. పిబ్రవరి 6 తేది నా బిడ్డలు ఇద్దరు బిడ్డలను సండేస్కూలుకు పంపేదాన్ని. దేవుడు మమ్ములను పోషిస్తున్నాడు. నాకు బిడ్డలను దేవుడే ఇచ్చారు గనుక వారు దేవునిలో పెరగాలని దేవుని జ్ఞానం వారు నేర్చుకోవాలని చాలా ఆశించేదాన్ని డిసెంబరు 18 తేది చిన్న బాబు పుట్టాడు. గర్భాలు సరిగా నిలువనపుడు దేవుని ప్రార్థించగా ఇద్దరు మగ బిడ్డలను ఇచ్చాడు. దేవుని కాపుదల కొరకు నిత్యం ప్రార్థించేదాన్ని. గర్భఫలం దేవుడిచ్చిన బహుమానం ఆయన ఇస్తేనే పిల్లలు కలిగారు.

బిడ్డలిద్దరిని ఒకేసారి కోల్పోవుట :

మొదటి ఆదివారం చర్చికి వెళ్ళాను బిడ్డలు సండేస్కూలులో ఉన్నారు లేదా ఆడుకుంటున్నారని నమ్మాను. నేను ఆదివారం ఇల్లు చేరిన తరువాత బిడ్డల కొరకు కనిపెట్టాను సమీపంలో ఉన్న కాలువలో పడి మరణించారని తెలిపారు. అధిక దుఖం భారంతో కృంగిపోయాము. దేవుని సన్నిధిలో గడిపిన నాకు దేవుడు ఈ దు:ఖం కలిగించినందుకు ఏడుపు

ఆగలేదు. ఏమి ప్రశ్నించలేక మోకరించి ప్రార్ధన చేసాను. ఎవరైనా నా బిడ్డలను తీసుకెళ్ళారా అని భ్రమపడ్డాను. ఫైర్ పనివాళ్ళు బిడ్డలు బురదలో బోర్ల పడి ఉండగా చూచారు. పిల్లలు 7వ నెలల్లో పుట్టారు కాబట్టి బలహీనంగా ఉండేవారు. డెంగ్యు జ్వరం వచ్చినపుడు దేవుడు బ్రతికించాడు ఈ సమయంలో ఎందుకు ఈ పరిస్థితి కలిగింది. నేను బిడ్డల ఆరోగ్యం విషయంలో ఏనాడు నిర్లక్ష్యం చేయలేదు. ఆరోగ్యం బాగలేకుంటే ఎమర్జెన్సిలో చేర్పించి వైద్యం చేయించాము. ఈ మరణ వార్త విన్న సంఘస్తులకు పాస్టరు గారికి నేను సరిగా తెలియదు. ఒక సారి సాక్ష్యం చెప్పాను. అది మాత్రమే తెలుసు. నా బిడ్డలను ఒక రోజు రిట్రీటులో చేర్పించాను 2021 డిసెంబరులో పాల్గొన్నారు. 2022 ఫిబ్రవరి 6 న మరణించారు. సంఘం ఎంతో ఆదరించింది. వారి ప్రేమను మాటల్లో వర్ణించలేను. నా పేరు చాలా మందికి తెలియదు.

పిల్లలు జనవరిలో వాగ్ధానాలు పొందారు

నేను నేనే మిమ్ములను ఓదార్చువాడను, దీర్ఘాయుష్మంతులుగా చెసెదను. దేవుడు వారి మరణం వరకు కాపాడుతూ వచ్చారు. వారి ఆరోగ్యం విషయంలో చాలా శ్రద్ధ వహించేవారం. పిల్లలను అంబులెన్సులో తీసుకెళ్ళి పోస్టుమార్టం చేయించాము, పాస్టరు గారు మా దగ్గర ఉన్నారు. సమాధి పెట్టె, సమాధి కార్యక్రమాలు వారే చూచుకున్నారు. ప్రతి దినం దేవుడు ఆహారం అందించారు. ఇద్దరు పిల్లలు ఆడుతూ పాడుత ఉండేవారు. ఉదయం మొదటి ఆరాధనకు సిద్ధపడి వచ్చేవారు. నా జీవితంలో ఇట్టి విషాదాన్ని ఎందుకు అనుమతించాడని ఆలోచిస్తూ ఉంటాను. డెంగ్యు జ్వరం వచ్చినపుడు కాపాడాడు ఈ సారి కాపాడలేకపోయారా అని ఆలోచించాను. సాక్ష్యం చెప్పుటకు మారెడిపల్లి పాస్టరు గారితో వెళ్ళాను. పిల్లలు క్రిస్టమస్ కార్యక్రమాల్లో, వి.బి.యస్ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. గతంలో ఆట ఆడుకునే కారు కావాలని అడిగారు. పిల్లలు ఆయాసం ఉన్నందుకు చల్లని పదార్థాలు పెట్టెదాన్ని కాదు. చిన్న బాబు చదువు క్లాసులో



ఫస్టు వచ్చేవాడు. ఎవరో ఖరిదైన చాక్లెట్లు ఇచ్చారు నా పుట్టిన రోజు చర్చిలో పంచాలని అడిగాడు. చాలా తెలివిగా మాట్లాడేవాడు అంతగా ప్రేమించిన బిడ్డలను దేవుడు తీసుకొని వెళ్ళాడు. కాని ప్రభువే నన్ను ఆదరిస్తున్నారు. కాకినాడ వచ్చి ఇద్దరు బిడ్డలను పోగొట్టుకున్నావు దేవుడు నీకు అన్యాయం చేసాడని బంధువులు నిందించారు. చర్చికి వెళ్తె దేవుడు చూడగలడా పిల్లలను పట్టించుకోలేకపోయావా అన్నారు. నా హృదయంలో చాలా కృంగిపోయాను నా భర్త కూడ నన్ను నిందించారు. నేను దేవునికి వ్యతిరేకిని కాలేదు ఆయన చిత్తానికి లోబడ్డాను. నేను భరించగలను కాబట్టి దేవుడు నాకు ఈ బాధ ఇచ్చాడని తలంచాను. ఈ సాక్ష్యం శ్రీకాకుళంలో పి.ఎ. స్వామి గారి మందిరంలో చెప్పాను. వారి దగ్గర నెహ్రూగారు వివరాలు తీసుకొని నన్ను ఇంటర్వ్యూ చేసారు.

పాస్టరు పి.ఎ. స్వామి గారి మాటలు :

ఒక గొప్ప సాక్ష్యం వివరించగలను. ఒక తాపిమేస్త్రీ భార్య వెంకటమ్మ గారు అంగన్‌వాడిలో పని చేస్తున్నారు. కొత్తగా క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. వారికి 10 సంవత్సరాలు, 12 సంవత్సరాలు గల బిడ్డలు ఉన్నారు. ఆమె ఫిబ్రవరి మొదటి వారం ప్రభువు బల్ల కొరకు సిద్ధపడి మందిరానికి వెళ్ళారు. బిడ్డలు సండేస్కూలులో ఉన్నారని తలంచగా వారు కొనేరులో పడి మరణించారు. వెంటనే టివి9 వాళ్లు వారి ఈ విధంగా మరణించారని క్రైస్తవ్యం గురించి చెడ్డగా ప్రచారం చేసారు. పోలిసులు స్థానికులు పలు విధాలుగా మాట్లాడుచుండగా వారి తల్లిదండ్రులకు ఏ విధంగా జవాబు ఇవ్వాలో అర్థం కాలేదు. వారు ధుఖంలో ఏమి మాట్లాడ లేకపోయారు. వీరు ప్రభువును నమ్ముట బంధువులకు సమ్మతంగా లేదు. ఆమె మాటలను స్థానిక పాస్టరు గారి రికార్డు చేసారు. నేను బెరాకా చర్చికి వెళ్లగా ఆమె సాక్ష్యం నాకు వినిపించారు. ఆ వీడియో చూచి దేవుని బిడ్డలు ఇంత నిబ్బరంగా ఉండగలరా? ఇద్దరిని ఒకే సారి పోగొట్టుకున్నది

ఆమె మాటల్లో : నేను దేవునికి ప్రతిరోజు ప్రార్థించేదాన్ని, ప్రభువా నీకు దగ్గరగా నీ జ్ఞానంతో జీవించాలి అని చేసిన ప్రార్థనల ఫలితంగా బిడ్డలు శారీరకంగా దూరమైనా ఈ లోకంలో పెద్దవారై పాపాలు చేసి భ్రష్టులయ్యే దాని కన్నా దేవుని దగ్గర ఉండుట మాకు సంతోషమే అని తెలిపారు. టి.వి. వారికి మాటలు రాలేదు. వారి సామాను సర్దుకొని వెళ్ళిపోయారు. నా జీవితంలో దేవుడు అన్యాయం చేసాడని తలంచలేదు. ఆయన న్యాయవంతుడు, ఆయన ఎవరికి అన్యాయం చేసే దేవుడు కాదని ఇంటర్వ్యూలో చెప్పాను. పిల్లలు పుట్టకుండ ఆపరేషను అయింది కానీ టెస్టుట్యూబ్ ద్వారా పిల్లలు కలుగవచ్చని విశాఖపట్నం డాక్టర్లు అభయ మిచ్చారు. మాకున్న ఇల్లు అమ్మి మరలా బిడ్డలను పొందే ప్రయత్నంలో ఉన్నాము. ప్రభువు మాపై దయతలచి ఒక బిడ్డను ఇస్తే చాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ సాక్ష్యం చదివిన వారంతా మా కొరకు ప్రార్థించండి. మా ఆదరణ కొరకు ప్రార్థించండి. విగ్రహాలు వదులుకొని సజీవుడైన దేవుని న్యాయవంతుడని, ప్రేమా స్వరూపియని నమ్మాము. ఆయనే మాకు అండగా ఉన్నారు. ప్రభువు మిమ్ములను దీవించునుగాక. ఆమెన్



## 7. ప్రభువును వెంబడించని రోజుల్లో యవ్వనంలో ఉండగా నన్ను పేరు పెట్టి సేవకు పిలిచారు ఆయన పిలుపు వల్ల కృపకు ప్రేమకు సాటి ఎవరు లేరని పేదస్థితిలో పాట రాసాను. సేవలో దేవునికి సాక్షిగా జీవిస్తున్నాను.

**సిస్టరు బెన్ని జాషువ గారు,**
**చెన్నయి, తమిళనాడు**
**ఫోను : 845-267-8003, 914-346-5069**

భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను. యెషయా 41:10



**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనాలు. నా పేరు బెన్ని జాషువ తమిళనాడులో పేదకుటుంబంలో జన్మించాను. 2006 ఫిబ్రవరి 6న ప్రభువుకు సమర్పించు కున్నాను. 15 సంవత్సరాలుగా సేవలో ఉన్నాను. ఒక రోజు నేను మోటరు బైకు నడిపే సమయంలో రోడ్డు చాలా రద్దీగా ఉంది. అపుడు దేవుని స్వరం విన్నాను నీవు ఎక్కడికి వెళ్తున్నావు. నీ జీవితంలో నీ పిలుపు మర్చిపోయావా? నీవు నా సేవకు సమర్పించుకో అన్న స్వరం ఇప్పటికీ నా చెవులలో వినిపిస్తుంది. నేను సంఘకాపరి కుటుంబంలో జన్మించలేదు. పాటలు పాడేవాడిని కాదు దేవుడు పిలిచాడు ఆ స్వరం విన్న వెంటనే రోడ్డుపై బైకు ఆపాను. ఆ మురికి రోడ్డుపై మోకరించాను. నేను అక్కడే పాట రచించాను. నీవెవరివో నీకే తెలుసు, నిను పోలిన వారెవరు ఆ పాట రాసాను. దేవుని పిలుపు కృప పొందుటకు నేనేమి చేయలేదు. అయితే దేవుడు మనలను ప్రేమతో కోరుకున్నాడు. దేవుని పిలుపు అందుకున్నపుడు నీవు స్పందిస్తే ఆయన కొరకు ఒక్క అడుగు ముందుకు వేస్తే యేసయ్య

వేయి అడుగులు ముందుకు వేస్తారు. నా తల్లిదండ్రులు ధనవంతులు కాదు, నా పరిచర్య ప్రారంభంలో చిన్న గదిలో అందరం నివసించేవారం. వర్షం నీరు గదిలో నిండిపోయేది. ఆ రోజుల్లో ఈ పాట రాసాను. అంతా సౌకర్యంగా ఉంటే బ్రతకడం వేరు, కాని వ్యతిరేక పరిస్థితుల్లో ఎక్కువ ఆరాధించేవారంగా ఉండాలి. అప్పుడే మనం ఆత్మీయంగా బలంగా ఉండగలము. ఎందరో మనలను నిరుత్సాహపరిచే సమయంలో ఈ పాట రాసాను.

నశించుటకు ఎందరో వేచియున్నను నశింపని పిలుపు నన్ను కాపాడెను, ద్రోహము నిందల మధ్య నడిపించినను నీ నిర్మల హస్తము దాచియుంచెను.

యజమానుడా నా యజమానుడా నన్ను పిలచిన యజమానుడా

నన్ను నడిపించే యజమానుడా, నీ పిలుపు వల్ల నేను నశింపలేదు నీ ప్రేమ ఎన్నడు విడువలేదు నీ కృప కాచుట వల్ల జీవించుచున్నాను.

నీ ప్రేమ సాటి ఎవరు లేరు,

మనుషులు మూసిన తలుపులు కొన్ని అయిననూ

నాకై నీవు తెరచినవి అనేకములు

నా వేదనలో పరుగెత్తగా నన్ను వెంటాడి నడిపించావు.

నీ సేవ చేయించావు నా ఆధారమా నా దైవమా

పిలచిన నీ పిలుపుకు కారణం నీ పిలుపు వలన నేను నశించిపోలేదు

నీ ప్రేమకు సాటి లేరు ఈ పాటనే నా సాక్ష్యము.

నీవు పరిమితమైన ఆశీర్వాదాల గురించి ప్రార్థించవద్దు పరిమితులు లేని ఆశీర్వాదము దేవుడు దయచేస్తాడు. నీ కొరకు మహిమానిత్వమైన పరిచర్య ఇవ్వగలడు. గతంలో పాసుపోర్టు అప్లై చేసుకోవడానికి 2500 డబ్బు లేదు. కొన్ని సంవత్సరాలు డబ్బు కొరకు కనిపెట్టాను. విమానాశ్రయం



కంపౌండు చేరి ఒక్కసారి విమానం ఎక్కాలని అడిగాను. 25 దేశాలకు పైగా విమానంలో ప్రయాణం చేసే ధన్యనిచ్చారు. ప్రభువా నీ చేస్తానని తీర్మాణం చేసుకున్నాను యూత్ మీటింగులకు వెళ్లడానికి 2రూపాయలు లేక 5 కీ.మి. నడిచి వెళ్ళాను 5 కి.మి. నడిచివచ్చాను. చందా 50 పైసలు వేసేవాడిని. నా స్నేహితులు బైకు నడిపేవారు నేను నడిచి వెళ్ళేటపుడు దాక్కునేవాడిని. 2 రూపాయలు లేవా అంటారని భయపడేవాడిని. డబ్బులంటే మంచి డ్రసు వేసుకుంటే బైకు ఉంటనే లెక్క చేసేవారు. దేవుడు తోడుగా ఉండి నడిపించాడు. అదే రోడ్డుపై కొన్ని సంవత్సరాల తరువాత నా పోస్టరును బోధకుడినిగా సిద్ధపరిచాడు. నాకొరకు ఎన్నో తలుపులు తెరచి దీవించారు. నా ఆధారము నా దైవము పిలిచిన పిలుపు ఉన్నతమైనది. దేవుడు నమ్మదగినవాడు మిమ్ములను దు:ఖపరచడానికి చెప్పడం లేదు. మనుషులకు మాత్రమే భావోద్రేకాలు ఉంటాయి. ఒక రోజు కుర్చొని రాస్తే మాటలు రావు.

దేవుని సన్నిధిలో విరిగి నలిగిన హృదయంతో మోకరించగా అవమాన పరిస్థితిలో మంచి పాటను ఇచ్చారు. దైవ సేవలో దేవుని సేవించాలన్న ఆశ ఉంటుంది. ఉల్లిపాయ టమాట తెలుసు కదా కత్తితో కోయగా కట్ అయిపోతుంది. మన పదును పెట్టబడిన కత్తిలాగ జీవించాలి. లోకానికి మనం ఆశీర్వాదకరంగా ఉండాలి. ఉపయోగకరంగా ఉండాలి. సమస్యలు ఎక్కువైతే దేవుని బలం అధికంగా పొందగము. సమస్యలు ఎంత ఉంటే అంత కృప మనకు లభిస్తుంది. విజయం దేవుడు దయచేస్తాడని నమ్మాలి. గతంలో విబియస్‌కు వెళ్ళేవాడిని రస్నాతో పాటు బిస్కెట్లు ఇచ్చేవారు. దేవుడు మనతో మాట్లాడిన సమయంలో ఏమి చేయాలి. ప్రవక్తల ద్వారా దైవసేకుల ద్వారా తల్లిదండ్రుల ద్వారా మాట్లాడగలరు. వెంటనే ఆయన పిలుపుకు నేను స్పందించాను. నీవు దేవుని మాట వింటే పరలోకం నిన్ను గౌరవిస్తుంది. నా పక్కన మురికి వాసన వచ్చే దగ్గర దేవుని స్వరం విన్నాను. రోడ్డుపై దేవుని స్వరం విన్నపుడు అక్కడే మోకరించాను. ఎవరిని

లెక్క చేయలేదు చిన్న ప్రార్థన సమర్పణతో చేసాను. మన ప్రార్థన అర్పణతో కూడినదైతే సంతోషంగా మార్చగలడు. మహిమ కరమైన ఆశీర్వాదం దేవుడిస్తాడు. కరోనా సమయంలో ఆశీర్వాదకరంగా ఉంచాడు. ఎందుకు పరుగెత్తుతున్నానో మర్చిపోయాను. అమ్మ నన్ను షాపుకు పంపి సరుకులు తెమ్మంది. చాక్లెట్లు చూచి సరుకులు తేవడం మర్చిపోయాను. దేవునిపై ఆధారపడమన్నాడు. నేను 12 రోజుల్లో బైబిలు ముగించాను. రోజుకు 12 గంటలు చదివేవాడిని. పూర్తి చేయాలని కాదు గాని దేవునితో సమయం గడపాలని కోరుకున్నాను. నా పాటలు ప్రజాదరణ పొందాయి. క్రీస్తు జయం ఏ రీతిగా ఇస్తాడో గ్రహించుకోవాలి. నేను దేవునిపై ఆధారపడుట కారంభించాను. దేవునిపై ఆధారపడుట వల్ల ఎత్తైన ఉన్నత స్థలములలో నిలుపుతాడు. దేవుని బలం మీద ఆధారపడాలి.

నన్ను బలపర్చువానియందే సమస్తం చేయగలను. ఫిలి 4:13

నీ జీవితంలో దేవునిపై ఆదారపడాలి. క్రీస్తు ద్వారానే గొప్ప కార్యములు సాధ్యం అవుతాయి. నీ సామర్థ్యంతో కొంత దూరం పోగలవు కాని దేవుని సామర్థ్యంతో అపరిమితంగా సాగిపోగలవు.

యరోబాము ఇశ్రాయేలీయుల రాజు యూదా వారు 4 లక్షలున్నారు. ఇశ్రాయేలియులు 8 లక్షలు ఉన్నారు. యరోబాము గొప్ప శూరులను కలిగియున్నాడు. ఓడిపోయేది యూదావారన్నారు. ఇశ్రాయేలు వారు యూదా వారి యెదుటనుండి పారిపోయిరి. దేవుడు వారిని యూదా వారిచేతికి అప్పగించినందున అబీయాయును అతని జనులును వారిని ఘోరముగా సంహరించిరి. ఇశ్రాయేలు వారిలో అయిదు లక్షలమంది పరాక్రమశాలులు హతులైరి. ఈ ప్రకారము ఇశ్రాయేలువారు ఆ కాలమందు తగ్గింపబడిరి గాని యూదావారు తమ పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించిన హేతువుచేత జయ మొందిరి. 2దిన 13:18



యూదావారు దేవునిని ఆశ్రయించి విజయం పొందారు. నా పరిచర్యను మొదలు పెట్టినపుడు ఎవరు నాకు తోడు రాలేదు. దేవుని మీద ఆధారపడ్డాను నేడు ఎందరో అభిమానులున్నారు. తమిళ పాటలు వినువారు 2 లక్షల మంది ఉన్నారు కాని తెలుగు పాటలు రాయడానికి ఆరంభించాను. నిన్ను అవమానపర్చినవారు సిగ్గునొందుదురు. నేను గతంలో ఇంజనీరుగా పని చేయాలని తలంచాను. కాని దేవుని స్వరానికి లోబడి దైవ సేవ చేయ దలిచాను. నన్ను సేవకు పిలిచినవాడు నమ్మదగినవాడు, మనము పోవు మార్గము క్లిష్టమైన దేవునిపై ఆనుకొని జీవిస్తే విజయమిస్తాడు. ఎన్నడు సందేహపడరాదు. దేవుని ప్రణాళిక మీద ఆదారపడాలి. ఆ పిలుపును నిర్లక్ష్యం చేస్తే పాటలు రాసేవాడిని కాదు. మన జీవితం ఏపాటిది? ఎందరో తలాంతులు గలవారు, విద్యావంతులుండగా నన్ను ఎందుకు పిలిచాడో గ్రహిస్తే ఎంత గొప్ప దీవెన నాకచ్చారని కృతజ్ఞతతో, ఆరాధనతో దేవునిని సేవించగలుగుతున్నాను. దేవుడు ఎందుకు దీవిస్తాడో నాకు అర్థం కాదు దేవుని ప్రణాళికను గ్రహించేవారంగా ఉండాలి. నా హృదయంలో సేవా భారం పెట్టాడు వారు విన్న వినకపోయినా పాటలు పాడతాను అది నా నడిపింపు మనుషుల మాటలను అధిగమించాలి. దేవుని స్వరంపై ఆధారపడాలి. మార్గం ఎంత క్లిష్టంగా ఉన్నా ఆయన కృప అభిషేకము మన మీద ఉంటుంది. అనేక ప్రాంతాలలో సాక్షిగా ఉండగలము. అన్నింటిలో ప్రశస్తమైనది దేవుని పిలుపు అని నమ్మాలి. దేవుని కృపను బట్టి పరలోకం నీవెంట ఉన్నదని ఆశ్చర్యపడగలవు. జీవితంలో అతి సామాన్యుడనైన నన్ను బలమైన గుర్తింపు గల సాక్షిగా ఉంచి అనేక ప్రాంతాలలో ఘనంగా బోధకునిగా చేసిన దేవునికి సదా ఋణస్తుడనై యున్నాను.

గమనిక:

బన్ని జాషువ గారు తమిళ ప్రాంతానికి చెందినవారు ప్రభువు స్వరంతో పిలిచి సేవ చేయించుకుంటున్నారు గొప్ప అర్థవంతమైన పాటలు రాసారు.

1. 2021లో నీ కృపయే

నను పిలిచిన దేవా నీవు లేనిదే నేను లేనయా

నేను జీవించునది నీ కృపయే చాలు

2. నీవు చూచువాడవు యెహోవా యీరే యెహోవా నీవే కలలన్ని తీర్చువాడవు. ఊహించువాటికన్నా

3. 2020లో రాసిన పాట

ఆయనే నీళ్ళపై నడిపించాడు గాలి సముద్రమును గద్దించెను

మృత్యుంజయుడై నిత్యం జీవించెను కాపాడు దేవుడు ఆయనే

రక్షించు దేవుడు ఆయనే

4. 2022లో రాసిన పాట

నీ పిలుపు వలన నేను నీ ప్రేమకు సాటి లేదు

నీ కృప కాచినందున

5. నేను నడచిన భూమి కంపించి కూలిపోయినా

నశించి పోయిన నాకు నీ రక్షణ నాకు ఆధారము

నేను నమ్మివారు ఒక్కరు లేకపోయినా నమ్మెదను నాయేసు మాత్రమే

6. 2019లో నిను పోలినవారెవరు మేలు చేయు దేవుడవు నిన్నే నమ్మితినయ్యా నీవే నా జీవితమునకు ఆధారముగా చేసుకొంటివి.

7. బంగారం అడుగలేదు, వజ్రాలను అడుగలేదు

ఆస్తుల్ని అడుగలేదు అంతస్తులు అడుగలేదు

దేవుని పిలుపు మేరకు తెలుగులో తమిళంలో అర్థవంతమైన పాటలతో విశ్వాసులను ప్రోత్సహిస్తూ దేవునిని మహిమ పరచుట విశేషము. తన జీవితంలో ఇచ్చే సందేశరేమిటంటే దేవునిపై ఆధారపడాలి. దేవుని స్వరం విని దేవుని ప్రణాళికకు లోబడాలి. సాక్షిగా జీవించాలని దేవుని కృపను తోడుగా ఇస్తాడు. దేవుడు ఈ సాక్ష్యం దీవించును గాక. ఆమెన్



## 8. అన్య కుటుంబంలో జన్మించాను. తండ్రి తాగుబోతుగా ఉండగా నా కుటుంబం చాలా పేదరికం అనుభవించాము. నా తల్లి ప్రార్థన వల్ల విశ్వాసిగా మారాను. కాన్సరు రోగంతో ఉండగా దేవుడు స్వస్థపరిచాడు. స్వస్థత వరమిచ్చారు. ఆత్మ జాలరిగా ఉన్నాను.

సిస్టర్ కొర్నేలి గారు,

మద్రాసు

ఫోను : 9171362727

**1. పరిచయం:**



ప్రభువు నామమునలో వందనాలు నా సాక్ష్యము సాక్షి దీపాలు అనే శీర్షిక ద్వారా మద్రాసులో ఇంటర్వ్యూ ద్వారా ప్రభువు మహిమార్థం ప్రచురించు అవకాశం కలిగినందుకు దేవుని స్తుతిస్తున్నాను. నేను చెన్నైలో ఉంటున్నాను. అన్య కుటుంబంలో జన్మించాను. మా ఇంటి పేరు గోవిందులు, అమ్మది బెంగళూరు. ఆమె క్రీస్తను నమ్మిన విశ్వాసి, నాన్న పూజ చేసి ఇచ్చినా ఏనాడు పూజకు సహకరించలేదు, ఆమె ప్రార్థించుకునేవారు. మాది 6 మంది అన్నదమ్ములు గల పెద్ద కుటుంబం. 8 మంది భోజనం చేయుటకు సరిపడా ఆహారం ఉండేది కాదు. నాన్న మమ్ములను పట్టించుకునేవారు కాదు. చాలా వ్యసనాలు కలిగి త్రాగుడుకు బానిసగా ఉండేవారు. అమ్మకు ఒకే చీర ఉండేది. పిల్లలం ఎప్పుడు ఆకలి అని ఏడ్చేవారం. పక్కింటి వారు కొంచెం అన్నం పెడితే, మాకు పెట్టి నీళ్ళు తాగేవారు. ప్రార్థన చేసుకోమని అమ్మ చెప్పేది. నేను స్కూలుకు వెళ్ళేవాడిని. అక్కడ మధ్యాహ్నం భోజనం పెట్టేవారు. ఒక్కపూట అయినా కడుపనిండా తినేవాడిని. మా ప్రాంతంలో

బ్రిడ్జి మీద రిక్షా త్రోసినపుడు 15 పైసలు ఇచ్చేవారు. పచ్చడి, విస్తరాకులు కొనేవాడిని. మా ప్రాంతంలో చెత్తకుండీల వద్ద ప్లాస్టిక్ వస్తువులు సేకరించి అమ్మగా 2 రూపాయలు వచ్చేవి. దానితో మా తమ్ముళ్ళ ఆకలి తీర్చేది. నా పెద్దబాబు ఇంటికి సహాయపడగలడని నమ్మింది. కాని నేను మారిపోయాను. నాన్నపై చాలా కోపంగా ఉండేది. ఆయన మమ్ములను సరిగ్గా పట్టించుకోనందున చదువులేక, తిండిలేక చాలా బాధలపాలయ్యామని, చాలా దు:ఖపడేవాడిని. నేను పెద్దయ్యాక తాగుడుకు అటవాటయి మా నాన్నను కొట్టేవాడిని. అమ్మ కనిన కలలు ఆవిరి చేసాను. ఒకసారి టీ కొట్టులో గ్లాసులు కడగడానికి పనికి కుదిరాను. నేను పని చేస్తుండగా నా స్నేహితులు చూచి అవమానించారు. నేను పని మానేసాను. నాన్న ఎందుకు పనికి వెళ్ళలేదని కొట్టారు. నాకు బాధ కలిగింది. నేను ఆంధ్రా బండి అనగా దొంగల బండి ఎక్కి గూడూరు చేరాను. చాలా ఆకలిగా ఉంది అన్నా, చాలా ఆకలిగా ఉంది అన్నాను. నాతో పని చేయించుకొని కొంచెం పొంగలి పెట్టారు. ఆ జ్ఞాపకం మరువలేదు. నేడు క్రీస్తును నమ్మి ఆత్మీయంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంలో ఉంటూ కారులో ప్రయాణం చేస్తూ దగ్గరగా ఒక హోటలు కోసం చూస్తే సమయంలో నేను గతంలో ఆకలితో ఉండగా బిక్షమడిగి తిన్న హోటలు ఉంది. కన్నీటితో దేవుని స్తుతించాను. నా స్థితిని మార్చిన దేవుడు వందనీయుడు.

గతంలో గంధపు చెక్కలు స్మగ్లింగు చేయువారితో పరిచయం కలిగింది. నాకు త్రాగుటకు మందు కావాలనే ఆశతో వారితో సహకరించి, కుణ్ణం మంగళం అనే ఊరిలో పని చేసాను. నాకు 27 సంవత్సరాల వయసులో నా భార్య క్రీస్తును నమ్మిన స్త్రీ నా కొరకు ప్రార్థించేది. నేను కాళ్లతో తన్నేవాడిని. నేను బాగా తాగి ఇంటికి వచ్చాను. నా భార్య పరామర్శించి, స్నానం చేయించి పరుండబెట్టింది. నేను బాగా డాన్సు వేసేవాడిని. నేను తాగి ఉన్నప్పుడు రౌడీలు వచ్చి బాగా కొట్టారు. నా భార్య, మా తల్లి చర్చికి వెళ్ళారు. నాకు చాలా గాయాలు తగిలాయి. ఆ



రోజులో పాస్టరు గారు మా ఇంటికి వచ్చి గోపి గారు బాగున్నారా? అని అడిగారు. తాగకపోతే నా శరీకంలో వణుకు వచ్చేది. ఆ పాస్టరు గారు 50 రూపాయలు ఇచ్చి చర్చికి ఆహ్వానించారు. ఆ డబ్బుతో ఆనందంగా మందు కొని తాగాను. మరలా డబ్బులు ఇస్తాడని చర్చికి వెళ్ళి బయట నిల్చున్నాను. ఆ సమయంలో ఒక దైవసేవకుడు వాక్యం సందేశం అందిస్తున్నారు. అది విన్న తరువాత నా కళ్ళ నిండా నీళ్ళు తిరిగాయి. నేను చాలా పాప కార్యాలు చేసాను. నా తల్లి, భార్య, బిడ్డల కొరకు ఏమి చేయలేదని ఆలోచించాను. ఆదివారం చర్చికి వెళ్ళాను. సంక్రాంతి వరకు తాగుతాను, తరవాత మానేస్తానని రాత్రంతా తాగాను, వాంతి చేసుకున్నాను. ఆ రోజు మోకరించి ప్రార్థించగా చాలా పశ్చాత్తాపంతో దు:ఖం కలిగింది, నా మనసు మారింది. కోపం పోయింది.

నా తమ్ముళ్ళు నాపై కోపపడ్డారు. నాకు ఇద్దరు పిల్లలున్నారు. అమ్మ పిల్లలు నన్ను ఇంటిలో ఉండనీయలేదు. ఒక పెద్దామె 70 సంవత్సరాలు వయసు గల స్త్రీ ఒక రూము 250కు అద్దెకు ఇచ్చింది. దానిలో ఎవరో మరణించారని తెలిపారు. ప్రార్థించి అద్దెకు చేరాము. నేను బయటికి వెళ్ళి ప్రార్థన చేయగా 2 రూపాయలు ఇచ్చారు. ఇంటికి ఒకరు వచ్చారు వారి కొరకు ప్రార్థన చేయగా 10 రూపాయలు ఇచ్చారు. తరువాత ఒక రౌడి భార్య ఇంటికి వచ్చి ప్రార్థన చేయమని కోరింది. 50 రూపాయలు ఇచ్చింది. చూచి ఆశ్చర్యపడ్డాను. 10 రూపాయలు ఉన్నపుడు ఒక విశ్వాసి వచ్చాడు, అతని అక్కరలో అతనికి ఇచ్చాను. నాకు 50 రూపాయలు దయచేసాడు. రెండు సంవత్సరాలకు ఇద్దరు విశ్వాసులు చేరారు. తరువాత 30 మంది అయ్యారు. అమ్మ, తమ్ముళ్ళు సమాధానంతో వచ్చారు. మా స్థలంలో 52 రోజులలో చర్చి ముగించాలనుకున్నాము. మేము ఉపవాసం చేసాము. నాలుకపై చిన్న కురుపు వచ్చింది. నొప్పి ఎక్కువైంది, పాస్టరు పేరుమళ్ళగారు ప్రార్థించారు. నేను రిపోర్టులు తీసుకొని వెళ్ళగా నర్సు ఆశ్చర్యంగా చూసింది. నాకు కాన్సరు వచ్చిందని తెలిపింది. కాన్సరు రిపోర్టు

చూసి ఏడుస్తారు కానీ మీరు నవ్వుతున్నారు అన్నారు. దేవుడు సిద్ధపరిచాడు ఆయన మహిమ కొరకు జీవిస్తాను. చర్చి నిర్మాణం ఆగిపోయింది. నా పాపం వల్ల ఈ శిక్ష వచ్చిందన్నారు. 2 నెలలు ఆసుపత్రిలో ఉన్నాను. ఒక వ్యక్తి క్యాన్సరుతో బాధపడుతుండగా నేను వెళ్ళి అతనిని ఓదార్చాను. అతని దగ్గర వాసన వస్తుందని అతని భార్య రాలేదు. నేను అతనికి సహాయ పడ్డాను. అతను ఇంజక్షనుకు తట్టుకోలేక పడిపోయాడు. నేను ఆయనను ఎత్తి బెడ్ మీద పడుకోబెట్టాను. నాకు క్యాన్సరు ఉందని తెలియదు. ఏం పని చేస్తారు అని అడిగాడు పాస్టరు అని చెప్పగా ఇష్టపడలేదు. ఆయన క్యాన్సరు గడ్డల నొప్పి వల్ల గట్టిగా ఏడుస్తున్నాడు. ఇంజక్షను వేయమని అడిగాను వేసారు. ఆయన కాళ్ళు చేతులు కడిగాను. ఉదయాన్నే ఆయన లేచి కృతజ్ఞత తెలిపారు. ఇడ్లి తెచ్చి తినమన్నాడు. ప్రతి ఆదివారం మందిరానికి వెళ్ళాలని పర్మిషను అడిగి వెళ్ళేవాడిని. రాత్రి వేళ ఒక సిస్టరు ఏడుస్తూ కనిపించింది. నా బిడ్డకు ఆరు నెలలు, నా భర్త బిడ్డను చూచి 6 నెలలు అయింది. నిద్ర రావడం లేదు అన్నది. నేను ప్రార్థన చేసాను. ఉదయం నా కొరకు టిఫిను తెచ్చి ఇచ్చింది. మీరు ప్రార్థన చేసాకా బాగా నిద్రపోయాను అన్నది. ఆసుపత్రిలో ముగ్గురు నమ్ముకున్నారు. ఒక వ్యక్తి ఆసుపత్రిలో చేరి 3 నెలలు అయింది. ఆపరేషను చేయుటకు వీలు లేని స్థితిలో ఉన్నారు. నిజానికి వారి దగ్గర డబ్బులేదు. ఆపరేషను వద్దన్నారు. వారికి సువార్త చెప్పాను.

నాకు నాలుక కోసారు, ఒక వారం ఐ.సి.యులో ఉంచారు. ఒక వ్యక్తి ఎదురై, నా కాళ్లు పట్టుకొని కృతజ్ఞత తెలిపాడు. రిపోర్టులో నార్మల్ రావాలని ప్రార్థించగా కాన్సరు లేదని డాక్టర్లు తెలిపారు. నా బిడ్డలను అనాథలుగా విడువక నన్ను కాపాడాడని దేవునికి వందనాలు తెలిపాడు. ఒక వ్యక్తి కుమార్తెను డాక్టరుగా చదివించాడు. ఆమె కోతిలాగ ఉంది. ఇలాగే పుట్టిందా అని అడిగాను. యాక్సిడెంటులో తల చితికిపోయిందని తెలిపారు. ఇడ్లి కూడ తినడం లేదు. 20 సంవత్సరాలు క్రైస్తవుడిగా ఉండి



విశ్వాసం లేదా వదిలేయండి అన్నాను. ఇలాగే ఉండనీయండి అన్నాడు. అమ్మాయి కొరకు ప్రార్థన చేసి ఇడ్లీ తినమన్నాను. వాళ్ళ అమ్మ, నాన్న వారం నుండి ఏమి తినలేదు. నీవు ఇడ్లి తింటే వారు కూడ తింటారు అన్నాను. కంఠం మూసుకుపోయింది. రెండు ఇడ్లీలు తిన్నది. బాగయితే దేవుని పరిచర్య చేస్తాను అన్నది. నాకు ఆపరేషనుకు ముందు 12 లక్షలు కావాలి గ్యారెంటి లేదన్నారు. గొంతు నరాలు కత్తిరించాలి మాటలు రావు అన్నాడు. ఆపరేషను చేసారు కోమాలో ఉన్నాను. ఊపిరి సరిగా ఆడడం లేదు. నా తమ్ముడి దగ్గర నర్సు కాన్సరు అని చెప్పగా ఆశ్చర్యపడ్డారు. నాకు ట్యూబులు పెట్టారు, యాక్సిడెంటు అయిన అమ్మాయికి ప్రార్థన చేయమన్నారు. నాకు మాట రాలేదు మూగ భాషలో చెప్పాను. నేను కోమాలో ఉన్నాను. ఆ పాపతల్లి ఏడుస్తూ ప్రభువు కనికరించారు, మంచి రిపోర్టు వచ్చిందని తెలిపారు. నా పరిస్థితి బాగ లేదు, కిమో ఇవ్వాలా? రేడియేషను ఇవ్వాలా? అని ఆలోచించే సమయంలో నేను ప్రార్థన చేసాను. డాక్టరు గారు పరీక్ష చేసి ఏది అవసరం లేదన్నారు. ఇంట్లో 3 నెలల్లో కోలుకున్నాను. చేయి, నోరు పక్కకు వెళ్ళింది. ప్రభువా నీ సేవ చేయాలంటే నా నోరు తెరువండి అని ప్రార్థించాను, గట్టిగా యేసయ్య అన్నాను. మలేషియాలో నా సాక్ష్యం తెలిపాను. డాక్టరు నాలుగవ స్టేజిలో ఉంది ప్రార్థించమన్నారు. నీరు ప్రార్థించి ఆమెకు ఇచ్చాను.

ఇండియా భోజనం తింటుంటే మొత్తం తినింది. ఆరోగ్యం వచ్చింది, స్వస్థత లభించింది. వెలుగు ద్వారా రోగిని ముట్టగా బాగుపడింది. 52 రోజుల్లో చర్చి పూర్తయింది. దేవుని మహా కృప మామీద ఉంది. నాకు ఇద్దరు బిడ్డలు, బికాం చదివారు. పాపకు వివాహం చేయదలిచాము. నా తమ్ముళ్ళు నాతో సహకరించి పరిచర్య చేస్తున్నారు. సేవలో ఆత్మ జాలరిగా ఉన్నాను. నేను కాన్సరు చెకప్ కొరకు వెళ్ళాలి గాని వెళ్ళలేదు. ప్రభువు మహా దయవల్ల పేదరికం నుండి కాపాడి, రక్షించి, వ్యసనాల నుండి

తప్పించి, కాన్సరు వ్యాధి నుండి స్వస్థపరిచారు. ఎన్నో అద్భుతాలు చేసారు, ప్రభువు మహిమ పర్చబడ్డారు. దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. ఈ సాక్ష్యం ఆశీర్వాదకరంగా ఉండాలని అనేక ప్రాంతాలలో సాక్ష్యం చెప్తున్నాను. వాక్య పరిచర్య సంఘం ఏర్పడి ప్రభువు సేవలో ఉన్నాను.

తమిళ ప్రాంతంలో భాష తెలియని బ్రదర్ నెహ్రూగారు సాక్షి దీపాలు పేరుతో ఎంతో ప్రయాసతో విజయవాడలో ఉద్యోగిగా ఉంటూ, ఆయా ప్రాంతాలలో విశాఖపట్నం, కాకినాడ, మద్రాసు మరెన్నొ మారుమూల ప్రాంతాలలో విభిన్న సాక్ష్యాలు సేకరించి, ల్యాంప్ మినిస్ట్రీ పేరున యూట్యూబ్‌లో అందిస్తున్నారు. ప్రత్యేకంగా అద్భుతమైన సాక్ష్యాలు అందించుటలో సహకరించిన నాగేంద్రగారు, తమిళ ప్రాంతంలో మూడు సాక్ష్యాలు సేకరించుటలో, హోటలు వసతి అందించుటకు తోడుగా వచ్చి, సాక్ష్యలు చెప్పేవారిని పరిచయం చేయుటకు సిద్ధపరచిన కృషి అపారము. ప్రభువునందు ఏ చిన్న ప్రయాస అయినా దేవుడు ప్రతిఫలం దయచేస్తాడు.

మీ ప్రయాస ప్రభువునందు వ్యర్థం కాదని ఎరిగి స్థిరులును కదలని వారును ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికీ ఆసక్తి కలిగి ఉండుడి. దేవుడు అందరిని దీవించును గాక. ఆమెన్!



**9. మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో సంతోషంగా గడిపాను. 10 వతరగతిలో నా శరీరంపై తెల్లని మచ్చలు రాగ చాలా నిరాశలో ఉండి దేవునికి ప్రార్థించాను. విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాను. వేదనతో వివాహం కొరకు ప్రార్థించగా మంచి విశ్వాసి భర్తగా దొరికాడు. మాకు బిడ్డల నిచ్చాడు దేవుని సేవలో ముందుకు సాగిపోతున్నాము.**


**సిస్టర్ కె. కె. ఐశ్వర్య నైసిల్ గారు,**

**రాజమండ్రి**

**ఫోను : 9171362727**

**వారు ఆయన తట్టు చూడగా వారికి వెలుగు కలిగెను. కీర్తన 34:5**

**1. పరిచయం:**



ప్రభువు నామమునలో వందనాలు. నా సాక్ష్యము వివరించు ధన్యతకై దేవుని స్తుతిస్తున్నాను. ప్రతి వ్యక్తి జీవితంలో నిరాశను ఎదుర్కొంటారు. భవిష్యత్తు కొరకు వ్యాధుల వల్ల, సమస్యల వల్ల నిరాశ తప్పదు. నా జీవితంలో నిరాశలో జీవించాను. ప్రభువు నా స్థితిని మార్చారు. గొప్ప మేలులు చేసారు. నేను చదివే రోజుల్లో నా శరీరంలో తెల్లని మచ్చలు ఏర్పడ్డాయి. నా తల్లిదండ్రులు చాలా బాధపడి, అనేక మంది వైద్యుల దగ్గరకు తీసుకొని వెళ్ళారు. అది బాగు కాలేదు. స్కూల్లో చదువులో సరిగా ఉండలేక బాధపడేదాన్ని. దేవుడు నన్ను మరువలేదు. నా ప్రార్థన ఆలకించాడు. నేను చదువుకు దూరమయ్యాను. అధికారులు ఇంటి వద్దనే చదివించ మన్నారు. మచ్చలు శరీరమంతా పాకిపోయాయి. ప్రైవేటులో చదువు ముగించాను. నా వివాహ సమయంలో తల్లిదండ్రులు వేదనతో ప్రార్థించారు.

ప్రభువు మంచి కుటుంబంలో భర్తను సిద్ధపరిచారు. ఆయన పేరు నైసిల్ గారు, మంచి విశ్వాసి, మంచి మనసు ఉన్న వ్యక్తి. నేను పాటలు పాడే తలాంతు కలిగి ఉన్నాను. నా భర్త కూడ పాటలు పాడి దేవుని స్తుతించేవాడు. ఏది ఆశించలేదు. ప్రతి స్త్రీకి తల్లి కావాలని ఆశ ఉంటుంది. బాల్యంలో మచ్చల బాధతో ఉండేదాన్ని. నేను గర్భఫలం కావాలని దు:ఖంతో ప్రార్థించేదాన్ని. చాలా నిరాశ, నిస్పృహలలో గడిపాను. ప్రభువు తన చిత్తంలో తన కాలంలో ఉజ్జీవ సభలు జరుగుచుండగా ప్రవచనాత్మకంగా నాతో మాట్లాడారు. అమ్మా, నీ ప్రార్థన ఆలకించాను, నేను నీకు గర్భఫలం ఇస్తాను అని వాగ్దానం ఇచ్చారు. అద్భుతంగా రెండు నెలల్లో నాకు గర్భం వచ్చింది. సంతానం కలుగజేశారు. నాకు ఆదరణ, ధైర్యం ఇచ్చారు. నిరాశపడే సమయంలో మంచి గాయకురాలిగా, ప్రసంగీకురాలిగా సిద్ధపరిచారు.

యోసేపు జీవితంలో కష్టాలలో, గుండె నిబ్బరం కలిగి దేవుడి మీద ఆధారపడి జీవించాడు. ఒక దేశానికి అధికారిగా దేవుడు అతనిని దీవించాడు. యాకోబు తల్లి దగ్గర సాధువుగా జీవించే వ్యక్తి. తల్లి సలహా మేరకు ఏశావు దీవెనలు యాకోబు పొందుకున్నాడు. ప్రార్థన ద్వారా అన్న చంపుతాడన్న భయం కలిగినపుడు దేవునితో పెనుగులాడి, ప్రార్థించి ఇశ్రాయేలుగా మారాడు. హెబ్రీయులు విశ్వాసంతో ఉన్నపుడు అగ్నిలో పడవేసినా వారు భయపడలేదు. ధైర్యంగా ప్రభువు కార్యము చూచారు. బైబిలులో అనేకులు ఒంటరివాళ్ళే. బాధలు, శ్రమలు, నిరాశ నిస్పృహ, కృంగుదల ఎదుర్కొన్నవారు ఉన్నారు. నిశిదీ రాత్రిలో వెక్కి వెక్కి ఏడ్చినవారే. వారందరిని చూచిన దేవుడు వారి స్థితి గతులు మార్చాడు. వారు తమ జీవితాన్ని సృష్టికర్తకు అప్పగించుకున్నారు. వారి గమ్యం వారికి తెలియన ప్పటికీ తమ దేవునికి వారి గమ్యం తెలుసునని నమ్మి ప్రార్థించగా ఊహించని



గమ్యం చేరారు. మీరు వెళ్లుచున్న గమ్యం తెలియక బాధల్లో, నిరాశలో ఉన్నారా దేవునికి సమస్తము సాధ్యమే.

యిర్మీయా 29:11లో నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులు నేనెరుగుదును. నీ మేలుకొరకు ప్రణాళిక దేవుడు కలిగి ఉన్నాడని నమ్మి విశ్వాసంతో జీవించాలి. నా జీవితం గమ్యం లేని స్థితిలో దు:ఖపూరితమైననూ క్రీస్తు నన్ను జ్ఞాపకం చేసుకొని ఇంటివద్దనే విద్యావంతు రాలిగా చేసాడు. వివాహం చేసుకోవడం కష్టమే అని తలంచగా ప్రభువు మంచి విశ్వాసిని, తలాంతులు గల విశ్వాసిని భర్తగా ఇచ్చారు. బిడ్డల కొరకు కన్నీటితో ప్రార్థించగా, బిడ్డలను ఇచ్చారు. దేవుడు తగిన సమయంలో ఇస్తాడు గనుక నిరీక్షణతో, విశ్వాసంతో వేచి ఉండాలి. దేవుని చిత్తం కొరకు ప్రార్థించాలి. దేవుడు మిమ్మును తనకు సాక్షులుగా వాడుకొనుటకు అప్పగించుకోవాలి.

దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

## 10. అన్య కుటుంబంలో జన్మించి బాల్యంలో పూజలు చేస్తూ గడిపాను. పేదరికంలో జీవించాము. నాన్న అకాల మరణం వల్ల అమ్మ నన్ను, అక్కను కష్టపడి పెంచింది. నా బంధువుల ద్వారా క్రీస్తును నమ్ముకొని భక్తితో వెంబడించాము. ఆత్మీయంగా ఎదిగాము. మంచి భర్తను, పిల్లలను దేవుడు అనుగ్రహించాడు. నాకు సేవ పిలుపునిచ్చారు. నేను నా భర్త సేవలో సాగిపోతున్నాము.

**సిస్టర్ కరుణ గ్రేస్ గారు,**

**అనకాపల్లి**

**ఫోను : 7032805191**

నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. కీర్తన 103:1

**1. పరిచయం:**



ప్రభువు నామములో వందనాలు. నా సాక్ష్యము వివరించు ధన్యతకై దేవుని స్తుతిస్తున్నాను. నేను హిందూ కుటుంబంలో జన్మించాను. విపరీతంగా పూజలు చేసేదానిని. నా పేరు భారతి క్రీస్తును నమ్మిన తరువాత నా పేరు కరుణ గ్రేస్‌గా మార్చబడింది. నా తండ్రి పేరు అట్ట బాబురావుగారు, అమ్మ పేరు నాగమణిగారు. ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలిగారు. నేను రెండవ కుమార్తెను. తల్లిదండ్రుల మాటను బట్టి శివ పూజ ఎక్కువగా చేసేదాన్ని. కార్తికమాసంలో మరెక్కువగా పూజలు చేసేదానిని. కార్తిక సోమవారం కొరకు అన్ని ముందుగానే సిద్ధపరచుకునే దాన్ని. స్వయంగా వత్తులు చేస్తే దీవెన వస్తుందని నేనే వత్తులు చేసేదానిని. భవాని మాల నాన్నగారు తరచుగా వేసేవారు. పూజ కొరకు అరటిపండ్లు,



కుంకుమ, పసుపు, హారతి, వత్తి సిద్ధపరచి, శారదా నది ప్రాంతం చేరేదానిని. 101 వత్తులు చేసేదాన్ని తెల్లవారుజామున 4 గంటలకు ముఖానికి పసుపు రాసుకొని, స్నానం చేసి, మట్టిని తీసుకొని, విగ్రహంగా చేసి, పూజ చేసి, హారతి ఇచ్చి, హారతిని నీటిలో వేసి, చంద్రుని చూచి, అరటి ఆకులో అన్నం తినేదాన్ని. దీపం నదిలో వేసినపుడు మునిగిపోగా చాలా ఏడ్చాను. మా నాన్న బాగా త్రాగేవారు. రోజు గొడవపడేవాడు. నాన్న తాగినపుడు అకారణంగా బాధించేవాడు. పిల్లలం ఇంటి నుండి పారిపోయి తెలిసిన వారి ఇంట్లో పండుకొని ఉదయాన్నే తిరిగి వచ్చేవారము. ఆ బాధలు తట్టుకోలేక అమ్మ, మేము కలిసి తుని అమ్మమ్మ గారి ఇంటికి వెళ్ళాము. అమ్మమ్మ క్రీస్తును నమ్మిన విశ్వాసుల ద్వారా క్రీస్తును నమ్మి ప్రార్థన చేసుకునేది. మందిరానికి క్రమంగా వెళ్లేది. మేము డిసెంబరులో వెళ్ళినందున ఆమెతో పాటు మందిరానికి వెళ్ళాము. అమ్మమ్మ పేరు నర్సమ్మ గారు మంచి విశ్వాసిగా జీవించారు.

ఆ రాత్రి పూరిపాకలో ఆరాధనకు నేను అమ్మ, అక్క వెళ్ళాము. మంచి భావం గల పాటలు పాడారు. నాకు చాలా ఆనందం కలిగింది. నేను ఆ క్రైస్తవ వాతావరణాన్ని చాలా ఇష్టపడ్డాను. పాటలు వింటున్న సమయంలో ఒక స్వరమును విన్నాను. నేనే దేవుడను, నేనే దేవుడను అనే మాటలు వినబడ్డాయి. దేవుడు తనకు తాను నాకు పరిచయం చేసుకున్నాడు. చాలా ఆశ్చర్యం కలిగింది, నాకు వింత అనుభవం. నేను దేవుని కొరకు కనిపెట్టాను. నేను యేసయ్యను నమ్ముకుంటానని నిబంధన చేసుకున్నాను. నాకు తెలిసిన మాటల్లో ప్రభువా నీ మాటలను నమ్ముతున్నాను. నేను విగ్రహారాధన చేయను, నీవే నా దేవుడవు అని తెలిపాను. దేవునిని రక్షకునిగా అంగీకరించాను. ఎవరికి భయపడరాదని దృఢ నిశ్చయంతో ఉన్నాను. 2007లో నాకు దేవుడు వాగ్దానమిచ్చాడు.

నా పరిశుద్ధ పర్వతమునకు నిన్ను తోడుకొని వచ్చెదను అనే వాగ్దానం పొందాను. దీనిని బట్టి దేవుని మహిమ పరుస్తూ దేవునిని స్తుతించాను.

నా అనుభవం గురించి ఎవరితో చెప్పుకోలేదు. అమ్మమ్మ గారి ఇంటి నుండి మా ఇల్లు చేరాను. మా నాన్న పూజ చేసి వెళ్ళిన తరువాత టి.వి.లో వాక్యం వింటూ బలపడ్డాను. క్రీస్తును గురించి తెలుసుకోవాలన్న ఆశ నెరవేర్చారు. మా నాన్న వ్యసనాల వల్ల మరణించారు. అమ్మ కూడ దేవునిని నమ్ముకున్నారు. అమ్మమ్మ అమ్మను మందిరానికి నడిపించింది. నేను రహస్యంగా భక్తిని చేయుటకు ఆరంభించాను. నేను ఇంటర్‌లో ఉన్నపుడు మామూలుగా చదివేదాన్ని, కానీ దేవుని నమ్మి, ప్రార్థించిన తరువాత నా చదువును దేవుడు గొప్పగా దీవించగా, బై.పి.సిలో ప్రథమ స్థానం పొందాను. తరగతిలో ప్రగతి పొందాను. కొందరు సొమ్ము ఇచ్చారు. ఇంటర్ తరువాత నర్సింగ్ చదువాలనుకున్నాను. అప్లై చేసి రోజు ఆశతో ఎదురు చూచేదాన్ని. ఒక పుస్తకంలో వాక్యం రాసుకొని కంఠత చేసేదాన్ని. నర్సింగ్‌లో సీటు రాలేదు. ఆ పుస్తకంలో ఒక మాట రాసాను.

ప్రభువా ఏది చేసినా నీవు నాకొరకు మంచిది చేయగలవని నమ్మాను. ఆ తరువాత వారంలో నాన్న మరణించారు, సీటు వచ్చాక నాన్న మరణానికి మరలా రావలసి వచ్చేది. అది మేలుగా తోచింది. మేము ఆర్థికంగా దీన స్థితికి చేరాము. బాల్యంలో రాయి తగిలి బొప్పి కట్టింది. అది పెరుగసాగింది. అది తీసివేయాలి అన్నారు. అది పెరిగితే చాలా ప్రమాదం అన్నారు. తగిన సమయంలో ఆపరేషను చేయగా స్వస్థత పొందాను. మరొకసారి నా పండ్ల చిగురు నుండి రక్తం కారసాగింది. ఆసుపత్రిలో శుభ్రం చేయించుకున్నాను. పండ్ల ఇరుకులకు కుట్లు వేసారు. స్వస్థత కొరకు ప్రార్థించాను. నేటి వరకు ఆరోగ్యంతో ఉన్నాను. నాకు మరొక బాధ ఆరంభమయింది. నా రొమ్ముపై బొప్పి చూచి బాధపడ్డాను. డాక్టరు పరీక్షించి ఆపరేషను చేయాలన్నారు. ఆపరేషను వద్దు ప్రభువా, అని ప్రార్థన చేయగా ప్రార్థన నూనె రాయగా దేవుడు స్వస్థతనిచ్చాడు. బొడిపెను తీసేసాడు. అక్క టీచరుగా చేరింది. నేను కంప్యూటరు నేర్చుకున్నందున చిన్న ఉద్యోగంలో చేరాను. వివాహాల కొరకు భారంగా ప్రార్థన చేసాము. మాకు ఒక చిన్న పెంకుటిల్లు ఉంది.



అక్క పని చేస్తున్న స్కూలులో ప్రధానోపాధ్యాయుడు కట్నం లేకుండా అక్కను వివాహం చేసుకున్నాడు. అమ్మమ్మ నా కొరకు సంబంధం చూడాలని ఫోటో ఇస్తుండగా, ఒకామె మంచి సంబంధం గురించి తెలిపింది. నాకిచ్చిన వాగ్దానం చూడమని ప్రభువు తెలిపారు. 2 రోజులు నా వివాహం కొరకు ప్రార్థించాను. నాన్న లేకపోయినా దేవుడు ఏ లోటు రాకుండా పోషించాడు. కట్నం ఇవ్వకుండా వివాహం జరగాలని ప్రార్థన చేసాను. నాకు అద్భుతంగా దేవుడు వివాహం జరిపించారు. నేను నా భర్త విశాఖలో స్థిరపడ్డాము. నేను గర్భఫలం కొరకు ప్రార్థన చేయగా నాకు గర్భఫలం దయచేసారు. డాక్టరు సహాయం లేకుండా నార్మల్ డెలివరీ జరిగింది. అందమైన పాపను ఇచ్చారు. చాలా బాధలు ఎదుర్కొన్నాము. యోసేపు జీవితం జ్ఞాపకం చేసారు. సేవకు రావాలని ఆశించాము. అది కరోనా రెండవ సారి వచ్చింది. జ్వరం వచ్చి తగ్గలేదు, నా భర్త చాలా శ్రద్ధగా పరిచర్య చేసారు. కరోనా రావద్దని ప్రార్థన చేసాను. ప్రభువు నాతో భయపడవద్దు అని మాట్లాడారు. ఆసుపత్రికి వెళ్ళి పరీక్ష చేయించుకున్నాను కరోనా పాజిటివ్ వచ్చింది.

నా భర్తకు, పాపకు కరోనా రావద్దని ప్రార్థన చేసాను. మూడవ రోజు చాలా బలహీనంగా మారాను. పల్స్ 90 నుండి 50కి పడిపోయాయి. మరణం చెందకుండా నేను బ్రతకాలి ప్రభువా అని ప్రార్థన చేసాను. వెంటనే పల్స్ నార్మకు చేరింది. ప్రభువు మాట ప్రకారం సేవ కొరకు పల్లెటూరు వెళ్లడానికి నిర్ణయించుకున్నాము. నా చిన్న పాప కూడ నాకు ధైర్యం చెప్పి ప్రార్థన చేసింది. 13 రోజుల తరువాత కరోనా పూర్తిగా తగ్గింది. నా పాప నన్ను చూచి ఆనందంతో ముద్దాడింది. నా భర్త ఉద్యోగానికి రిజైన్ చేసారు. మా పెద్దనాన్నగారి అబ్బాయితో మాకు మాటలు లేవు. అన్నయ్యతో సమాధానం పొందాలని ప్రార్థన చేయగా ప్రేమగా మాట్లాడాడు. నాకు రెండవసారి గర్భఫలం కావాలని ప్రార్థించాను. నా చేతిలో ఒక ఫలం ఉంచినట్లు దర్శనంలో చూచాను. నా భర్తతో చెప్పాను. అది ఆత్మ ఫలమో, గర్భఫలమో తెలియదు అన్నాను. తరువాత 15 రోజులకు గర్భం నిలిచిందని

తెలుసుకున్నాను. దేవునికి మహిమ స్తుతి చెల్లించాను. నేను రౌతులపుడి నుండి విశాఖ చేరి మరలా అదే గ్రామం చేరాము. నాకు పరీక్ష చేయాలన్నారు. వి.డి.ఆర్.ఎల్ పరీక్ష చేయగా పాజిటివ్ వస్తే అబార్షను చేయాలన్నారు. మరలా కనిపెడదాం అని ధైర్యం చెప్పారు. ప్రార్థించుట ఆపలేదు. పరీక్ష రిపోర్టు ఫోనుకు పంపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల దేవునికి రిపోర్టు నెగెటివ్ రావాలని భారంతో ప్రార్థించాను. నీ సన్నిధిలో సాక్ష్యం చెబుతాను అని మొఱపెట్టాను. ప్రభువు నెగెటివ్ రిపోర్టు దయచేసారు.

నేను 9 నెలల గర్భంతో ఉండగా ఉమ్మ నీరు తక్కువగా ఉంది అన్నారు. నొప్పులు లేవు అన్నారు, బిడ్డ బరువుగా ఉంది అన్నారు. నొప్పులు లేకుండా తగిన సమయంలో ఆయన కృపతో నార్మల్ డెలివరి అయింది. చక్కని పాపను ఇచ్చారు. పాపకు కామెర్లు వచ్చాయి, పాపను బాక్సులో పెట్టారు. కన్నీటి ప్రార్థనలో నా బలహీనతలను ఒప్పుకున్నాను. పాపకు దేవుడు ఇచ్చిన జీవమును బట్టి జెస్సికా అని పేరు పెట్టాను. ఆ పేరుకు దేవుని శక్తి అని అర్థం. మందిరంలో సాక్ష్యం చెప్పాను. కృతజ్ఞతతో నా జీవితాన్ని పాటగా రాసాను. నా కొరకు సేవ కొరకు ప్రార్థన చేయండి.

లోకానికి వచ్చావా ప్రభువా అన్యుల నుండి లాక్కొచ్చావా

లోకాశల నుండి లాకొచ్చావా, నీవు ఎవరో తెలియదు ఒకపుడు

నీ ఊసే తెలియదు నాకపుడు వ్యర్థంగా తిరిగాను వ్యర్ధుడనైపోయాను. తల్లిదండ్రులు మొక్కింది పూజలు చేసాను. నను రక్షించిన దేవా వందనాలు

ప్రభువు అందరిని దీవించును గాక. ఆమెన్



## 11. పల్లెటూరులో మిందువుగా జీవించాను చదువు లేనందున డ్రైవరుగా పనిలో చేరి వ్యసనాలకు గురయ్యాను. దురభ్యాసాలకు బానిసగా మారాను. విశ్వాసుల సువార్త ద్వారా నా తల్లి రక్షించబడి నా కొరకు ప్రార్థించగా రక్షణ పొందాను. దేవుడు నన్ను సేవలో నిలిపారు.

**బ్రదర్ స్టీఫెన్ గారు,**

**ఫిరంగిపురం**

**ఫోను : 9948432777**

**ఆయన మరల మనయందు జాలిపడును, మన దోషములను అణచివేయును, వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములలో నీవు పడవేతువు. మీకా 7:19**

**1. పరిచయం:**



ప్రభువు నామములో వందనాలు. మేము మా తాతల కాలం నుండి విగ్రహారాధికులం. అంకమ్మ దేవతను పూజించేవారం. నాన్న పేరు అంకమ్మ తల్లి, అమ్మ పేరు సీతారావమ్మ. ముగ్గురం అన్నదమ్ముళ్ళం. సత్య నారాయణ, దుర్గారావు, నా పేరు ఏడు కొండలు అని పేరు పెట్టారు. మాది కృష్ణా జిల్లా ఇబ్రహీం పట్నం మండలం, కేతన కొండ గ్రామము. జీవనోపాధికై గుంటూరు మిర్చియార్డులో అన్నయ్యలు పని చేసేవారు. కొందరి విశ్వాసుల సువార్త ద్వారా మా రెండవ అన్న, వదిన క్రీస్తును నమ్మారు. నీటి బాప్తిస్మం తీసుకున్నారు. మందిరానికి వెళ్తూ ఆత్మీయంగా బలపడ్డారు. నేను 10వ తరగతి వరకు చదివిన తరువాత ముఠా పని చేసేవాడిని. తరువాత మోటరు పని చేస్తూ క్లీనరుగా చేరాను. 1995లో డ్రైవరుగా మారాను. ఆ తరువాత

దురలవాట్లు నేర్చుకొని పతనమయ్యాను. అమ్మ కూడ క్రీస్తును నమ్ముకున్నది. మా దగ్గరలో సువార్త కూటములు పెట్టారు. ఆదరణ కర్తతో స్థాపించిన మాథ్యుగారు మేనత్త మేనమామ పిల్లలము. మీటింగుల సమయంలో దూరంగా వెళ్ళాను. నన్ను చూచి పిల్లను ఇవ్వడానికి ముందుకు రాలేదు. నేను కూడ పంతులు దగ్గరకు వెళ్ళి మూలపాడులో సీతరామయ్య అల్లుడు పురోహితుడుగా ఉండేవాడు. మా అమ్మ నమ్మిన దేవుడు గొప్ప దేవుడు మంచి దేవుడన్నాడు. మరి మీరెందుకు వెంబడించలేదని ప్రశ్నించాను. నీవు అడుగరాదు నేను చెప్పకూడని సత్యాలు అన్నాడు. ఆయన శ్లోకాలు చెప్పాడు. అసతోమ సద్గమయా, సమతోమ జోతిర్గమయా మృత్యోమ అమృతాంగమయా వివరించాడు.

అసత్యంలో నుండి సత్యంలోకి నడిపించుట, చీకటిలో నుండి వెలుగులోకి నడిపించుట, మరణం నుండి జీవంలోకి నడిపించుట అని అర్థం. ఆ దేవుని గురించిం తెలుసుకోవాలని ఆశించాను. నాలుగు శ్లోకాలు తెలిపాడు. దేవాది దేవుడు పరిశుద్ధాత్మ సహాయంతో కన్యక గర్భమున జన్మించాలి. ఆయన పరిశుద్ధుడై యుండాలి అన్నాడు. అంతే కాదు ఒక చెట్టు కొమ్మకు వ్రేలాడదీయబడి, మేలుకు కొట్టాలి అన్నాడు. ఆయన నిర్దోషమైన, నిష్కలంకమైన రక్తం చిందించబడాలి అన్నాడు. ప్రాణం పెట్టి మరణించి తిరిగి లేవాలి. ఆయనే క్రీస్తు అన్నాడు. ఆయననే నీ తల్లి ఆరాధిస్తుంది. ఆమె నమ్మిన దేవునిని నమ్ముకో అన్నాడు. ఆ మాటలు విని ఇంటికి వెళ్ళాను. త్రాగుతూనే కాస్త ఆలోచించాను. ఇంటికి వెళ్ళిన తరువాత తల్లి ఏడుస్తూ నా కోసం ప్రార్థించుట చూచాను. మాథ్యుస్ స్నేహితుని ద్వారా ఒక పేద అమ్మాయితో వివాహం జరిగించాడు. దైవజనుడు మంచి వాక్యం చెప్పాడు. త్రాగుడు పందికి కూడ నచ్చదు. మీరెందుకు తాగుతున్నారని ప్రశ్నించగా, నేను త్రాగడం మానేసాను. నేను దొంగ లెక్కలు రాసేవాడిని మానేసాను. 5 వేలు ఖర్చు పెట్టి మాథ్యుస్ తమ్ముడు సేవ చేసే వ్యక్తితో స్నేహంగా ఉండేవాడిని. ఆదరణ కర్త మందిరానికి వెళ్ళి ఆ జీపు తోలేవాడిని. ఆ రోజుల్లో కమ్యూనిస్టులతో తిరిగాను. నాటకాలలో చేరాను. నేను 1994లో హీరో వేషం వేసాను. 2001లో నాకు వివాహం అయింది.



2002లో నీటి బాప్తిస్మం తీసకున్నాను. ఉద్యోగం మానేసి చిన్న వ్యాపారం చేసుకుంటూ, సేవకులను వెంబడించేవాడిని. 2005లో 5 మంది సేవకు సమర్పించుకున్నారు. ఆయా ప్రాంతాలకు సేవ కొరకు పంపేవారు. నన్ను మాత్రం దూరం పంపలేదు. జీపు నడపడానికి నేను అవసరమయ్యాను. మునగపాడులో సేవకు పంపారు. 150 రూపాయలు ఇచ్చారు. సంఘం లేదు ప్రార్థన చేయమన్నారు. బియ్యం ఇచ్చారు. ప్రతి చెట్టు దగ్గర గేదెలను కట్టేవారు. ఆదివారం చెట్టు కింద పట్టా కట్టి నేను నా భార్య కూర్చున్నాము. డ్రమ్ము కూడ లేదు. చప్పట్లు కొడుతూ ప్రార్థన చేయసాగాము.

ఎయిడ్స్‌తో బాధపడిన వ్యక్తిని మీ దేవునికి ప్రార్థన చేయండి అని ఒక చాపపై పడుకో బెట్టారు. ఒక గంట ప్రార్థన చేసాము. ఆమె పేరు రమాదేవి. ప్రార్థన చేసిన తరువాత లేచి కూర్చున్నది. నీళ్ళు తాగింది. గతంలో ఆమె లేచి కూర్చునేది కాదు. వీపుపై గడ్డ ఉండేది. అది పగిలింది. ఎవరూ దగ్గరికి రాలేదు. ఆ గడ్డనుండి చీము రక్తం కారుచుండగా, శుభ్ర పరిచాము. ఆమె స్వస్థత ద్వారా ఆ ప్రాంతీయులకు నమ్మకం కలిగింది. దగ్గరలో చిన్న స్థలం ఆ ఊరి వాళ్ళు చూపారు. ఒక చిన్న పాకను నిర్మించి, ప్రార్థన ప్రారంభించాము. మరొక రోగిని తెచ్చారు. ఆమెకు ప్రార్థన నేర్పాము, పాక పరిచర్య చేయమని ఒప్పుకోమన్నాము. ఆమె మందు వాడుట మానేసింది. ఆ పాక వర్షకాలంలో భద్రతనిచ్చింది. సమీపంలో ఉన్న ఇళ్ళు దర్శించేవారం. మెదడులో మచ్చ గల స్త్రీ చాలా స్థలాలలో వైద్యం చేయించుకొనగా స్వస్థత పొందలేదు. నా దీన ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. చాలా కాలంగా పరిచర్యలో ఉంది. ఒక అమ్మాయికి రక్త స్రావం కలిగింది. వివాహనికి పనికి రావన్నారు. తల్లిదండ్రులు దు:ఖపడ్డారు. ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. ప్రభుకుమారి కండక్టరుగా పని చేస్తుంది. వివాహం అయింది, దేవుడు కుమారుని ఇచ్చాడు. నా సేవలో మొదటి సాక్షి రమాదేవి, రెండవ సాక్షి మెదడులో మచ్చ ఉన్న స్త్రీ స్వస్థత పొందింది. రక్తస్రావం గల స్త్రీ బాగయింది. ప్రభుకుమారి మంచి ఆరోగ్యం పొందింది. సత్తెనపల్లిలో స్థిరపడింది. నాకు నాలుగు సెంట్ల స్థలం ఇచ్చారు. చర్చి నిర్మించాము. నాకు ఇద్దరు పిల్లలు కలిగారు. చాలా అవమానాలు ఎదుర్కొన్నాము. స్థలం

పల్లముగా ఉన్నందున 50 ట్రిప్పుల మట్టి కావాలన్నారు. 49 పూర్తయిన తరువాత ఒక వ్యక్తి నరుకుతానని వచ్చాడు. పని ఆగిపోయింది. నన్ను బాధించిన వ్యక్తి ట్రాక్టరు కింద పడి మరణించారు. డబ్బు లేదు, బియ్యం కూరలు ఉండేవి కాదు, మాథ్యుస్ గారితో మీటింగులు చేయదలిచాను. ఆ రోజుల్లో నా భార్య ప్రసూతి సమయం వచ్చింది. ప్రమాద స్థితికి చేరింది. అన్నపూర్ణమ్మ డాక్టరుగారు 30 వేలు అడిగారు. బసవ పూర్ణయ్య డాక్టరు దగ్గరకు నా భార్యను తీసుకొని వెళ్ళాము. మందు ఇచ్చింది. నొప్పులు వచ్చి, కంటుందని బలపర్చింది. మందులు 6 రూపాయలకు కొనిచ్చాను. ప్రార్థన చేస్తూనే ఉన్నాను. పాస్టరుగారు అని నన్ను పిలిచి సుఖ ప్రసూతి కలిగింది అని చెప్పారు. మా పట్ల అద్భుతం చేసినందుకు దేవుని స్తుతించాము. నేను మీటింగులకు వెళ్ళాను. నా పాట అందరు పాడుట నాకానందం కలిగింది. సంతోషమే సంబరమే ప్రభు యేసు పుట్టాడని పాట పాడారు. లారి పని చేసేటపుడు అసభ్యతతో, మూర్ఖత్వంలో జీవించేవాడిని. ఒకసారి లారి లోడు తీసుకొని వెళ్తుండగా నూనె ట్యాంకరు ఫెయిల్ అయింది. క్లీనరుకు మంటలు తాకాయి, కాలుకు మంటలు అంటుకోగా కాలు నరికేసారు. కేరళ ఆసుపత్రిలో చేర్చాము. నేడు ఆ పని చేసినట్లు చేయలేము. క్రీస్తుకు ప్రార్థన చేసాను, క్రీస్తును నమ్మితే వర్థిల్ల చేస్తాడని నమ్మాను. నా గత రోత జీవితాన్ని మధురంగా మార్చారు. మన కొరకు ప్రాణం పెట్టిన దేవునిని రక్షకునిగా స్వీకరించండి.

గమనిక :

ఎడబాయని నీ కృప పాట రాసిన రచయిత మాథ్యుస్ గారు కృపా మినిస్ట్రి నిర్వహిస్తున్నారు. ఆయన అనుభవాలనుండి పాటలు రాయగలరు. ఆధ్యాత్మికంగా అనేకులు బలపడుచున్నారు. 2017లో రాసారు. హైందవ కుటుంబం నుండి వచ్చారు. వీరి బంధువు స్టీవెన్‌గారి సాక్ష్యానికి ఆత్మీయ బలాన్నిచ్చారు. స్టీవెన్ గారు చెడు వ్యసనాలతో ఉండగా క్రీస్తును నమ్మి అద్భుత ప్రార్థనా శక్తితో అద్భుతాలు ఎదుర్కొని సంఘం నిర్మించి సేవలో ఉన్నారు. ఆయన అనుభవాల ద్వారా అందరు క్రీస్తును నమ్మి సాక్షులుగా జీవించాలని అందరికి నమస్కరించి చెప్తున్నారు. వీరి సేవను దేవుడు దీవించును గాక. ఆమెన్



## 12. పూజలు చేసే కుటుంబంలో జన్మించాను. అందరు ప్రేమించాలని ఆశించి ప్రేమకు దూరమై నిరాశలో ఉండగా బైబిలు పరిచయంతో విశ్వాసం తో క్రీస్తును ప్రేమించాను. దర్శనాల ద్వారా వాగ్ధానాలు ఇచ్చారు. ఇంజనీరుగా విదేశాలలో ఉద్యోగిని అయ్యాను. ప్రభువు సేవకై పిలిచారు. విశ్వాసితో వివాహం జరిగింది. సేవలో స్థిరపడ్డాము.

**బ్రదర్ డానియేలు గారు,**

**రౌతులపుడి**

**ఫోను : 7032805191**

**యెహోవా నిత్యము నిన్ను నడిపించును. నీవు నీరు కట్టిన తోట వలెను, ఎప్పుడు ఉబుకుచుండు నీటి ఊటవలె ఉందువు. యెష 58:11**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. రౌతులపుడిలో సేవలో ఉన్నాను. నా సాక్ష్యమును వివరించుటకు దేవుడిచ్చిన అవవకాశాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్నాను. విగ్రహారాధన కుటుంబంలో నుండి వచ్చాను. మా అమ్మమ్మ, అమ్మ శివుని పూజించేవారు. అమ్మమ్మ ఉదయం నాలుగు గంటలకు లేచి స్నానం చేసి 10 రూపాయల కాసు బొట్టు పెట్టుకునేది. హిందువుల పండుగ గొప్ప పండుగగా చేసేవారం. నేను దేవుళ్ళ పండగకన్నా స్కూలు సెలవులు కదా అని ఆనందించేవాడిని. దేవుళ్ల గురించి అవగాహన లేదు పట్టించుకోలేదు. నన్ను బలవంతంగా దేవాలయాలకు తీసుకొని వెళ్ళేవారు. నా జీవితంలో మలుపు తిరిగిన సంవత్సరం 10వ తరగతిలో ప్రతి అమ్మాయి క్రైస్తవురాలు. ఒక ఫోటో దగ్గర నాలుగు చుక్కలుండేవి.

ఆకాశంలో దేవుడు కనిపిస్తాడని తెలిపింది. ఆ అమ్మాయి మాటలు నమ్మాను. ఒకసారి స్కూలు గోడపై ఒక ఆకారం చూచాను. అది యేసు ప్రభువు పటమని తెలిపింది. నా అనుభవంలో దేవుడిని చూచాను అన్న అనుభూతి కలిగింది. మా స్వకీయేలకు దేవుని గురించి అవగాహన లేదు. ఆ రోజు మా వాళ్ళకు యేసును చూచానని తెలిపాను. ఆ పటం చూచుటకు ఆరంభించాను. నాలో ఒక ప్రేరేపణ కలిగింది. రోజు ఇంటిలో 10 రూపాయలు ఇచ్చేవారు. దానితో సిలువ ఉన్న చైను కొన్నాను. రోజు నా మెడలో ఆ సిలువ ఉన్న గొలుసు వేసుకునేవాడిని. ఎవరు చూడలేదు అనుకున్నాను. ఒక రోజు చొక్కా విప్పినపుడు మా తాత చూచి నీ మెడలో సిలువ ఎందుకు ఉందని ప్రశ్నించారు.

యేసు ప్రభువును చూచాను, ఆయన సిలువ అన్నాను. నీకు కూడ చూపుతాను అని ఆయన పటం చూపించాను. ఆ కాగితం తాతయ్య చింపేసారు. నాకు కోపం వచ్చింది. అన్నం తినలేదు. తక్కువ జాతివారు ఆరాధించే దేవుడు మనకు వద్దని తెలిపారు. నేను సిలువ తీయను అని చెప్పాను. కొట్టినా తిట్టినా సిలువ తీయలేదు. నా చదువు పూర్తి చేయుటకు ఇంజనీరింగ్‌లో చేరాను. నా దగ్గర పాకెటు బైబిలు ఉండేది. దానికి నమస్కరించేవాడిని. ఆ బైబిలులో క్రీస్తు గురించి నాకు తెలియదు. నాకు చక్రి అనే స్నేహితుడుండేవాడు. తరచుగా పందెం వేసుకునేవారం. అతను నాకు ఒక మాట చెప్పేవాడు. అతని దేవుడు గొప్పవాడు మనం ఓడిపోతాము అనేవాడు. నేను 8వ తరగతి బుజ్జరాజ పాలెం క్రైస్తవ పాఠశాలలో చదివాను. ఒక అమ్మాయిని ఇష్టపడ్డాను. ఆ తరువాత స్కూలు మారాను. అది ప్రేమ అనుకొని 7 సంవత్సరాలుగా ప్రేమించాను. ఆమె ఒకే చెప్పింది, తరువాత ఆమె దూరమైందని దేవునితో చెప్పుకునేవాడిని. చాలా ప్రార్థించాను జవాబు రాలేదు. యంటెక్‌లో చేరాను. మా ఊరిలో చదువు సరిగా లేదని అమ్మమ్మ దగ్గర విశాఖలో ఉండి చదివాను. మా తల్లిదండ్రులు క్రీస్తు విశ్వాసుల సువార్త వల్ల నా తల్లిదండ్రులు, అమ్మమ్మ అనుకోని రీతిగా గొప్ప పూజలు



చేసేవారంతా క్రీస్తును నమ్మి వెంబడించుట చూచి ఆశ్చర్యపడ్డాను. వారితో నేను కూడ చర్చికి వెళ్ళి ఆరాధనలో పాల్గొనేవాడిని. ఒకరోజు ఆదివారం చర్చికి అందరం వెళ్దాము రమ్మని తెలిపారు. నా పాత స్నేహితులను చూడాలని ఉదయాన్నే బయలుదేరి వెళ్ళాను. రౌతులపుడి నుండి విశాఖ బయలుదేరాను. నేను నామకార్థ క్రైస్తవుడిగా ఉండేవాడిని. ఉదయాన్నే 5 గంటలకు బయలుదేరాను. బండి చాలా స్పీడుగా నడిపేవాడిని. 120 కిమీ. 2 గంటల 30 ని॥లలో వెళ్ళవచ్చుగాని నా స్పీడును బట్టి 1 గంటల 30 ని॥లలో వెళ్ళేవాడిని. చిన్న గాప్‌లో ప్రమాదం తప్పించుకున్నాను. నా బైకు బస్సును తగిలి వెనుక టైరులో ఇరుక్కుంది. యేసయ్యా అని గట్టిగా అరిచాను. చిన్న సందులో సగభాగం వెళ్ళాను. బస్సు డ్రైవరు వైపు తిప్పారు. దేవునికి మొఱపెట్టగా నన్ను రక్షించాడు. నాకు హెల్‌మెట్ ఉంది. అది ఎగిరిపోయింది. తలపై కుట్లు పడ్డాయి. దేవుడు కాపాడాడు. కానీ దేవునితో పరిచయం లేదు.

మరొక అమ్మాయితో ప్రేమలో పడ్డాను. అమ్మ, నాన్న నేను ప్రేమ నుండి బయటికి రావాలని ప్రార్థించేవారు. ఆ దేవుడే అమ్మాయిని నాకిస్తాడని ఆశించాను. నాకెవరు ప్రేమ పంచేవారు లేరా? అని బాధపడ్డాను. ఆ అమ్మాయి నన్ను వదిలి వెళ్ళిపోయింది. నిరాశలో ఉన్నాను. యం.టెక్ పూర్తయింది. నాకు ఉద్యోగం లభించిననూ మనసు పెట్టలేని డిప్రెషనులో 2 నెలలు జాబు చేసాను. ఇల్లు చేరి ఖాళీగా గడిపేవాడిని. తల్లిదండ్రులు దిగులు పడేవారు. నీవు ఎక్కడ స్థిరంగా పని చేయవా? అని తల్లిదండ్రులు అడిగారు. నేను పొగరుగా అహంకారంతో మాట్లాడేవాడిని. అమ్మ నాన్న నా కొరకు దు:ఖంతో ప్రార్థించేవారు. నేను ప్రేమంచిన అమ్మాయి ప్రేమ నాకు దక్కలేదని చాలా వేదనపడ్డాను. గడ్డం పెంచుకొని నిరాశకు లోనయ్యాను. దేవుడు కలలో కనిపించి చక్కని వాగ్దానమిచ్చారు. శ్వాశ్వతమైన ప్రేమతో నిన్ను ప్రేమిస్తున్నాను. అందరికన్నా ఎక్కుగా ప్రేమిస్తున్నాని తెలిపారు. చాలా దర్శనాలు ప్రభువిచ్చారు. నేను వాటిని అపేక్షించాను.

తరువాత ప్రభువు మరొక దర్శనమిచ్చారు. నాకు ఒక టికెట్టు ఇచ్చి విమానం ఎక్కమన్నారు. మా అమ్మకు కలలో అదే చూపించారట. అబుదాబి నుండి నాకు లెటరు వచ్చింది. వారు ఇంటర్వ్యూ చేయగా సెలెక్ట్ అయ్యాను. ఇక్కడ ఉంటే కుమిలిపోతావని క్రీస్తు నన్ను దుబాయి పంపారు. దుబాయిలో శుక్రవారం సెలవు ఇచ్చేవారు. 70 వేల జీతం వచ్చేది, నాకెవరు స్నేహితులు లేరు. చాలా దేశాల నుండి ఉద్యోగం చేయుటకు వచ్చేవారు. నా ఒంటరి సమయంలో నా బైబిలు సర్వస్వంగా భావించాను. మత్తయి సువార్త నుండి చదువుటకారంభించాను. క్రీస్తు దేవుడని తెలుసుకోగలిగాను. గానీ ఆ క్రీస్తు ఔన్నత్యము, ఎందుకు దేవుడయ్యాడో అర్థం కాలేదు. వాక్యమే నాకు బోధించసాగింది. వాక్యం చదువుటకు చాలా ఆసక్తిగా ప్రీతికరంగా ఉండేది. చర్చికి నామకర్థంగా వెళ్ళాను. విదేశం వచ్చిన తరువాత ప్రభువును ప్రేమించుటకారంభించాను. వాక్య పఠనం నాలో ఆసక్తిని, భక్తిని పెంచాయి. క్రమంగా ఆఫీసుకు వెళ్లనపుడు, మధ్యాహ్నం, సాయంత్రం ఎక్కువగా ప్రార్థనలో గడిపేవాడిని. అడుగు బయటికి వేయాలన్న ప్రార్థన చేయాలనే తలంపు కలిగింది. బైబిలు చదువుట వలన ఆత్మీయంగా ఎదిగాను. దానియేలు లాగ ప్రార్థించేవాడిని. క్రమంగా నా ఆలోచనలు, తలంపులు అన్ని మారిపోయాయి. ఇంటికి ఫోను చేసి ప్రేమగా మాట్లాడేవాడిని. నాలో చాలా మార్పు కలిగిందని తల్లిదండ్రులు గ్రహించారు.

నా జీతం సంవత్సరానికి 100 దెనారాలు పెంచేవారు. నాకు నచ్చక జాబుకు రిజైన్ ఉత్తరం అందించాను. క్వాలిటి కంట్రోలు ఇంజనీరుగా పని చేసేవాడిని. ఆ ప్రాజెక్టు వివరాలు నా దగ్గర ఉండేవి. వేరే ఉద్యోగం ఉందా అని అడిగారు. జీతం లక్ష రూపాయలకు పెంచారు. తరువాత సంవత్సరం ఇంక్రిమెంటు తక్కువ ఇచ్చారు. రిజైన్ ఉత్తరం ఇవ్వగా వెళ్ళవద్దు అన్నారు. అందరితో మాట్లాడే అవకాశం నాకిచ్చారు. నాలుగవ సంవత్సరం రిజైన్ చేసాను. పై అధికారి నా గురించి తెలుసుకొని, లక్ష యాభైవేలు పెంచారు. 6 నెలల ముందు నాకు వివాహం జరిగింది. 2014లో అమ్మకు



నీ కుమారుడు పరిచర్య చేయాలని తెలిపారంట. వివాహం అయిన తరువాత సేవకు సిద్ధంగా లేను. నాకు కలలో వచ్చే ప్రతి దర్శనం రాసుకునేవాడిని. మొదటి దర్శనంలో వివాహం తరువాత 2014లో సేవ అని తెలిపారు. పోలీసు డ్రసులో సేవకు వెళ్తున్నట్లు చూపారు. దర్శనం వచ్చినా నేను అంగీకరించలేదు. 2016లో వివాహం జరిగింది. ఆ తరువాత జీతం లక్ష 80 వేలు అయింది. దుబాయి వెళ్లి కొంత డబ్బు సంపాదించి, సేవ చేయాలని దుబాయి చేరాను. డబ్బు వచ్చినా నాలో శాంతి లేదు. తిరిగి ఇండియా వచ్చి విశాఖలో 30 వేల జీతంతో ఉద్యోగంలో చేరాను. చాలా బాధలలో ఉండగా ప్రార్థన చేసుకునేవారం, సంవత్సరానికి 10 వేలు పెరిగి లక్షా రూపాయల జీతం వచ్చేది. నా పనిలో 3 సంవత్సరాలు కష్టపడ్డాను. నెలలో ఒక్కరోజులో 200 రూపాయల బిర్యాని తినాలని ఆశించాను. నెమ్మదిగా ప్రార్థనలో ఎదిగాము. విశాఖలో 6 సంవత్సరాలు పని చేసాను. అక్కడ కూడ క్వాలిటీ కంట్రోల్ మెనేజరుగా చేసేవాడిని. దేవుడు అభివృద్ధి పరచి, ఆనందం దయచేసాడు. ఆ తరువాత మాకు పాప పుట్టింది. అవసరాలు పెరిగాయి. ప్రైవేటులో వాక్సిన్ వేయించాను చాలా ఖర్చయింది. మా తగ్గింపు చూచి దేవుడు దీవించాడు. ఉద్యోగం చేసి ఇంకొక పాప పుట్టాక సేవ చేద్దాం అనుకున్నాము.

అకస్మాత్తుగా నా భార్యకు జ్వరం వచ్చింది. నా స్నేహితుడు ప్రవీణ్‌తో సంప్రదించాను. నన్ను పాపను దూరంగా ఉంచారు. కరోనా అని అనుమాన పడ్డారు. బయట తిరిగే నాకు రావాలి గాని, ఇంట్లో ఉన్న తనకు ఎలా వచ్చిందో తెలియదు. కోవిడ్ పరీక్ష పాజిటివ్ వచ్చింది. అమ్మ పాపను వదలలేదు. నా పాపను చూసుకోవాలి, ఉద్యోగం చేయాలి. మేముండేది చాలా చిన్న ఇల్లు నాన్నతో చెప్పగా, ఇంటికి రమ్మన్నారు. మేము ఇంటికి వచ్చేసాము. నా భార్యకు ప్రత్యేకంగా భోజనం ఇచ్చేవాడిని. అమ్మ, నాన్న సహకరించారు. నా భార్య నన్ను పిలిచి నేను చనిపోతానేమో అని తెలిపింది. పాపను జాగ్రత్తగా చూసుకో అన్నది. ఆమెను ముట్టుకోలేను. బయటికి

వెళ్ళే పరిస్థితి కాదు. పాపను తిట్టకు అన్నది. ఆక్సిజన్ చూడగా 59కి పడిపోయింది. ప్రార్థన చేయగా మనలను దేవుడు వదిలిపెట్టడు అని నమ్మాను. ఆక్సిజన్ 90కి చేరింది. సజీవుడైన క్రీస్తు మమ్ములను సజీవంగా కాపాడాడు. ఆమె చెప్పిన మొదటి మాట వెంటనే మనం దేవుని సేవ చేద్దాం. ఉద్యోగానికి రిజైన్ చేయండి అని తెలిపింది. మేము రెండవ పాప పట్టిన తరువాత వసతి చూసుకొని సేవ చేయాలని తలంచగా దేవుని ప్రణాళిక వేరు. నా ఆలోచనలు లోక సంబంధంగా ఉన్నాయని గ్రహించాను. మా ఆఫీస్ కొత్త ప్రాంతం మారింది. గొప్ప చదువు, గొప్ప ఉద్యోగం, తలాంతులుండగా ఎలా రిజైన్ చేస్తావు అని నన్ను నిరుత్సాహపరిచారు. అయినా నా రిజైన్ అప్లికేషన్ కోపంతో అంగీకరించాడు. సేవకు నిర్ణయించుకున్నాను. అప్పుడు నా భార్యకు రెండవ సారి గర్భఫల మిచ్చారు. 2021 సంవత్సరంలో నా డబ్బులు వదులుకున్నాను. జూలై 1వ తేది సంపూర్ణంగా దేవుని సేవకు సమర్పించుకున్నాను. పరిచర్యలో ఉన్నాను. భక్త శ్రీరాములు గారు నా ఆత్మీయ తండ్రి, చాలా ప్రోత్సాహన్నిచ్చారు. అభిషేకం పొందాను. దేవునిలో ఎదిగాను. డిసెంబరు నాకు నా బిడ్డకు లోపల ఉన్న బిడ్డకు అభిషేకమిచ్చారు. సాధారణ ప్రసూతినిచ్చారు. డాక్టరు లేకుండానే డెలివరీ ఇచ్చారు. దేవునికే మహిమ కలుగును గాక.

గతంలో క్రికెట్ అనుభవం :

నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టంగా ఉండేది. నా యెడమ కాలు లింగమెట్స్ పక్కనుంటాయి. కర్రతో కొట్టినట్లు దర్శనం కలిగింది. కలలో కర్రతో కొట్టగా కాలు ఊగుతుంది. తెల్లజామున లేవగా కాలు బాగయిందని ఆనందించాను. ఆ తరువాత రోజుల్లో బీచ్‌లో ఆడుకునే సమయంలో అలలు వచ్చి నాయెడమ కాలుకు తాకగా కలలో దేవుడు కర్రతో కొట్టినట్లుగా నెరవేర్చాడు. ఒక్కడినే కాపడం పెట్టుకునేవాడిని. అమ్మమ్మ నా కాలును గమనించింది. కాలు బెణికింది అని చెప్పాను. క్రికెట్‌లో పడిపోయాను ఎడమ కాలికి డిప్ప తీసేసారు. ఆపరేషను చేసి 12 కుట్లు వేసారు. తరువాత



నేను ఆట ఆడుటకు ఆరంభించాను. మరలా కాలు జారింది. డాక్టరు క్రికెట్ ఆడవద్దు అన్నారు. దేవుడు గతంలో కలలో క్రికెట్ ఆడరాదని చెప్పినా నిర్లక్ష్యం చేసినందుకు పదే పదే శ్రమలపాలయ్యాను. చివరకు విలువైన పాఠం నేర్చుకున్నాను. ప్రతి విషయాన్ని ప్రతి తలంపును దేవుని చిత్తానికి వదిలేసాను. అదే ఉత్తమమని గ్రహించాను. ఉద్యోగం, అహం, స్వంత చిత్తం అన్ని వదులుకున్నాను. నేడు దేవుడు మంచి సంఘమును, మంచి విశ్వాసులను ఇచ్చాడు. దేవుని ఆత్మ ద్వారా నన్ను ముందుకు నడిపిస్తున్నాడు. దేవుని సేవలో ఘనంగా వాడబడాలని మీరు ప్రార్థించండి. ఎంత గొప్ప విద్యావంతులైనా, ఎంత గొప్ప జీతం సంపాదించినా, సువార్త ప్రకటించే పాదాలు సుదరములని సరిగ్గా గ్రహించాను. క్రీస్తును సేవించుట గొప్ప భాగ్యమని, క్రీస్తును సేవించు ధన్యత అందరు పొందాలని నా దీన ప్రార్థన. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్!

## 13. ఒక యవ్వనస్తుల కూడికలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. భక్తసింగ్ గారి సహవాసంలో ఆత్మీయంగా ఎదిగాను. ఒక గుడ్డి గాయకుని స్ఫూర్తితో 30 పైగా పాటలు రచించి క్రీస్తును ఘనపర్చాను. మా పెద్దన్నయ్య జీవన జ్యోతి సంస్థ ద్వారా ఆనందించాను. ప్రభువు సేవలో సాగిపోతున్నాను..

బ్రదర్ హెన్రీ గారు,

ఖమ్మం, తెలంగాణ

ఫోను : 9948180898

దేవుని స్తుతియించుడి ఎల్లపుడు దేవుని స్తుతియించుడి. కీర్తన 150:1

### 1. పరిచయం:



ప్రభువు నామములో వందనములు, నీ జల్దరు వృక్షపు నీడలలో నేనాందభరితుడనైతిని అనే గొప్ప పాట రచయిత కొడమంచిలి హెన్రీ గారు, మరెన్నో మంచి పాటలు రాసారు. దైవజనుడు భక్తసింగ్ గారికి అతి సన్నిహితులు. వీరి సాక్ష్యం అనుభవాలను నెహ్రూగారు ల్యాంప్ మినిస్ట్రీ ద్వారా వారి నివాస స్థలం ఖమ్మం వెళ్ళి సేకరించారు. దానిని బట్టి అనేకులకు ప్రోత్సాహం కలిగించి ఆత్మీయ మేలులు అందించగలవు.

హెన్రీ గారి మాటల్లో వివరణ

ప్రభువునకే మహిమ కలుగును గాక. నా పేరు హెన్రీ ఖమ్మంలో నివసిస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా అశ్వరావుపేటలో ఉండేవారము. బాల్యంలో భక్తసింగ్ గారి పరిచర్య ద్వారా ప్రభావితుడనయ్యాను. సి.ఆర్. కాలేజిలో కృష్ణగారు నాకు క్లాస్‌మేట్, రూమ్ మేట్‌గా ఉండేవాడు. ఒకసారి యూత్ మీటింగుకు వెళ్ళాను. ప్రభువు నా హృదయాన్ని వాక్యం ద్వారా కదిలించారు. కొందరు దైవజనులు నన్ను ప్రభావితం చేసారు. మిషనరీలు ఉండేవారు. మా పెద్దన్న విల్సన్ గారు జీవనజ్యోతి ద్వారా మంచి సేవ చేసారు. "ప్రార్థన వినెడి పావనుడా ప్రార్థన మాకు నేర్పుమయా" అనే పాట రాసారు. అందరికి తెలిసిన పాట. నేను నిర్మల్‌లో ఆదిలాబాదులో ఉద్యోగిగా ఉన్నాను. అక్కడే వివాహం చేసుకున్నాను. ఎల్లద్దాయి ప్రార్థనా మందిరానికి భక్తసింగ్ గారు క్రమంగా వచ్చేవారు. అక్కడ ఆ సహవాసంలో గుడ్డివాడైన సహోదరుడు పాటలు రాసేవాడు. ఆయనతో సన్నిహితంగా ఉండడం వల్ల పాట రచయితగా మారాను. అనుకోని రీతిగా ఈ సాక్ష్యమును బయలు పర్చిన రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

భక్తసింగ్ గారి ఆశయాలు, ప్రార్థనా జీవితం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆయనను అనుసరించి, ఆరాధించే వాడిని. నన్ను దేవునిని నమ్ముకున్నావా? రక్షణ పొందావా? అని భక్తసింగ్ గారు అడిగారు. ప్రభువును నమ్ముకొని హెబ్రోను సహవాసంలో బాప్తిస్మం తీసుకున్నాను. భక్తసింగ్ గారు నాకు కరచాలనం చేసారు. ఆప్యాయంగా పలుకరించేవారు. నా చుట్టు పక్కల హిందువులు నివసించేవారు. కొత్తగూడెం నుండి హైదరాబాదు వెళ్ళేటపుడు మా ఇంటికి వచ్చి ప్రార్థన చేసి వెళ్ళేవారు. మా ఇల్లు గృహ ప్రవేశానికి వచ్చారు. ఆయన ప్రార్థన సందేశంతో జరుగుట దేవుని కృపగా భావించాము. చాలా ఆనందించి, దేవుని స్తుతించాము. ఆయన చివరి దశలో నేను భక్తసింగ్ గారిని విశాఖలో, గుంటూరులో ఉన్నపుడు వెళ్ళి దర్శించేవాడిని. నా భార్య తమిళనాడులో జన్మించింది. ఆమె గుంటూరు చేరింది. నా స్నేహితులు సువర్ణరాజు గారు ఆమెను పరిచయం చేసారు. వివాహం జరిగింది. నాకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కలిగారు. నా భార్య పాటలు పాడేవారు. ఆమె వాక్యం అందించేవారు. 1994లో ఆమె మరణించారు. నాకు ముగ్గురు పిల్లలు. బాబు నాకు సహకరించేవారు. కాస్త ఇబ్బంది ఉన్నా గ్రామాలలో సేవకు వెళ్ళేవాడిని. మార్టిన్ గారు నాతో పరిచయంగా ఉండేవారు.

దేవుని కృప ద్వారా కొన్ని పాటలు వ్రాయగలిగాను. "తంబుర సితారతో నా ప్రభుని ఆరాధించెదను" అనే పాట రాసాను. హెబ్రోను సహవాసంలో పాట రచయిత పేరు చెప్పేవారు కాదు. కొందరికి నా పేరు తెలుసు కాని కొందరు పాటల దొంగలున్నారు. మా పాటలకు వారే పేర్లు పెట్టుకుంటున్నారు. మరో పాట పల్లవరపు కొండల మధ్య అనేపాట. పల్లవరపు కొండలపైన భక్తసింగ్ గారికి దర్శనం కలిగింది. మధ్య రాత్రిలో ప్రార్థన చేస్తూనే ఉండేవారు. ప్రభువు చూపిన దర్శనంలో పరలోక పట్టణం, తొలి ప్రేమ కలిగి అందరము బలమైన క్రీస్తును ప్రకటించి, మారాను పోలిన శ్రమలున్న కానాను పురముకు చేరుదము. పల్లవరం వద్ద దేవుని దాసునితో దేవుడు మాట్లాడారు. దర్శనంలో దేవుడు చూపిన స్థలానికి వెళ్ళాలని చూపారు. పల్లవరం కొండపైన పరలోక దర్శనం కలిగింది.

మరొక ముఖ్యమైన పాట పాడాను

నీ జల్దరు వృక్షపు నీడలలో నేనానంద భరితుడనైతిని (2)

బలు రక్కసి వృక్షపు గాయములు ప్రేమా హస్తములతో తాకు ప్రభు (2)

1.నా హృదయపు వాకిలి తీయుమని పలు దినములు మంచులో నిలచితివి

నీ శిరము వానకు తడిచినను (2) నను రక్షించుటకు వేచితివి (2)

2. నీ పరిమళ పుష్ప సుగంధములు నా రోత హృదయమును నింపినవి

ద్రాక్షా రస ధారల కన్న మరి (2) నీ ప్రేమే ఎంతో అతి మధురం (2)

ఇలా దేవుని కృప ద్వారా 30 పైగా పాటలు రాసాను.

దయగల యేసు పాపికాశ్రయుడా ప్రియ ప్రభు ద్రోహిని కరుణించుము.

ఓ ప్రభుయేసు నీకు విరోధముగా పాపం చేసిన దురితుండను

నీచుడనై నిను వేదించితిని

మరొక పాట



ఓ నాథ నాకు ఆశ్రయమిమ్ము లోయలోని పద్మమా వల్లి పద్మమా

షారోను రోజా పావురమా పాడుమా

నేటి క్రైస్తవులకు సందేశం ఏమనగా క్రీస్తు మీలో ఉండాలి. ఇంకా పాటకు జీవితానికి సమన్వయం అవసరం, అనుభవం కావాలి. ఇంటర్వ్యూ తీసుకున్న నెహ్రూగారు మంచి ప్రశ్నల ద్వారా నా అనుభవాలను సేకరించారు. ఇది పుస్తక రూపంగా మారి అనేకులు దీనిని చదివి, మారాలని, ఆత్మీయ మేలులు పొందాలని ప్రార్థిస్తున్నాను. నా జీవితంలో దైవజనుల సాహచర్యం వల్ల విలువైన విశ్వాసిగా విలువైన పాటలు రాయగలిగాను. అవి ప్రజలు ఆదరించుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. క్రీస్తు గొప్ప దేవుడు, ఆయన దేవుడుగాగల జనులందరు ధన్యులు. దేవుని దీవెనలు మీకు తోడుగా ఉండును గాక. ఆమెన్!

## 14. రాజా నీ సన్నిధిలో నేనుంటానయ్యా అనే పాట రాసే ధన్యతనిచ్చి గొప్ప సాక్షిగా జీవింపచేసిన క్రీస్తు గతంలో నా జీవితాన్ని మార్చిన సాక్ష్యం వివరించు కృపనిచ్చిన క్రీస్తుకే నా కృతజ్ఞతలు. అమ్మ నాన్న గారికి స్వరంతో నా దీన స్థితిని తెలుపగా రక్షణ పొందాను. నేను సాక్షిగా జీవిస్తున్నాను.

**బ్రదర్ జాన్ గారు,**

కల్వరి ప్రేమ మినిస్ట్రీ

**ఫోను : 7286000071, 7286000072**

**మనమాయనయందు బ్రతుకుచున్నాము, చలించుచున్నాము ఉనికి కలిగియున్నాము. అపో 17:28**

**1. పరిచయం:**



ప్రభువు నామములో వందనములు, నా పేరు జాన్ నేను పాట రాసినట్లు చాలా మందికి తెలియకపోయినా ప్రభువు ఘనపర్చబడుట నా భాగ్యం. అమ్మా తేజా మినిస్ట్రీలో నన్ను ఆహ్వానించగా, నా సాక్ష్యం వివరించే ధన్యత కలిగించిన దేవునికి మరియు తేజ అన్నయ్య, కల్వరి ప్రేమ మినిస్ట్రీ వారికి నా వందనాలు. నేను రాజా నీ సన్నిధిలో నేనుంటానయ్యా అనే పాట రాసాను. దేవుని సన్నిధి అందరు అనుభవించాలని పాట రాసాను. గుంటూరు జిల్లా కలిదిండి అనే మండలంలో అమరావతి అనే చిన్న గ్రామంలో జన్మించాను. మా నాన్నకు నలుగురు అన్నదమ్ములు ఉన్నారు. మేము హిందువులము, మారెమ్మ అనే గృహ దేవతను ఆరాధించేవారము. మా నాన్న నరసింహులు. చివరి కుమారుడు. మా దేవ పూనకం వచ్చినపుడు కొన్ని కోరికలు కోరేది, అవి తీర్చుకుంటూ జీవించేవారం. శ్రీరామనవమి రోజు జన్మించిన కారణాన



నాకు రాము అని పేరు పెట్టారు. నాకు జ్వరం వచ్చి పోలియో వల్ల కాలు చచ్చుబడి పోయింది. లేచి నడువలేని స్థితి. మేము అన్యుల దేవుడు తక్కువ జాతివారి దేవుడు అని క్రీస్తును నమ్మలేదు. నా స్నేహితుడు చర్చికి రమ్మని పిలిచాడు, వెళ్ళాగా ప్రభువు స్వరంతో మాట్లాడారు. నాకు అద్భుత స్వస్థత లభించింది. పరుగెత్తే ధన్యత పొందాను. ఏది పోగొట్టుకున్నామో అవి తిరిగి ఇచ్చేవాడే దేవుడు. మా దేవత నాకు నడక ఇవ్వలేదు, క్రీస్తు నాకు అద్భుతంగా నడక ఇచ్చాడు. మా అమ్మ, నాన్న క్రీస్తును నమ్మారు, నీటి బాప్తిస్మం తీసుకున్నాము. పరిచర్యలో వాడబడుతున్నాము. 9 ప్రాంతాలలో పరిచర్య విస్తరించింది. 2017లో ఈ పాట రాసాను. అవసరాలకు ఫీజుకు డబ్బులుండేవి కాదు. మీటింగులు పెట్టడానికి డబ్బులు ఖర్చు పెట్టేవారు. నాకు బట్టలు కొన్నపుడు ప్రార్థన చేసుకున్న తరువాత వేసుకునేవాడిని. మంచి ఆహారం ఉండేది కాదు. ఒకసారి సంచి నిండా డబ్బు తెచ్చారు. మందిరం కొరకు మాకున్న స్థలం అమ్మానని తెలిపారు. నేను తిరుగుబాటు చేసాను. నేను కూడ సేవకు రావాలని నా కొరకు కన్నీరు కార్చారు. నేను బైబిలు పట్టుకోను, అని బైబిలు విసిరేసాను.

నేను కూలిపోతున్నట్లు ప్రభువు దర్శనంలో చూపారని తెలిపారు. ఆత్మ ఖడ్గం అయిన ఆయన వాక్యం అందరికి కావాలి. వాక్యంతో సాతానును ఎదురించగలం. 2015లో ఒక స్వరం విన్నాను. 2016 నీవు చూడవు అని వినిపించింది. అమ్మ నాన్న మంచి విశ్వాసులు, నన్ను ప్రార్థన చేసుకోమన్నారు. నేను చదివి, ఉద్యోగం చేసి డబ్బులు సంపాదిస్తానని తెలిపాను. చావు కొరకు ఆత్మహత్య ప్రయత్నం చేసాను, విషం మందు తాగాను, ఫ్యానుకు ఉరేసుకున్నాను. వేగంగా బైకు మీద పోవుచుండగా కిందపడ్డాను. అయినా చావు రాలేదు. 2015లో మీటింగుకు వెళ్ళి వస్తుండగా బ్రిడ్జి మీది నుండి దూకాలని ప్రయత్నించాను. ప్రార్థన వాక్యముకు దూరమయ్యాను. ఆ సమయంలో మెల్లని స్వరం విన్నాను. నేను మోషే తండ్రిని అని పలికారు. ఆ సమయంలో తల్లిదండ్రులకు మీ కుమారుడు

మరణావస్థలో ఉన్నాడని తెలిపారు. అప్పుడు వారు నా కొరకు కన్నీటితో ప్రార్థన చేసారు. మీరు పాపముల చేత అపరాదములచేత చచ్చినవారై ఉండగా క్రీస్తుతో మిమ్ములను బ్రతికించెను. ఎఫేసి 2:1

మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు. అపో 17:28

వాక్యం, ప్రార్థన నాలో లేదు పాపం చేయకుండ ఉండుటకు వాక్యం మనలో ఉండాలి. వాక్యం మనలో ఉంటే పాపానికి, లోకానికి రాజీ పడము. ఆరోజు అమ్మ, నాన్న ప్రార్థన నన్ను బ్రతికించింది. ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు. బాబు నీవు వద్దన్న జీవితం నాకు కావాలి. నాపై చేతులుంచారు నాకు పాటను ఇచ్చారు. ప్రభువు పదాలను చూడరు, హృదయాన్ని చూస్తారు. చాలా మంది నన్ను ప్రశ్నించారు. నీ పాట ఇంతగా ఎలా గుర్తింపు పొందింది అని? ప్రభువే అని జవాబిచ్చాను. రాగము గొప్పదైనా, పదాలు గొప్పవైనా అనేకుల కళ్ళల్లో కన్నీరు తెప్పించుటకు గల కారణం, రెండు సంవత్సరాలు ప్రతి రాత్రి ఏడ్చాను. నా భాష, నా పాట ఎవరు గ్రహించగలరు? 2020లో ఈ పాట బయట పెట్టాలని చెప్పారు. ప్రభువు దయవల్ల నా కంఠంతో పాడిన పాట ప్రజాదరణ పొందింది. దేవునికి మహిమ కలుగును గాక. చిన్నపుడు రెండు కాళ్ళు చచ్చుబడి, నడువలేని స్థితిలో, విశ్వాసి ద్వారా క్రీస్తును చేరగా, నాలో అద్భుతం జరిగించారు. దాని వల్ల అమ్మ, నాన్న ప్రభువును నమ్మారు. నన్ను సేవకు అంకితం చేసి, నా పేరు జాన్‌గా మార్చారు. నాన్న పేరు నరసింహులు నుండి మోషేగా మార్చారు. నీటి బాప్తిస్మం పొంది, అనేక ప్రాంతాలలో సేవ చేస్తూ ఆత్మల జాలరిగా పని చేస్తున్నారు. నేను సేవలో సాగిపోవుచున్నాను. నా జీవితం ప్రభువుకు అంకితమిచ్చాను. పాట ద్వారా ప్రభువు గుర్తింపునిచ్చారు.



పాట వివరణ :

ప॥ రాజా నీ సన్నిధిలోనే ఉంటానయ్యా
మనసారా ఆరాధిస్తు బ్రతికేస్తానయ్యా ॥2॥
నేనుండలేనయ్యా నే బ్రతుకలేనయ్యా ॥2॥
నీవే లేకుండా నేనుండలేనయ్యా
నీ తోడే లేకుండా నే బ్రతుకలేనయ్యా ॥2॥ ॥రాజా॥

1. నీ సన్నిధానములో సంపూర్ణ సంతోషం
ఆరాధించుకొనే విలువైన అవకాశం ॥2॥
కోల్పోయినవన్ని నాకు ఇచ్చుటకును
బాధల నుండి బ్రతికించుటకును ॥2॥
నీవే రాకపోతే నేనేమైపోదునో ॥2॥ ॥నేనుండ॥

2. ఒంటరి పోరు నన్ను విసిగించిన
మనుషులెల్లరు నన్ను తప్పుపట్టినా ॥2॥
ఒంటరివాడే వేయి మంది అన్నావు
నేనున్నానులే భయపడకు అన్నావు ॥2॥
నేనంటే నీకు ఇంత ప్రేమ ఏంటయ్యా ॥2॥ ॥నేనుండ॥

3. ఊపిరాగేవరకు నీతోనే జీవిస్తా
ఏ దారిలో నడిపిన నీ వెంటే నడిచోస్తా ॥2॥
విశ్వానికి కర్త నీవే నా గమ్యము
నీ బాటలో నడుచుట నాకెంతో ఇష్టము ॥2॥
నిన్ను మించిన దేవుడే లేడయ్యా ॥2॥ ॥నేనుండ॥

ప్రభువు నాకు మాట ఇచ్చిన పాట ఇచ్చి గుర్తింపునిచ్చి అనేక స్థలాల్లో మహిమ పర్చబడుచున్నారు. అనామకుడనైన నాకు గుర్తింపునిచ్చిన దేవునికి స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్

# 15. క్రీస్తు తెలియని అన్య కుటుంబంలో జన్మించాను. నాన్నకు చేతబడులు చేయగా ప్రార్థన శక్తి ద్వారా విడుదల కలిగింది. క్రీస్తును నమ్మాము. క్రైస్తవ స్త్రీతో వివాహం జరిగింది. కాలేజిలో చెడు వ్యసనాలకు లోనై దొంగతనాలు చేసాను. క్రీస్తు నన్ను రక్షించి సేవకునిగా పరిచర్యలో వాడుకుంటున్నారు.


బ్రదర్ యోహాను గారు,

భువనగిరి, హైదరాబాదు


**మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి, సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

**1 యోహాను 1:9**



**1. పరిచయం:**

ప్రభువు నామములో వందనములు, నా పేరు యోహాను నన్ను రక్షించి సేవలో పాస్టరుగా ఉంచిన దేవునికి మహిమ కలుగును గాక. నా సాక్ష్యం వివరిస్తుండగా వినుచున్న మీకు దీవెనకరంగా ఉండాలని నా దీన ప్రార్థన. నేను హిందు కుటుంబంలో జన్మించాను. నాకు సోదరి, ఒక సోదరుడు ఉన్నారు. మా పితరులు భువనగిరిలో ఉండేవారు. నా జీవితంలో ప్రభువు గొప్ప కార్యాలు చేసారు. నేను ప్రథమ సంతానం, నాన్న చెడు అలవాట్లకు బానిసై, అమ్మను హింసించేవాడు. కమ్యూనిస్టు పార్టీలో ప్రముఖుడుగా పేరుండేది. మా నాన్న ఆరోగ్యం పాడయింది. రిపోర్టులు నార్మలుగా ఉండేవి. దేవతలను శ్రద్ధగా మొక్కేవారము. 6 లక్షల డబ్బు ఖర్చు పెట్టాము. అయినా ఫలితం లేదు. మా పెద్దనాన్న కుమార్తె క్రీస్తును నమ్మి, విశ్వాసిగా ఉండేది. తమ్ముడు, నాన్నకు జబ్బుపోవాలంటే క్రీస్తును నమ్ముకోండి అని హెచ్చరించింది. నేను



తిట్టాను, మాకు దేవుళ్ళు ఉన్నారులే అన్నాను. నా తల్లికి ఆ విషయం చెప్పాను, ఒక సంవత్సరం గడిచింది. చాలా బలహీనుడయ్యాడు. అన్నం ముట్టి 2 సంవత్సరాలు అవుతుంది. ఇడ్లీ మాత్రమే తినేవాడు, నాన్నకు బాగవ్వాలని అక్క చెప్పిన చర్చికి వెళ్ళి చూద్దాం అని తెలిపారు. ఆమె గతంలో క్రీస్తును నమ్మి ప్రార్థిస్తుంది. రాంనగర్ సాం అబ్రహాం గారి చర్చికి వెళ్ళాము. ఆదివారం చర్చికి వెళ్ళాము. ప్రార్థన చేసే సమయంలో ప్రార్థన చేయించాము. నాన్న కొరకు పాస్టరుగారు ప్రార్థన చేయగానే వెంటనే వెనక్కి పడిపోయాడు. ఏవేవో మాటలు మాట్లాడుటకు ఆరంభించాడు. చాలా వింతగా ప్రవర్తించసాగాడు. కేకలు వేస్తూ మాట్లాడాడు, నాన్నలో ఎవరో మాట్లాడు స్వరం విన్నాము. నాకు చేతబడి చేసారు, నీ కుటుంబాన్ని నాశనం చేస్తాను, అన్న తరువాత పాస్టరు గారు ప్రార్థన చేయగా మా నాన్నలో ఉన్న దురాత్మలు వెళ్ళిపోయాయి. గతంలో రెండు సంవత్సరాలుగా అన్నం ముట్టని మా నాన్న ఆకలిగా ఉంది. అన్నం పెట్టండి అన్నాడు ఆశ్చర్యపడ్డాము, చాలా ఆనందించాము. ఒక్క రూపాయి ఖర్చు లేకుండ పూర్తి స్వస్థత లభించింది. మేలు చేసిన దేవునిని నిజ దేవుడు అని నమ్మాము. యేసును నమ్మి ప్రార్థించాలని పాస్టరు హెచ్చరించారు. యేసు పట్ల విశ్వాసం కలిగి ప్రార్థించసాగాము.

2000 సం॥లో 10వ తరగతి చదువుచున్నాను. యల్.బి. కాలేజిలో చేరాను. కొంత కాలానికి చెడు వ్యసనాలకు బానిసనయ్యాను. కాలేజి మాని సినిమా, షికార్లు తిరగసాగాను. ట్యాంక్‌బండ్ దగ్గర ఆగి కాలక్షేపం చేస్తూ జూపార్కు తిరిగి కాలేజికి వెళ్ళలేదు. కాలేజి మాని పని చేయదలిచాను. ఫ్యాక్టరిలో చిన్న పని చేస్తూ, సిగరేట్లు తాగుతూ మందుకు బానిసనయ్యాను. పని చేయగా వచ్చిన డబ్బు మందు కొరకు వాడేవాడిని. పెద్ద కుమారుడుగా సంపాదించి, ఇంటిని నడపాలని తల్లిదండ్రులు ఆశించగా, నా ఇష్టాను సారంగా జీవించసాగాను. తరువాత డ్రైవింగు నేర్చుకున్నాను. కార్లు, ఆటో నడిపించుటకు డ్రైవరుగా చేరాను. చిన్న కార్ల నుండి బెంజ్ కార్ల వరకు డ్రైవింగు చేయసాగాను. నా స్నేహితుల వల్ల పతనమయ్యాను. వారు ఏది చెబితే అదిచేసాను. మంచిదా, కాదా అని ఆలోచించలేదు. చాలా దూరం

స్నేహితులతో కలిసి టూర్‌కు వెళ్ళేవాడిని, అమ్మ నాన్నలను తిట్టేవాడిని, నాన్న మీద చేయి చేసుకున్నాను. ప్రేమించేవాడిని కాదు. గొడవలలో లీనమై దెబ్బలు తినేవాడిని. నాలో సాతాను ఉన్నందువల్ల నాకు నేనే గాయపర్చు కునేవాడిని. చాకుతో కోసుకుని రాళ్ళతో కొట్టుకునేవాడిని. 2004 వరకు వ్యర్థ జీవితం జీవించాను. తల్లిదండ్రులు చాలా దిగులుపడి ఏడ్చేవారు. గేదెలకు మొద్దు కడితే మాటా వింటాయి. అలాగే వివాహం చేస్తే మారుతాడని వివాహం చేసారు. 2004లో వివాహం జరిగింది. నా భార్యను ప్రేమతో చూడలేదు. స్నేహితులతో జీవిస్తూ, నేను తినేది వారికి తినిపిస్తూ అవసరాలకు వస్తువులు కొని పెట్టేవాడిని. నా స్నేహితుల కొరకు సిగరెట్లతో గుర్తులు ఏర్పరచుకున్నాను. నా భార్య నా పరిస్థితి చూచి చాలా ఏడ్చేది. నా ప్రేమ కొరకు కనిపెట్టేది. డబ్బులు చాలా అక్రమంగా సంపాదించేవాడిని. నేను డ్రైవింగు చేసేటపుడు కారు పంక్చరు అయిందని 200 బిల్లు వేసేవాడిని. హరను వైరు, లైట్లు వైరు కత్తిరించి డబ్బులు తీసుకొని వ్యసనాలకు బానిసనయ్యాను. ఇంజన్లు మార్చి సొమ్ము పొందాను. ఇంజను ఫ్యూజులు తీసి రిపేరుకు తీసుకెళ్ళి మెకానిక్ దగ్గర డబ్బులు అడిగేవాడిని.

అన్ని అబద్దాలు చెప్పిచేవాడిని. వ్యర్థంగా చాలా పాపాలు చేసాను. భార్యను, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసి గర్వంతో జీవిస్తూ కుటుంబాన్ని దూరం చేసుకున్నాను. మా యజమాని చీటిని తీసుకొని డిజిల్ పోయించే వాడిని. 50 లీటరలలో 20 లీటర్లు దొంగిలించేవాడిని. రాత్రి వేళ కార్లలో తిరిగి జీవితాన్ని వ్యర్థపరిచేవాడిని. పెద్ద ఉద్యోగస్తుల డ్రైవర్లతో స్నేహం చేస్తూ మందు సీసాలు నా దగ్గర ఉంచుకునేవాడిని. స్నేహితుల కుటుంబ అవసరాలకు దొంగ సొమ్ము వాడేవాడిని. నా వివాహం క్రైస్తవ పద్ధతిలో జరిగింది గనుక నా భార్య, తమ్ముడు, అమ్మ నాన్న అనేక ఉపవాస ప్రార్థనలకు వెళ్ళి కన్నీటితో ప్రార్థించేవారు. నన్ను చర్చికి రమ్మని దైవజనుడు ఆహ్వానించినా నిరాకరించేవాడిని. నా భార్య ఆత్మహత్య ప్రయత్నాలు చేసేదట. అడుగడుగున నా భార్యను ప్రభువే రక్షించారు. నాకు చాలా ప్రమాదాలు జరిగాయి. కానీ అందరి ప్రార్థనల వలన దేవదూతలు కాపాడారు. నన్ను దేవుడు అడుగడుగున కాపాడాడు. ఆ సత్యం గ్రహించలేకపోయాను.



యజమానుల సంతకం ఫోర్జరీ చేయుట నేర్చుకున్నాను. ఆ డబ్బుతో వ్యర్థంగా జల్సా చేసేవాడిని. ఎవరికి భయపడేవాడిని కాదు. నా స్నేహితులతో కలిసి మంచం మీద మందు త్రాగేవారం. నా త్రాగుడుకు మాంసం వేపుడు చేయించేవాడిని, భార్యను చాలా బాధపెట్టేవాడిని. నాకు స్నేహితులే ముఖ్యమని చెప్పేవాడిని. నా స్నేహితులు తాగిన మైకంలో నా భార్యను పాడు చేయదలచినపుడు దేవుడు కాపాడాడు, నా పాపాలు బయట పడ్డాయి. నా యజమాని సంతాకాలు తణికీ చేయగా పట్టుబడ్డాను. నన్ను ఇంటికి పిలిచి, భయంకరంగా కొట్టాడు. తరువాత పోలీసులకు ఫోను చేసాడు, నాకు ఇచ్చిన బైకు తీసుకొని, నన్ను గెంటేసాడు. ఉద్యోగంలో నుండి తీసేసారు, ఇంటికి వెళ్ళాను. నా భార్య బండి ఏదని అడిగింది. నా స్నేహితుడికి పెళ్ళి పనుల కొరకు ఇచ్చాను అని అబద్దం చెప్పాను.

ఉద్యోగానికి వెళ్ళడం లేదు, ఇంటి బియ్యం లేవు పోషణ కష్టమయింది. సిటి బ్యాంకులో 23 వేలు లోను తీసుకున్నాను. ఇన్సురెన్సు తీసుకున్నారు. ఆ డబ్బులంతా త్రాగేసాను. డబ్బులు లేవు, నా స్నేహితులను 50 రూపాయలు కావాలని అడిగాను. నా స్నేహితుల పిల్లలకు బట్టలు కొనిచ్చి స్కూలు ఫీజు కట్టాను. కాని వారు నాకు సహాయం చేయలేదు. ఇంటి వారంతా నిందించారు. ఎందకు నీ బ్రతుకు అని అవమానించారు, చాలా దు:ఖంతో కుమిలిపోయాను. బార్లో తాగి బిర్యాణి తిన్నాను. ఎవరు ఆదరించలేదు, ఒక్కపూట భోజనం కూడ పెట్టలేదు. ప్రతి దినం గండంగా గడిచేది. వేదనతో బ్రతుకుపై విరక్తి కలిగింది. మరణించదలిచి ఆత్మహత్య చేసుకుంటున్నాను అని చీటి రాసి మంచం మీద దిండు కింద ఉంచాను. రైలు కింద పడి మరణించాలనుకున్నాను. ఇల్లు అద్దె కట్టలేదు, బియ్యం కూడ లేవు. తరువాత రోజు మరణించాలనుకున్నపుడు నా తమ్ముడు, భార్య బిడ్డలు గుర్తుకు వచ్చారు. నేను చనిపోతే ఎలా అని పాస్టరు గారితో ఫోనులో మాట్లాడాను. చర్చిలో భోజనం పెడతారని ఆలోచించాను. దేవుడే ఆ తలంపు ఇచ్చారని ఈనాడు దేవుని స్తుతిస్తున్నాను. నేను గ్లోరి భర్తను మీటింగులు ఉంటే వారిని మీటింగుకు తీసుకొని వెళ్ళండి అని అడిగాను.

పాస్టరు గారు నమ్మ లేదు. పాస్టరు గారు నీవు ఏ స్థితిలో ఉన్నావు అడిగారు తరువాత ఇద్దరిని పంపారు. నేను రైలు పట్టాల మీద పరుగెత్తగా వారు నన్ను పట్టుకొని చర్చికి తెచ్చారు. ఆ రోజు పాస్టరు గారు నీవు కృంగిపోకు, నీ పాపాలు ఒప్పుకో, దేవుడు నిన్ను క్షమిస్తాడు అని ప్రోత్సహించాడు. చాలా ఆదరణ పొందాను.

నేను కళ్ళు మూసుకొని నా పాపాలు అన్ని ఒప్పుకున్నాను. 5 గంటలు సమయం వరకు దేవునికి నా పాపాలు క్షమించమని అడిగాను. 7 రోజులు ఉపవాస ప్రార్థన చేయగలవా? గొప్ప మార్పును చూస్తావని తెలిపారు. వాక్యం చదువుతూ ప్రార్థించుట వల్ల నాలో ఉన్న చెడు అలవాట్లు సమసిపోయాయి. దిక్కులేనివాడిగా నిన్ను చేరాను. నీవు నాకు పాప విముక్తి కలిగించావు. వందనాలు ప్రభువా! అని ప్రార్థించి 7వ రోజు మా ఇల్లు చేరాను. సురేష్ నీ బండి వచ్చి తీసుకో అని యజమాని మనిషిని పంపారు. నీబైకు నీకు ఇచ్చారని చెప్పాడు.

7 రోజులలో నా బైకు నాకు ఇప్పిస్తే నా జీవితం నీ కొరకు సమర్పించుకుంటానని తీర్మాణం చేసుకున్నాను. అది దేవుడు నెరవేర్చాడు. నా తల్లిదండ్రులను, భార్య పిల్లలను ప్రేమతో చూసుకోసాగాను. అందరితో మార్యాదగా మాట్లాడుట ప్రభువు నేర్పించారు. నాకు వాక్య పరిచర్య చేసే తర్ఫీదునిచ్చారు. మందిరం ఇచ్చి సేవకు అప్పగించారు. అందరం క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము. మాకు స్వంత స్థలమిచ్చారు. మందిరం నిర్మాణం చేసాము. 27 కుటుంబాలు మందిరంలో చేర్చబడ్డారు. నా సాక్ష్యం, వాక్యం పరిచర్య ద్వారా మందిలో కొత్తవారు చేరుతున్నారు. నా సాక్ష్యం ద్వారా అనేకులు ఆత్మీయ మేలులు పొందాలని నా ప్రార్థన. నా పరిచర్య కొరకు ప్రార్థించండి, క్రీస్తు ఎంత ఘోర పాపినైన క్షమించి, తన సేవలో వాడుకోగలరు. అందరం క్రీస్తుకు సాక్షులుగా జీవిద్దాం. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్



## 16. భక్తి గల కుటుంబంలో జన్మించాను. గొప్ప స్థితిలో విద్యాభ్యాసం పూర్తి చేసాను. యోగ్యుడగు భర్తను పొందాను. అత్తమామల ఆప్యాయతతో ఇద్దరు బిడ్డలను పొందాను. నా జీవిత అనుభవాలను సాక్ష్యంగా అందించే కృపకై దేవుని స్తుతిస్తున్నాను.

**సిస్టర్ వినీల అల్లూరి కాసరనేని గారు,**

**మరనాథ టెంపుల్, విజయవాడ**

**ఫోను : 9394247333**

**ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దానినాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయు చున్నాను ఎడారిలో నదులు పారజేయు చున్నాను. యెషయా 43:19**



**1. పరిచయం:**

ప్రభువు నామములో వందనములు, ప్రభువు దీవించిన పరిచర్య మరనాథ టెంపుల్ విజయవాడ సంస్థాపకులగు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారి మనుమరాలగు వినీలా సాక్ష్యము వివరించగా సేకరించి ప్రచురించు భాగ్యము కొరకు దేవునికి స్తుతి చెల్లిస్తున్నాను. ఆమె నాన్న గారు డాక్టరు విశ్వ ప్రసాద్ గారు, వారి సతీమణి శ్రీమతి మధులత పెంపకంలో, విశ్వాసంలో పెరిగి గొప్పింటి వసుంధర గారి కోడలుగా పుట్టింటికి మెట్టినింటికి కీర్తినందిస్తూ అమూల్య సంపదగా ఇద్దరు బిడ్డలకు మాతృమూర్తిగా నిలిచి అందించిన విలువైన సాక్ష్యం.

మరనాథ సమాజ సంఘంలో పుట్టి పెరిగిన నేను, కూడి వచ్చిన మీ మధ్య నా సాక్ష్యం వివరించుటకు దేవుడిచ్చిన కృపను బట్టి దేవునికే స్తుతి. మీ అందరిముందు ఉండుట చాలా సంతోషంగా ఉన్నది. బాల్యం

నుండి ఈ మందిరంలోనే పెరిగాను. ఎందరో సాక్ష్యములు చెప్పేటపుడు నేను నా పిల్లల గురించి, భర్త గురించి ఎప్పుడు సాక్ష్యం చెప్పాలి? అని ఆశించేదాన్ని. నా పట్ల దేవుడు చేసిన అద్భుతాలు వివరించాలని తపనతో ఉండేదానిని.

వివాహం అయిన మూడు సంవత్సరాలు పిల్లలను పొందుకోవాలని ఆశించలేదు. మా కెరీర్ గురించి తలంచాము. మేము బిడ్డలను పొందాలని ప్రార్థించుకున్నాము. ప్రార్థించిన 3 నెలల్లో గర్భవతిగా గుర్తించాను. 2019లో గర్భం దాల్చిన తరువాత 6 వారాలు డాక్టరు దగ్గరకు వెళ్ళవలసి వచ్చింది. అంతా సవ్యంగా ఉంది. లోపల పిండం బాగానే ఉందన్నారు. ఎదుగుదల బాగుంది, దేనికి చింత పడవద్దు అన్నారు. డాక్టరు చెప్పిన తరువాత ఆశాజనకంగా తోచింది. దానికొరకు ప్రత్యేకంగా ప్రార్థించాను. దేవుడే మా ప్రార్థనలకు జవాబునిచ్చాడని తలంచాను.

కొద్ది రోజులకు డాక్టరు దగ్గరకు వెళ్ళగా గుండె చప్పుడు ఉంది కానీ ఎదుగుదల లేదు 6 వారాలలో ఉన్నంతనే ఉందని తెలిపారు. సాదారణంగా ఇలాంటి విషయాలు బయటికి చెప్పలేము 3 నెలలు నిలిచాక చెప్పుట పరిపాటి. కొంత కాలం కనిపెట్టి చూద్దాము అన్నారు. ఒక వారం కనిపెట్టుట నా దృష్టిలో 100 సంవత్సరాలుగా గడిచింది. ఆందోళనతో గడిపాను. వెంటనే దేవుని ప్రార్థించాను. ప్రభువా నీ చిత్తంలో ఆరోగ్యకరమైన బిడ్డలను దయచేయండి లేదా నేను ఈస్థితిని అధిగమించుటకు శక్తిని దయచేయండి అని ప్రార్థించాను. ఆ రోజుల్లో నా భర్త విదేశాల్లో ఉండగా మా అత్తమ్మగారితో ఆసుపత్రికి వెళ్ళాను. డాక్టరు పరీక్ష చేసి పిండం కదలడం లేదు గనుక ఆ పిండమును తొలగించవలసి వస్తుందన్నారు. అబార్షను చేయాలని తెలిపారు. నాకు మాత్రలిచ్చారు, నేను విజయవాడ తల్లి దగ్గరకు వచ్చాను. మామూలుగానే నొప్పులు వచ్చి పిండం పోగొట్టుకోవలసి వచ్చింది. ఆ తరువాత నా గదిలో కుర్చోని యుండగా, మా నాన్న గారు నా దగ్గరకు వచ్చారు. ఆయనను ఆలింగనం చేసుకొని ఏడ్చాను. నాకు ఇలా ఎప్పుడు జరుగలేదు. నాకు ఎందుకు జరిగిందని చాలా ప్రశ్నలు తలెత్తాయి. నా



శరీరం ఎందుకు అపజయానికి లోనైంది, నన్ను నేను నిందించుటకు ఆరంభించాను. నేను ఒక్కదానినే కాదు నాలాగ పరిస్థితులు ఎదుర్కొనేవారు చాలా మంది ఉంటారు కదా అని తలంచాను. ఈ స్థితిలో ఉన్నవారితో సంప్రదిస్తే ధైర్యం వస్తుందని తలంచాను. అన్నిటికి మంచి సహాయం లభిస్తుందని తలంచాను. చాలా మంది సాక్ష్యాలు విని ఆశ్చర్యపడ్డాను. దేవుని సహాయం ఎలా పొందాలి? ఈ రీతిగా నాలుసార్లు గర్భస్రావం అయిన వారి సాక్ష్యాల అనుభవాలను విన్నాను. సైన్సు వల్ల చాలా వివరాలు తెలిసిపోతున్నాయి. నేను అసహాయ స్థితిలో మీరు నాతో మాట్లాడండి, మీ దగ్గర నుండి నాకు సహాయం కావాలని వినయంతో ప్రార్థించాను. నాకు విదేశాల నుండి గర్భస్రావం గురించి వివరాలు తెలియచేసేవారు. ముగ్గురు స్త్రీలలో ఒకరికి ఈ స్థితి తప్పదు, అది సాధారణ అనుభవం. నా భర్త కసిన్ సోదరి నా పరిస్థితి విన్న తరువాత నాకు కూడ మూడు అబార్షన్లు జరిగాక మంచి బిడ్డను పొందానని తెలిపింది. దేవునిపై చాలా ఆధార పడ్డాను. బైబిలు వాక్యం ఇవ్వగా ఆ వాక్యం ధ్యానిస్తూ జవాబు చూడాలని ఆశించి ప్రార్థన చేసాను.

ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును. మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగ జేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను. యెషయా 43:19

నా జీవితంలో ఈ వాగ్దానం నెరవేరుస్తాడని నమ్మాను. నాకు పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా స్త్రీల గరించి తెలుసుకోవాలనే ఆలోచన కలిగింది. వారి పట్ల దేవుని చిత్తం ఎలా నెరవేరిందో గ్రహించాను. అద్భుతంగా నేను మరలా గర్భవతినయ్యాను. దేవుడు నన్ను జ్ఞాపకం చేసుకున్నాడని చాలా ఆనందించాను. ఈసారి కూడ నా శరీరం సహకరిస్తుందా, లేదా అని ఆలోచించసాగాను. నా శరీరం కంటె, నా కంటె గొప్ప దేవుడు నాకు ఉన్నాడని అభయం పొందాను. ఆ రీతిగా దేవునిపై సంపూర్ణంగా ఆదారపడుతూ వచ్చాను. ఈ విధంగా 12 వారాలు గడిచాయి. డాక్టరు అన్ని పరిస్థితులు సవ్యంగా ఉన్నాయని తెలిపారు. అదే

సమయంలో కోవిడ్ కారణంగా లాక్ డౌన్ సంభవించింది. నాకు చాలా ఆనందం కలిగింది. నేను నా పుట్టింటివారితో, మెట్టినింటివారితో భర్తతో ఆనందంగా గడిపేదాన్ని. ఈ సమయం దేవుడు అనుగ్రహించాడు. ఆ తొమ్మిది నెలల కాలంలో ప్రభువు నాకు ఆరోగ్యంగా ఉన్న బిడ్డను ప్రసాదించమని ప్రభువును కోరాను. ప్రభువు కృపను బట్టి నేను కోరినట్లే మంచి బిడ్డను పొందాను. అందరికి గొప్ప ఆనందాన్ని ఇచ్చాడు. ఆ బాబు పుట్టిన 8 నెలల తరువాత మరలా గర్భవతినయ్యాను. రెండవసారి ఆడపిల్లను అందంగా, ఆరోగ్యంగా ప్రసాదించారు. ఆశ్చర్య అనే పేరు పెట్టాను. నన్ను ఇద్దరు పిల్లలు విసిగించలేదు.నా భర్త రెండు సంవత్సరాలు నా దగ్గర నాకు తోడుగా ఉన్నారు. ప్రసూతి సమయంలో కూడా నాకు అండగా నిలిచారు. నా తల్లితండ్రి ఆప్యాయత సహకారం, మా అత్త మామల ఆదరణ చాలా గొప్పది. నా తల్లిదండ్రుల ప్రార్థన వల్ల, మా తాతయ్య, అమ్మమ్మల సేవ ఫలితంగా తరతరాల ఆశీర్వాదాలు నన్ను చేరుకున్నాయని నా నమ్మిక. నేను నా తమ్ముడు భక్తిలో ఎదిగాము, చాలా ఆశీర్వాదాలు పొందామని తలస్తాము.

తల్లిని సన్మానించే మధర్స్ డే నేను అమ్మ ప్రేమ పరిచర్యను గొప్పగా అభిమానిస్తూ నేను నా పిల్లలను కనిపెట్టి చూచుకొనుట కన్నా అధికంగా నన్ను నా తమ్ముడిని అతి శ్రద్ధగా పెంచారని నా నమ్మిక. మా తండ్రిగారు నాకు వెన్నంటి ఉండి సహాయపడేవారు. అత్త మామయ్యగారు తల్లి దండ్రువలె ప్రేమను చూపేవారు. వీరి పట్ల దేవునికి కృతజ్ఞతలు తెలుపుచూ, వీరికి కూడ నా నిండు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నా జీవితంలో విలువైన భర్తను, భర్త కుటుంబాన్ని భక్తిగల వారుగా ప్రేమతో ఆదరించేవారుగా ఉంచారు. నా తల్లిదండ్రులు, మా తాతగారు అమ్మమ్మ గారు అమూల్యమైన మరనాథ మినిస్ట్రీలో అనేకులకు మార్గదర్శకులుగా ఉంటూ, మా పట్ల అధిక ప్రేమను కనబర్చుచూ, ప్రార్థనా సహాయమందించుట నా భాగ్యముగా ఎంచాను. మీరంతా నా సాక్ష్యం చదివి దేవుని స్తుతించాలని నా ప్రార్థన. ఆమెన్!







## 17. అన్య కుటుంబంలో ఏకైక పుత్రునిగా జన్మించాను. చాలా పూజలు, ఆచారాలు చేసాను, ఉద్యోగం చేయు ప్రాంతంలో క్రైస్తవులు ఆహ్వానించగా బైబిలు కాలేజిలో చేరాను. సేవకుల మాటల ద్వారా సేవ పిలుపు ఉందని చెప్పగా నమ్మలేదు. ప్రభువు దర్శనం స్వరం ద్వారా సేవకు పిలిచారు. ఆత్మల జాలరిగా ఉన్నాను.

బ్రదర్ జాషువా గారు,

ఫోను : 9182305880

**యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. కీర్తనలు 23:1**

### 1. పరిచయం:

ప్రభువు నామములో వందనములు, నేను హిందూ కుటుంబంలో జన్మించాను. నా పేరు జాషువ. క్రీస్తును నమ్మిన తరువాత పేరు మారింది. సిద్దిపేట జిల్లా, ఇందిరా నగర్‌లో పాస్టరుగా ఉంటున్నాను. మా స్వంత ఊరు కంతేరు. మా నాన్న పేరు మాందాత, అమ్మ పేరు చంద్రమ్మ. ముగ్గురు సోదరీలు నేను ఒక్కడినే. నేను డిప్లొమా చేసాను, నాన్న శివ భక్తుడు. బాల్యంలో పూజలు బాగా చేసేవారం. దేవతా పూజలలో దుర్గమ్మ, శివుడు పూజలు ఎక్కువ చేసేవారం. తిరుపతి వెళ్ళేవారము. బాలయోగిస్వామి పట్ల మా నాన్నకు చాలా భక్తి ఉండడం వల్ల అక్కడికి వెళ్ళేవారం. దసరా, సంక్రాంతి ఉత్సవాలు నైవేద్యాలు పెట్టేవారం. మూడు రోజులు ఘనంగా జరిపేవారం. భోజనాలు పెట్టేవారం. నాన్న రాజకీయాల్లో పెద్దగా ఉండేవారు. లక్ష్మి పూజ చేసిన తరువాత ఇతర పనులు చేసుకునేవారం. మా ఇంటికి దగ్గరగా క్రైస్తవుల చర్చి ఉండేది. క్రిస్టమస్ సమయంలో రక్షకుడు ఉదయించాడు అనే పాట చాలా





ఇష్టంగా ఉండేది. ఆ దేవుని గురించి తెలుసుకోవాలనే ఆసక్తి లేదు. నేను చిన్నతనంలో హాస్టల్‌లో చదివే రోజుల్లో క్రీస్తును నమ్మినవారు క్రీస్తు గురించి చెప్పేవారు. అమెరికా దేవుడని సేవించుటకు ఇష్టపడలేదు. అఇష్టంగా ఉండేది. మా అక్క, బావ క్రీస్తును నమ్మారు. వారి స్నేహితుల వల్ల క్రీస్తు శక్తిని గ్రహించి మాకు బోధించేవారు. నా డిప్లొమ అయ్యాక ఉద్యోగం కొరకు ప్రయత్నించాను. పెంతెకోస్తు సంఘం స్థాపించిన మోజెస్ గారు బైబిలు కాలేజి స్థాపించారు. నేను ఉద్యోగం చేసే ప్రాంతంలో నన్ను కాలేజిలో చేరమన్నారు. ఆ తరగతిలో సృష్టిని గురించిన వివరాలు నన్ను ఆకర్షించాయి. అమెరికా నుండి 15 మంది టీముగా వచ్చారు. వారి మాటల్లో నిన్ను దేవుడు సేవకు ఏర్పరచుకున్నారని తెలిపారు. నా జీవితం మార్చుడానికి ఇక్కడికి వచ్చారు. నా జీవితంలో కొన్ని సంఘటనలు చెప్పి నమ్మించారు. నాకు కాస్త కలవరం కలిగింది. వారు ప్రార్థించే సమయంలో అగ్ని మంట కనిపించింది. నీకు ఏమైనా కనిపిస్తుందా దేవుడు నీకు తోడై యున్నాడు. మోషేకు కనిపించిన పొద కనిపించింది. నీకు దైవ పిలుపు ఉందన్నారు ఇది ఎట్లు సాధ్యము మా నాన్న నన్ను అంగీకరించరని భయపడ్డాను. నాతో ఎవరో మాట్లాడిన స్వరం విన్నాను.

నేను నిన్ను ఏర్పరచుకున్నాను, నా పరిచర్య చేయుటకు ఎన్నుకున్నాను, సిద్ధపడు అన్నారు. సాయంత్రం 6 గంటలు అయింది మరలా కండ్లు మూసుకొనగా యేసయ్య మాటలు అని అర్థమయింది. యేసయ్య నేను నిన్ను నమ్ముకుంటాను గాని నీ సేవ చేయలేనని చెప్పాను. నీవు నా కొరకే జన్మించావు అన్నారు, నాలో భయం ఆవరించింది. నా జీవితంలో ప్రమాదం ఎదుర్కొంటే ఎలా అని ఆలోచించి 3 సంవత్సరాలు బైబిలు ట్రైనింగ్ చేసాను. నన్ను అక్కడే అసిస్టెంటు పాస్టరుగా నియమించారు. ఆ పాస్టరు గారికి సహకరించాను. పాస్టరు సామేల్ గారు నాకు నీటి బాప్తిస్మమిచ్చారు. రక్షణ ప్రక్రియతో చాలా మంచి అనుభవాల

ద్వారా విశ్వాసిగా మారాను. దేవుడు అద్భుతాలు చేయువాడని నమ్మాను. ఒక ఇల్లు దర్శించినపుడు 15 సంవత్సరాల బాలుడు వ్యాధితో ఉన్నాడు. ఆ బాబు కొరకు ప్రార్థించాము. బాబు బాగా క్షీణించి 5 సంవత్సరాల బాబు వలె ఉన్నాడు. మేము ప్రార్థన చేయగా బాబుకు స్వస్థత లభించింది. తిరిగి కొందరు ఆ ఇంటికి వెళ్ళగా అద్భుతం చూచి దేవుని స్తుతించారు. నా పట్ల దయ ఉంచాడని సూచక క్రియలు జరిగించుట ద్వారా నా విశ్వాసాన్ని ధృఢపరచుకొని, అనేక ప్రాంతాలలో రోగులను దర్శించి ప్రార్థించేవాడిని. పాస్టరు గారు నన్ను ప్రోత్సహించారు. అక్కడ సేవకునిగా స్థిరపడ్డాను. ఆ రోజుల్లో నేను క్రీస్తును నిజ దేవునిగా నమ్మాను. నాకు సువార్త అందించాలని, నా స్వకీయులను రక్షించాలనే భారం కలిగింది. తెలంగాణ ప్రాంతంలో సేవ చేయాలని నిర్ణయించారు. నేను సిద్ధపడ్డాను, గుండారెడ్డి పాలెంకు పంపారు. అక్కడ సంస్కృతి విభిన్నంగా ఉండేది. సేవ ఆరంభించాను. నేను యవ్వనస్తుల మధ్య క్రీస్తును గురించి ప్రకటించాను. అక్కడక్కడ చిన్న గ్రామాలలో నా సాక్ష్యం వివరించేవాడిని.

దేవుని చిత్తంలో 2006లో వివాహం చేసుకున్నాను. నా భార్య పేరు సుధారాణి. ఆ ప్రాంతం వారు ఒక నెల ఒక ఇంట్లో ఉంచుకొని సేవకు సహకరించారు. వారి ప్రేమను బట్టి ఆ ప్రాంతంలో స్థిరపడ్డాను. ఒకరు ఫోను బహుమతిగా ఇచ్చారు. నన్ను కాలేజిలో బోధించగలరా? అని అడిగారు. నా ఆర్థిక స్థితి చాలా దిగజారి పోయింది. మరలా అదే పిలుపు వచ్చింది. బైబిలు కాలేజి ఐ.టి.ఐ కాలేజి నుండి పిలుపు వచ్చింది. సరేనని సిద్దిపేట చేరాను, జీతం నిర్ణయించారు. ఒకరు ఇంటికి రమ్మని ఆహ్వానించగా వెళ్ళాము, అక్కడ సేవ ఆరంభమయింది.

విశ్వాసులు కొందరు చేరారు. ఒక చిన్న గదిలో ఉండి రేకుల షెడ్డును నిర్మించాము, అక్కడ సంఘం స్థాపించాము. అక్కడ స్థలం ఖాళీ



చేయమన్నారు. విశ్వాసులు 45 మంది చేరారు. నాకు సొమ్ములేదు, చీటి ద్వారా 50 వేలతో షెడ్ వేసాను. మా సంఘంలో విశ్వాసి దగ్గర స్థలం ఉంది అది చర్చికి ఇస్తాను అన్నది. ఆ స్థలంలో సేవ ఆరంభించాము. సేవలో తెలంగాణ ప్రాంతంలో చాలా వ్యతిరేకతలు ఎదుర్కొన్నాను. సువార్త ప్రకటించే సమయంలో కొట్టడానికి వచ్చారు. క్రీస్తు కొరకు ప్రాణాలు అర్పించుటకు సిద్ధపడ్డాను. మత సాక్షి అవుతాను అని చెప్పగా వారు నన్ను వదిలి వెళ్ళిపోయారు. మైకు శబ్దం పెద్దగా పెట్టరాదు అన్నారు. వారు కోరినట్లు మెల్లగా పెట్టి సేవను కొనసాగించాము. ఎవరు కష్టాల్లో ఉంటే వారికి దేవుని గురించి బోధించేవాడిని. నావలె క్రీస్తును అందరు తెలుసుకోవాలని, వారికి సువార్త బోధించాలని ఆశ కలిగి ఉన్నాను. దేవుని కొరకు ఆత్మలను సంపాదించాలనే తపన నాలో ఉంది. నా చిన్న సాక్ష్యం ద్వారా అనేకులు రక్షించబడాలని నా ఆకాంక్ష. యేసుతో నా పయనం వారు ఇంటర్వ్యూ చేసినందుకు వారికి నా కృతజ్ఞతలు.

నా సాక్ష్యం గొప్పగా లేకపోవచ్చు గాని, అన్య దేవుళ్ళను నమ్మిన నేను క్రీస్తు నిజ దేవుడని నమ్మాను. క్రీస్తు దర్శనాన్ని క్రీస్తు స్వరాన్ని అనుభవించాను. మాట్లాడే దేవుడిని కనుగొన్నాను. అనేకులు క్రీస్తును నమ్మాలన్న ప్రార్థనతో సాగిపోతున్నాను. నా పరిచర్య కొరకు ప్రార్థన చేయండి. ఆమెన్!

## 18. పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. పేదవారిగా జీవించే రోజుల్లో మా తల్లి పొలం పని చేయుచుండగా నేను సంవత్సరం వయసులో ఉన్నపుడు నన్ను వేరే పిల్లలకు అప్పగించగా కింద రాళ్ళ మీద పడ్డాను. నా వెన్నెముక విరిగి 11 సంవత్సరాలు మంచంకు పరిమితమయ్యాను. ఒక నర్సు ద్వారా క్రీస్తును నమ్మి సేవలో ఉన్నాను.

**బ్రదర్ బి.యస్ రాజు గారు,**
**పెనమలూరు**
**ఫోను : 9848616503**

**జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెఱ్ఱివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. 1 కొరింథి 1:28**

### 1. పరిచయం:



ప్రభువు నామములో వందనములు, నా పేరు రాజు నేను హిందూ కుటుంబంలో జన్మించాను. చాలా పూజలు చేసేవారం చాలా పేద కుటుంబంలో జన్మించాను. ఖమ్మం జిల్లాలో చిన్న పల్లెటూరులో జన్మించాను. మేము జొన్న రాగులు, సజ్జలు తినేవారం. నూకలు దొరికితే బిర్యాణిగా భావించేవారం. ఏ రోజుకారోజు గడిపేవారం. నాన్న బాగా తాగేవారు. 1983 ఫిబ్రవరి 4 తేదిన జన్మించాను. అమ్మ నాన్న పొలం పనులు చేసేవారు. ప్రస్తుతం దొండపాడులో ఉండేవారం. బాల్యంలో బొద్దుగా ముద్దుగా ఉండేవాడిని. బాల్యంలో నన్ను పిల్లలకు అప్పగించి పనికి వెళ్ళేవారు.



**బాల్యంలో ప్రమాదం ఎదుర్కొనుట :** నేను ఒక సంవత్సరం వయసులో ఉన్నపుడు పిల్లలకు అప్పగించి ఆడించమని చెప్పి మా అమ్మ పనులకు వెళ్లేది. మధ్యాహ్నం వచ్చి నాకు పాలిచ్చేది. ఒక రోజు పిల్లలు రాళ్ళు ఉన్న ప్రాంతంలో కింద పడేసారు. వెన్నెముకకు బలమైన గాయం అయింది. బయటకు తెలియలేదు. 11 సంవత్సరాలకు ఆ సంగతి బయట పడింది. లోపల ఎముకపై మరొక ఎముక అతికింది. చేతులు కాళ్ళలో కదలికలు ఉంటే విపరీతంగా ఏడ్చేవాడిని. పడకలో రాత్రి పగలు ఏడుస్తూ ఉండగా దయ్యం పట్టిందని చెప్పులు దగ్గర పట్టి చీపురు తిప్పుట, దిష్టి తీయుట చేసేవారు. బాడి కదలిక లేదు చుట్టు ప్రక్కల వారు చేతబడి అయిందని చెప్పేవారు. భూత వైద్యుల దగ్గర తిరిగాము. భయంకరమైన విగ్రహారాధన చేసేవారు. నాకు ఊహ వచ్చాక నా వయసున్న పిల్లలు అమ్మ నాన్నలతో ఆడుకుంటూ బయటికి వెళ్ళి సరుకులు తెచ్చేవారు. నాకు ఈ దీన స్థితి ఎందుకు అని చాలా ఏడ్చేవాడిని.

ఒక రోజు మా తల్లితో, అమ్మా ఈ బాధ భరించలేను, నన్ను చంపేయండి అని అడిగాను. ఆసుపత్రికి తీసుకొని వెళ్లమని ఎవరు చెప్పలేదు. ఒక వృద్ధురాలు అమ్మ నాన్నకు మంచి సలహా ఇచ్చింది. ఆసుపత్రికి తీసుకొని వెళ్లండి, ఎక్సరే తీసి కారణం ఎంటో చెబుతారు అన్నది. వెంటనే ఆసుపత్రికి వెళ్లండి అని మంచి సలహా ఇచ్చింది. ఎక్సరేకు డబ్బు కట్టే స్థితిలో లేరు. డాక్టరు ఎక్సరే ద్వారా తెలిపిన విషయం ఏమనగా 10 సంవత్సరాల క్రితం వెన్నెముక విరిగి ఒక పూసపై ఒకటి కలిసి గూడు కట్టినాయి అని తెలిపాడు. ఆపరేషను చేసి సరి చేయాలని డాక్టరు తెలిపారు. సరిగా తినడానికే డబ్బు లేని పేదవారము. అతికిన ఎములను సరిచేయాలి, ఈ చికిత్సలో బ్రతికినా చనిపోయినా చెప్పలేము అన్నారు. 1993లో విజయవాడ గవర్నమెంటు ఆసుపత్రికి తరలించారు. మరలా ఎక్సరే తీసారు. ప్రత్యేక మందులిచ్చారు. ఏది తిననందున బలహీనంగా మారాను. 11 సంవ్సరాల బాబు దగ్గర ఎలా పరిచర్య చేయగలవు? విషం పెట్టి చంపు

అన్నారు. మా తల్లి చాలా ఏడ్చింది. నా మీద ఆశపెట్టుకోకు అని అమ్మకు చెప్పగా, ఇద్దరము ఏడ్చాము. అక్కడ ఉన్నవారంతా ఏడ్చారు. నాకు పరిచర్య చేసే నర్సు నన్ను చేరింది. తమ్ముడు నీవు బ్రతకాలంటే నేను చెప్పింది చేస్తావా అన్నది. నిన్ను స్వస్థపరిచే వ్యక్తి ఒకరున్నారు, డాక్టర్లలో పరమ వైద్యుడు ఆయనే యేసు ప్రభువు. నీవు ఆయనను నమ్మితే నిన్ను బాగు చేస్తాడని తెలిపింది. మా అమ్మ మా ఇంటి నిండా దేవుళ్ళున్నారు, వారు చేయలేనిది యేసుప్రభువు చేస్తాడా? అని అడిగారు. ఆమె చేస్తాడని విశ్వాసంతో తెలిపింది. క్రీస్తు అసాద్యాలను సుసాధ్యం చేయగలడు. ఆయనను నమ్ముకుంటే నీ దగ్గరకు వచ్చి బాగు చేస్తాడని తెలిపారు. ఆమె నాకు బైబిలు ఇచ్చింది. 11 సంవత్సరాలుగా మంచం మీద ఉన్నాను. చదువు రాదు నాలో ఆశ కల్గింది. ఆమె ఎంతో శ్రద్ధగా చెప్పింది. ప్రభువు గురించి చెప్పి 22 రోజులుగా నా కొరకు ప్రార్థించింది. నా వయసు గలవారు స్కూలుకు వెళ్ళుట చూచి నేను చదువుతున్న భావంతో ఊహించు కొని ఆనందించేవాడిని.

ఒక డాక్టరుతో నీ బాధ చెప్పినట్లు పడుకొని నీ బాధను యేసు ప్రభువుకు చెప్పు అన్నది. ఆమె విశ్వాసంతో ప్రార్థన చేసి, నాకు ప్రార్థన చేయడం నేర్పింది. బాబు నేను ట్రాన్స్‌ఫర్ అయి వేరే ఊరు వెళ్తున్నాను. నీవు ప్రార్థన చేసుకో అన్నది. నాకు చాలా దు:ఖం కలిగింది. నేను అమ్మ నాన్న కొరకు, డాక్టర్ కొరకు వేచి చూడలేదు గాని నర్సు కొరకు వేచి చూచేవాడిని. దుప్పటి కప్పుకొని దివారాత్రులు ఏడ్చేవాడిని. నిద్ర పట్టేది కాదు. నన్ను చూచిన వారు మానసికంగా నలిగిపోతున్నారు. నేను యేసు ప్రభువుకు ప్రార్థన చేసాను. ప్రభువా నా కొరకు సిస్టరు రావడం లేదు, నన్ను ఎవరు ప్రేమిస్తారు. నా కొరకు ఎవరు ప్రార్థిస్తారు. నేను మరణించ దలిచాను అని మొఱపెట్టాను. ఆసుపత్రిలో 400 మందిలో ఒక మూలన



నా బెడ్ ఉండేది. తలుపులు మూసి ఉన్నాయి, తలుపుల మధ్య నుండి నా దగ్గరకు ఒక వ్యక్తి వచ్చారు. తలుపులు మూసినా ఆత్మ స్వరూపి అయిన క్రీస్తు నా దగ్గరకు వచ్చారు. బాబు నీ కోసమే వచ్చాను అన్నాడు. నా చేయి పట్టుకొనగా నాకు కరెంటు షాకు కొట్టిన అనుభవం కలిగింది. నాలో బరువు తొలిగిపోయినట్లు, చీకటి తొలగిపోయినట్లు తోచింది. ఆయన నాతో మాట్లాడుతూ, బాబు నీవు లేచి కూర్చో నిన్ను నడిపించుటకు వచ్చాను అన్నాడు. తల ఎత్తి నన్ను కూర్చోబెట్టారు. లేచి నిలువు అన్నారు. ఒక 10 అడుగులు నడిపించి వదిలిపెట్టాడు. తప్పటడుగులు వేసి నడిచాను, వెనక్కు తిరిగి చూడగా కనిపించలేదు. అయ్యా నన్ను నడిపించి నీవు వెళ్ళిపోతావా అని బిగ్గరగా అరిచాను. ఒక డాక్టరు వచ్చి ఆశ్చర్యంగా ప్రశ్నించారు. నా రక్షకుడు యేసయ్యా నాకు నడక నేర్పారని డాక్టరుకు తెలిపాను. ఆ క్షణం నన్ను చూచిన వ్యక్తులలో 166 మంది రక్షింపబడ్డారు. ఒక పాస్టరు గారు నన్ను దర్శించుటకు రాగా డ్రమ్ములో నీరు తెప్పించి, వారికి నీటి బాప్తిస్మం ఇచ్చాము. నేను చెప్పేది ఒక్కటే యేసు ప్రభువు నన్ను రక్షించి స్వస్థపరచి నడిపించారు. నేను బ్రతికి ఉన్నంతవరకు ఈ పాట పాడగలను.

నీవు లేకపోతే నేనేమయిపోదునో

నీవు రాకపోతే నా బ్రతుకేమయిపోవునో

నిలువ నీడ లేనివాడనై ఆదరణ లేని వేళలో

బ్రతుకు భారమైన వేళ నేనున్నా నన్నావు, చేయి పట్టి నడిపించావు

నాకు చదువు రాదు కాని నన్ను సాక్షిగా నిలిపాడు.

జీవితం లేని నాకు జీవమిచ్చావు. సంఘం తెలియదు, సహవాసం తెలియదు, బ్రతికించినందుకు నిన్ను ప్రకటిస్తానని తెలిపాను. నా నడకలో లోపాలు చూపి అవహేళన చేసేవారు 11 సంవత్సరాలుగా నడక లేని వాడిగా జీవించాను. నీవు నా నడకలో ఉన్నావు అని రోజు స్తుతిస్తున్నాను.

**నా తల్లి తన మాటల్లో చెప్పిన సాక్ష్యం :**

నా బాబును ఇంటి దగ్గర ఉంచి పనికి వెళ్ళగా పిల్లలు రాళ్ళపై పడేసారు. చాలా ఏడ్చేవాడు ఒక సంవత్సరం వయసు ఉన్నప్పటి నుండి ఏడ్చేవాడు. పడకమీదద ఉండగా నేను పరిచర్య చేసేదాన్ని. భూత వైద్యుల చుట్టు తిప్పాము బాగవలేదు. ఒక పెద్దామె డాక్టరు దగ్గరకు తీసుకొని వెళ్లమన్నారు. ఎక్సరే ద్వారా వెన్నెముక విరిగిందని తెలుపగా, వైద్యం చేయించడానికి ఆసుపత్రి తీసుకొని వెళ్ళాము. భక్తి గల విశ్వాసి నర్సు నా కుమారుని కొరకు ప్రార్థించి, క్రీస్తు గురించి తెలిపింది. 22 రోజులు నాతో ప్రార్థన చేసి విశ్వాసంలో నిలబెట్టింది. క్రీస్తు సజీవుడు, రక్షించగలడు, స్వస్థ పరచగలడు నమ్మండి అని తెలిపింది. ఆమె ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోతున్నప్పుడు బాబు చాలా దు:ఖపడ్డాడు. నా కుమారుని క్రీస్తు దర్శించి, స్వస్థపరచి నడక నేర్పించారు. మేము చాలా ఆశ్చర్యపడ్డాము. క్రీస్తును నమ్మి వెంబడించాము. బాబు క్రీస్తు సేవ చేయుటకు నిర్ణయించుకున్నాడు. నేను నా భర్త క్రీస్తును నమ్మాము. నా కుమారుని సాక్ష్యం చూచినవారు, విన్నవారు 166 మంది రక్షణ పొంది క్రీస్తును నిమ్మి బాప్తిస్మం తీసుకున్నారు. బాబు ఆత్మల జాలరిగా ఉన్నాడు.

ఈ విధంగా మా తల్లిదండ్రులు కుటుంబంతో క్రీస్తుకు సాక్షిగా జీవిస్తూ, పరిసర ప్రాంతాలలో సేవ చేస్తున్నాను. మందిరం నిర్మించి సేవ విస్తరింప చేయు కృప ప్రభువు దయచేసారు. చదువుట నేర్చుకున్నాను. క్రీస్తు నాకు పరిశుద్ధాత్మ ద్వారా బోధించుట ద్వారా వాక్య పరిచర్య చేయు భాగ్యమిచ్చారు. సేవలో సహకరించే భార్యను దేవుడు వివాహం ద్వారా జతపర్చారు. ఇద్దరు బిడ్డలను దేవుడు అనుగ్రహించాడు. క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము. నా అద్భుత సాక్ష్యం చదివి, దేవుని స్తుతించాలని ఘనపర్చాలని నా దీన ప్రార్థన దేవుడు మిమును దీవించును గాక. ఆమెన్!



## 19. సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. త్రాగబోతు భర్త నిరాదరణ చూపు, అత్తగారి వద్ద శ్రమలు పడ్డాను. ఒక విశ్వాసి ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొని క్రీస్తును వెంబడించాను. కన్నీటి ప్రార్థన ద్వారా భర్తను క్రీస్తు రక్షించారు. నా బిడ్డలు దీవించబడ్డారు. నా కుటుంబం క్రీస్తుకు సాక్షులుగా ఉన్నాము.

**సిస్టర్ మణి చౌదరి గారు,**
**యేసుతో నా పయనం**
**ఫోను : 9505298702**

**దేవుని నమ్మినవారికి సమస్తము సమకూడి జరుగునని నమ్ముచున్నాను. రోమా 8:28**

**1. పరిచయం:**



ప్రభువు నామములో వందనములు, నా పేరు మణి. హిందూ పద్ధతిలో చాలా పూజలు చేసేవారం, ఏ దేవుని ప్రేమించామో తెలియదు, యదార్థమో వాస్తవమో తెలియదు. ఆ తరువాత చాలా కాలానికి బైబిలు సారాంశమును నమ్మిన తరువాత, ముందు చేసిన భక్తి వ్యర్థమని తెలిసింది. మా తాతగారిది ఏలూరు దగ్గర సమరాడు. అతనికి 600 ఎకరాల పొలం ఉండేది. చాలా మంది పని వారు ఉండేవారు.

నేను ప్రథమంగా జన్మించాను. నా తల్లిదండ్రులకు 12 సంవత్సరాల వరకు పిల్లలు లేరు. మా చిన్నాయన బిడ్డలను అమ్మ ఎత్తుకొనుటకు ఇష్టపడేవారుక కాదు. గొడ్రాలుగా మా తల్లిని అవమానించేవారు. ఆ సమయంలో విగ్రహాలకు ఎక్కువగా మొక్కేవారు. వెండి విగ్రహం పాము చేయించి దానికి మొక్కేవారు. ఉపవాసాలు ఉండేవారు కాని పిల్లలు కలుగలేదు. 12 సంవత్సరాల తరువాత ప్రభువును నమ్మిన విశ్వాసి ద్వారా

నమ్మకం కలిగి క్రీస్తును నమ్ముట ద్వారా నేను జన్మించాను. తాతగారి పొలాలు తుఫాను వల్ల పాడైపోయాయి. నేను యవ్వనంలో చేరే సరికి ఆస్తి ఏమి లేదు. ఆ ఊరిలో అందరు వివాహల కొరకు మంగళ సూత్రాలు ఖర్చులు పెట్టేవారు. అక్కినేని కుటుంబంలో అందరు పేదవారయ్యారు. నాకు అప్పన్న చౌదరి గారితో వివాహం నిర్ణయించారు. ఒక సంవత్సరం కనిపెట్టాము. అతనినే వివాహం చేసుకోవాలన్నారు. నా భర్త పేరు ఏలూరులో అందరికి తెలుసు. నా భర్తకు చెడు అలవాట్లు ఉండడం వల్ల వివాహం వద్దన్నా నాన్న ఒప్పుకోలేదు. చావు అయినా బతుకు అయినా అక్కడే ఉండాలి. ఒంటరిగా పుట్టింటికి రావద్దు అన్నారు.

నా భర్తది జమీందారి కుటుంబం. ఆయన టౌనులో బ్రతికారు భార్యను ప్రేమించుట తెలియదు. 14 సంత్సరాల వరకు నన్ను ప్రేమించ లేదు. నా శ్రమను నేను ఓర్పుగా భరించాను. నా భర్త కాళ్ళు మొక్కి పూజించాలన్నారు. మాట్లాడకపోయినా పిలిచేదాన్ని. మూడున్నర సంవత్సరాలు అన్ని దేవతలకు మొక్కాను. కనకదుర్గ గుడిలో పూజలు చేసాను. ఎవరు నాకు సహాయం చేయలేదు. నా భర్త శివుడిని పూజించేవారు. అందరు బాబాలను ఆశ్రయించాను. చెట్టును సహాయం కోరగా చేయలేదు. నా భర్తను ఎవరు మార్చలేదు. నేను క్రీస్తును నమ్మిన తరువాత తండ్రి మరచినా నేను నిన్ను మరువను, విడువను, ఎడబాయను అన్న దేవుడు ఆయన సంకల్పం చొప్పున  పిలువబడిన వారికి సమస్తం సమకూడి జరుగునని నమ్మాను. తల్లిదండ్రులు మరచినా నన్ను మరువని దేవుడని నమ్మాను.

**క్రీస్తుతో పరిచయం :**

ఒక రోజు విధి అరుగుపై కూర్చొనగా ఒక బిడ్డను పొంది, వాడికి అన్నం తినిపించే సమయంలో ఒక దైవ సేవకుడు నన్ను పలుకరించాడు.



ఆయన క్రైస్తవ విశ్వాసి ఆయన పేరు రఘునాథ రావు గారు. సమీపంలో మందిరం ఉంది చర్చికి రండి అని ఆహ్వానించారు.

**ప్రయాసపడి భారం మోయుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగచేయుదును.** అన్న వాక్యం విన్నాను.

ఆ దైవసేవకుని మాట విని క్రీస్తు మందిరం చేరాను. క్రీస్తును నమ్మాను. ఆనాటి నుండి ఈనాటి వరకు వెను తిరుగలేదు. కష్టాలు, ఇరుకులు, ఇబ్బందులలో దేవుడు తోడుగా ఉండి నడిపించారు. మా అత్తగారు ఆమె తల్లి ఇంట్లో ఉండేవారు. బైబిలు చదువుట వారికి ఇష్టముండేది కాదు. నా శ్రమలలో దేవుడు కన్నీటితో ప్రార్థించగా నాకు ప్రతిపలమిచ్చేవారు. నా భర్తకు ఏది కలిసి రాక అన్ని అమ్ముకునే స్థితికి చేరాము. మన ఆలోచనలు సరికాకపోతే ఏది కలిసి రాదు. జీవంలేని విగ్రహాలను నమ్మి చాలా నష్టపోయాము. దేవుడు చేసే కార్యాలు కంటికి కనబడవు, చెవికి వినబడవు, హృదయానికి గోచరం కావు అని తరువాత గ్రహించాను. కష్టాలు లేమి నన్ను కృంగదీసినా, వాక్యం ప్రార్థన సహవాసం బలం నన్ను ఆదుకొని, ఆదరించి బలపర్చాయి.

నా భర్త ఎవరి దగ్గర పని చేయనన్న వ్యక్తి నా భర్తను మార్చమని కన్నీటితో ప్రార్థన చేసాను. ఆయన బియస్సి చదివారు. రాజమండ్రిలో అన్నయ్య చేసే వ్యాపారంలో చేరాలని దేవుడు చెప్పారు. నా దగ్గర ఉన్న వెండి గిన్నెలు తాకట్టు పెట్టి మద్రాసు వెళ్ళాము. నా బంధువులు చెప్పినట్లు రాజమండ్రి చేరాము. నా అత్త మామ ప్రేమించేవారుకాదు. భర్త ప్రేమకు నోచుకోలేదు. నేను బొగ్గుల పొయ్యిపైన వంట చేసేదాన్ని. రోటిలోనే పచ్చడి రుబ్బేదానిని. కొన్ని పద్ధతులు కచ్చితంగా పాటించాలి. అత్తగారింట్లో చావైనా బ్రతకాలని మా నాన్న నిర్దేశించారు. నేను పాటించాను. దేవుని రూపంలో తండ్రితో చెప్పించాడు. ఎవరితో మాట్లాడరాదు బైబిలు ఎదరుగా

చదువకూడదు, అన్ని నియమాలు పాటించాలి. చాలా సంస్కారంతో ఉండి డబుల్ యం.ఎ. చదివినా అత్తగారు నీచంగా చూచేవారు. 92 కీర్తన ఆధారంగా శ్రమలలో తోడుగా ఉండి, దేవుడు ఆదరించాడు. ఓర్పు దయచేసాడు. నా భర్తకు కీళ్ళవాతం వచ్చింది. 40 రోజులు మంచం మీద ఉండగా తల్లి పరిచర్య చేయుటకు ఉండలేదు. చుట్టపు చూపుగా వచ్చి వెళ్ళేది. వారి అమ్మగారిని నాకు అప్పగించింది. రోజు పిండి రుబ్బి వడలు చేయవలసి వచ్చేది. మామగారు చనిపోగా ఆమె కష్టపడి నలుగురిని పెంచింది. నా కష్ట సమయంలో ఉదయం 4 గంటలకు లేచి ప్రార్థించేదాన్ని నాన్న తప్ప అందరు నా శ్రమల గురించి తెలుసుకొని భర్తను వదిలి ఇంటికి రమ్మన్నారు. భర్తతో జీవించడం గౌరవమని తలంచి తలుపు చాటుగా ఉండి బ్రతికాను. దేవుడు కేవలం పనికి రాని వారిని తృణీకరించబడిన వారిని దీనులను లేవనెత్తువాడు. నన్ను లేపి ఆదరించి ధైర్యమిచ్చి ఓర్పుతో జీవించే కృపను ఇచ్చారు.

దేవునికి ప్రార్థన చేస్తే ఆదరణ సమాధానం కలుగుతుంది. అని గ్రహించి వాగ్దానాలు చేపట్టి దైవసేవకులను వెంబడించుట ప్రభువు నేర్పారు. ప్రార్థన పరిస్థితులను మార్చగలదని నమ్మాను. ఎన్నో కష్టాలలో 14 సంవత్సరాలుగా శ్రమపడ్డాను. సేవకులను ఇంటికి రానిచ్చేవారు. నేను రాజమండ్రిలో జీవించాను. నా భర్త క్రీస్తును నమ్మాలని, సంఘానికి రావాలని చాలా ప్రార్థించాను. ఆ ప్రార్థన నా భర్తను మార్చింది. రక్షణ పొంది, చెడు వ్యసనాలను విడిచిపెట్టి, విశ్వాసిగా జీవిస్తున్నారు. నా గర్భఫలం మూడవసారి పొందగా అత్తగారితో చెప్పగా నీకు ఇంకా బిడ్డలు కావాలా? నా పిల్లవాడు పెంచలేడని నిరుత్సాహపర్చారు. అయినా దేవుడు ఇచ్చిన ముగ్గురు బిడ్డలను గొప్ప చదువులు చదివించాను. సమృద్ధిలో జీవించే రీతిగా మా కుటుంబాన్ని దేవుడు దీవించారు.



రాజమండ్రిలో సెయింట్ పీటర్ చర్చికి నా భర్తతో కలిసి వెళ్ళేదానిని. ప్రార్థన ద్వారా నా భర్తను పరిశుద్ధునిగా మార్చారు. నేటికి 18 సంవత్సరాలుగా వ్యసనాలనుండి దూరపర్చారు. గర్భఫలం దేవుడిచ్చే బహుమానం అని తెలుసుకున్నాను. చక్కగా చదువుకున్న బిడ్డలను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. ఇద్దరు కుమారులు ఇంజనీరింగు చదివి యం.బి.ఎ చేసారు. మరొక బిడ్డ ఫిజికల్ థెరపి కోర్సు చేసింది. కెనడాలో ఉద్యోగిగా స్థిరపడ్డారు. నా ముగ్గురు బిడ్డలు ప్రయోజకులు అవుట దేవుని కృపగా భావించి, దేవుని స్తుతిస్తున్నాను. నా భర్తకు నెమ్మది సమాధానం ఇచ్చారు. నేను నా భర్త సేవలో నిలిచి సాక్ష్యమిస్తూ, సువార్త ప్రకటిస్తున్నాము. క్రీస్తును నమ్మిన విశ్వాసుల సహాయ సహకారాల వల్ల నా కష్టసమయంలో ఒంటరి జీవితంలో సజీవుడైన క్రీస్తు ప్రేమను కనుగొని కుటుంబమంతా నీటి బాప్తిస్మం పొంది, మంచి సాక్షులుగా జీవిస్తున్నాము. ఆమెన్!

## 20. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మంచి ఉద్యోగం మంచి భార్యతో జీవిస్తూ, స్నేహితుని ప్రభావం వల్ల క్రీస్తును నమ్మి 25 సంవత్సరాలు సంఘ పరిచర్య చేస్తూ దేవుని ఘనపరుస్తున్నాను. 250కి పైగా పాటలు రాసి గుర్తింపు పొందాను.

**పాస్టర్ ఐజక్ గారు,**
**భీమవరం**
**ఫోను : 9912124011**

"స్తుతి యాగము అర్పించువాడు నన్ను మహిమపరచుచున్నాడు".
కీర్తనలు 50:23

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. తండ్రియైన దేవుని నుండి కృపా సమాధానములు కలుగును గాక. నేను భీమవరం మండలం దగ్గర దిరుసుమిల్లి గ్రామంలో జన్మించాను. మా తల్లిదండ్రులు ఊడపాటి దానియేలు గారు, తల్లి విక్టోరియామ్మ గారు. మేము జమీందారి కుటుంబీకులం. భీమవరంలో హైస్కూలులో చదివి డి.యస్.ఆర్. కాలేజిలో డిగ్రీ చదివాను. తరువాత ఫిజికల్ డైరెక్టరుగా చదివి, నేను, నా భార్య ఒకే స్కూలులో పని చేసేవారం. నా భార్య బి.యస్సి., బి.ఇ.డి. టీచరుగా కొన్ని సంవత్సరాలు హెడ్ మిస్టరుగా పని చేసారు. క్రైస్తవ సంస్థలో ఉన్నాము. నేను చాలా పాటలు రాయగలిగాను. ఆరోజుల్లో అత్యాచారాలు విపరీతంగా జరిగిన రోజుల్లో హృదయవేదనతో రాసిన పాట వివరణ.



చివరి చరణం

ఈనాడు దేశంలో ఎన్నో దౌర్జన్యాలు ఎన్నో మానభంగాలు

ఎన్నో గుడులు నేల మట్టం చేయబడుతుండగా

సంతోషముగా ఉండుటకు ఇది సమయమా?

తినుటకు త్రాగుటకు ఇది సమయమా?

ఈనాడు దేశం కొరకు ప్రార్థించాలి

ఎటు చూచిన యుద్ధ సమచారాలు, కరువులు, భూకంపాలు

ఇవి రాకడ గుర్తులని తెలుసుకోవాలి.

తినుటకు తాగుటకు ఇది సమయమా ఎటు చూచినా ఎన్నొ సునామీలు

కరువులు, భూకంపాలు ఈ పాట ప్రజాదరణ పొందింది.

ఎందరో ప్రముఖ గాయకులు పాడారు.

మా తండ్రి క్రైస్తవుడయినా రక్షణ స్థిరత లేదు. ఆ బాధలో ఆ పాట రాసాను. వినూత్న పట్టణం. యెరూషలేము అనే పాట రాసాను. నేను 4వ తరగతిలో ఉండగా బొండా ఇశ్రాయేలుగారు 15 మంది టీచర్లు ఉండేవారు. క్రాఫ్ట మాస్టరుగా ఉండేవారు. బాల్యంలో బాగా పాటలు పాడేవాడిని. నాకు వివాహమయింది. ఇద్దరు పిల్లలు వారు చదివి, ఇంజనీరుగా అమెరికాలో ఉన్నారు. కుమార్తె డాక్టరుగా స్థిరపడింది. దేవుడు వారిని దీవించారు. 1987లో సేవా బాధ్యతలు ఇచ్చారు. అప్పటి వరకు అర్కెస్ట్రా ఏర్పాటు చేసేవాడిని. బొండా ఇశ్రాయేలు గారు గుడ్డివారి మధ్య సేవ చేసేవారు. మాణిక్యమ్మ గారితో సేవ చేసినప్పుడు 10 పాటలు కట్టించుకొని, గుడ్డివారితో పాటలు పాడించేవారు. నెలకొక పాట నేర్పించే వారు. 80,90 పాటలు సేకరించి పాడేవారము. మరొక పాట

తడిమిచూస్తే ఏషావు స్వరము వింటే యాకోబు

నిను తడిమి చూస్తే అన్యుడవు నిను తడిమి చూస్తే క్రైస్తవుడవు

నీ స్వరము వింటే క్రైస్తవుడవు సున్నము కొట్టిన సమాధిలో ఉందువా

ఆచారాలకు బానిస అయ్యావా ఆత్మ ఫలములు కాయకుందువా

ఈ విధంగా బావము గొప్పగా ఉండే పాటలు రాయు కృపను ఇచ్చారు.

నా పాటల పరిచయం బాల్యం నుండి జరిగింది. ఆ రోజల్లో లాంచీలపై ప్రయాణం చేసేటపుడు 95 మంది మరణించగా, నా తండ్రి నీటిపై పడవ ద్వారా ఒడ్డుకు చేర్చగా బ్రతికారు. ఇది 1981లో జరిగింది. ఆదాముకు దేవుడు మహిమ కిరీటం ఇచ్చి దీవించాడు. ఆశాపరుడై దైవాజ్ఞ మీరెను. అమరశాంతిని పొందలేక పోయెను.

స్వనీతి పరునిగా, నీతిగా జీవించేవాడిని, నేను 250 నుండి 300 వరకు పాటలు రాసాను. అవన్ని నాదగ్గర లేవు నామకార్థ క్రైస్తవుడిగా జీవించాను, మారుమనసు లేదు, నా తమ్ముడు, బావ, మరదులు చదువుకునే వారు. కృష్ణా జిల్లాలో బొద్దు అబ్రహాం గారు కైకలూరు దగ్గర దయ్యంపాడులో పని చేసేవాడు, అతి పరిశుద్ధంగా జీవించేవాడు. ఆయన ఏజెన్సీలో పని చేసేవాడు, నేను కొన్ని ప్రోగ్రాములలో గుంటూరులో ఉండగా అబ్రాహాము గారు ప్రమాద స్థితికి చేరారని ఫోను ద్వారా తెలిపారు. నేను నీమ్స్ ఆసుపత్రిలో చేర్చినా తగ్గలేదు. 2 రోజులలో మరణించారు. ఆ తల్లిగారు అబ్రాహాము గారి సేవ నాకు అప్పగించి నీవు చేయాలని పట్టుబట్టారు. నేను కీబోర్డు ప్లేయరుగా ఉండేవాడిని. 1997లో సేవలో ప్రవేశించి 25 సంవత్సరాలుగా అక్కడే సేవ చేయు కృపనిచ్చారు.

నా సేవారంభంలో 25 మంది సభ్యులుండేవారు. త్రాగుబోతులు నిర్లక్ష్యవైఖరితో ఉండగా, ఉజ్జీవం కొరకు నేను ప్రార్థంచేవాడిని. త్వరలో మంచి మందిరం నిర్మించాము. 200 పైగా మంది ఆరాధనకు వచ్చేవారు భీమవరంలో ఉద్యోగం చేస్తూ, ఆదివారాలు సేవ చేసేవాడిని. ప్రయాణంలో కాలు విరిగింది. ఒక నెలలో నాకు స్వస్థత రాకపోయినా వారి ప్రేమను బట్టి సేవను కొనసాగించాను. వాక్యం ప్రకటించకుండ ఉండలేక పోయేవాడిని. కాలు బాగవడానికి ఒక సంవత్సరం పట్టింది.



పాటలలో నా ప్రగతి ఆరంభమయింది,

ఖమ్మపాటి ఝాన్సీ అనే అమ్మాయి చాలా బాగా పాటలు పాడేది. చాలా భయభక్తులు గలది. సి.డి.లలో పాటలు పాడేది. మీ పాటలు ప్రింట్ చేయాలని 150 పాటలు సేకరించి ప్రింటు చేయుటకు ప్రోత్సహించింది. 1986లో అద్బుల్ హక్ గారు క్వయరు మాస్టరుగా ఉన్నారు. నేను రాసిన పాటలు పైకి రావాలనే ఆశ లేదు. క్వయరు మాస్టరుగా 150 మందితో అద్భుతంగా నిర్వహించాను. పాల్ గారి మీటింగులలో లక్షల మంది మధ్య 200 మందితో క్వయరు నిర్వహించాను. చక్కని గీతాలు రాసాను. వారికి నేర్పించి, పాడించి ప్రజాదరణ పొందాను. దేవునికే మహిమ కలుగును గాక. సత్యానందం గారు చార్లెస్ గారితో సంప్రదించి వారు చెప్పగా నా పాటలు రాసుకొని ఎవరైనా అడిగితే పాడేవాడిని. నా పాటలు నాకే గుర్తుండేవి కాదు. పాటల రచన ఒక ప్రసవ వేదనగా ఉండేది.

నీ ప్రేమ తెల్లనిది మల్లెపువ్వు కన్నా తెల్లనిది అనే పాట అర్థం లేకుండా రాసానని ప్రభువు గద్దించి సరి చేసారు. యతి ప్రాస చూడవలసి వచ్చేది. జన్మ తరించెనుగా, మల్లెల ఘుమఘుమలు కురిసే పన్నీటి జల్లులు, ఆ ఆనంద కెరటాలు గతంలో కష్టపడి రాసాను. దావీదు వాక్యం ఉపయోగించినట్లు వాక్యం ఉపయోగించి రాయమన్నారు ప్రభువు నేర్పించారు. నేను లోబడ్డాను మూల వాక్యం ద్వారా పల్లవి రాసేవాడిని. ఎటు చూచినా దోడిపి దౌర్జన్యాలు పాట రాసాను.

ఒ మనసా ఓ మనసా కనులుండి చూడలేవా

కుమ్మా కుమ్మరి సారెపై ఉన్న జిగట మట్టిని నేను

స్తుతించి పాడెదన్ స్తుతుల స్తోత్రార్హుడా మొదట నా భార్య గాయని కాదు అయినా ఆమెతో పాటలు పాడించి నేను కలిసి పాడేవాడిని.

మార్పు చెందవా నీవు మార్పు చెందవా నీ బ్రతుకు మార్చుకోవా

నాకు బైబిలు గురించి అనుభవం లేకపోయినా 43 సంవత్సరాలుగా పాటలు రాసాను. ఎవరు ఆదరించలేదు. కొన్ని పాటలు సంచలనం

కలిగించాయి. ఈ దినాల్లో యూటూబ్‌లో నా పాటలు వస్తుండగా నిస్సిపాల్ గారు, బ్లెస్సి వెస్లీ గారు, జయపాల్ గారి కోడలు ఈ పాటలు పాడుతుంటే పరమానంద పడ్డాను. 30 పైగా పాటలు యూటూబ్‌లో వస్తున్నాయి. వాడపల్లి సత్యనారాయణగారు మొదలగు అంధులు నా పాటలు పాడితే రోజుకు 1000 వచ్చేవి. ఇష్టపడి బహుమతులిచ్చేవారు. పల్లెటూరు వాడినైన నన్ను దేవుడు దీవించారు.

**రవిశంకర్ గారు అంధుడు మాటల్లో**

నేడు అంతర్జాతీయ ఖ్యాతినిచ్చిన దేవుడు నాకు ఈ స్థితినిచ్చారు. నేను ఐజక్ వరప్రసాద్ గారి పాటలు చాలా పాడాను. ఆయన పాటలు లేకుండ నా ఆల్బమ్ లేదు. ఆయన భీమవరంలో ఉంటారు. ఆయన చాలా పాటలు రాసారు. ఆయన నర్సాపూర్ వచ్చి 15 సంవత్సరాలుగా పాటలు నేర్పారు. "స్తుతించి పాడెదన్ స్తుతుల స్తోత్రార్హుడా ఉత్సహించి పాడెదన్ ఉదయ సాయంత్రం" అద్భుతమైన పాటలు పాడేవాడిని. ఆయన అనేక పాటలు రాసిన భక్తుడు మీటింగులలో పాటలు నేర్పారు.

**నేలపాటి చార్లెస్ గారి మాటల్లో**

నా పేరు చార్లెస్ సువార్త గాయకుడను, నేను అంధుడను. ఐజక్ గారు అంధులపై ప్రేమతో ప్రత్యేక పాటలు రాసి మాకు ఓర్పుతో నేర్పించేవారు. మాది గుంటూరు జిల్లా, కుమ్మరి పాలెం. నేను పాటలు నేర్చుకొని పాడేవాడిని. తరువాత ఐజక్ గారి పాటలు నేర్చుకొని గుర్తింపు పొందాను. వారికి ఎల్లపుడు కృతజ్ఞతలు చెల్లిస్తాను. దేవునికే స్తుతి కలుగును గాక. గూడపాటి సంపత్, కె.యస్. గాస్పెల్ చానల్‌లో నా పాటలు బ్రాడ్ కాస్ట్ చేస్తున్నారు.

**నా గత అనుభవాలు :**

నాకు ముత్తాత ఉండేవారు. అమ్మమ్మ దీనురాలు, ఆయన భార్యను బాధించేవాడు. ఆమె పేరు శాంతమ్మ. శాంతమ్మ శాంతమ్మ అని పాట



పాడేవాడు. ఆ పాట బాల్యంలో ఆ రాగంలో కట్టిన పాటలు హిట్ అయ్యాయి. నా జీవితంలో కూడ కష్టాలు బాధలు ఉన్నాయని చెప్పగలను. అందరికీ కష్టాలు సుఖాలు కావటి కుండలు, కృపామయుని మినిస్ట్రిలో వారి పాటలు చాలా గుర్తింపు గలవి. ఆయన భీమవరం వచ్చారు. మీ పాటలు రికార్డు చేసుకోవాలని అందరు నా దగ్గరకు వచ్చేవారు. 8 పాటలు బాల సుబ్రమణ్యం గారిచే పాడించారు. కొందరు నన్ను గుర్తించి, గౌరవించుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. మరొక వ్యక్తి అడ్డాలపాలెం నవీన్‌కు కీబోర్డు నేర్పించాను. మంచి ఇంజనీరుగా స్థిరపడ్డాడు. ఆయన నా పాటలు ఆల్బమ్ చేసుకున్నాడు వారందరికీ సబాముఖంగా నా కృతజ్ఞతలు. పల్లెటూరు వాడినైన నాకు దేవుడు ప్రత్యేక తలాంతులనిచ్చి ప్రేమించాడు. ఆయనకే స్తుతి.

వారి సతీమణి పేదవారికి ఆర్థికంగా సహాయం చేసేవారు.

**ఐజక్ గారి సతీమణి మాటల్లో :**

నేను బాల్యం నుండి మిషనరీ స్కూలులో చదివాను. పని చేసాను. అమ్మ నాన్న కూడా టీచర్లుగా ఉండేవారు. బాల్యం నుండి ప్రార్థనా వాతావరణంలో పెరిగాను. ఇంట్లో పనులు ఎక్కువ ఉండుటను బట్టి ఇంటి బాధ్యతలు చేస్తూ, భీమవరంలో చదువుకున్న స్కూల్లో టీచరుగా రిటైర్ అవడానికి ముందు హెడ్ మిస్ట్రస్‌గా పని చేసాను. నా కుమార్తె కూడ బాగా పాడగలదు. నా భర్త ఎక్కువ కీబోర్డు పని, పాటలు రాయుటలో నిమగ్నమయ్యేవారు. నేను వారికి తగిన ప్రోత్సాహమిచ్చి సహకరించేదానిని. ఇంటర్వ్యూ తీసుకొనుటకు వచ్చిన నెహ్రూ గారికి కృతజ్ఞతలు. దేవుడు దీవించును గాక.

చాలా కాలము వరకు నా పాటకు గుర్తింపు రాలేదనే బాధ. ఈ నెహ్రూగారి పరిచయంతో సంపూర్తి చేసారు. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్

# 21. అన్య సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. సత్యం కొరకు అన్వేషించాను. మా నాన్నగారు ఆరోగ్యం వల్ల క్రీస్తును నమ్మారు. తరువాత మీటింగులలో వాక్య పరిచర్య ద్వారా క్రీస్తు నన్ను రక్షించి నాతో మాట్లాడి సేవకు పిలిచారు. ఆయన సేవచేయు బాగ్యమిచ్చారు.

**బ్రదర్ అభిషేక్ పాల్ గారు,**
**వాయిస్ ఆఫ్ పీస్**
**ఫోను : 7032430852**

**యేసు క్రీస్తు అందరికి ప్రభువు. అపొ.కా. 10:36**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు అభిషేక్ పాల్. మా గ్రామం పశ్చిమ గోదావరి దగ్గర మార్కొండపాలెం. నిడదవోలు సమీపంలో ఉంది. మా తల్లిదండ్రులు విగ్రహారాధికులు. అక్క నేను ఇద్దరు చెల్లెలు ఉన్నారు. మా ఇంటి సమీపం చాలా దేవాలయాలుండేవి. పూజలు అభిషేకాలు చేసేవారం. ఆలయపూజారి కుమారుడు నా స్నేహితుడైనందున ఎక్కువ సమయం అతనితో పూజారి గారింట్లో గడిపేవాడిని. అక్కడే చదువుకొని నిద్రపోయేవాడిని. పుట్టి మనిషి ఏమైపోతాడు అని ఆలోచించే వాడిని. యమగోలలో నరకం ఊహించుకునేవాడిని. 1991 సంవత్సరంలో మా నాన్న గారికి రోగం వచ్చి మంచానికి పరిమితమయ్యారు. మా బంధువులలో కొందరు క్రీస్తును నమ్మారు. క్రీస్తు సజీవుడు, స్వస్థపరిచే దేవుడు. మీరు నమ్మితే దేవుడు వ్యాధిని స్వస్థపరచగలడని పదే పదే హెచ్చరించినా మాకు ముక్కోటి దేవతలున్నారు. నిమ్న జాతి దేవుడు మాకు వద్దు అనేవారు. నాన్న కొరకు పూజలు చేయించాము. నాన్నకు నమ్మకం



రాలేదు వారి పూజలు పని చేయనందున క్రీస్తును నమ్మి చూద్దాము అని రాజీపడ్డారు.

నాకు బాధ కలిగించిన విషయం ఏమనగా క్రైస్తవులంతా మా దేవుడు ఒక్కడే. నిజదేవుడు అందరు నమ్మాలని ప్రచారం చేయుట నాకిష్టమయ్యేది కాదు. ఎలిమెంటరిలో అంతా కలిసి ఉండేవారం. కాని హైస్కూలు చేరాక కొందరు క్రైస్తవ విధ్యార్థులుండేవారు. వారితో కలిసేవాడిని కాదు. మా బంధువులు ఒక్కసారి క్రీస్తును నమ్మండి నచ్చకపోతే మానుకోవచ్చు అని చెప్పారు. మా అమ్మ, నాన్న, చెల్లెలు క్రీస్తును నమ్మి విగ్రహాలు దూరంగా పెట్టారు. నేను వాటిని చూచి ఏడ్చేవాడిని. అంతలో మా సమీపంలో క్రైస్తవ మహా సభలు జరిగాయి. మా వారంతా మీటింగుకు వెళ్ళారు. నేను వెళ్ళలేదు నాన్న సభలనుండి వచ్చాక బైబిలు తిరగవేసాను. గతంలో 7వ తరగతిలో బైబిలు దూరం పెట్టేవాడిని. బైబిలు ఎలా ప్రారంభమవుతుంది? ఎలా ముగుస్తుంది? అని చూడానుకున్నాను. నేను బైబిలు తిరగవేయుట చూచి మా ఇంటివారంతా ఆశ్చర్యపడ్డారు. నాన్న చెప్పిన మాటల్లో నేను సందేశాలు విన్నాను. ఆ దేవుడు దర్శించాడని నాన్న తెలిపారు.

నాన్న చెప్పిన మాటలు నాకు ఆశ్చర్యం కలిగించాయి. ఆ క్రీస్తు నాలో ఉన్న చిన్న పాపాలతో సహా అన్ని గుర్తుకు చేసారు. నేను కన్నీటితో పశ్చాత్తాపపడి, నా పాపాలు ఒప్పుకున్నాను. నా మనసులో నెమ్మది కలిగింది. తెలియని ఆనందం, సంతోషంతో నింపబడ్డాడని సాక్ష్యం చెప్పారు. పూజలు చేసాము గాని అవి మాట్లాడలేదు అన్నారు. మేనమామగారితో మాతో మాట్లాడే వారు కాదు. విరోధంగా ఉండేవారు. ఆయన 30 సంవత్సరాల కోపం తొలిగించుకొని సరిచేసుకొనుటకు వారి ఊరు తాడేపల్లిగూడెం వెళ్ళారు. నేను కూడ ఒకసారి సభలకు వెళ్ళాను. 5 రోజుల సభలలో విలువైన వాక్యం, సాక్ష్యములు వినుటకారంభించాను. నేను పాపినని గ్రహించాను. నీకేమి పాపాలుంటాయి అనేవారు, 6వ తరగతిలో పుస్తకం దొంగిలించి చదివాను. అది జ్ఞాపకం చేసారు, చూచి కాపీ కొట్టేవాడిని,

తోటలో కూరగాయలు దొంగిలించుట జ్ఞాపకం చేసారు. ఆ సభలకు వెళ్ళినందుకు యేసుప్రభువు నిజ దేవుడని గ్రహించి ప్రార్థించుట కారంభించాను. 1994లో సభలలో ప్రతి పాపాన్ని ఒప్పుకున్నాను. తెల్లని వస్త్రములతో క్రీస్తుప్రభువు దర్శించారు. మమ్మలను కులం నుండి వెలివేసారు. ఒకరకంగా బాధ కలిగింది. ముగ్గురు ఆడపిల్లల వివాహాలు ఎలా జరుపుతారని విమర్శించేవారు. అక్క చెల్లికి ఒకే రోజున క్రైస్తవ పద్ధతిలో దేవుడు ఘనంగా వివాహాలు జరిపించాడు. దేవునికే మహిమ, అన్యజనుల మధ్య సాక్షులుగా మా కుటుంబాన్ని దేవుడు దీవించారు.

2010లో యం.యస్సి.లో చేరాను. వచ్చిరాని స్థితిలో పరిచర్య ఆరంభించాను. తరువాత ఆధ్యాత్మిక కళాశాలలో లెక్చరరుగా చేరాను. కాని సంపూర్ణ సేవ కొరకు ప్రభువు నన్ను పిలిచారు. నేను అంగీకరించి సంపూర్ణ సేవలో లీనమయ్యాను. నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును. అనే వాగ్ధానం ద్వారా దేవుడు సూటిగా మాట్లాడారు. 2012లో మాకు ఉన్న 10 సెంట్లలో మందిరం నిర్మించుటకు ప్రణాళిక కలిగి ఉన్నాము. కొన్ని అభ్యంతరాలు ఎదురయ్యాయి. 2017లో విశాలమైన మందిరం నిర్మించాము. 2017లో కాకినాడ నుండి ప్రయాణిస్తుండగా ప్రమాదం సంభవించింది. నా ఇరు పక్కల వారికి బలమైన గాయాలయ్యాయి. మధ్యలో నేను క్షేమంగా ఉన్నాను. దేవుడు తన దూతలను పంపి నన్ను కాపాడారు దేవుని స్తుతించాను. ఆ తరువాత రైలులో ప్రయాణం చేయుచుండగా నాకొక పాటను ఇచ్చారు.

నేను నమ్ముకున్న నా దేవుడు ఎన్నడు నా చేయి విడువడు

నా దేవుడు నా విమోచకుడు సజీవుడు బలవంతుడు

నా జీవితాన్ని దేవుడు మలిచి విలువైన సాక్షిగా, సేవకునిగా, ఆత్మల జాలరిగా విలువైన జీవితం దయచేసాడు. నా సేవ పరిచర్య కొరకు ప్రార్థించండి.

దేవుడే మిమ్ములను దీవించి ఆయన పరిచర్యలో వాడుకొనును గాక. ఆమెన్!



## 22. హిందువుగా దుష్ట శక్తులతో బాధపడ్డాను. క్రీస్తును ప్రార్థించుట క్రైస్తవ విశ్వాసి ద్వారా నేర్చుకొని అక్షరము రాని నాకు ప్రభువు చదువు నేర్పి బైబిలు చదువుటకు క్రీస్తు సహాయం చేసారు. రక్షించబడి ప్రభువు మాటలకు లోబడ్డాను. అవమానాలు ఎదుర్కొన్నాను. దేవుడు తలగా ఉంచాడు.

బ్రదర్ సమూయేలు గారు,
ఫోను : **9396501517**
మై విట్‌నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.

**యేసు క్రీస్తు అందరికి ప్రభువు. అపో 10:36**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు సాయిలు. దేవుని నమ్మిన తరువాత సమూయేలుగా మార్చారు. దేవునికి కృతజ్ఞతలు హైదరాబాదులో బాలాపూర్ మండలంలో ఒక చిన్న గ్రామం. కూలి పని చేసుకునే వాడిని. క్రైస్తవులు ఆ ఊరిలో లేరు. నా ట్రాలి కిరాయికి ఇవ్వడం వలన క్రైస్తవ కుటుంబం పరిచయం అయింది. తాతముత్తాతల నుండి ఎందరో దేవుళ్ళకు మొక్కాము. నాకు ఆరోగ్యం సరిగా ఉండేది కాదు. కలతలో కలలు వచ్చేవి. చాలామంది మంత్రగాళ్ళు, భూత వైద్యులతో సంప్రదించాము. మాత్రికులందరితో సంప్రదించినా నా ఆరోగ్యం బాగు కాలేదు. రాత్రిపూట చాలా ఒత్తిడి, భయం కలిగేది. పది రోజుల తరువాత క్రీస్తును మొక్కాలని ఆలోచన కలిగింది. చాలా పూజలు క్రమంగా చేసేవాడిని. ఎంతో ఆలోచించాక ఒక నిర్ణయానికి వచ్చాను. నేను క్రైస్తవ బాలుని చాటుగా సంప్రదించగా ఆ అబ్బాయి క్రైస్తవుడు గనుక దేవునికి ఎలా ప్రార్థన చేయాలి అనేది నేర్పించాడు. మొత్తం బాధను చెప్పుకున్న తరువాత యేసు నామంలో

ప్రార్థిస్తున్నాను ఆమెన్ అని చెప్పాలన్నాడు. ఆ రోజు నా గదిలో మోకరించాను. ఏమి ప్రార్థన చేయాలో తెలియదు, వచ్చిరాని మాటలతో ప్రార్థన చేయగా గొప్ప నెమ్మది కలిగి, ప్రశాంతంగా నిద్ర పట్టింది. కలలు రాలేదు. ప్రార్థన మూడు సార్లు చేయగా నెమ్మది ఉండేది. రాణమ్మ అనే విశ్వాసి నా కొరకు శ్రమపడి దేవుడిని పరిచయం చేసి అవమానాలు భరిస్తూ అఆ లు నేర్పించి పెద్ద బాల శిక్ష ద్వారా చదువుట రాయుట నేర్పించింది. ఒక బైబిలు చదువుకోమని ప్రోత్సహించింది. దానిని చదువుటకు ఆరంభించాను. నేను ఇంటికి పెద్ద కుమారుడను. నాన్న పేరు లక్ష్మయ్య, అమ్మ పేరు చంద్రమ్మ, ఎనిమిది మంది సంతానం. ముగ్గురు మగ పిల్లలం, ఐదు మంది ఆడపిల్లలు. నా నమ్మకాన్ని బట్టి ఎవరు పిల్లను ఇవ్వము అన్నారు. దేవుని కృపలో క్రీస్తును నమ్మిన అమ్మాయిని చూసి మా బంధువులు నాకు వివాహం చేసారు. చాలా ఉత్తమురాలిని దేవుడు నాకు భార్యగా దయచేసారు. దేవునికే సదా వందనాలు అర్పిస్తాను.

ఈ ప్రాంతంలో ఉండగా నన్ను క్రీస్తును వదిలిపెట్టాలని, మా నాన్న బలవంతపెట్టాడు, శ్రమలపాలు అయ్యాను. నేను క్రీస్తును వదులుకోను అన్నాను, కుటుంబ బహిష్కరణ చేసారు. తరువాత కుల బహిష్కరణ చేసారు. మా ఊరు చాలా పెద్దది. ఊరి పెద్దలంతా మూడు రోజులుగా చర్చలు జరిపారు. అందరు ఒక పక్షముగా ఉండగా నేను, నా భార్య ఒక పక్షమున ఉన్నాము. దేవుడు మాకు తోడుగా ఉండి, మాకు ఒక స్థలం ఇచ్చారు. రెండు గదులు కట్టుకొని విశ్వాస జీవితాన్ని కొనసాగించాను. నేను ఆటోతో పాటు ట్రాలిని నడిపేవాడిని. ఆ పని చేయుచుండగా అన్యులు నన్ను ఆ ఊరు నుండి తరిమివేయాలని తీవ్రంగా ప్రయత్నించారు. ప్రభువు నన్ను ఆ ప్రాంతంలోనే ఉండమన్నారు. చాలా దు:ఖంతో, నిరాశతో ప్రార్థించే వాడిని, దేవుడు మాట్లాడాడు. నా కుమారుడా! భయపడకు అని మూడుసార్లు పిలిచాడు. అక్కడనే నిన్ను హెచ్చిస్తాను అని సెలవిచ్చాడు. నీ శత్రులను తలదించుకునే స్థితికి తెస్తాను అని ఆదరించాడు. ప్రభువే ఓదార్చి ధైర్యం



చెప్పారు. ఇక రియల్ ఎస్టేట్ పనిలో చేరాను. కొత్త విషయాలు తెలుసుకోగలిగాను. నా రెక్కల కష్టానికి మించి అధికంగా లాభాలు వచ్చాయి. ఈ పనిలో చాలా అబద్ధాలు చెప్పాలి. అలా చెబితే నా విశ్వాసం క్షీణించ గలదు. నా మాట అవునంటే అవును కాదంటే కాదు అన్నట్లు సూటీగా మాట్లాడే వాడిని. చాలా మంది నాపక్షంగా చేరారు. తాగుడుకు దూరంగా ఉంటూ నా పవిత్రతను కాపాడుకునేవాడిని. నా గురించి విని నన్ను నమ్మినవారు అధికంగా నావైపు చేరారు. నా వ్యాపారం పెరిగింది. దేవుడు నన్ను దీవించారు. 2013లో నలుగురం కలిసి వ్యాపారం చేస్తూ కొత్త వ్యాపారాలు ఆరంభించాను. అక్షరము రాని నన్ను మూడు కంపనీలకు మేనేజింగ్ డైరెక్టరుగా ప్రభువే హెచ్చించాడు. ఒక మంచి డుప్లెక్సు ఇల్లు నిర్మించుకున్నాను. సేవకులకు అతిథి గృహం నిర్మించాను. కఠిన పరిస్థితులలో దేవుని వైపు చూస్తూ, తెగింపుతో ముందుకు సాగిపోయాను. ప్రతి విషయంలో దేవుడు తోడుగా ఉండి, మంచి సాక్ష్యమిచ్చాడు. తన నామ మహిమ కొరకు నన్ను వాడుకున్నాడు.

నాకు ముగ్గురు బిడ్డలు కలిగారు. నా పెద్దబాబు కారు యాక్సిడెంటులో చనిపోయాడు. పాప డాక్టరు చదువుతుంది. బాబు లాయరు చదివాడు. మంచి క్రైస్తవ సంఘంలో చేరి నీటి బాప్తిస్మం తీసుకున్నాను. రక్షణ పొందాను ఎవరి లక్ష్యాలు వారికుంటాయి. యేసే సజీవుడని తెలుసుకున్నాను. 25 సంవత్సరాలుగా విశ్వాసిగా జీవిస్తూ మా ప్రాంతంలో ప్రముఖుడిగా, నమ్మకస్తుడుగా ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు దేవుడు ఇచ్చాడు. చాలా సమస్యలలో దేవుడు నన్ను ఆదుకున్నాడు. ఇతరుల సమస్యలలో నేను ఆదుకోగలుగుతున్నాను. హైదరాబాదు పరిసర ప్రాంతాలలో చాలా మంది రక్షణానుభవంలో నిలిచారు. దేవుడు నన్ను ఆత్మల జాలరిగా వాడుకుంటున్నాడు. 3000 మంది విశ్వాసులముగా వివాహంలో పాల్గొంటూ, ప్రార్థనలలో ఏకీభవిస్తూ, సంతోషంగా జీవిస్తున్నాము. నా జీవితంలో క్రీస్తే సత్యము గనుక సత్యమైన దేవుని నమ్మాలని నా ప్రార్థన. దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

## 23. హిందువు కుటుంబంలో పుట్టి బాల్యంలో పేదరికం అనుభవించాను. మళయాళి ప్రాంతం నుండి తెలుగు ప్రాంతానికి వచ్చి లిస్సి అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నా త్రాగుడు వల్ల భార్యబిడ్డలు బాధపెట్టను. భార్య ప్రార్థన ద్వారా క్రీస్తును నమ్మి సాక్షులుగా జీవిస్తున్నాము.

**శ్రీమతి లిస్సి డాసన్ గారు,**
**ఫోను : 9014497334**
**మై విట్‌నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.**

**మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు. నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు. యెషయా 61:7**



**1. పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు సి.పి.కె.డాసన్. మళయాళి హిందూ కుటుంబములో పుట్టాను. నేను 6 నెలలు పిండముగా ఉన్నపుడు మా తండ్రిని కొల్పోయాను. బాల్యం చాలా పేదరికంలో గడిచింది. చాలా దూరం చెప్పులు లేకుండా నడిచివెళ్ళెవాడిని. స్కూలుకు కూడ అలాగే వెళ్లెవాడిని. ఒక జత బట్టలుండేవి. అలాగే 10వ తరగతి వరకు చదివాను. 1969లో డిల్లీ వెళ్ళి ఉద్యోగ పరిశోధనలో శ్రమపడ్డాను. నా చెల్లి భర్త ముగ్గురు పిల్లలు ఉన్నారు అతను బాగా తాగి చనిపోయాడు. వారి బాధ్యత నామీద పడింది. చిన్న ఉద్యోగం హైదాబాదులో రాగా 1993లో అక్కడికి వచ్చాను. సి.ఆర్.పి.లో చేరినప్పటినుండి త్రాగుడుకు బానిసయ్యాను. సిటరేట్లు ప్యాకెట్లు తాగేవాడిని స్నేహితులంతా పార్టీ ఇచ్చారు. వారికి సహకరించగా నన్ను ఒక అసోషియేషన్‌కు హెడ్‌గా ఉంచారు. అక్కడ కేరళ వనితను వివాహం



చేసుకున్నాను. ఉదయం నుండి తాగుడుకు అలవాటుపడ్డాను. నా తాగడును బట్టి నా భార్య చాలా శ్రమపడింది. ఆమె నా సాక్ష్యం వివరించగలదు.

1983లో హిందూ వ్యక్తి మా అన్నకు స్నేహితుడు నా పట్ల ఇష్టపడి మెదక్ చర్చిలో మైఖెల్‌గా పేరు మార్చుకొని నన్ను వివాహం చేసుకున్నాడు. మూడు నెలలు మంచిగా ఉండి ఆ తరువాత మారిపోయాడు. 2002 వరకు నన్ను కొట్టి తిట్టేవాడు. ఒక స్థలంలో సొంతగా ఇల్లు కొన్నాము. బయట అందరికి మంచివాడే. గాని ఇంట్లో నన్ను బాగా శ్రమపెట్టేవాడు. నేను మరణించాలని నిర్ణయించుకున్నాను. నా భర్త ముందు ఎవరు మాట్లాడే వారు కాదు. ఆయన 3 వ తరగతి చదివే పాపను గోడకు కొట్టేవాడు. నాకు చనిపోవాలని ఉండేది. మేరి మాతను పూజించి పరిశుద్ధులకు మొక్కుబడి చేసేవారం. నాకు ముగ్గురు పిల్లలు గట్టిగా ఏడుస్తుంటే అందరు వచ్చారు. నీ భర్తకు భార్య దొరుకవచ్చు. నీ గురించి ఆలోచించుకో అని బాధపడ్డారు. ఒక విశ్వాసిగా ఉన్న సహోదరి తెలుగులో బైబిలు చెప్పేది. అర్థమయ్యేది కాదు. ఆయన ఆజ్ఞ లేనిదే బయటకు వెళ్ళరాదు. చిన్న గదిలో ఒక స్త్రీ ఏదో చెప్పి ప్రార్థన చేసింది. నా భర్త ఇంటికి రాలేదు ఆ రోజు వాక్యం ద్వారా దేవుడు మాట్లాడాడు. అవమానమునకు రెట్టింపు ఘనత పొందుతావు అని మాట్లాడింది.

మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు వారు తమ దేశములో రెట్టింపు భాగమునకు కర్తలగుదురు నిత్యానందము వారికి కలుగును. యెషయా 61:7

దేవునికిష్టమైనవారికి శ్రమలు పెట్టి ఆదుకుంటాడు. ఆ దైవ భక్తురాలు నన్ను, నా బిడ్డలను భర్త అనుమతితో చర్చికి తీసుకొని వెళ్ళింది. అందరు మోకరించి ప్రార్థన చేస్తున్నారు. మామూలుగా కూర్చున్నాను. పైనుండి యేసయ్య చేయి చాపి కనిపించారు. అందంగా ఉన్నాను, కాళ్ళు నృత్యం చేస్తున్న దృశ్యం కనిపించింది. ఒక విశ్వాసి నా పరిస్థితి చూచి చిన్న పిల్లల తల్లి, భర్త నిరాదరణ, త్రాగుడు వ్యసనంతో ఆత్మ హత్య

చేయదలిచిందని నాపై జాలి, ప్రేమతో క్రీస్తు నామంలో భారంతో ప్రార్థించింది. ఆమె క్రీస్తుకు ఎంత ప్రేమ ఉందో అంత ప్రేమ నాకు చూపింది. నీ పిల్లలకు దిక్కు ఉండదు, మరణం కోరవద్దు అని తెలిపింది. నా భర్తకు తెలియకుండ బయటకు వెళ్ళలేను. ఒకరోజు బైబిలు వాక్యము దేవుడని తెలుసుకోలేదు. నాకర్థమయిన మాట నీ అవమానమును రెట్టింపు ఘనత అనేది బైబిల్లో చూచాను. నీ పిల్లలు ఆశీర్వదించబడుతారన్న మాటలు విన్నాను. బైబిలు చూడగా అదే మాటలున్నాయి. నా స్నేహితురాలితో చెప్పగా దేవుడు నీతో ఉన్నాడని ధైర్యం చెప్పింది. ఒకసారి చర్చికి వెళ్ళాను చర్చిలో అడుగు పెట్టగానే ప్రార్థించు దర్శనం చూచాను. ఆకాశంలో క్రీస్తు కనిపించారు. దర్శనంలో నేను చాలా అందంగా కనిపించాను. నేను చర్చిలో చూచిన దర్శనం వివరించాను. నన్ను ముద్దుపెట్టుకొని ఆనందించింది. చర్చికి వెళ్ళాలని ఆశ కలిగింది. నా భర్తకు చాలా కోపం వచ్చింది. నీకు భర్త కావాలా? దేవుడు కావాలా? అని అడిగాడు. దేవుడే కావాలన్నాను. నడుచుకుంటూ చర్చికి వెళ్ళేదానిని. చర్చి పూర్తయ్యాక ఇల్లు చేరగా తలుపులు వేసి బాధపెట్టేవాడు.

దేవుడనే పిచ్చి పట్టింది. భర్త మాట వినాలని ఇరుగు పొరుగువారు విమర్శించేవారు. నేను స్కూలు టీచరుగా పని చేసేదాన్ని. 2009 వరకు చాలా శ్రమలు అనుభవించాము. నా స్నేహితరాలికి చెప్పుకున్నాను అన్యురాలు తన ఇంటికి ఆహ్వానించింది. తన స్కూలులో పార్ట్‌నర్‌గా ఉంచదలిచింది. పిల్లలను హాస్టలులో చేర్చదలిచాము. ఇల్లు విడిచి లేచిపోయానని నా పుట్టింటివారికి తెలిపాడు. ఆర్.సి.యం. ఫాదరుగారు దయతో హాస్టల్‌లో చేర్పించారు. నా భర్త నన్ను వెళ్ళిపోమన్నారు. సామాను సర్దుకొని వెళ్తుండగా కాళ్ళు పట్టుకొని నిన్ను హింసించను వెళ్ళకు అన్నాడు సరే అన్నాను. తిరిగి మరలా త్రాగుడుకు అలవాటయ్యాడు. ఆ రోజుల్లో మా అన్నకు యాక్సిడెంటు అయింది.



నేను నా భర్త అన్నయ్యను చూడడానికి రైలులో ప్రయాణం చేయు సమయంలో పక్షవాతం వచ్చింది. గుండె చప్పుడు లేదు, రైలులో ఒక నర్సు వచ్చి గుండె మీద కోట్టగా స్పృహ వచ్చింది. ఫిట్స్ వచ్చినపుడు నాలుక కొరుకినందుకు రక్తం వచ్చింది. నేను నమ్మిన క్రీస్తును దీనంగా ప్రార్థించాను. ఆపత్కాలంలో నమ్మదగిన దేవుడని దీనంగా ప్రార్థించాను. మా ఊరు చేరి ఆసుపత్రికి వెళ్ళగా మందులు పని చేయవని డాక్టరు తెలిపారు. పిచ్చివాడయి గుర్తు పట్టనందున పిచ్చి ఆసుపత్రిలో చేర్చాము. కాళ్ళు చేతులు కట్టెసారు. డాక్టరు ఒక మందు ఇచ్చి కోమా నుండి బయటికి వస్తాడు లేదా మరణిస్తాడని తెలిపారు.

నా ప్రార్థనల ఫలితంగా 18 రోజులలో స్వస్థత పొందారు. అది క్రైస్తవ సంస్థ గనుక కౌన్సిల్ చేసారు. బాగుపడిన తరువాత సిగరేటు, తాగుడు తెచ్చి పెట్టారు. నా భర్త జూనియర్ ఇంజనీరు గనుక అందరు మందు ఇచ్చేవారు. బ్యాంకు వారు నా స్వంత ఇల్లును జప్తు చేస్తామన్నారు. సామానులు బయట పెడుతారు సరి చేసుకోమన్నారు. అన్ని ద్వారాలు మూసి వేయబడినపుడు దేవుడు మనకు సహాయం చేస్తాడు. నా కర్మకు నన్ను వదిలి బట్టలు తీసుకొని ఆఫీసు చేరారు. నేను కన్నీటితో ప్రార్థించాను, నా దేవుడు నన్ను అవమానపర్చరు, నాకు సమాయం చేస్తాడని నమ్మాను. క్రీస్తుపై ఆధారపడ్డాను. ఒంటరిగా నిల్చున్నాను. నాకెవరు సహాయం చేయలేదు. ఒక అన్యురాలు లక్ష 60 వేలు ఇచ్చింది. వెంటనే బ్యాంకులో కట్టి ఇల్లు నిలబెట్టండి అన్నాను. వెంటనే ఇల్లు కీస్ ఇచ్చారు.

**అద్భుతంగా నా భర్తలో మార్పు కలుగుట :**

నా భార్య అంచంచల విశ్వాసం నన్ను ఆశ్చర్యపరచింది. నేను అన్య దేవుళ్ళను పూజిస్తూ 4 సార్లు సబరిమలై వెళ్ళాను. నేనే దేవుడని అనేవాడిని. మా చర్చి పాస్టరు ఇల్లు చేరి ప్రార్థన చేయగా నాలో గొప్ప మార్పు కలిగింది. నా జీవితంలో చాలా భయంకరంగా ప్రవర్తించానని పశ్చాత్తాపంతో ప్రార్థించాను. నా మార్పు గురించి ఎవరు నమ్మలేకపోయారు. 2009 మే నెల నుండి 10 తేది నేను నా కుమారులతో కలిసి నీటి

బాప్తిస్మం తీసుకున్నాము. నేను సిగరేట్లు, తాగుడు మానడానికి క్రీస్తు శక్తినిచ్చారు. ఈ మార్పు క్రీస్తు చేసిన కృపగా భావించాను. నిజమైన దేవుడు క్రీస్తు కలల ద్వారా మాట్లాడుతారు, శ్రమలలో ఆదుకుంటారనుటకు నేనే సజీవమైన సాక్ష్యం. నేను ఉన్న ప్రాంతంలో దూషించినవారే మీరు నమ్మిన దేవుడు గొప్పవాడని సంతోషించారు. నా భర్త ఊరికి నన్ను తీసుకొని వెళ్ళలేదు. అవమానించేవారు. వారంతా మా దగ్గరకు చేరి మా నమ్మకం తెలుసుకొని గౌరవిస్తున్నారు. మేము నమ్మిన దేవుడు నిజమైన దేవుడు అందరు క్రీస్తును ప్రార్థించండి. నేడు మాకు గొప్ప సమాధానం ఐక్యత ఇచ్చారు. అందరు చేయి విడిచినా క్రీస్తునే ఆశ్రయిస్తున్నాము. నా బిడ్డలను బాగు చేసారు. నా కుమారుడు, అల్లుడు దేవుని సేవలో ఉన్నారు. నా భర్త గొప్ప సాక్షిగా ఉన్నారు. మీరు సాక్ష్యం చదివినపుడు క్రీస్తును ఆశ్రయించండి ఆయన సజీవుడు కష్టాల్లో ఆదుకుంటాడు. దేవుడు వాక్యంచే దర్శించి, దీవించి, భర్తను రక్షించాడు. క్రీస్తును 9 సంవత్సరాలు కన్నీటితో ప్రార్థన చేయగా నా భర్తను దేవుడు మార్చారు. ప్రభువుకే మహిమ ఘనత కలుగును గాక. దేవుని నమ్మండి, ప్రార్థించండి. దేవుడు మీ జీవితాలను మార్చగలడు. ఆమెన్!





## 24. క్రీస్తు తెలియని కుటుంబంలో పుట్టి చెడు వ్యసనాలకు లోనై భార్యబిడ్డలను బాధించేవాడిని. మా తల్లి నా అనారోగ్య స్థితిలో ప్రార్థించగా అద్భుత స్వస్థత పొందగా క్రీస్తును నమ్మాను. బిడ్డను పోగొట్టుకున్నాను సేవా పిలుపునందుకొని సాక్షిగా జీవిస్తున్నాను.

బ్రదర్ నిరీక్షణ పాల్ గారు,
ఫోను : **9701167024**

మై విట్నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.

**నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నిన్ను సిద్ధపరచితిని, యెహోవాను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు. యెషయా 45:6**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు నిరీక్షణ పాల్. నా సాక్ష్యం ద్వారా ప్రభువు చేసి క్రియలను వివరించగలను. ఒక వ్యక్తి ద్వారా షేర్లు కొనగా 40 లక్షలు నష్టం కలిగింది. ఆయన పేరు సూర్యనారాయణ గారు. ఆయన అన్యుడు. మా ఇంటి దగ్గర నివాసముంటున్నాడు. రాజమండ్రి నుండి షేరు నడిపించేవాడు. 20 గంటలలోపు డబ్బు ఇవ్వాలని ఒత్తిడి చేసి బెదిరించారంటా. అంత సొమ్ము కట్టలేక ఆత్మహత్య చేసుకోదలిచాడు. ఏడుస్తూ నడుస్తున్న అతనిని చూచి ఉదయం స్త్రీలు ముగ్గులు వేస్తూ ఉండగా చూచి పాపం అనుకున్నారు. కొవ్వూరు ప్రాంతంలో సంఘటన డిసెంబరు 31వ తేదిన మా సంపూటిలో నిరీక్షణ పాల్ గారి సాక్ష్యం చంద్రవతి గారు ఆయన కుమారునికి ఇచ్చి ఇవ్వమన్నారట. ఆ సాక్ష్యం చదవాలని అట్టమీద ఉన్న ఫోటో నీళ్ళలో మునిగిపోతున్న వ్యక్తిని బయటికి లాగుతున్నట్లు ఉండగా చదవాలని ఆసక్తి కల్గింది. తెరచి చదువగా ఒక పేజిలో అప్పుల బాధ నుండి చనిపోదలచిన వివరాలున్నాయి. కుటుంబ

మంతా బ్రిడ్జి మీద నుండి దూకి చనిపోవాలనుకున్నారు. గతంలో నా భార్య నా భాదలు తట్టుకోలేక పోయేది. నేరాలు ఘోరాలు పుస్తకం చదివి నా భార్యపై కాగిన నూనె పోసి చంపాలనుకున్నాను. అంత ఘోర పాపినైన నన్ను క్రీస్తు రక్షించారు, సేవకునిగా చేసారు. నా 5వ సంవత్సరంలో గొడవలలో నాన్నకు తాగుడులో విషం కలిపి చంపారు. తాతయ్యతో గేదెలు కాస్తానన్నాడు. పాలి కాపుగా పెట్టారు. అమ్మకు మళ్ళీ వివాహం చేసారు. మా పెద్దమ్మ కొడుకు విజయవాడలో క్యాంటినులో ప్లేట్లు కడిగే పని చేసేవాడు. చేతులు కాళ్లు పాసిపోయాయని పసుపు నిమ్మకాయ వ్రాయమనే వారు. త్రాగుడు నేర్పారు. చెడు సహవాసం పోవాలి అని వివాహం చేయదలిచారు. బెజవాడలో ఏంచేస్తున్నావన్నారు. అమ్మాయిని చాప మీద కుర్చోబెట్టారు కప్పులు కడిగే పనా అని హీనంగా చూచారు. టిఫిన్ తింటుండగా అక్క పెట్టు అని అవమానించారు. అమ్మమ్మ తాతయ్య దగ్గర కుమిలి ఏడ్చాను. వంటమాస్టరుగా 500 మందికి వంట చేసేవాడిని. నన్ను బుద్ధిమంతుడని వివాహం చేసారు. ఆ పుస్తకం నా దగ్గరకు రాకపోతే అందరం మరణించేవారం. హింసకరుడనైన నన్ను రక్షించగా నా సాక్ష్యము అనేకులను బ్రతికిస్తుంది.

అన్నంలో మందు కలిపి భర్తను చంపేయి అని నా భార్యకు సలహా ఇచ్చేవారు. నాలాంటి దుర్మార్గుడు రక్షింపబడినందున నా ద్వారా అనేకులు రక్షణ పొందుట దేవుని కృప. మరొక వ్యక్తి 75 లక్షల అప్పుల బాధలో ఉండగా తణుకు దగ్గర రైలు పట్టాల కింద ఉండగా నాకు ఫోను చేసాడు. బండి వెళ్ళిపోయింది మీ పుస్తకం చదివాను, నేనెందుకు మరణించాలన్నాడు. ఈ విధంగా ఏలియా గారి ఇంటర్వ్యూ ద్వారా నా సాక్ష్యం అనేకులకు కొత్త జీవితం ఇవ్వాలని నా ప్రార్థన. నా సాక్ష్యం నిరీక్షణపాల్ యూటూబ్ చానెల్‌లో చూడగలరు.

నా స్వియ సాక్ష్యము :

నా అసలు పేరు మారుసెట్టి లక్ష్మణ రావు. అన్యుడను కొవ్వురు దగ్గర పల్లెటూరులో జీవించాను. నాకు బాబు పాప పుట్టాక నా భార్యకు బలం



వచ్చింది. నేరముల గురించి టి.విలో చూపించేవారు. నేను నా కుమారుని సపోర్టుతో నా భార్యను చంపదలిచాను. నేను తాగి వచ్చాక ప్రశ్నిస్తే రెచ్చిపోయి బాగా బాధించేవాడిని. నా కుమార్తె నా దగ్గరకు వచ్చి నన్ను చంపుతానన్నది. ఇక తాగను అని చెప్పిమరలా తాగేవాడిని. మా అమ్మ నన్ను కోడలిని చూడాలని వచ్చింది. ఆమె క్రీస్తును నమ్ముకున్నది. నన్ను కూడ క్రీస్తును నమ్ముకోమని అడిగింది. ఉదయం లేచి వెక్కి ఏడ్చి నా కొరకు, నా రక్షణ కొరకు ప్రార్థించేది. నేను ఫోటో గ్రఫి ఆరంభించాను నాకొకసారి కల వచ్చింది. క్రైస్తవులకు చనిపోతాడని తెలిసి బాగుపడతాడని ఆశిస్తారు. సాదారణంగా క్రైస్తవులు శత్రువులను ప్రేమిస్తారు. వారి కొరకు ప్రార్థిస్తారని గమనించాను. నా వ్యాధి ముదిరి మరణావస్థకు చేరాను. నాకు బ్రతకాలని ఉంది. నా తల్లి నన్ను ప్రార్థించమని కోరింది. చెవి నోరుపని చేస్తున్నాయి. నీవు ప్రార్థన చేస్తే బ్రతుకుతావు అన్నది. ప్రార్థన నూనె నాలుకపై వేసి భక్తితో ప్రార్థన చేయగా దైవ శక్తి నన్ను తాకింది. నీ దేవుడు గొప్ప దేవుడు, శక్తి గలవాడు, సజీవుడు అన్నాను. నాకు విలువైన బైబిలు 80 రూపాయలు పెట్టి కొనిచ్చింది. శశికళ బైబిలు చదివి వినిపించేది. గతంలో అమ్మ నిన్ను బాగా తిట్టేదని నా కొడుకు చెప్పాడు. నా భార్యకు ధైర్యం వచ్చింది. నేను పెట్టింది తిను అని అంటుంది.

పురుషులారా మీ భార్యలను ప్రేమించుడి. ఎఫెసీ 5:22 అనే మాటతో భార్యను ప్రేమించదలిచాను.

ప్రేమ అనగా నాకు ఏమి తెలియదు, భక్తిని కాపాడుకోవడానికి భార్యను కొట్టుట మానేసాను. 10 వేలు అప్పుకట్టినపుడు సరిగా ఇచ్చేవాడిని. నన్ను పెద్ద మాస్టరు అనేవారు. దానియేలు, పద్మారావు దగ్గర రక్షణ పొందాను. అంతలో కాలువ పక్క ఇల్లు తీసేసారు. హోటలు పోయింది నాకు మరలా ఉచితంగా కట్టి ఇచ్చారు.

శ్రమ దినమున నీవు కృగిపోరాదు సామెతలు 24:10

యోబు 34:10 బాధలో ఆనందించాలి.

హోటలు ఇచ్చినవారు అప్పులు కట్టమన్నారు. ఇప్పించిన సొమ్ము నేను కట్టవలసి వచ్చింది. 12 ట్యాబ్లెట్లు మింగి చనిపోదలిచాను. అక్క నన్ను డబ్బులిచ్చి చనిపో అన్నది. రామకృష్ణపురం దగ్గర రైలు పట్టాల కింద పడుకున్నాను. ఒక స్నేహితుని ద్వారా చేరాను. బైబిలు వదులుకుంటే ఎంత డబ్బయినా ఇస్తాము అన్నారు. ప్రార్థన చేసి మీ దేవుడిని అడుగు అన్నది. యిర్మియా 33:3 ఆపత్కాలములో మొఱపెట్టగా ఉత్తరమిచ్చే దేవుడు కీర్తన 50:15 ప్రార్థనకు జవాబిచ్చే దేవుడు ఉన్నాడు. నా స్లాబులో సిలువ కనిపించింది. నాకు స్వరం వినిపించింది. నా కృప నీకు చాలును. నన్ను సత్యానందం గారి దగ్గరకు వెళ్ళమని ప్రభువు చెప్పారు. గవర్నమెంటు ఇచ్చిన ఇల్లు అమ్ముకోమన్నారు. అప్పు తీర్చుకున్నాము.

నేను బెంగతో పనికి వెళ్ళలేదు. దేవుని విశ్వాసి పైడమ్మ గారి ద్వారా నెల రోజులు పోషించాడు. తిరిగి ఉద్యోగంలో చేరమన్నారు. డ్యూటి చేసాను. లక్ష యాభైవేలు అడుగలేదు గాని 70 వేల రూపాయలు అడిగాను. వెంటనే ఇచ్చారు. దేవుని స్తుతించి అక్క కొరకు 15 వేలు దాచాను. దైవజనుల ప్రార్థన ద్వారా స్వస్థత కలిగి ఇద్దరం బాప్తిస్మం తీసుకున్నాము. ఆకాశం నుండి వెలుగు నామీద పడింది. స్వరం వినిపించింది నా కుమారుడా నా సేవ చేయాలన్నారు. నా భార్య సరేనని సహకరించింది. నేను అమ్మతో అక్కతో చెప్పాను. ఉపవాసంతో ప్రార్థన చేసి కొవ్వురు చూపారని తెలిపాను. నా ఓనరుగారికి సెలవు కావాలని చెప్పాను. మరొక వ్యక్తిని పనిలో పెట్టుకున్నారు, అందరు ఇష్టపడలేదు. కొత్త ఓనరు మరలా నన్ను పిలిచాడు. మట్ట అక్కమ్మ విశాఖ వద్దు బాబు సేవకు కొవ్వురు వెళ్లమని బ్రతిమిలాడింది. నా భార్య తల్లి అకస్మాత్తుగా మరణిస్తూ సేవ మరువవద్దని తెలిపింది. లాభం వచ్చే పని చేస్తేనే డబ్బులు వచ్చేవి. నీటిలో కొట్టుకొని పోతుండగా రక్షించారు. సేవా పిలుపు ఉందని ఓనరుగారితో చెప్పాను. 2 సంవత్సరాలలో పని చాలా పెరిగింది.

గర్వ హృదయులు పెరికివేయబడుదురు. సామెతలు 15:24

నా వల్ల ఓనరు గొప్పవాడయ్యాడు, తలాంతును బట్టి గర్వించాను. ఆ మాట చెప్పిన తరువాత నాకు టి.బి. వచ్చింది. దగ్గుతో పాటు రక్తం



పడేది. పాటలు పాడే స్థితిలో గర్వించకు అన్నది. పని చేసుకో బైబిలు పట్టుకొని ఆడుకుంటావా చదువు సంధ్య లేని నీవు ఎలా సేవ చేయగలవు అని నా భార్య నిందించింది. తరువాత 2008 మే 6వ తేదిన నా పాప మరణించింది. గతంలో నాకు టి.బి వ్యాధి కలరా డెంగ్యు వలన పాపను పోగొట్టుకున్నాము. దేవుడు నన్ను సేవకు పిలుస్తున్నాడు. నేను వెళ్ళాలి అన్నాను, నా భార్య నేను రాను అన్నది. అప్పటికే ఓనరుగారికి 50 వేల సొమ్ము ఇవ్వాలి. ఈ స్థితిలో నాకు ఒక్క రూపాయి కూడ వద్దు. నీవు సేవా పిలుపు వచ్చినపుడు వెళ్ళి ఉంటే నీ బిడ్డ బ్రతికేది అన్నారు. రెండు చేతులు జోడించి పాప మరణానికి నేను కూడ కారణం అన్నాడు.

సేవ ఆరంభం చేయుట:

ప్రభువు మొదట చూపిన స్థలం చేరి 250 రూపాయల అద్దె ఇంట్లో చేరి సేవ ఆరంభించాము. ఇంటింటికి వెళ్ళి కర పత్రాలు పంచుతూ యేసే నిజ దేవుడని ప్రకటించేవాడిని. మీరంతా అమెరికా డబ్బులకు ఆశపడుతున్నారా? ఇదొక వేషమా? అని విమర్శించారు. ఒక సేవకుని దగ్గర 6 నెలలు ఉండి సేవలో బలపడ్డాను. నా భార్య గతంలో దెబ్బల వల్ల వెన్నెముక చిట్లింది. బాబుకు పచ్చ కామెర్లు వచ్చాయి. ఇంటరు చదివాక కేరళలో బైబిలు ట్రయినింగు చేసి రాని కేత్ ప్రాంతంలో సేవ చేస్తున్నాడు. పాప మరణం తరువాత నా భార్య భోజనం సరిగా తిననందున చాలా బలహీనపడింది. ప్రార్థన ద్వారా భార్యకు ఆపరేషను విజయవంతం అయింది. బాబుకు కామెర్లు తగ్గి సేవకు సిద్ధమయ్యాడు. సువార్త సేవ ఇష్టంగా చేయాలి లేదా కష్టం కలుగుతుంది. రాబర్ట్‌సన్ గతంలో క్యాంటీను క్యాషియర్‌గా పని చేసేవారు, అంతా రాయించుకొని మానేసాడు. చివరకు నా సాక్ష్యం ముద్రించిన రామకృష్ణ గారి ద్వారా 40 మంది రక్షణ పొందారు, 20 మంది సేవకు వెళ్ళారు. నేను అమ్మ ప్రార్థన ద్వారా అందరం రక్షింప బడ్డాము. 2000 ప్రాంతాలలో సాక్ష్యం చెప్పాను. కొవ్వురులో 30 లక్షలతో మందిరం నిర్మించాము. పచ్చడి బండతో నా భార్యను తరిమి కొట్టాను. 10 సం॥ కుమార్తె వివాహం ఎలా చేస్తావు అన్నది. యేసు ప్రభువు పేరు

ఎత్తనన్నాను. టి. బి. తగ్గింది. 15 రోజుల్లో ఒంటి గంటకు జ్వరం వచ్చింది. ఆసుపత్రికి వెళ్లడానికి డబ్బులు లేవు. గవర్నమెంటు ఆసుపత్రికి వెళ్ళాను. కూతురు నాకు అన్నం కలిపిపెట్టేది. డాడిని బాగుచేమని ఏడ్చేది. నేడు ఆ పాప కన్ను పని చేయడం లేదు. ఇంజక్షన్లు వేసాకా కాళ్ళు చేతులు పడిపోయాయి. ప్రభువు పిలుపు అందాక డబ్బు సంపాదించుకొని సేవను నిర్లక్ష్యం చేస్తే నీ జీవం ఏపాటిది? అని యాకోబు పత్రికలో ఉంది. నా పాపకు మెదడువాపు వ్యాధి వచ్చిందని 5 ఇంజక్షన్లు రాసారు. నా పాపపై ప్రేమ పెంచుకున్నాము.

దేవుని కంటె దేనిని ఎక్కువగా ప్రేమిస్తామో వారు దూరమవుతారు. యేసు గొప్ప దేవుడు భోజనం చేయండి అని అన్నారు. ఆ రోజు మందులు పాలలో కలిపి ఇయ్యగా బయటికి వచ్చాయి. డాక్టర్లు నరాల కొరకు సూదులు గుచ్చారు. నా కళ్ళ ముందు నా పాప చావును ఎదుర్కొన్నది. ఆత్మహత్య చేసుకోదలిచాను. దేవుని పిలుపు ఉందన్నారు మోజస్ పాస్టరు గారు సమాధి కార్యక్రమం చేసారు. అందరం చాలా దు:ఖ పడ్డాము. స్వరం వినిపించింది నీకు ఒక బాబు ఉన్నాడు సేవ ఉందని విన్నాను. ఓనరు డబ్బులు తీసుకోకుండ చాలా బాధపడ్డాడు. దు:ఖంతో దేవుని మాటకు లోబడి సేవ చేయడానికి నిర్ణయించుకున్నాను. మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకండి అప్పుడు మీకు సమస్తం దొరుకును. మత్తయి 6:33

కృష్ణా జిల్లా, నందిగామలో అమ్మాయి డాక్టరు చదువుతుంది. నా సాక్ష్యం ఆ ఇల్లు చేరింది. బాబుకు ఆ అమ్మాయితో వివాహం చేయమని ప్రభువు చూపించారు. మా ఓనరుగారు చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసారు. దాచబడిన ధనం దేవుడిస్తాడు. అనిత అనే డాక్టరుకు దర్శనంలో కాడిపై ఒకవైపు ఆమ్మాయి, ఒక వైపు మా బాబు ఉన్నట్లు చూపారు. 21 రోజులు బాబు ఉపవాసమున్నాడు. కోడలు నా కూతురులా ఉంది. డాడి అని పిలవాలని తలంచాను. మా సాక్ష్యం ద్వారా కోడలు తల్లిదండ్రులు సేవ చేస్తున్నారు. దూర ప్రాంతాలలో సేవ కొనసాగిస్తున్నారు. అండమాను నికోబారు దీవులలో సేవ కొనసాగించాము. మా సేవ కొరకు ప్రార్థన చేయండి. ఆమెన్!



## 25. పూజలు చేయు కుటుంబంలో జన్మించాను. నాన్న పేరు ఉన్న ధనికుడు. తాగుడు వ్యసనం వల్ల అమ్మ ప్రమాదంలో మరణించింది. నాన్నను కూడ కోల్పోయి అక్క నేను అన్న అనాధలుగా ఉన్నాము. క్రీస్తు ప్రేమను కనుగొని మారుమనసు పొందాను. ప్రేమ గల భర్త ద్వారా నేడు సేవలో ముందుకు సాగిపోతున్నాము.

బ్రదర్ అర్చనా రెడ్డి గారు,
విజయవాడ
ఫోను : 7095648776

నీవు నన్ను ఎరుగకుండినప్పటికిని నిన్ను సిద్ధపరచితిని. యెహోవాను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు. యెషయా 45:6

### 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు అర్చన, నా భర్త పేరు శివరామి రెడ్డి. మాది విజయవాడ. నా భర్త గారిది కర్నూలు జిల్లా నంద్యాల. నాకు అక్క అన్నయ్య ఉన్నారు. నాన్న లారి మెకానిక్‌గా ఉండేవారు. విజయవాడ లో స్వంత ఆటో సెడ్‌ను స్వంతం చేసుకొని కారు కూడ ఉండేది. ఉన్నత స్థితిలో జీవించేవారం. హిందువులుగా ఉండేవారం. నాన్న బాగా మందు తాగేవారు. అమ్మను కొట్టేవారు. నేను చనిపోతానని బెదిరించుటకు 5 లీటర్ల కిరసనాయిలు మీద పోసుకున్నది. అమ్మ అగ్గిపుల్ల వెలిగించుకున్నది. నాన్న బ్రతికించాలని చూడగా నాన్న కాళ్ళు చేతులు కాలాయి. నాన్నకు బయట మంచి పేరు ఉండేది, నాన్న మంచి హోదాలో ఉండేవారు. నాన్న మీదకు కేసు రాకుండా వంట చేస్తున్నపుడు నిప్పు అంటుకున్నదని తెలిపాము. అమ్మ ఒక్కరోజు బ్రతికి చనిపోయింది. నా పిల్లల కొరకు బ్రతకాలని చాలా ఏడ్చింది. నాన్న భయంతో పారిపోయాడు. నేను చిన్న దాన్ని, పాలు తాగే

వయసు. అమ్మకు అన్న, తమ్ముడు ఉండేవాడు. నాన్న అమ్మకు చేసిన ద్రోహానికి శిక్షించగలరని భయం కల్గింది. పోలీసు కేసు కాలేదు, నాకెవరు లేరు, నాన్న మమ్ములను వదిలి మచిలీపట్నం వెళ్ళారు. మా మామయ్య మమ్ములను తీసుకొని వెళ్ళారు. ఏ బంధువులు ముందుకు రాలేదు. అన్నయ్య, అక్క, నేను విభిన్న ప్రాంతాలలో జీవించాము. అమ్మ గర్తుకు వచ్చినపుడు ఏడ్చేదాన్ని, నాన్న అప్పుడప్పుడు వచ్చి మమ్ములను చూచి వెళ్ళేవాడు. నాన్నకు బుగ్గలో పుండు వలన కాన్సరు వచ్చింది. ఆఖరి స్టేజి అన్నారు. బుగ్గలో నుండి చీము, రక్తం కారేది. మమ్ములను దూరం నుండి చూచి వెళ్ళిపోయే వారు. నాన్న ఆ గాయంతో 2 సంవత్సరాలు జీవించాడు. నా పుట్టిన రోజు చిన్న పిల్లను కాబట్టి నాన్న పుండును చూచి భయపడ్డాను. నాన్న నాకు ఒక గౌను కొనిపెట్టాడు. హోటలులో భోజనం తినిపించాడు. విజయవాడ బస్టాండులో టవల్ వేసి పడుకోబెట్టాడు. ఉదయాన్నే స్నానం చేయించి గౌను వేసారు. నేను చాలా లావుగా ఉండేదాన్ని చేప మందు వాడిన తగ్గలేదు. దగ్గుతో బాధపడ్డాను, నరాలకు ఇంజక్షను వాడాలన్నారు.

అత్త ఇంట్లో చాలా పని చెప్పేవారు చదువుకునేదాన్ని. డబ్బులు దాచి స్టైరైడ్స్ వాడాను. రెండు రోజుల కొకసారి వాడేదాన్ని. మా మేనమామ భార్య నాతో బాగా పని చేయించేది. అమ్మ దగ్గర క్లీనరుగా ఉండే కుర్రాడు లారి డ్రైవరుగా ఉన్న ఆయనతో నంద్యాలలో అక్కకు వివాహం చేసారు. నన్ను కూడ బాగా చూచుకునేవాడు నా అత్త నన్ను బాధపెట్టేది. ఆలస్యంగా నిద్ర లేస్తే కోపంతో బాధించే అత్త గురించి చాలా భయపడేదాన్ని. వారి పిల్లలకు జడలు వేసి పిండి రుబ్బి అన్నం వండి పనులు చేసేదాన్ని. మామయ్య ఇబ్బంది పడేవారు. ప్రేమగా చూచేవాడు. అక్క బావ ప్రేమగా చూస్తారని అక్కడకు వెళ్ళాను. తిరిగి ఫోను చేసినా తిరిగి వెళ్ళలేదు.

అక్క దగ్గర ఉండి టీచరుగా పని చేస్తూ చదువుకునేదాన్ని. నా అక్క భర్త నాతో అసభ్యంగా మాట్లాడడం మానేసాడు. బావ స్నేహితుడు శివరామి రెడ్డి నన్ను వివాహం చేసుకుంటానని తెలిపాడు. నాకు ఉబ్బసం ఉన్నా నన్ను కోరుకున్నాడు. నా భర్త అతని బంధువులతో స్కూలుకు వచ్చి నన్ను వివాహం చేసుకుంటానని తెలిపాడు. నేను వస్తే శ్రీశైలం వెళ్ళి



వివాహం చేసుకుంటానని తెలిపాడు ఆ విధంగా వివాహం చేసుకున్నాము. నా పరిస్థితి తెలిసి బావ నన్ను బెదిరించాడు. నేను ఒక్కదానిని ఉన్నప్పుడు అక్క వచ్చింది అక్క జీవితం పాడవకూడదని తలంచాను. అక్క దగ్గరకు వెళ్ళగా నా బావ జుట్టు పట్టుకొని కొట్టాడు. దెబ్బతో ఇల్లు చేరాను. గాయాలతో వచ్చాను. నా బావ అక్క తలను చితకొట్టాడు. భయంకరంగా ఆయాసంతో ఉన్నాను, అక్క నన్ను అసహ్యించుకోసాగింది. ఉబ్బసం ఉన్నవారికి వివాహం చేసుకుంటే ఎక్కువ అవుతుంది, లేదా తగ్గుతుంది అన్నారు. గతంలో గురువారాలు ఉపవాసం ఉండేదాన్ని. శివరాత్రి రోజు రాత్రి అంతా మెలకువగా ఉండేదాన్ని. 7 వతరగతిలో గుండు చేసుకున్నాను. నాకు చాలా భక్తి ఉండేది. తల్లిదండ్రులు లేరు, డబ్బు లేదు, ఆరోగ్యం కూడ లేనిదానిని ఆ అమ్మాయిని ఎలా వివాహం చేసుకొని తెచ్చావని అత్తగారు నన్ను అసహ్యించుకునేవారు.

మామ ఇంట్లో చాకిరి చేసినా బాగా చదువుకున్నాను. నా భర్త ఎన్ని లక్షలయినా బాగు చేయిస్తానని ప్రేమ చూపారు. అప్పటికి 18 సంవత్సరాల వయసులో ఉన్నాను. నాకున్న రోగము క్షీణించసాగింది. ముస్లిం పెద్దయాన నన్ను చూచి నీకు 3 నెలల క్రితం వివాహం అయింది కాల్షియం తక్కువ ఉండడం వల్ల నీ గర్భసంచి పాడయిందని తెలిపారు. పళ్ళు ఊడిపోయాయి విజయవాడ వెళ్ళాను. పెద్ద మామయ్య గురు స్వామి, చిన్న మామ లారీల వ్యాపారంలో నష్టం వచ్చినందున క్రీస్తును నమ్మారు. విధవరాలిగా మారిందని అందరు అంటే పెద్ద మామ ఆమెను అసహించు కునేవాడు. నేను బాగ పని చేస్తుండగా ఎస్తేరు గురించి క్రైస్తవ స్నేహితులు చెప్పేవారు. చివరి క్షణాల్లో పెద్ద ఫోటోలు అన్ని ఖాళీ అయ్యాయి. విగ్రహ సంబంధమైనది ఏది లేదు. పెద్ద మామ కన్నీటితో మోకరించి ప్రార్థించారు. మా మామయ్య వ్యాపారంలో నష్టపోయి బాధలో ఉండగా క్రీస్తు సువార్త ద్వారా దిక్కు తోచని స్థితిలో క్రీస్తును నమ్మారు. వాక్యం ద్వారా ఇద్దరు మారుమనసు పొందారు. మహానంది పుణ్య క్షేత్రం ధర్మకర్తలు నా భర్తకు బంధువులుగా ఉండేవారు. భయంకరంగా విగ్రహారాధన చేసేవారు. నేను కూడ విగ్రహారాధన చేసేదాన్ని. నా అనారోగ్యం స్థితిలో మందిరానికి తీసుకొని

వెళ్ళారు. నేను నా భర్త దేవుని మందిరానికి వెళ్లాము. అసహాయ స్థితిలో క్రైస్తవ మందిరం చేరాను. పెద్ద డాక్టర్లు చనిపోతావన్నారు. అక్కడ వాక్యం రాయడినది చదివాను. నెల రోజులు అక్కడే ఉండి మీటింగుకు వెళ్ళాను నా భర్తకు భయం పోయింది, నెమ్మది కలిగింది. తిరిగి నంద్యాల వెళ్ళాను. నా అత్తగారికి బైబిలు చదువుట ఇష్టముండదు. ఏదో వంక చెప్పి బయటికి వెళ్ళి చదివేదాన్ని 2004లో బాప్తిస్మం తీసుకున్నాము. నేను బ్రతికితే నా జీవితం క్రీస్తుకు అంకితం చేస్తానని ఒప్పుకున్నాను, మందిరంలో పని చేసేదానిని. ఒక రేకుల షెడ్‌లో దేవుని పాట వినిపించింది. ఆ మందిరంలోనే స్థిరపడ్డాను. లెబానోను పర్వతం వెళ్తున్నాను, అక్క మందిరంలో స్థిరపడ్డాను. నా బలహీనతలో రక్తస్రావ రోగం ఉండేది. అనేక తిప్పలు పడినా బాగవలేదు గర్భసంచి పాడయింది నేను పడ్డాను నా బాధను దేవుడు తొలగించాడు. ఎంతో వేదన ఉన్నా నెలలో రెండు సార్లు అనారోగ్యం ఉండేది.

నా అత్త తక్కువ జాతి వారి మతం తీసుకున్న కోడలును తెచ్చి పెట్టావు, ఆమెకు పిల్లలు పుట్టరు కదా అని నిందించసాగింది. రెస్ట్ రూంలో ఏడ్చేదాన్ని నా దేవునికి నా మనసు తెలుసు అని ఆదరణ పొందేదాన్ని. నేను ఏడ్చి ప్రార్థించాను. ప్రభువా నన్ను సిగ్గుపడనీయకు ఆరోగ్యమిచ్చావు. అన్యుల మధ్య ఆశ్చర్యకార్యం జరగాలి. నా గర్భం స్వస్థపరచి నాకు గర్భఫలం కావాలని అడిగాను. చాలా దు:ఖంతో దేవునికి మొఱపెట్టాను. హన్నా వలె మూల్గులతో ప్రార్థించి దేవునితో పోరాడాను. దైవజనుడు ప్రవచనాత్మకంగా మాట్లాడారు. ఈ స్థలంలో గర్భస్రావ రోగిని దేవుడు స్వస్థపరచి బిడ్డను దయచేస్తాడని తెలిపారు. ఆ వాగ్దాన్నాన్ని నమ్ముకున్నాను. కొన్ని సార్లు మనకు కాదు అనుకుంటే ఆశీర్వాదం పొందలేము. ప్రభువు నాతో మాట్లాడుతాడని నమ్మితే అద్భుత కార్యాలు చూస్తాము. ఆ వాగ్దానం నాకొరకే అని తలంచగా ఆ నెలలోనే గర్భం దాల్చాను. దేవుని మందిరంలో వారితో మాట్లాడేదాన్ని నా ఒంటరి జీవితంలో ఒక్కదాన్నే స్కానింగుకు వెళ్ళగా డాక్టరు అబార్షను చేయాలన్నారు, నేను నా భర్తను సంప్రదించి వస్తానన్నాను. దేవునిలో 3 రోజులు ఉపవాసం ఉండి ప్రార్థన చేయగా దేవుడు నా పాపాలు జ్ఞాపకం చేసారు. నాకు పువ్వులంటే చాలా ఇష్టం, సినిమాలు చాలా ఇష్టం, సీరియల్



చూచేదాన్ని. నా అంతరంగంలో కొన్ని బలహీనతలు ప్రభువు నాకు చూపారు. పువ్వులు పెట్టుకోను, సిరియల్ చూడను, వాక్యానుసారంగా జీవిస్తానని తీర్మానం చేసుకున్నాను. అభిషేక్తుడుగా మగపిల్లవాడు పుట్టాలి. వాడిని నీ సేవ కొరకు సమర్పిస్తానని హన్నా వలె తీర్మానం చేసుకున్నాను. డాక్టర్ మరలా పరీక్ష చేసి బిడ్డ క్షేమంగా ఉన్నాడు ఆపరేషన్, అబార్షను అవసరం లేదన్నారు. దేవునికి మనకు అడ్డుగా ఉన్న పాపాలను వాక్యం ద్వారా సరిచేసుకుంటే మనకు ఇచ్చిన వాగ్దానం దేవుడు నెరవేరుస్తాడు. ఆపరేషన్ చేయాలన్నారు. కానీ పాస్టరు గారు మేము నార్మల్ డెలివరీ కొరకు ప్రార్థించగా దేవుడు బాబును నార్మల్ డెలివరీ ద్వారా అనుగ్రహించాడు. పాల్ అభిషేక్ అని పేరు పెట్టాము. 4 కిలోలు బరువుతో పుట్టాడు.

నా జీవితంలో బ్రతుకుటకు మూడు బట్టల షాపులనిచ్చాడు. స్వీట్లు ఇష్టపడేదాన్ని. నేను 10 మందికి పని ఇచ్చే స్థితికి తెచ్చారు. 2008లో సేవ ఆరంభించాము. గ్రామాలకు వెళ్ళి సాక్ష్యం ప్రకటించేదాన్ని. తల్లిదండ్రులు లేని జీవితాన్ని సాక్ష్యం చెప్పగా తల్లిదండ్రులు ఉన్నవారికి డబ్బు ఉన్నవారికి చాలా ఆదర్శంగా నా సాక్ష్యం నిలిచింది. అన్న అక్క వచ్చి పలుకరించి వెళ్ళేవారు. దేవుడు నన్ను సేవలో వాడుకుంటున్నారు. తరువాత పాపను అనుగ్రహించారు. అన్యజనులకు వెలుగుగా నిలబెట్టారు. ప్రభువా నీవు నాతో మాట్లాడాలి, నీవు నన్ను నడిపించాలి అని కోరాను. 2017లో దేవుడు పరిచర్య చేయాలనగా కల్వరి కృపా మినిస్ట్రిస్ ద్వారా 40రోజులు ఉపవాసమున్నాను. నా తీర్మాణం సర్వసృష్టిలో సాక్ష్యం కాకుండా వాక్యం చెప్పాలని తీర్మాణం చేసుకున్నాను. దేవుడు వాక్యం ద్వారా మాట్లాడారు. దేవుడు సంఘం చూపారు. గాడాంధకారములో నేను నీకు తోడై ఉంటాను అని స్వరంతో మాట్లాడారు. పరిచర్య కొరకు ప్రోత్సహించారు. నల్లరాత్రి మీద బంగారు అక్షరాలతో పేరు రాసారు. నీవు అనేకులను చీకటిలో నుండి వెలుగులోకి నడిపిస్తావని తెలిపారు. నా భర్త పాట పాడి ప్రార్థన చేసేవారు. నా కృప నీకు చాలును అన్నారు. నా సేవలో విరివిగా

వాడబడు రోజుల్లో కరోనా వచ్చింది. మందిరాలు మూతబడ్డాయి. విజయవాడలో కాన్ఫరెన్సు కాల్ పద్ధతి తెలుసుకొని కల్వరి కృప కాన్ఫరెన్సు స్థాపించగా దానిలో 67 మంది ఉన్నారు. అనేక రాష్ట్రాలవారున్నారు. అందరు 100 పైగా ఉన్నారు. ఇప్పటికీ అది కొనసాగుతూనే ఉంది. స్వస్థతలు జరుగుతున్నాయి, నాకు విజయవాడ చూపారు ఉపవాసం ఉండి అడిగాను. విజయవాడలో సంఘం స్థాపించి 3 సంవత్సరాలయింది. నాకు బాబు పుట్టాక చనిపోయే నన్ను దేవుడు బ్రతికించారు. అత్త కాలు నొప్పితో ఏడ్చింది. మందిరానికి తీసుకొన రాగ వాక్యం విని, రక్షణ పొందింది. అత్తగారు నేడు సేవలో సహకరిస్తున్నారు. బాబుకు 14 సంవత్సరాలయింది. విజయవాడ నుండి చుట్టు పక్కల ఊర్లకు వెళ్ళి పరిచర్య చేసేదాన్ని. అమరావతిలో మీటింగులు నిర్వహించారు. పాపకు రక్త హీనత కలిగింది. సాతాను ద్వారా బలహీనత కలిగింది.

ఒక పాకెటు రక్తం ఎక్కించగా 8 గ్రాములు వచ్చింది. నా కొరకు ప్రార్థించే వారిని ప్రభువు దయచేసారు. నన్ను తల్లి గర్భములో రూపొందించక ముందే దేవుడు నన్ను ఎన్నుకున్నారు. దేవుడు నన్ను వదిలిపెట్టలేదు. గతంలో భయంకరంగా విగ్రహాలకు పూజించేదాన్ని. నేడు సజీవ సాక్షిగా మార్చారు, దీనస్థితిలో నుండి లేవనెత్తారు. నన్ను గతంలో బాధించిన మేనమామ భార్య నాతో సేవలో సహకరిస్తుంది. నా దేవుడు పాతాళం నుండి తప్పించాడు. స్థిరమైన భక్తి ద్వారా అనేక మంది రక్షించబడ్డారు. మా బావగారు కూడ రక్షణ పొందారు. దేవుడు నన్ను వదిలిపెట్టలేదు. అద్భుతంగా నడిపించాడు. గతంలో తినడానికి ఆహారం లేక, బట్టలు లేని స్థితిలో బాధపడ్డాను. నేడు దేవుని నమ్మాక సమృద్ధి జీవితం దయచేసాడు. నరకం నుండి తప్పించాడని చెప్పగలను. పరలోకం కొరకు సిద్ధపడాలి. దేవునితో మాట్లాడే అనుభవం పొందుదాము. దేవునితో ఎప్పటికపుడు సరిచేసుకోవాలి. రక్షణ వస్త్రము మెరుగుపెట్టుకోవాలి. రహస్య రాకడలో ఎత్తబడేవారంగా ఉండాలి. ఆత్మల జాలరిగా మార్చిన దేవునికి స్తుతి కలుగును గాక. ఆమెన్!



## 26. మంచి క్రైస్తవ జీవితంలో జన్మించాను, సమాధి కర్యక్రమంలో పాట ద్వారా క్రీస్తును అంగీకరించి రక్షణ పొంది పాటలు వ్రాయు తలాంతును పొంది మంచి పాటలు వ్రాసి దేవుని ఘనపరిచాను, జీవనజ్యోతి ప్రెస్ ద్వారా పుస్తకం గుర్తింపు పొందింది

శ్రీ కె. విల్సన్ గారు
నర్సాపురం
ఫోను: 9440656876
లాంప్ మినిస్ట్రి

**నీవు ఆశీర్వాదముగా ఉందువు. ఆది 12:3**



ప్రభువు దివ్య నామములో మీకు శుభాకాంక్షలు. నా సాక్ష్యమును లాంప్ మినిస్ట్రీ వారు వివరించి, ఇతరులకు అందించుట దేవుని కృప అని భావించి ప్రభువును స్తుతిస్తున్నాను. మన తెలుగు క్రైస్తవులంతా పాటలు పాడుకొనుట బట్టి ఆనందించు చున్నాను. నేను మరి కొన్ని రచించు ధన్యత పొందాను. బాల్యంలో తల్లిదండ్రుల దగ్గర షెట్టి పేటలో గడిపాను.

ఒక రోజు మా మందిరములో ప్రసంగించవలసిన స్పీకరు గారు ఆ రోజు ఉదయముననే పడిపోయి మరణించారు. అందరము చాలా బాధపడ్డాము. భూస్థాపన కార్యక్రమానికి అందరము వెళ్ళాము. ఒక మిషనరీ ఆ సమాధి కార్యక్రమంలో అంత్య దినములందు దూత బూర ఊదుచుంగా పాట పాడమన్నారు. అందరు బిగ్గరగా పాడుచున్న సమయంలో ఆపండి ఆపండి అన్నాడు. అందరము అవాక్కయాము. అందులో ఒక్క మాటను ఎత్తి పట్టుచూ నేను కూడ చేరియుందునచ్చుటన్ ఈ స్థిర నిశ్చతతో పరలోకంలో ఉండగలనన్నవారే ఈ పాట పాడాలన్నారు. ఆ దీమా

ఉన్నవారు పాడారు. నాలాటివారు పాడలేకపోయారు. నా దగ్గర సిట్టరెటు, అగ్గిపెట్టె ఉండేది. అది దాచిపెట్టి నోరు కడుక్కొని ఇల్లు చేరేవాడిని. నా జీవితం సరిలేదని నాకు తెలిసిపోయింది.

నా మనసు చాలా వికలమయింది. సిగరెట్టు సమాధిలో పడేసాను. పశ్చాత్తాపంతో ప్రార్థన చేసి. చెడు అలవాట్లు విడిచిపెట్టి దేవునికి పూర్తిగా సమర్పించుకున్నారు. పశ్చాత్తాపపడి, ప్రార్థించి, రక్షణ, స్థిరత పొందాను. అదే మారుమనసు అనుభవం కలిగింది.

**నా సేవ పిలుపు :**

ఆ రోజుల్లో మా మధ్య పని చేయు మిషనరీలు కొత్త సైకిళ్ళు కొని యవ్వనస్తులకు అందుబాటులో ఉంచేవారు. అది నాకు ప్రోత్సాహం కలిగించినందున సేవ చేయుటకు ఆరంభించాను. మా పెద్దలు కూడ తగిన ప్రోత్సాహాన్నిచ్చారు. నా జీవితంలో అంతగా కష్టాలేమి లేవు. ఆర్థికంగా అంత గొప్పవారము కాదు. మా నాన్నమ్మ సత్తెమ్మ మిషనరీ పనిచేయువారి మధ్య ఉండి నన్ను ప్రభువు సేవకు స్పూర్తినిచ్చింది. కాఫిలో పంచదార బదులు బెల్లం వాడే పరిస్థితి ఇంట్లో అయిపోయింది. కాకి బెల్లం ముక్క తింటూ ఇంటి దగ్గర పడవేయగా దానిని కడిగి కాపీ చేసింది. కాకి ద్వారా బెల్లం దేవుడిచ్చాడదని దేవుని స్తుతించింది. చిన్న చిన్న అద్భుతాలు చాలా ఎదుర్కొన్నాము. మా నాన్నమ్మ చుట్టతాగేవారు. ఆమెకు అలవాటు ఉండేది. రాబర్టు గారు మద్రాసు నుండి వచ్చి ఉజ్జీవ కూటాలు పెట్టారు. మోషే చరిత్ర వివరించాడు, మోషేతో దేవుడు మాట్లాడారు.

మోషే నీవు నిలిచిన స్థలము పరిశుద్ధమైనది, నీ చెప్పులు విడువుము అన్న మాట నాన్నమ్మ విన్నది. అపవిత్రమైన చుట్ట వాడనని పశ్చాత్తాపపడి చుట్ట మానివేసింది. అందరికీ తాగవద్దని అందరికీ చెప్పేది. వారంతా సెయింట్స్‌గా పవిత్రంగా ఉండేవారు.



క్రీస్తు ఇతర దేశీయుల దేవుడని అంటున్నారు. వారి సేవ చాలా అపరిమిత మైనది. మా ప్రాంతంలో పెద్ద చెరువు ఉండేది. అక్కడ స్నానాలు చేసి పూజలు చేసే హిందువులుండేవారు. వారికి మిషనరీలు సువార్త బోధించేవారు. ఒక హిందూ వ్యక్తి మా ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. క్రీస్తును నమ్మి బాప్తిస్మం పొందాడు. ఆ రోజుల్లో కలరా, మశూచి, టి.బి. వ్యాధులు ప్రబలి ఉండేవి. కొన్ని మందులు ఇచ్చి నిరుపేదలను ఆదుకున్నారు. పాఠశాలలు నెలకొల్పి విధ్యాభ్యాసాలు నేర్పించారు.

**జీవన జ్యోతి ప్రింటింగ్ ప్రెస్ :**

ఆడమ్స్ అనే మిషనరీ ఉండేవారు, ఆయన దగ్గర వాడేసిన ప్రెస్. చూస్తే చాలా మంచిగా పని చేయగల స్థితిలో ఉన్నాయి. దానిని వాడుకలోకి తీసుకువచ్చారు. అప్పట్లో అంతర్వేది అనే తీర్థయాత్ర జరిగేది. అదే ప్రింటింగ్ ప్రెస్ ద్వారా చిన్న చిన్న పస్తకాలు ముద్రించి తిరునాలలో హిందువులకు పంచి పెట్టడం జరిగింది. ప్రెస్‌లో అద్భుతమైన పుస్తకాలు ముద్రణ ఆరంభమమయ్యాయి. చాలా మంది భక్తుల జీవిత చరిత్రలు ముద్రించేవారు. చాలా ప్రాముఖ్యత గల పుస్తకం ఎడారిలో సెలయేర్లు అనేది ఈ ప్రెస్‌లో ముద్రించారు. అనేక పుస్తకాలు ముద్రించబడి అనేక ప్రాంతాలకు అందించబడ్డాయి. తెలుగు బైబిలు పదకోశం, తెలుగు బైబిలు నిఘంటువు తెలుగు బైబిలు వాక్యానం, కారు చీకట్లో కాంతిరేఖ, స్పర్జన్ జీవిత చరిత్ర, భూగోళంలో చరిత్రలు చాలా ముద్రించబడ్డాయి. చాలా పెద్ద లైబ్రరీతో పాటు పుస్తకాలు అమ్మకానికి ఉన్నాయి.

**ప్రార్థన వినెడి పావనుడా పాట వివరణ**

ఆ రోజుల్లో మిషనరీలు పరిచర్య చేసేవారు, సువార్తికులు ఉండేవారు. పూర్తిగా నడువలేనివారు దవళేశ్వరంలో ఉండి పరిచర్య కొనసాగించేవారు. వారికి రికార్డు పని చేయుటకు నన్ను వారి యొద్దకు పంపారు. నేను రికార్డు రాసి ఆడిట్ పేపర్లు గవర్నమెంటు వారికి

పంపేవాడిని. మిషనరీలు ఉండే గదిలో రాత్రి చాలా సమయం వరకు కూర్చొని మిషనరీలు ప్రార్థన చేయుట నేను చూసేవాడిని. నేను వారిలాగ ప్రార్థించలేకపోతున్నాని వ్యాకులతతో పండుకున్నాను. కానీ నిద్ర రాలేదు. లేచి చూడగా వారు ఇంకా ప్రార్థనలోనే ఉన్నారు. నా గదిలో పాత అల్మారాలో పాత గ్రీటింగ్ కార్డు కనిపిస్తే దానిమీద ఈ పాట రాసాను. పాటలో మంచి అర్థవంతమైన పదాలు వాడారు. అనేకులకు ఆ పాట అర్థవంతంగా నేర్పిస్తూ ఆత్మలను బలపర్చుట నాకు ఆనందం కలిగింది.

ప్రార్థన వినెడి పావనుడా – ప్రార్థన మాకు నేర్పుమయా
1. శ్రేష్ఠమైన భావము గూర్చి – శిష్య బృందమునకు నేర్పితివి(2)
   పరముడ నిన్ను ప్రణుతి0చెదను – పరలోక ప్రార్థన నేర్పుమయా
2. పరమ దేవుడవని తెలిసి – కరములెత్తి జంటగ మొడ్చి(2)
   శిరమును వంచి సరిగను వేడిన – సుంకరి ప్రార్థన నేర్పుమయా
3. దినములోన చేసిన సేవ – దైవ చిత్తముకు సరిపోవ(2)
   దీనుడవయ్యా ఒంటిగ కొండను – చేసిన ప్రార్థన నేర్పుమయా
4. శత్రు మూక నిను చుట్టుకొని – శిలువపైకి నిను చంపగను(2)
   శాంతముతో నీ శత్రుల బ్రోవగా – సలిపిన ప్రార్థన నేర్పుమయా

రెండవ పాట చాలా మంచి పాట పేరు తెచ్చిన పాట
సమర్పణ చేయుము ప్రభువునకు నీ దేహము ధనము సమయమును (2)
1. అబ్రామును అడిగెను ప్రభువప్పుడు ఇస్సాకును అర్పణ ఇమ్మనెను (2)
   నీ బిడ్డను సేవకు నిచ్చెదవా (2) నీవిచ్చెదవా నీవిచ్చెదవా ॥సమ॥
2. ప్రభుని ప్రేమించిన పేదరాలు కాసులు రెండిచ్చెను కానుకగా (2)
   జీవనమంతయు దేవునికిచ్చెను (2) నీవిచ్చెదవా నీవిచ్చెదవా ॥సమ॥
3. నీ దేహము దేవుని ఆలయము నీ దేవుడు మలిచిన మందిరము (2)
   సజీవ యాగముగా నిచ్చెదవా (2) నీవిచ్చెదవా నీవిచ్చెదవా ॥సమ॥



మూడవ పాట కూడా చాలా ఆదరణ పొందింది, యూత్ మీటింగులో పాడగా చాలా మంది రక్షణ పొందేవారు. బాప్తిస్మం తీసుకున్నారు

3. మారుచున్న సమాజములోన మారని యువకులు లేవాలి
   మారని యేసు మార్గములోన మరలక నడవాలి
1. చూపులలో రూపులలో కోరికలో తీరికలో
   అందములోన డెందములోన
   పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి
2. సేవలలో త్రోవలలో వేడుకలో కూడికలో
   సేవలలో త్రోవలలో వేడుకలో కూడికలో
   యవ్వనములోన కవనములోన
   పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి

నాల్గవ  పాట కూడా చాలా ఆదరణ పొందింది,
యేసయ్య పొలమురా ఏపుగా ఉందిరా
వ్యవసాయం చూడరా ఎంతో బాగుందిరా
ఎలుకలున్నాయిరా వేరు కొరికేనురా
నక్కలున్నాయిరా నక్కి చూస్తాయిరా
యేసయ్య పొలమురా ఏపుగా ఉందిరా
యేసయ్య పొలమురా ఏపుగా ఉందిరా
వ్యవసాయం చూడరా ఎంతో బాగుందిరా
దైవజనులు పియల్. పరంజ్యోతి గారి సభలో చాలా ఉజ్జీవంగా ఉంది అందరు వ్యవసాయం చేసేవారు గనుక చాలా ఆనందించారు అభినందించి, కానుకలిచ్చి సంతోషించారు.
ఐదవ పాట కూడా చాలా ఆదరణ పొందింది,

ఎన్నో మేలులు చేసిన ప్రభువా నీకు నా స్తుతి

**నా వివాహ అనుభవాలు :** నేను నా మేనత్త కూతురుని వివాహం చేసుకున్నాను రాజమండ్రిలో షాడే స్కూలులో సెకండరీ టీచరుగా ఉండేది. తరువాత వేరే స్కూల్‌లో పని చేసింది. దిమోడోల్ మాస్టరు వారి చెల్లెలు కూడ అదే స్కూలులో పని చేసేది.

సండేస్కూలు, స్త్రీ సమాజ కూటము చక్కగా నిర్వహించేది. ఏడుగురు అమ్మాయిలు జన్మించారు. భక్తి గల అల్లులకు ఇచ్చి వివాహం చేసాము. నా సతీమణి ఇటీవల మరణించింది. నాకు ఒంటరి తనం బాధకరమైననూ పిల్లలు నన్ను ఆదరిస్తున్నారు. నా జీవిత సంగ్రహమును సేకరించి పుస్తకముగా చేయుటకు ఇంటర్వ్యూ చేసిన దైవ సేవలో ఉన్న బ్రదర్ నెహ్రూ ల్యాంప్ మినిస్ట్రీ గారు చూపిన గౌరవమును బట్టియు, వారు నా పాటలను గౌరవించిన రీతిని బట్టి మా జీవన జ్యోతి ప్రెస్‌ను పరిచయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు దేవుడు వారిని దీవించాలని నా ప్రార్థన.
మీరంతా దేవునిలో స్థిరపడి నిత్యత్వంలో చేరాలని ప్రార్థిస్తున్నాను.

**గమనిక :** బ్రదర్ విల్సన్ గారు నా మేనమామ. కానుకొలను జీవానందం పాస్టరుగారికి చాలా మంచి మిత్రులు. ఆయన సంస్థను నేను మా అన్నయ్య గంటా పీటరు సింగ్ గారి కుమార్తె శణి, మోజస్ వివాహ సమయంలో దర్శించి జీవన జ్యోతి ప్రెస్‌లో పుస్తకాలు స్వీకరించాను. వందనాలు!



## 27. క్రీస్తును అసహ్యించుకొనే హిందూ కుటుంబములో జన్మించి, కుల గర్వంతో విర్రవీగాను. చెడు వ్యసనాల పాలై రక్తము కక్కే స్థితికి చేరాను. పూజారి వంశంలో నున్న స్నేహితుడు క్రీస్తును నమ్మి చూపిన ప్రేమ నన్ను తాకింది. క్రీస్తు గొప్ప జీవితం నన్ను ప్రభావితం చేయగా సాక్షిగా మారాను

బ్రదర్ రవిచంద్రారెడ్డి, దీవెన టీవి సేకరణ
ముసలయ్య వారి పల్లె, చిత్తూరు జిల్లా

"నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే" - నిర్గమ 19:26

**పరిచయం:**

పాస్టరు ఆర్. ఎస్. మాత్యూగారు పరిచయం చేసినందుకు కృతజ్ఞతలు. దేవుని నామములో మీకు శుభములు. మాది చిత్తూరు జిల్లాలో మసలయ్యపల్లి. నాన్న సిద్ధారెడ్డి, అమ్మ గోవిందమ్మ. నాకు తోబుట్టువు లున్నారు. ఐదవ తరగతి వరకు అక్కడ చదివి తిరుపతిలో హైస్కూలు చదివాను. ఐదుమంది పిల్లలను పోషించలేక వేద పాఠశాలలో హాస్టల్లో చేర్పించారు. భోజనము పెట్టి చదివించేవారు. కాలేజీ వరకు నేను తమ్ముడు అక్కడే చదివాము. ఫెయిల్ అయినాము. బెంగళూరులో చేతిపని చేయాలని ఫ్యాక్టరీలో పనిలో చేరాము. 19సంవత్సరాల వయస్సులో కూలిపని చేసికొనేవారము. బాల్యంలో చాల పేదరికం అనుభవించాము. ఆ తర్వాత నగరికి చేరాము. పనులు తగ్గాయి. కల్లు, సారాయి త్రాగేవారము. బెంగుళూరు కన్న ఎక్కువ త్రాగుట ఆ ప్రాంతంలో చాలమంది ఇదే జీవితం గడిపేవారు. తిరిగి బెంగళూరు వెళ్ళాము. జీవితంలో మార్పులేదు. నా పరిస్థితికి తల్లి దండ్రులు చాల బాధపడేవారు. వివాహమయ్యింది. సోది అడిగే వారిని నా అలవాట్లు ఎపుడు మారతానో అని అడిగేవారు. దేవుని ఆలయంలోనికి ప్రసాదం కోసం వెళ్ళి వచ్చేసే వాడిని.

దేవుడే లేడనే హేతువాదం అలవాటయింది. ఒక మాష్టారు నేర్పిన అనుభవంలో నున్నాను. ఒక డ్రయవర్స్ కాలనీలో యిళ్ళు యిచ్చారు. త్రాగుడు మానలేదు. 2008వ సంవత్సరం 3వ నెలలో ఉమ్మితే రక్తము వచ్చేది. అది భయం కల్గింది. రక్తం చూచి చాల కంగారుతో ప్రాణభయం కల్గి వేదన కల్గింది. బైబిలు, వాక్యం యేసు పేరు చెప్పితే నాకసహ్యంగా ఉండేది. మాకు కోట్ల కొలది దేవుళ్ళు ఉంటే ఒక్క దేవుడే అని చెప్తారా? అని చచ్చిపోయిన దేవుడు క్రీస్తు దేవుడా? అని తిరిగి కొట్టే వాడిని. కరపత్రాలు చించేవాడిని. నన్ను చూచి భయపడేవారు. తక్కువ జాతి దేవుళ్ళను నమ్మమంటారా? అని కుల గర్వంతో నుండేవాడిని. ప్రాణభయం వల్ల చాల ఆలోచించేవాడిని. నా భార్య, మా నాన్న మరణించారు. మరణాలు, సృష్టి ఏమి? అని ఆలోచించసాగాను. గతంలో ఏమి త్రాగాలి? అని ఆలోచించేవాడిని కాని రక్తము చూచి బాధపడ్డాను. ఒక బ్రాహ్మణ విశ్వాసి నన్ను కలిసి, బాబూ రవి అని పిలిచి స్టీవెన్ పేరుగల విశ్వాసి యింటికి పిలిచి ప్రేమతో ఆదరించాడు. దేవుని గూర్చి చాల చక్కగా సువార్త చెప్పాడు.

ఆయన నాకొక బైబిలు యిచ్చాడు. అగ్ర కులస్తుడు క్రీస్తును బైబిలును నమ్మాడు. నేనెందుకు ఆయన మాట వినకూడదు? అనే భావం కల్గింది. త్రాగుడు ఆపలేదు. సైతాను త్రాగుడుకు బందీనయ్యాను. ఒకరాత్రి స్వప్నంలో ఒక స్వరం విన్పించింది. ఆశ్చర్యం కల్గింది. ఈ వాక్యం చదువు అని మూడుసార్లు స్వరం వినిపించింది. యెషయా 55:2 "ఆహారము కాని దాని కొరకు రూకలిచ్చెదరు". ఆ మాటకు కన్నీరు వచ్చింది. కారణమేమనగా ఆహారము కాని దానికై ఖర్చు పెడ్తున్నారని నాతో సూటిగా మాట్లాడారు. జాగ్రత్తగా నా మాట వినండి అన్న మాట నాకు మేల్కొలుపునిచ్చి ఆనందం కల్గించింది. యేసు గొప్ప దేవుడు. ప్రేమగా కర్తవ్యం పూర్తిగా ఒక్క మాటలో పొందుపర్చారు అని సూటిగా చెప్పారని స్టీవెన్‌గారు చెప్పిన మాటలు అర్థం కాసాగింది. యిది జీవవాక్యం. అది జీవంతో నింపేది



దైవ వాక్యం గనుక నా రోగాన్ని బాగు చేయగలడని నమ్మాను. ప్రభువు దొరుకు కాలములో వెదకమన్నారు. స్టీవెన్‌గారు చాల మాటలు చెప్పి ప్రేమతో సమాధానంగా చెప్పేవారు. ఆయన క్రీస్తు ప్రేమను బట్టి భరించాడు. క్రీస్తు గూర్చి మరెక్కువ తెలిసికోదలచాము. నిజముగా క్రీస్తు మాట్లాడే దేవుడు. ఉన్నవాడు అనువాడు దేవుడే. దేవుని మాటలు జీవము గలవని నమ్మాను.

ఆ ఉదయాన్నే స్టీవెన్ గారికి రాత్రి ప్రభువు యిచ్చిన వాక్యము గూర్చి చెప్పగా నన్ను మందిరానికి రమ్మన్నారు. చెప్పనశక్యమైన మహిమా యుక్తమైన ఆనందం కల్గింది. రక్తస్రావము కూడ ఆగిపోయింది. దేవుడ్ని ఒప్పుకున్నాను. నా ఆనందం ఎక్కువయింది. శత్రువు వేధించ సాగింది. మరలా త్రాగి ఆనందించాలనిపించింది. వాక్యం చదివి ఆనందించుటకు బదులుగా 500రూ అప్పు చేసి మరలా మామగారితో కలిసి త్రాగాము. నా సంతోషానికి కారణము నా యేసు నాతో సూటిగా మాట్లాడారని ఆనందంగా వుందని చెప్పాను. నన్ను క్షమించు అని యేసుతో క్షమాపణ అడిగాను. ఈ రోజుతో నా హృదయము ఇచ్చాను. ఇక త్రాగను, సిగరెట్టు కూడా మానివేస్తాను. చెడు పనులకు నా డబ్బులు వాడనని చెప్పి మరి ఏ దురభ్యాసాలకు చోటివ్వలేదు. దేవుడు నన్ను ఏర్పరచుకున్నారు. దేవుడు రోషము గలవాడు. ఆయనను వెంబడించు వారు రోషంగా వుండాలి. నా జీవితం దేవునివైపు చూస్తూ వుండగా నాకు హార్టు ఎటాక్ వచ్చింది. నా భార్య, బిడ్డ చాల బాధపడ్డారు. నేను బ్రతుకుట లేదా మరణించుట దేవుని చిత్తమని నమ్మాను.

ఆ రాత్రి తిరుపతి వెళ్ళాను. ఊపిరి అందలేదు. ప్రార్థన చేసాను. "ప్రభువా నాకు ప్రార్థన రాదు. బ్రతికించినా, చనిపోయిన నీ ఆధీనంలో ఉంది. నన్ను పోషించేదీ, నా కుటుంబాన్ని పోషించేది నీవే. నీవు నాకు జీవితం యిస్తే నిన్ను ఒప్పుకున్నానన్న ఆనందం ఉంది. ఈ వ్యర్థ జీవితంలో

ప్రభువును పోలి జీవించి, నీగూర్చి సాక్ష్యము చెప్పుకోవాలి అని ప్రార్థించాను. నాతో ప్రభువు మాట్లాడిన వాక్యం బట్టి నాలో తెలియని శాంతి నెమ్మది నిలిచి పోయింది. ప్రాణభయం పోయింది. సంతృప్తితోనే ఉన్నాను. నాకు వైద్యం ఆరంభించారు. ఈయన గుండె బాగుంది. తెల్లవారి ఒ.పి.లో చూపించుకొని వెళ్ళండి అన్నారు. ప్రభువు నన్ను తాకారు. మూడు రోజులు ఆస్పత్రిలో ఉంచి డయాబెటీస్‌కై చికిత్స చేసారు. నాకు చదువు నేర్పిన గురువుగారు ఆస్పత్రిలో నుండగా చూచాను. ఆయనతో నా గూర్చి క్రీస్తు సువార్త చెప్పాలని ఆశ కల్గింది. అయ్యా, ఒక చిన్న మాట చెప్పనా? క్రీస్తు ప్రేమ గొప్పది సార్ అన్నాను. బెడ్ మీద నుండి లేచాడు. క్రీస్తు సువార్త చెప్పాలన్న కోరిక కల్గింది. శిశువు మొదటిగా తల్లి ప్రేమ తర్వాత తండ్రి ప్రేమ తెలుస్తుంది. తర్వాత రక్తసంబంధుల ప్రేమ బంధువులు, దూరస్తులను ప్రేమిస్తాము. పెరిగిన తరువాత లోకసంబంధ ప్రేమ, అమ్మాయి పట్ల ప్రేమ కళ్ళు మూసికొని పోతాయి. చివరిగా భార్యపై భర్త ప్రేమ, భర్తపై భార్య ప్రేమ ఉంటుంది. అన్ని ప్రేమలకన్నా గొప్ప ప్రేమ కల్వరి ప్రేమ. అగాపే ప్రేమ.

నా అనుభవపూర్వకంగా నాలోవున్న క్రీస్తు ప్రేమను అంగీకరిస్తూ తన భార్యను పిలిచి, నా శిష్యుడు గురువువలె బోధిస్తున్నాడని చెప్పి వారి యింటికి రమ్మని చెప్పారు. నేను ప్రార్థించి సువార్త చెప్పగా ఆనందించారు. ఆయన సంస్కృతము నేర్పిన గురువు. నమ్మిన వారిని రక్షిస్తాడు. నా భార్య నేను డాక్టరు పరీక్షలు గమనిస్తే గుండె జబ్బు లేదు. కీర్తనలు 91లో చీకటిలో తెగులుకు భయపడవు అన్న వాగ్దానము నమ్మాను. చాలా సంతోషపడిన వాక్యభాగాలు చాలా గుర్తున్నాయి. నేను తెలిసికొన్న వాక్యంను గూర్చి యితరులకు తెల్పాలని ఆశ. ఒకరు విన్న వినకపోయిన చెప్పుటకు ఆతృత పడేవాడిని. వారిలో కొందరు నమ్మారు. మా అమ్మ కూడా ఒక సంవత్సరము తర్వాత కేరళ పాస్టరు సువార్త బోధ విని రక్షణ పొందింది. నా తల్లి ఆకు, వక్క వాడేది. ఆమె అవన్ని మానుకున్నది. నేను త్రాగుడు మానివేసానమ్మా



అని అమ్మకు చెప్పాను. అమ్మ నాలో మార్పు గమనించింది. చర్చిలో ఏమి జరుగుచున్నదో నా తల్లి అందరికీ సాక్ష్యము చెప్పింది. టి.వి. చూడదు. యేసును నమ్మిన రవి అన్నీ వదిలి పెట్టాడని అందరూ గుర్తించారు. అత్త మామలు కూడా గమనించి ఆశ్చర్యపడ్డారు. రక్షణ పొందాక సమస్యలు తప్పలేదు. శోధనలు, అవమానము, నిందలు ఎదుర్కొన్నాను. క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుకగోరినవారు హింస పొందుతారని చక్కగా పౌలు తిమోతితో చెప్పాడు. సేవకుల ద్వారా కూడ సమస్యలు వచ్చాయి. త్వరగా వస్తాను అని క్రీస్తు చెప్పారు.

వారి క్రియలు చొప్పున ప్రతిఫలమిస్తానన్నారు. లోకంలో శ్రమ కల్గునని చెప్పి ధైర్యం తెచ్చుకోవాలి, నిబ్బరంగా ఉండి దేవునివైపు చూచి సాగిపోవాలి. 139 కీర్తనలో మంచి మాటలున్నాయి. కీర్తనలు, సామెతలు చాల యిష్టపడతాను. స్టీవెన్‌గారు ప్రభువునందు నిద్రించారు. ఆయన మాటలు నాలో పెట్టి నాలో జీవిస్తూ, నేను బాగుపడుటకు ఆయనను ప్రభువు వాడుకున్నారు. నేను పని చేస్తూ, పరిచర్య చేస్తునే వున్నాను. దేవుని మాటలు అందరికీ నీవు వాక్కు యిస్తే ప్రకటిస్తాను. నా హృదయంలో నీ వాక్కు చెప్పు రోషం, ఆశ ఉండాలి.

నేను పాటలు పాడాలి. కరపత్రికలు పంచాలి, సువార్త బోధించే రీతిగా నేను రోషంగా వారివలె జీవించాలి, నా జీవితం గూర్చి నీ మాట యివ్వండి. నాకు చేతకాదు సహాయం చేయండి. అని ప్రార్థించేవాడిని. దేవుని ఏర్పాటు బట్టి ఈ సాక్ష్యము చెప్పు అవకాశం యిచ్చారు.

యిర్మీయా 1:9లో నీ నోట నా మాట వుంచి యున్నాను. భయపడక మాట్లాడుము అని వాగ్దానమిచ్చారు. ఆనందించాను. తానెవరిని అంగీకరించిరో వారు దేవుని పిల్లలగుటకు అధికారము దేవుడిచ్చారు. ఆదికాండంలో సమస్తము ఏలుమని అధికారమిచ్చారు కదా! దినసరి కూలీ

చేసికొని ఎవరు కన్పించినా సువార్త ప్రకటిస్తూనే ఉన్నాను. ఎక్కడ కన్పించిన వారికైనా క్రీస్తు మాటలు చెప్తాడని నాకు పేరు వచ్చింది. అపొ. 10:36 క్రీస్తు అందరికీ ప్రభువు. నా మరణ పర్యంతము వరకు క్రీస్తును ప్రకటించుట నా కర్తవ్యంగా భావిస్తున్నాను. నా భయంకర జీవితము, నేను వ్యసనాలకు బానిసగా మారి ఆరోగ్యం పాడయి భయంకర గుండెజబ్బు, రక్తము ఉమ్మిగా వచ్చిననూ క్రీస్తు వాక్యము ద్వారా మాట్లాడి రక్షించి స్వస్థపర్చారు. క్రీస్తే గొప్ప రక్షకుడు. బైబిలు వాక్యాలు గొప్ప సత్యము గలవి. అవి ఉత్సాహాన్ని కల్గిస్తాయి. వాక్యము ఆనందం కల్గిస్తాయి. ప్రతి వ్యక్తి క్రీస్తే దేవుడని నమ్మి చీకటి బ్రతుకు మాని వెలుగులోకి రావాలని నా ఆకాంక్ష. అట్టి దీవెన పొందాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.



## 28. అశాంతిలో నుండి రక్షించి, దీవించి శాంతిలోనికి క్రీస్తు నన్ను నడిపించారు

**పి.శ్రీనివాసరావు ఐజక్.**
**సీయోను సహవాస ప్రార్థనా మందిరం**
**కామవరపుకోట.**
**సెల్: 9550071409.**

**మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. మత్తయి 5:44**



ప్రభువైన యేసుక్రీస్తు నామములో వందనాలు. నా పేరు పాలా శ్రీనివాసరావు. ప్రభువు నందు ఐజక్ (Isaac) అని పిలుస్తారు మా గ్రామం- బి.కొండెపాడు, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. అయితే ప్రస్తుతం ప్రభుపిలుపు ఏర్పాటును బట్టి (నా 24సంవత్సరాల వయసులో) 2004 వ సంవత్సరం, ఆగష్టు నుండి కామవరపుకోట గ్రామం, కామవరపుకోట మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలో నివసిస్తూ, ప్రభు సేవలో కొనసాగుతున్నాను.

**నేను ప్రభువుని తెలుసుకున్న విధానాన్ని తెలియజేస్తున్నాను...**

పరిశుద్ధ గ్రంథం బైబిల్‌లో ప్రసంగి పన్నెండవ అధ్యాయము ఒకటి రెండు వాక్యాల్లో - నీ బాల్య దినములయందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము అని వ్రాయబడి ఉంది. అయితే నేను నాకు 22 సంవత్సరాల వయసు వచ్చే వరకు సృష్టికర్త, నిజమైన దేవుడు, రక్షకుడు, విమోచకుడు అయిన యేసుక్రీస్తు ప్రభువును తెలుసుకోలేకపోయాను. నా వయసు 21 వ సంవత్సరం నాకు మోకాళ్ళ నొప్పులు వచ్చి బాధపడుతూ ఉండేవాడిని అలా నొప్పులతో తొమ్మిది నెలలు నేను మంచాన పడ్డాను. అప్పుడు ఆ

సమయంలో ఎన్నో దేవుళ్ళు దేవతలకు మ్రొక్కుతూ, చేతబడితనం అనే వాటి నమ్మకాలను బట్టి తాయెత్తులు కట్టించుకుంటూ, మాంత్రికులు చెప్పిన కొన్ని తాంత్రికమైన వాటిని చేయుచూ, కాలం గడుపుతూ ఉండేవాళ్ళం. అలా కొనసాగుతూ, హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ, మందులు వాడు తున్నప్పటికీ నా ఆరోగ్యం బాగా క్షీణించి, ఎముకల గూడుగా మారాను. ఆ సమయంలో ఒకరోజు అది 2002వ సంవత్సరం ఆగస్టు మొదటి తేదీ గురువారం రాత్రి సుమారు 8:30ని నేను నొప్పులతో బాధపడుతూ దేవుళ్ళు ఉన్నారా? ఉంటే నన్ను బ్రతికించాలి కదా! నేను చనిపోతానేమో అని భయపడుతూ, అసలు దేవుడు ఎవరు? దేవుడు ఉంటే నన్ను బ్రతికించాలి, నన్ను బాగు చేయాలని నాకు అప్పటికి తెలిసి ఉన్న దేవుళ్ళు గురించి నేను వరుసగా ఆలోచిస్తూ, ఒక్కొక్క దేవుని పేరు ఉచ్చరిస్తూ నన్ను స్వస్థపరచమని, బ్రతికించమని అడుగుతూ... నాకు తెలిసిన దేవుళ్ళు దేవతలు అయిపోయిన తర్వాత యేసుప్రభు వారు గుర్తుకు వచ్చారు.

యేసుప్రభువు అంటే – నా చిన్నప్పటి నుండి నా తండ్రి నాకు చెప్పిన మాటలను బట్టి, ఇతరుల ద్వారా నాకు తెలిసిన సమాచారాన్ని బట్టి, ఆయన మన దేశం దేవుడు కాదని అమెరికా వాళ్ళ దేవుడని తక్కువ కులం వాళ్లని నమ్ముకుంటారనే (దురభిప్రాయం). నా మనసులో జ్ఞాపకం వచ్చింది. అలానే యేసుక్రీస్తు ప్రభువును నమ్మితే మరి ఏ దేవుని దేవతలను నమ్మరని, అందరూ చేసుకునే పండుగలను చేసుకోరని, నాకు జ్ఞాపకం వచ్చి, మనసులో ఎందుకులే అనుకున్నాను. అయితే మరలా నా మనసులో ఏదో దేవుడు ముందు నన్ను స్వస్థపరచి, బాగు చేస్తే అప్పుడు చూద్దాంలే అని అనుకుని ఆ సమయంలో.. “యేసుప్రభువా.. నువ్వు దేవుడవయితే నన్ను బాగు చేయ్ జీవితాంతం నీ నీడలో ఉంటాను.” అని నా మనసులోనే అనుకున్నాను, ఆశ్చర్యం ఆ సమయంలో వస్తూ ఉన్న పోట్లు సడన్‌గా ఆగిపోయాయి, నాకు భయమేసింది. యేసుప్రభువు నిజంగా దేవుడా? ఆయనే బాగా చేశాడా..? ఇంతవరకు వాడిన మందులు ఏమైనా పని



చేసినాయా..? అని అనుకుంటూ.. యేసుప్రభును అడిగిన మాట వాస్తవం. వెంటనే తగ్గాయి కాబట్టి ఆయనే బాగు చేశాడు. ఆయన గురించి తెలుసుకోవాలని నా మనసులో బలమైన తీర్మానం చేసుకున్నాను. అలా తెల్లారిన తర్వాత మా అమ్మకి చెప్పి, నా ఒంటి పైన ఉన్న తాయత్తులు కోసి వేసి నాకు తెలిసిన ఒక మామ్మ గారి దగ్గరికి కష్టం మీద వెళ్లాను. ఆ సమయంలో ఆ తల్లి గారికి నాకు జరిగిన విషయం చెప్పి, యేసుప్రభు ఫోటో నాకు ఇవ్వండి ఇకనుంచి నేను ఆయనకి దండం పెట్టుకుంటాను అని వారితో చెప్పాను. అయితే ఆ తల్లి – యేసుప్రభు ఫొటోల్లో ఉండే దేవుడు కాదు. ఆయన గురించి ఈ బైబిల్ చదువు నీవు తెలుసుకుంటావు. యేసుప్రభువు నిజమైన దేవుడు, ఆయన నిన్ను పట్టుకున్నాడు. నీకు పూర్తిగా నయమవుతుంది. నువ్వు బాగా బ్రతుకుతావు, ధైర్యంగా ఉండు. అని చెప్పి, ఎలా ప్రార్థన చేసుకోవాలో చెప్పారు. బైబిల్‌ని వరుసగా చదవమని క్రొత్త నిబంధన గ్రంథం నాకు ఇచ్చారు.

రేడియోలో వచ్చే బైబిల్ వాక్యం (ప్రేమధార, వేదపాఠశాల, జుంటె తేనెధారలు) కార్యక్రమాల్ని ఆ సమయాన్ని నాకు వివరంగా చెప్పారు.

నేను ప్రభువును తెలుసుకునే సమయానికి అనగా 2002 ఆగస్టు నెలకు ముందు ఏడు సంవత్సరాల నుండి మా జీవనాధారం కోసం బి.కొండ పాడు గ్రామం నుండి ద్వారకాతిరుమల మండలం, మలసానికుంట గ్రామంలో పొలాల్లో పనులు చేసుకుంటూ, పచ్చఅరటి తోటలో పని చేసుకుంటూ, పొలాల్లో నివాసముండే వాళ్ళము. నేను కొత్త నిబంధన గ్రంథం తీసుకుని మేము ఉంటున్న పొలాల్లో మా మకాము (నివాసము) వద్దకు వచ్చి రేడియోలో వాక్యాన్ని ప్రతిరోజు రాత్రి వేళల్లో వింటూ... ప్రతిరోజు ఎక్కువ సమయం బైబిల్ చదువుతూ ఉండేవాడిని. అందులో యేసుప్రభు చేసిన అద్భుతాలు, ఆయన చేసిన బోధ గురించి, ఆయన సిలువ మరణం గురించి, పునరుత్థానం గురించి, వరుసగా నాలుగు సువార్తలలో చదువుతూ వచ్చాను. ఆ సమయంలో మొదట్లోనే అనగా

మత్తయి సువార్త ఐదో అధ్యాయం మూడు వాక్యాలు అవి 21, 28, 44 వాక్యాలు నాలో ఉన్న తీవ్రమైన కోపం గురించి, మోహపు చూపు గురించి, తోడబుట్టిన వాళ్లనే ప్రేమించలేని గుణం గురించి నాతో మాట్లాడుతూ వచ్చాయి. నేను బైబిల్ చదువుతూ ముందుకు వెళ్తున్నప్పటికీ నాలో వాక్యాలు పదే పదే మాట్లాడుతున్నాయి, నాలో పాపం ఉందని నాకు అర్థమైంది. యేసుప్రభు శిలువలో చేతకాక చనిపోయాడు అనుకునేవాడిని. అయితే ఆయన నా పాపాల కోసం మరణించాడని నేను బైబిల్లో చదివినప్పుడు నాకు బాధ వేసింది

ఆ సమయంలో రేడియోలో వాక్యం క్రమంగా వింటున్నప్పుడు ఆర్.ఆర్.కె.మూర్తి గారు లూకా సువార్త లో 16 అధ్యాయంలో ధనవంతుడు లాజరు గురించి వాక్యం చెప్పారు. అది విన్నప్పుడు పరలోకం, నరకం ఉందని, పాపం వల్ల నరకానికి వెళ్ళవలసిన వారు యేసుప్రభు నమ్ముకోవడం ద్వారా పరలోకం పొందుతామని నాకు అర్థమైంది. వేద పాఠశాలలో వాక్యం చెప్పిన సేవకుడు సహోదరుడా రక్షించబడ్డావా...? అని ప్రశ్నించాడు. రక్షణ అంటే ఏంటి? అని నాలో ప్రశ్న వచ్చింది. అప్పుడు మరల ఆయన చెప్తూ నీ పాపముల విషయమై పశ్చాత్తాపడి.. యేసు ప్రభును నీ హృదయంలో చేర్చుకో అని చెప్పారు. అప్పుడు నేను నా పాపాల నిమిత్తం పశ్చాత్తాపపడి యేసుప్రభు ని నా హృదయంలోకి చేర్చుకున్నాను. అలాగున ప్రభువు నాలో మార్పుకలుగ చేస్తూ వచ్చారు. నామీద నాకే ఆశ్చర్యం కలిగించేంతగా ఆయన నా బుద్ధిని, నా మనస్సును మార్చారు. నేడు ఉన్నట్టుగా ఇంకా నా బుద్ధిని మనస్సును మారుస్తున్నాడు అలాగన నేను యేసుక్రీస్తు ప్రభువును నా సొంత రక్షకునిగా, ప్రభువుగా నా హృదయంలోకి స్వీకరించాను రక్షించబడ్డాను.



## 29. క్రీస్తు తెలియని రోజుల్లో లివరు పాడయి మరణించాలనే స్థితిలో ఉండగా ఒక విశ్వాసి నాకు క్రీస్తును పరిచయం చేసారు. విశ్వాసంతో ప్రార్థన చేయగా స్వస్థత రక్షణ పొందాను. రెండు ప్రాంతాలలో సేవ చేస్తూ దేవుని మహిమ పరుస్తున్నాను.

బ్రదర్ రాజు గారు
జంగంగుంట్ల పాలెం, గుంటూరు
ఫోను 9381762647

**నీవు వచ్చి నన్ను వెంబడించుమని అతనితో చెప్పెను.**
**మత్త 19:21**



**పరిచయము :**

ప్రభువు నామములో మీకు వందనములు. దేవునికి స్తోత్రములు, దేవునికే మహిమ కలుగును గాక. మమ్ములను ప్రేమించిన దేవునికి స్తుతి కలుగును గాక. సువార్త అంధించు భారంతో సత్యసువార్త అందించే భాగ్యమిచ్చారు. నా సాక్ష్యమును పంచుకునే అవకాశమును బట్టి ఆనందిస్తున్నాను. సకల మహిమ దేవునికే సమర్పిస్తున్నాను. చదివినవారు దేవుని ప్రేమించి, సాక్షులుగా ఉండాలని కోరుకుంటున్నాను. నాపేరు రాజు. నేను 2008లో రక్షణ పొందాను. 2010లో నిర్గమ కాండం చదివి మోషే వలె 40 దినాలు ప్రార్థించాను.

గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. వారికి భయపడకుము, నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నాను, ఇదే యెహోవా వాక్కు. యిర్మియా 1:4,8 ద్వారా సేవకు పిలిచాడు

నేను అన్య కుటుంబంలో జన్మించాను. 2004 నుండి 2008 లివరు లివరు వ్యాధితో బాధపడ్డాను. ఎంతో మందిని సంప్రదించినా వ్యాధి నయం కాలేదు. కొన్ని సంవత్సరాలు బాధపడ్డాను. చివరకు మరణపు అంచులకు చేరాను. ఎన్నో దేవాలయాల్లో నిద్ర చేశాను, క్రైస్తవ మందిరాలను దర్శించాను ఫలితం లేదు, డాక్టర్లు కొన్ని నెలల్లో మరణం తప్పదన్నారు. ఈ వేదన తట్టుకోలేక మరణించదలిచాను. ఇంట్లో వాళ్ళకు అబద్ధం చెప్పి వేరే ప్రాంతలో ఉద్యోగం చేయడానికి వెళ్తున్నానని ఇల్లు వదిలి వచ్చాను. మేడి కొండూరులో చిన్న ఆఫీసులో చిన్న ఉద్యోగంలో చేరాను. కానీ నేను ఎలక్ట్రిషన్ కోర్సు చదివాను. మరోక ఉద్యోగం కొరకు హైదరాబాదు వెళ్ళాలనుకున్నాను. మనసులో మరణించదలిచాను ఎవరికి చెప్పలేదు. లోపల చాలా దు:ఖం దాచుకొని పైకి నవ్వుతూ కనిపించాను. ఆఫీసులో వెంకట్ అనే వ్యక్తి క్రీస్తును నమ్మి విశ్వాసిగా జీవించేవాడు. తోటివారమైన మాకు క్రీస్తు సువార్త బోధించేవాడు. మంచి సాక్షి జీవితం జీవించేవాడు. అతని మాటలను లక్ష్య పెట్టేవారం కాదు, అతను విసుగక నిత్యం ప్రార్థిస్తూ, క్రీస్తు గురించి వివరిస్తూ, రక్షణ పొందమని తెలిపేవాడు. ఆ రోజు నేను ఉద్యోగం వదిలి వెళ్ళే ముందు అతని కలిసి వెళ్దామని వెళ్ళగా, అతడు కంప్యూటరు పనిలో ఉండి రాజు నీతో మాట్లాడాలి ఆగు అన్నాడు. కంప్యూటరులో ఒక క్రైస్తవ పాట పెట్టాడు. అది వింటూ ఉన్నాను.

ఆ పాటలో మాటలు బావం నా హృదయాన్ని తాకాయి. నాకు తెలియకుండా నాలో పశ్చాత్తాపం కల్గి కన్నీరు కార్చాను. అది నన్ను బాధిస్తుంది. నా గుండె దు:ఖంతో భారంతో నిండింది. రాజూ ఎందుకు ఏడుస్తున్నావు? నీ దు:ఖ భారానికి కారణం ఏమిటని ప్రశ్నించగా, ఆ స్వరం దేవుని స్వరం వలె వినిపించగా, దాచుకోవాలనుకున్న దాగని బాధతో బిగ్గరగా ఏడ్చాను. అతడు ఆశ్చర్యపడి లేచి, నన్ను అలింగనం చేసుకొని, గడ్డము పట్టుకొని, నాతో నీ బాధ చెప్పు అన్నాడు. నేను యేసు ప్రభువుకు ప్రార్థన చేస్తాను. దైవజనులతో ప్రార్థన చేయిస్తాను అని చెప్పాడు. నన్ను చాలా ఓదార్చాడు. అతనికి నా బాధను దాచకుండా వివరంగా చెప్పాను.



నాతో దేవుడే మాట్లాడడని తలంచి కొట్టిన పిండిగా నలిగిపోయాను. కన్నీళ్ళు ఆపుకోలేక ఏడ్చాను. అన్న నాకు జీవించాలని లేదన్నా అని ఏడ్చాను. ఆ అన్న నన్ను ఆదరించాడు. నా ఆరోగ్యం బాగలేదు, లివరు పాడయింది అని చెప్పాను. డాక్టర్లు మరణం తప్పదన్నారు. స్మశానం దగ్గరకు వెళ్ళి తాత సమాధిపై నిద్రించి పాముకాటు వల్ల చనిపోవాలనుకుంటున్నాను. కరెంటు తాకగా కింద పడ్డాను 15 నిమిషాల్లో మరణించదలిచాను. ధైర్యం చాలలేదు. మరోసారి ప్రయత్నం చేసి ఆగిపోయాను. నా తమ్ముడు ఎలక్ట్రిక్ స్తంభంపైనుండి కిందపడి, చేయి విరిగి, కొన్ని నెలలుగా మంచం మీద ఉన్నాడు. నేను మరణిస్తే మా తల్లిదండ్రులను దూషించగలరని ఆలోచించాను. దూర ప్రాంతం వెళ్ళి మరణించదలిచాను ఈ రోజు బయలు దేరుతున్నాను అని చెప్పాను. రాజు యేసును చేరి ప్రార్థన చేయి ఆయన నిన్ను స్వస్థ పరచి, రక్షణ ఇస్తాడు అని తెలిపాడు. మంచి నిర్ణయముతో మోకరించి నీ పాపముల విషయం పశ్చాత్తాపపడినచో నీ రోగము నుండి, పాపాము నుండి యేసు నిన్ను విడిపిస్తాడు. యేసు సజీవుడు, శక్తిమంతుడని చాలా మంచి సువార్త బోధ చేసాడు. నీవు ఇప్పుడు మరణిస్తే నరకం తప్పదని వాదించాడు. నీవు మరణించే ముందు యేసుతో మాట్లాడు అని సలహా ఇచ్చాడు. ఒక్కసారి దేవునితో మాట్లాడుదామని తీర్మాణించు కున్నాను. నరక భయం నన్ను బాధించింది. ఒక్కసారిగా 2008 సెప్టెంబరు 8 తేది. సంపూర్ణ రాత్రి కూడికలో సేవకుని ద్వారా నా పాప జీవితం గురించి దైవజనుడు బోధించాడు.

మొదటిసారిగా ఈ కూడికకు వచ్చినవారున్నారా అని ప్రశ్నించాడు. నేను చేయి ఎత్తాను, నా కొరకు సంఘమంతా ప్రార్థించారు, పాస్టరు గారు ప్రవచనాత్మకంగా నాకు తెలిపినదేమనగా, దేవుడే మిమ్ములను రప్పించాడు. దేవుడు మీ పట్ల సంకల్పం నెరవేర్చుటకై ఆయన పని చేయుటకు నిర్ణయించాడని ప్రవచనం చెప్పారు. వెంటనే పశ్చాత్తాపంతో నా పాపాలు ఒప్పుకొని, దేవుని క్షమాపణ అడిగాను నాకు నెమ్మదినిచ్చారు. నా పాపభారం తొలగిపోయింది. చెప్పలేని సమాధానం నా ఆత్మలో హృదయంలో కలిగించగా మారుమనసు అనుభవం కలిగింది. చీకటి ముసుగు తొలగిన

అనుభవం పొందాను. నాకు వ్యాధి తగ్గినా తగ్గకపోయినా దైవజనునితో పరిచర్య చేయదలిచాను. దేవుడు నన్ను చెడు వ్యసనాల నుండి, అపవాది కట్ల నుండి విడుదల కలిగించాడు. బ్రతికినా, చనిపోయినా దేవుని కొరకే అని నిర్ణయించుకున్నాను.

యిర్మీయా 1:4,8 ద్వారా సేవకు పిలిచాడు. నిర్గమకాండం చదివి మోషే వలె 40 దినాలు ప్రార్థించాను. ప్రభువు పిలుపును బట్టి ఎక్కడ సేవ చేయాలని ప్రార్థన ద్వారా అడిగాను. చాలా ఉత్సాహంగా దేవుని సేవ చేయుటకు సిద్ధపడ్డాను. ఒక బైబిలు కొనుక్కున్నాను, పరిశుద్ధాత్మ అభిషేకం పొందాను. తరువాత జంగంగుంట్ల పాలెం వెళ్ళి సేవ ప్రారంభించాను. 2011 నుండి 2013 వరకు 40 కుటుంబాలు రక్షణ పొందాయి. తరువాత 2014 నుండి పొట్ల పాలెంలో కూడా సేవ చేయుటకు దేవుడు సిద్ధపరిచారు. నాలుగు సెంట్ల భూమిని కొని సంఘం నిర్మించాము. దేవుడు వివాహాన్ని కూడా ఘనంగా జరిగించాడు, ఇద్దరు పిల్లలను బహుమానంగా ఇచ్చాడు. వివాహం తరువాత సేవలో ఉండుట గొప్ప భాగ్యమన్నారు. నన్ను నా భార్య బిడ్డలను సేవకు సమర్పించారు. ఈ విధంగా జంగంగుంట్ల పాలెంలో నేను నా భార్య ఇద్దరు పిల్లలు సేవ చేసి నూతన మందిరం నిర్మించాము. రోజు 7 నుండి 9 వరకు సంఘం వరకు ప్రార్థన చేయడానికి నిర్ణయించు కున్నాము.

మరొక దైవజనుని ద్వారా సమర్పించుటకు ప్రార్థన కోరాము. 2016లో గుంటూరుకు వెళ్ళి ధనరాజ్ గారి దగ్గరకు వెళ్ళి నా సాక్ష్యం వివరించాను. మా గ్రామము, బంధువులను వదిలి పిలిచి సియోనులో సేవ చేయాలని పిలిచారు. లూకా 14:25.ప్రభువు మాతో మాట్లాడేవారు, మా ప్రతి ప్రశ్నలకు జవాబు పొందేవారం, 2017లో మందిర ప్రతిష్ట చేయుటకు దైవజనులను పిలిచాము. మేము ఆత్మల రక్షణ కొరకు ప్రయాస పడుతున్నాము. ఆయన పిలుపుకు లోబడి సేవ చేస్తున్నాము. దేవుని నామానికి మహిమ కలగునుగాక. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్!




## 30. ప్రభువు నన్ను ప్రేమించి నామకార్థ జీవితంలో నుండి దేవుని సేవ చేయుటకు రక్షణనిచ్చి వాక్యం ద్వారా సేవకు పిలిచారు. అనేకమైన పాటలు వ్రాయు తలాంతునిచ్చారు. హెడ్ మాస్టరుగా ఉద్యోగం చేస్తూ అనేక ప్రాంతాలలో దేవుని సేవ చేసాను. ఆత్మల జాలరిగా నిలిపి దీవించారు.

డాక్టర్ జెక్కి దేవరాజు గారు,
రచయిత, స్వరకర్త
రాజమండ్రి, గుంటూరు,
ఫోను : **9849010452, 9652790327, 9652624076**
ల్యాంప్ మినిస్ట్రీస్

**అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు.**
**అపొ.కా. 1:8**

### 1. పరిచయం:



యేసు క్రీస్తు దయగల నామంలో మీకు శుభములు . నా పేరు దేవరాజుగారు నా జీవిత సాక్ష్యాన్ని వివరించుటకు లాంప్ మినిస్ట్రీ నెహ్రూగారు నన్ను దర్శించి అభినందించారు. నా పాటలు తెలియనివారు క్రైస్తవ లోకంలో లేరనుకుంటాను. నా స్వీయ మాటల్లో యవ్వనంలో లోకాశలలో జీవించగా క్రీస్తు సువార్త ద్వారా పశ్చాత్తాపపడి రక్షణ పొందాను.

నా 31వ యేట రక్షణ స్థిరత పొంది, దేవుని వాక్యం ద్వారా ప్రభువును అంగీకరించి 1969లో స్వంత రక్షకునిగా స్వీకరించాను. నేను లెక్కల టీచరుగా బి.ఇడి. అసిస్టెంటుగా చేసి హెడ్ మాస్టరుగా పదవిని

స్వీకరించాను. 1990లో మంచి పదవిలో ఉన్నాను. ఈ పాట రాసిన నాటినుండి 52 సంవత్సరాలుగా సువార్తికునిగా జీవిస్తున్నాను. కొన్ని వేల సంఘాలకు సువార్త సేవ చేయు ధన్యతనిచ్చారు. ప్రభువుచే విరివిగా వాడబడ్డాను. దేవుడు మొదట నాకు ట్యూన్ ఇస్తాడు తర్వాత పాట ఇస్తాడు. శ్రీ పి.ఎ. స్వామి దైవజనులు నా పాట విని ప్రభావితమ్యారు. నూతన సేవకుడు అగస్టీన్ గారు నా వింతైన ప్రేమ పాటచే ఆకర్షితుడై సాక్ష్యములో అభినందించారు. ప్రముఖ గాస్పెల్ సింగర్ స్టీవెన్ సన్ గారు నా గురించి తెలిపి ఆయన నాకు స్ఫూర్తి అని తెలిపారు.

నా మొదటి పాట నా సాక్ష్యమని తలస్తాను. చాలా ఆదరణ కలిగించే పాట నా జీవిత అనుభవాల్లో నుండి వచ్చిన పాట చాలా మందికి ఇష్టమైన పాట

ఆశ్చర్యమైన ప్రేమ కల్వరిలోని ప్రేమ

మరణము కంటే బలమైన ప్రేమ

1992నుండి పాటలు రాస్తున్నాను. అన్ని పాటలు ఇ.యు. యస్.ఐలో విధ్యార్థి గీతావళిలో 100 పాటలుగా ముద్రించబడ్డాయి. దినదినంబు యేసుకు దగ్గరగా చేరుతా చాలా కాలం ముందే రాసాను.

ఎల్లపుడు యేసువైపు కనులెత్తి పాడుతా

పరమతండ్రి నీదు బలముతోడ సాగుతా

నాప్రియ యేసురాజా ఆదుకో నన్నెపుడు ఈ పాట నాకిష్టమైనది.

గొప్ప విలువైన భావంతో ఆదరణ ఇచ్చే పాటలను వేలాది మంది అభిమానించారు. అందును బట్టి దేవుని చాలా స్తుతించాను. నాకు మొదట ట్యూను తరువాత మాటలు వచ్చాక ప్రార్థన చేసి పాట రాస్తాను.

స్నేహితుడు, ప్రాణ ప్రియుడు ఇతడే నా ప్రియుడు పాట మాత్రం ఒక పుస్తకం కారు చీకటిలో కాంతిరేఖ అనే పుస్తకం చదివి అందులో ఇంగ్లీషు పాట వంటిది పాట దయచేయుము. అని ప్రభువుని అడుగగా ఆ



పాటను ఇచ్చారు. 1970లో నాకు సేవా పిలుపునిచ్చారు. దేవా నన్నెందుకు రక్షించి సేవకు పిలిచావని అడుగగా వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. దేవుని కృప అని తలంచాను

అందుకాయన దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను. కాగా రమ్ము, నిన్ను ఫరోయొద్దకు పంపెదను, ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులోనుండి తోడుకొని పోవలెననెను. నిర్గమ 3:5, 10

వాక్యం ద్వారా నిన్ను అనేక ప్రజల మధ్యకు పంపుతాను. నీవు నా ప్రజలను ఐగుప్తు నుండి విడిపించాలని, సువార్తికునిగా సిద్ధపరచినట్లు గ్రహించాను. ఆంధ్ర, తెలంగాణ, యు.పి. మహరాష్ట్ర, రాష్ట్రాల్లో మరియు ఇతర దేశాల్లో తిరిగి సేవ చేసాను. 2015లో అమెరికా వెళ్ళాను. 52 సంవత్సరాలుగా దేవుని కృప తోడైయున్నది. నేను ఉపాధ్యాయునిగా పని చేస్తూ, విరామ సమయాల్లో విద్యార్థుల మధ్య అనేక ప్రాంతాల్లో, అనేకుల ఆత్మల రక్షణ కొరకు నన్ను దేవుని శక్తితో వాడుకున్నారు. సంఘ కాపరిగా పిలుపు లేదు కాని సువార్తికునిగా అనేకులను ప్రభువు వైపుకు ఆకర్షించుట ధ్యేయంగా పెట్టుకున్నాను. సంఘాలకు సహాయపడ్డాను. చాలా ప్రోత్సహించాను. అపోస్తలుడుగా, సువార్తికులుగా ఎవాంజలిస్టుగా ప్రభువు అభిషేకించారని ప్రభువు చెప్పినట్లుగా సేవ కొనసాగించి, కొన్ని వేల ఆత్మలు రక్షణ పొందుటకు ప్రయాసపడ్డాను. కాపరులు, బోధకులుగా కూడా పిలిచారు. ప్రవచనాత్మకంగా ఎవరైనా ప్రార్థన కోరితే వాక్యం ద్వారా ప్రవచనం చెప్పేవాడిని.



పి.ఎ. స్వామిగారు నా సేవలో ప్రభావితుడై రక్షణ పొందాడు, నా గురించి ప్రసంగాలలో చెప్పాడు. ఇ.యు.మీటింగులలో కలిసాడు. నీ జీవితం విలువైనది చాలా వాడుకున్నారు. శ్రీయేసు నాధుడు నీ చెంత చేరినా ఓ నేస్తమా తెలిసికో ప్రభు యేసు



ప్రేమించెను. చాలా మంచి మాట. దైవజనుడు జయపాల్ నేను కలిసి దేవుని సేవ చేసాము. జయపాల్‌గారు నా పాటలు పాడేవారు. సిద్ధిపేటలో కలిసి పని చేసాము. కల్వరిలో ఆదరించు పాట చాలా ఇష్టం. ఆయన సేవ కల్వరి పరిచర్య అయినందున చాలా అభిమానించారు. అనేకులు నన్ను సేవలో వాడుకున్నారు. లార్న్ గారి మీటింగ్స్‌లో కాకినాడలో కలిసాను. మంచి సేవకులు డబ్బునాశించని మంచి సేవకులని పేరుగల వాడు, నేడు విరివిగా ప్రభు సేవలో ఉన్నారు.



శ్రీకాకుళం నుండి సేవ చేస్తున్నారు. సిద్ధిపేట ప్రకాష్ గారు, టి.మోజెస్ గారు సువార్త దళం అని పని చేసేవారు. నేడు ప్రభువు సన్నిధిలో ఉన్నారు. దేవ సహాయం గారు, పి.టి. వర్గీస్ గారు, సత్‌కీర్తిగారు, దీనబంధు గారు, రెండవ తరంవారితో కలిసి పని చేసారు. ఆకుమర్తి దానియేలు గారు నా పాటను అభినందించి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. వర్గీసు గారు, నేను అంశుమతి మేరీ, ఎజ్రా శాస్త్రీగారు, దేవేంద్ర కుమార్ మరియు గండిగుంట రాజబాబు గారు, చంద్రపాల్‌గారు, దీనబందు గారితో పరిచయాలున్నాయి. ఎందరో దైవజనుల తో నా జీవితం కొనసాగింది.



అమెరికాలో యు.ఇ.సి.యఫ్ వారు నన్ను చాలా గౌరవించారు.



నాకు వివాహమయిన తరువాత నాకు ఇద్దరు కుమారులను, ఒక కుమార్తెను దేవుడు అనుగ్రహించారు. నా భార్య 2008లో మరణించారు.

పెద్ద కుమారునికి ముగ్గురు పిల్లలున్నారు, విజయవాడలో ఉంటారు. 53వ యేట రెండవ కుమారుడు మరణించాడు. కుమార్తె వరల్డ్



విజన్ కోరుకొండలో భర్తతో కలిసి పని చేస్తుంది. ఒక యు.ఇ విద్యార్థి బుజ్జిబాబు పరిచర్యలో అతని వద్ద జీవితం గడుపుతున్నాను. నాకు అనారోగ్య కారణాలున్నాయి, డయబెటిస్ ఉంది, గుండె ఆపరేషన్ జరిగింది, పేస్ మేకరు పెట్టారు, నరాల బలహీనత ఉంది, స్వల్పంగా పక్షవాతం వచ్చినా 84 సంవత్సరాల వయసులో నా పనులు నేను చేసుకోగలుగుతున్నాను,

**నా బాల్యం :**

నేను లూథరన్ క్రైస్తవులైన మా తల్లిదండ్రులకు దాచేపల్లి గ్రామంలో జన్మించాను. మా తల్లిదండ్రులు చిన్నప్పుడే బైబిలు జ్ఞానంతో పునాది వేసారు. యవ్వనంలో ప్రభువుకు దూరమైనా, రక్షించి సేవకు పిలిచారు. నర్సారావు పేటలో 18 సం॥లు టీచరుగా పని చేసాను. ఎడ్లపాడులో 3 సం॥లు పని చేసాను. సర్వీసు మొత్తం 38 సం॥లు టీచరుగా చేసాను. నేను ఆటలలో ఆసక్తి చూపేవాడిని. హాకి ప్లేయరుగా ఉండేవాడిని. యవ్వనంలో బరువులు ఎత్తి ఆంధ్రలో నాలుగవ స్థానం పొందాను. గిటారు వాయించేవాడిని, ఫ్లూట్ కూడ వాయించేవాడిని. అన్ని వాయిద్యాలు సంగీతం నేర్చుకొని రాగాలు రాసేవాడిని. దేవుడు సేవలో చాలా బాగా వాడుకున్నారు. నేను బాల్యంలోనే చనిపోవాల్సింది దేవుడు నన్ను బ్రతికించాడు. నా సేవలో స్వస్థత, దయ్యాల నుండి విడుదల చూడగలిగాను. చాలా మంది పశ్చాత్తాపంతో రక్షణ పొందుట చూచాను. యేసన్న గారితో కూడ పరిచయముంది, ఆయన స్తుతి పాటలు రాసాడు, నేను సువార్త పాటలు, విశ్వాసుల పాటలు రాసాను.

శ్రీ గంటా పీటరు సింగుగారు నేను సన్నిహిత స్నేహితులము. గుణదల



వాస్తవ్యులు గొప్ప సేవ చేసారు. మా ఇద్దరి పాటలు టి.యు.ఇ.జి.యఫ్ పుస్తకాల్లో నేటికి వాడబడుతు చున్నవి. ఆయన 500 పైగా పాటలు రాసారు. నీ జీవితంలో గమ్యంబు ఏది, నశియించు ఆత్మలెన్నియో, శృంగారనగరమది, జీవవిత యాత్రలో నాదు గురి నీవెగా, బండసందున పావురమా పాటలు చాలా రాసారు.

మేము సమకాలికులం ప్రభువు గొప్ప దైవజనునితో సహవాసమిచ్చి ఆశీర్వదించి ఆనందింపచేసారు.

నేడు ప్రసంగాలు కుర్చోని చెప్పగలను, విధ్యార్థులెందరో ప్రభువును నమ్మారు అమెరికాలో ఇ.యు. విధ్యార్థులను కలిసాను. నేడు వారికి డివోషన్, సందేశాలు అందిస్తున్నాను. పెద్దబాబు ఆర్టికల్స్ రాస్తుంటాడు.

ఆశ్చర్యమైన ప్రేమ – కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది
నన్ను జయించె నీప్రేమ (2) ఆశ్చర్యమైన

1. పరమును వీడిన ప్రేమ – ధరలో పాపిని వెదకిన ప్రేమ
   నన్ను కరుణించి ఆదరించి సేదదీర్చి నిత్య జీవమిచ్చే ॥ఆశ్చర్యమైన॥
2. పావన యేసుని ప్రేమ – సిలువలో పాపిని మోసిన ప్రేమ
   నాకై మరణించి జీవమిచ్చి జయమిచ్చి తన మహిమనిచ్చే ॥ఆశ్చర్య॥
3. శ్రమలు సహించిన ప్రేమ – నాకై శాపము నోర్చిన ప్రేమ
   విడనాడని ప్రేమది ఎన్నడూ యెడబాయదు ॥ఆశ్చర్యమైన॥
4. నా స్థితి జూచిన ప్రేమ – నాపై జాలిని జూపిన ప్రేమ
   నాకై పరుగెత్తి కౌగలించి ముద్దాడి కన్నీటిని తుడిచే ॥ఆశ్చర్యమైన॥

నన్ను ఇంటర్వ్యూ చేసిన నెహ్రూ అనే విశ్వాసి ఎంతో ఆసక్తితో నన్ను చేరి, సాక్ష్యం తెలుసుకొని, నేను పాడలేను అంటే కూడ నాతో ఈ పాటను పాడడించారు. దేవుని పిలుపు నాకు ఉంది. వాడుకున్నారు. నా జీవితం క్రీస్తు ప్రేమలో లీనమై ఆయన కొరకు ఘనమైన సేవ చేయగలిగాను అనే తృప్తి ఉంది. క్రీస్తు నన్ను భళా నమ్మకమైన మంచి దాసుడా అని పిలువగలడని ఆశ్చర్య ప్రేమ కలిగిన దేవుడు నన్ను అభినందించగలడనే నమ్మకం నాకు ఉంది.



చివరిగా చదువరులకు సందేశమివ్వమని అడిగారు. పుస్తకాలు రాయలేదు గానీ, నేను చేసిన పరిచర్య తిరిగిన ప్రాంతాలు జ్ఞాపకం వస్తాయి. దేవుని స్తుతిస్తాను. ప్రభువే మనకు సర్వస్వమైయున్నాడు గనుక ఆయనను ఆనుకొని జీవిస్తూ, ఆయనకు ఇష్టులముగా జీవించాలి. దేవుని ఆలోచన చొప్పున నడచుకోవాలి. ఆయనే బలపరుస్తాడు, ఆయన దగ్గరకు చేర్చుకుంటాడు. కృపచేత నడుచుకోవాలి, శుభప్రదమైన నిరీక్షణ కలిగిన వారమై జీవించాలి. పరిశుద్ధాత్ముడు మనలో ఉన్నాడు ఆయనే మనలను బలపరచి, మార్చి నిత్యజీవానికి నడిపిస్తాడు. అందుకే పరిశుద్ధాత్మకు లోబడాలి. ఆయన కొరకే జీవిస్తూ స్తుతించి ఘనపరచి ఆరాధించాలి. ఇదే నేను కోరేది, ప్రార్థించేది.

ప్రభు మేమైయున్నామో అది నీ కృపయే, పాపులమైన మమ్ములను రక్షించి, పరిశుద్ధ పరచి నీతో సదాకాలము జీవించే యోగ్యత కొరకు నీకు స్తోత్రము. ఇంటర్వ్యూ చేసిన నెహ్రూ గారిని దీవించండి, చదువుచున్న వారందరిని దీవించండి, నీ కృపా హస్తాలకు మమ్ములను సమర్పించు కుంటున్నాము తండ్రి ఆమెన్.

శ్రీ జక్కి దేవరాజుగారు అమెరికా పర్యటనలో 2015లో చాలా ఆనందించి తెలుగు వారిని దర్శించి పాటలు పాడారు. యు.ఇ.సి.యఫ్ వెబ్‌సైట్‌లో జీవిత సంగ్రహము, పాటలు పొందుపర్చారు. కొన్ని మీకు అందించగలము.





యు.ఇ.సి.యఫ్ పాస్టరు డాక్టరు రవీంద్ర గారు గిఫ్ట్ అందించుట

యు.ఇ.సి.యఫ్ లో దేవరాజుగారు ఫ్లూటు వాయించుట





యు.ఇ.సి.యఫ్ ప్రెసిడెంట్ స్నేహితుల వివాహంలో ఫోటో

యు.ఇ.సి.యఫ్ ప్రెసిడెంట్ జాషువఫణి గారితో

శ్రీ జక్కి దేవరాజుగారి జీవితం ధన్యమైనది. సామాన్య ఉపాధ్యాయునిగా ఆరంభించి ఆయన పాటల ద్వారా లక్షలాది హృదయాలను రజింపచేసి, వేలాది ఆత్మలను రక్షించి, క్రీస్తు ప్రేమను తెలిపి, ఆశ్చర్యకరమైన ప్రేమను పంచారు. దేవుడు వారికి దీర్ఘాయువునివ్వాలని నా దీన ప్రార్థన.

– సేకరణ గ్రేస్ విజయగారు, అమెరికా



## 31. అతి పేదరికంలో నా బాల్యం గడిచింది. నాన్న బాల్యంలో చనిపోయారు. అమ్మ కష్టపడి చాపలమ్మి చదివించింది. స్నేహితుడు చర్చికి నడిపించగా వాక్యం విని, దేవుని నమ్మాను. రక్షణ పొంది దేవుని సేవలో వాడబడుతున్నాను.

బ్రదర్ గోగు రమేష్ గారు,
వేములపల్లి, ప్రకాశం,
ఫోను : 7318722489

పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. నిర్గమ 20:4

### 1. పరిచయం:



ప్రభువు నామములో శుభములు. ప్రతి వ్యక్తికి బాల్యం నుండి నేటి వరకు జీవితంలో జరిగిన సంగతులను వివరించు భాగ్యంకై దేవునికే స్తుతి చెల్లిస్తున్నాను. నేను ప్రకాశం జిల్లా మార్కాపురం దగ్గర వేలముల పల్లెలో జన్మించాను. మా తల్లిదండ్రులు శ్రీగోగు రామయ్య, తల్లి అంకమ్మ. నలుగురు మగ పిల్లలు, ఇద్దరు అమ్మాయిలు. 6 మంది పిల్లలం. అమ్మ నాన్నతో కలిసి 8 మంది జీవించాలంటే చేపలు పట్టే వృత్తి ఆధారము. నా తండ్రి రాజకీయాల్లో లీనమై, త్రాగుడుకు బానిసై అకాల మరణం పొందారు. మేము అసహాయులమయ్యాము. నేను అప్పటికీ 3 సంవత్సరాల వయసులో ఉన్నాను. నా తల్లిపై భారం పడింది. మా కుల దేవత అంకాలమ్మ. నా తల్లి చాపలు అల్లి మోసుకొని వీధులన్ని తిరిగి అమ్మేది. ఆ సొమ్ముతో మమ్ములను పోషించేది. పూజలు చేస్తూ అతి పేదరికంలో జీవించాము.

నా తండ్రి చనిపోగా నా తల్లి విధవరాలని ఎడంగా పెట్టి హీనంగా ఆచారాలు పాటించారు. మేము అనేక కష్టాలు పడ్డాము. నా తండ్రి మరణించగా పెద్దన్న స్వార్థంతో డబ్బు కోసం మమ్ములను పట్టించుకోలేదు. నేను దేవుళ్ళకు నిష్టగా పూజించినా కనికరం లేదా? మాకు ఈ సమస్యలెందుకు అని ఆలోచించేవాడిని. నేను ఎంత కాలం ఇలా పేదరికంలో జీవించాలి. చనిపోతే ఎక్కడికి వెళతాను అని ఆలోచించేవాడిని. నా తల్లి కన్నీరు చూచాను. ఇంట్లో సరకులు లేక తలుపు పెట్టుకొని చాలా ఏడ్చింది. నష్టం వచ్చినందున మమ్ములను పోషించుటకు ఎంత కష్టపడిందోనని ఏడ్చాను. నేనిక అమ్మ కష్టార్జితం అనుభవించరాదని నిర్ణయించుకున్నాను. ఒకరోజు అమ్మ 10 రూపాయల ఇచ్చి నీవు మార్కాపురం వెళ్లి గుడిలో కొబ్బరికాయ కొట్టిరా అని ఇచ్చింది. అమ్మ కష్టాన్ని చూచిన నేను ఏ దేవునికి కొబ్బరికాయ కొట్టాలి. మహిమ గల దేవునికే కొబ్బరికాయ కొట్టాలి. నిజమైన దేవుడెవరని ఎందరినో అడిగాను. విభిన్న పేర్లు చెప్పారు. అది కాదు ఒక్కడే దేవుడుంటాడు ఆ పేరు తెలియాలని గ్రహించి ఆ కొబ్బరికాయ రాతిపై కొట్టి సగం తిని సగం అమ్మకు ఇచ్చి పూజ చేసానని అబద్ధం చెప్పాను. నా స్వంత తలంపులతో జీవించాను. దేవుని ప్రశ్నిస్తూ తిరిగాను.

బాబూ నీవు పదవ తరగతి పాసయితే నేను మొక్కుబడి చేస్తాను అన్నది. నా వెంట్రుకలు తిరుపతిలో ఇవ్వాలని 500 రూపాయలు జమచేసి ఇచ్చింది. నేను పాసయితే నేను ఒప్పుకుంటాను నాకు బదులు నీవెందుకు మొక్కావు అని అడిగాను. అమ్మ శ్రమపడుట నాకు బాధగా ఉండేది. దేవుడనేవాడు లేడు. ఉంటే మాకు ఈ కష్టాలెందుకు అని అనుకునేవాడిని. ఆ 500 రూపాయలు తీసుకొని మా స్నేహితుడి ఇంటికి వెళ్ళి 1 రూపాయి బ్లేడు కొని నాకు గుండు చేసాడు. మొక్కుబడి చేసానని అబద్ధం చెప్పి ఆ డబ్బుతో పుస్తకాలు కొని ఫీజు కట్టాను. ప్రతి అనుభవంలో వ్యతిరేకంగా



ప్రవర్తించాను. అమ్మకు తెలియకుండ స్కూలు ఎగొట్టి కాగితాలు ఏరుకొని అవి అమ్మి సినిమాలు చూసి గాలికి తిరుగుతూ వ్యర్థంగా గడిపేవాడిని. నా బాల్యం అర్థం లేకుండ ఎవరి ప్రేమ ఆదరణ లేని రీతిగా గడిచింది. ఏ బంధువు గాని కులస్తులు గానీ, మా మతంవారు గానీ పిలిచి ఒక్కపూట భోజనం కూడ పెట్టలేదు. ఒంటరి జీవితాలు పేదరికంలో గడిపాము. అనేక సార్లు దు:ఖంతో కాలం గడిపాను. ఎవరి దగ్గరకు వెళ్ళక దేవుడెక్కడ అని ప్రశ్నించుకునేవాడిని. బీదవారికి దేవుడు సహాయం చేయడా? దేవుడే లేడని నమ్మాను, దేవుడు ఎక్కడున్నాడు అని ప్రశ్నించేవాడిని.

**నా జీవితంలో మలుపు :**

నాకు రవి కుమార్ అనే క్రైస్తవ స్నేహితుడుండేవాడు, నన్ను ప్రార్థనా మందిరానికి ఆహ్వానించాడు. రవి, నాకు కొత్త దేవుడు ఎందుకు? ఆ క్రీస్తు అమెరికా వారి దేవుడు కదా! మాకే బోలెడు మంది దేవుళ్ళు ఉన్నారు అని ఎదురు ప్రశ్న వేసాను. మా దేవుళ్ళను ఆరాధించలేకపోతున్నానని చెప్పినా పదే పదే చర్చికి రమ్మని బ్రతిమిలాడేవాడు. అతని స్నేహమును మానుకోలేక అతనితో వెళ్ళాను. అతనిని నొప్పించుటకు ఇష్టపడక బలవంతం చేసిన స్నేహితునితో ప్రార్థనా మందిరానికి వెళ్ళాను. ప్రార్థనా మందిరంలో చివరగా కూర్చున్నాను. ఆయన బైబిలు తీసి వాక్యం బోధించాడు. నేను బాగా విన్నాను. ఆ రోజు ఆయన చెప్పిన వాక్యం.

**పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు** నిర్గమ 20:4 ఆ వాక్యం నాకు ఆలోచన కలుగచేసింది. ఆ మాటలు కరెంటు షాకు తగిలినట్లు చలనం కల్గింది. నేను ఇన్ని రోజులు

ఆరాధించినది నిజమైన దేవుడు కాదా? అని తలంచాను. క్రైస్తవ్యం కాంట్రక్టు పద్ధతి కాదు. బ్రతికినంత కాలం దేవుని ఆజ్ఞలకు లోబడి జీవించాలి. అదే నిజమైన భక్తి అని దైవజనుడు తెలిపారు. నేను నా ఇష్టానుసారంగా జీవించానని బాధపడి నిజమైన దేవుని కనుగొనవలెనని తలంచాను. నేను ఇంటికి వెళ్ళి ప్రార్థించాను. నీవే నిజమైన దేవుడవైతే నాకొక సహాయం చేయండి. నీవు నాకు కనబడనవసరం లేదు నాకు బ్రతకాలన్న ఆశ లేదు, తండ్రి లేదు, ఆదరించేవారు లేరు, బ్రతికే ఆశ లేదు, డబ్బు లేదు. నా మనసులో బాధ మీకు చెప్పుకుంటున్నాను.

నాకు మరణం కావాలని ప్రార్థించాను. నా శరీరంలో నుండి నా ఆత్మ మధ్యాకాశంలోకి ప్రయాణం చేస్తుంది. ఎవరితో మాట్లాడాలని భయపడ్డాను. గొప్ప వెలుగు కనిపించింది. ఆకాశంలో పెద్ద హస్తాలు చాచినట్లు కనిపించాయి. బాబు మొదటిగా దేవున్నే ప్రేమించాలి. నిన్ను నేను చూచుకుంటాను. నీవారిని ప్రేమించరాదు అన్నారు. పెదవులతో ప్రార్థించాను. దేవునికి మనసు ఇవ్వలేదని గ్రహించాను. నేను గ్రహించిన సత్యం ఏమనగా దేవుడనేవాడున్నాడు. వెలుగై యున్నాడు. మాట్లాడే దేవుడు శక్తి గల దేవుడు, మహిమ గలవాడని నమ్మాను. బైబిలు మాటలు పదే పదే వినాలన్నా ఆసక్తి కలిగింది. క్రమంగా మందిరానికి వెళ్లుటకు ఆరంభించాను. బైబిలు సందేశాలు విని వాటిని పాటిస్తూ క్రమంగా నా జీవితాన్ని మార్చుకోసాగాను. బైబిలు మాటలు నా హృదయాన్ని చలింప చేసాయి. నా రోత బ్రతుకు మారింది. 2002లో రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నాను. మా కులస్తులు మమ్ములను వెలివేసారు.

ఈ లోకంలో కులస్తులు లేకపోయినా పర్వాలేదు. క్రీస్తు ఉంటే చాలు. ఎవరిని పట్టించుకోలేదు. కేవలం వాక్యానికి లోబడ్డాను. నేను ప్రార్థన



చేసుకొని ప్రభువా! నా జీవనం కొరకు చిన్న ఉద్యోగం ఇప్పించండి అని అడిగాను. సర్వశక్తి గల దేవుడవని మా బంధువుల ముందు సాక్షిగా జీవిస్తానని నమ్మాను. ఆ తరువాత మిలటరీలో చేరాలని ఆరుసార్లు ప్రయత్నించి విఫలమయ్యాను. చిన్న ఉద్యోగం చాలని అడిగాను. 8 వసారి ప్రయత్నించగా ఆర్మీలో సెలెక్టు అయ్యాను. ప్రార్థన ద్వారనే ఈ ఉద్యోగం లభించింది. నాకు సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగం రాగానే వెలివేసిన బంధువులంతా చుట్టు చేరారు. ఏది కొల్పోయానో రెండంతలుగా దేవుడిచ్చారు. దేవుని కొరకు బ్రతికి సాక్షిగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నేను హైదరాబాదులో ట్రయినింగు పూర్తి చేసుకున్నాను. ప్రతి ఒక్కరు నాకు దగ్గరయ్యారు. దేవుడిచ్చిన ఉద్యోగాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను.

మొదటిగా పోస్టింగు గుజరాత్‌లో జలంధ్ర అనే ప్రాంతానికి వెళ్ళాను. అక్కడ అన్య దేవతల ఆరాధనా దేవాలయాలుండేవి. క్రైస్తవులకు ప్రత్యేక మందిరాలు లేవు. దేశం కొరకు బ్రతికే పరిస్థితి ఉండేది. ఇదే జీవితమనుకొని లోకంలో పడిపోయాను. ప్రార్థన, వాక్యం, సహవాసానికి దూరమయ్యాను. క్రొత్తగా మందు తాగుట, తినుటకు ఆరంభించాను. గతంలో స్నేహితుడు ఫోను చేసి తాగుదాం రమ్మని పిలిచాడు. తాగి ఆనందించాము. మరొక స్నేహితుడు ఏడుస్తూ కొడుకు పుట్టి చనిపోయాడని తెలిపాడు. బాధలో మందు తాగాము. నేను అన్ని తప్పులు చేయుటకు అలవాటు పడ్డాను. మోసాలు చేయడం, అబద్ధాలు చెప్పడం, జల్సాలు చేయసాగాను. నాలో చనిపోవాలన్న ఆలోచనలు వచ్చేవి. లోకంలో డబ్బు బంధువులున్నారు గానీ శాంతి లేదు.

ఆర్మీలో 2008లో జూన్ 14వ తేది ఒక పెద్ద అధికారితో గొడవ జరుగడం వల్ల ఆత్మహత్య ప్రయత్నం చేసాను. అహ్మదాబాదులో ఆసుపత్రిలో

చేరాను. ఆత్మహత్య నుండి, కోమా స్థితి నుండి దేవుడు బ్రతికించాడు. పశ్చాత్తాపంతో ప్రభువును చేరి క్షమాపణ అడిగాను. ఈ లోకంలో సమస్తం వ్యర్థమని తలంచాను. తాత్కాలికంగా ఈ లోకం సంతోషానిస్తుంది. దేవుడే నాకు తోడుగా ఉంటాడని గ్రహించాను. దేవుడు నాకు విలువనిచ్చి, రక్షించి ఉద్యోగమిచ్చినందుకు దేవుని సంతోషపెట్టాను. నేను కోమా నుండి బయటికి వచ్చానంటే దేవుని సాక్షిగా ఉండుటకు బ్రతికాను. దేవునికి సాక్షిగా ఉంటానని ప్రమాణం చేసుకొనగా దేవుడు సమాధామిచ్చాడు. ఆర్మీలో 17 సంవత్సరాలు పని చేసి విరమించాను.

అనేక విధాలుగా రక్షణ సువార్తను సాక్ష్యాన్ని ప్రకటిస్తూ, వివిధ గ్రామాలు తిరుగుతూ క్రీస్తే దేవుడని ప్రకటిస్తున్నాను. నేను నా స్నేహితుడు రవికుమార్ కలిసి ఏ సంస్థలో చేరక స్వతంత్రంగా దేవుని మీద ప్రేమతో ఆయన ఇచ్చిన గొప్ప రక్షణను బట్టి ఆనందం అందరు పొందుకోవాలని అనేకులు నన్ను దర్శించినపుడు సువార్త ప్రకటించుచూ, అనేకులకు సాక్ష్యం చెప్తూ నాకున్న సొమ్ముతో మందిరాన్ని నిర్మించాను. సండేస్కూలు ఆరంభించాము. సత్య సువార్త అంతట ప్రకటించి ఆత్మల జాలరిగా జీవించాలని నా ఆశయం. నేను ఇప్పుడు దేవుని సేవకునిగా పని చేస్తున్నాను. యేసుతో నా ప్రయణం ద్వారా బ్రదరు భాస్కరుగారు నా ఇంటర్వ్యూ తీసుకున్న రీతినిబట్టి ఆయనకు కృతజ్ఞతలు దేవునికి మహిమ కలుగును గాక. దేవుడు మిమ్ములను దీవించి మీకు తోడుగా ఉండును గాక. ఆమెన్.




## 32. ప్రభువు నన్ను తన బిడ్డగా రక్షించుకొని ఆత్మల జాలరిగా ఎన్నో ప్రాంతాలలో సంఘాలు స్థాపించి దైవసేవలో లీనమయ్యాను. విలువైన భావం గల పాటను రాసి గుర్తింపు పొందాను. దేవుని కొరకు ప్రయాసపడి ఆయనను మహిమపరచు భాగ్యమిచ్చినందున ధన్యుడనయ్యాను.

బ్రదర్ కూరాకుల దేవిడ్ గారు,
ఉన్నవ చిలుకలూరి పేట,
ఫోను : **9491666419**

**పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపము నయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. నిర్గమ 20:4**

### 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు వందనములు. నేను రాసిన మంచి పాటను బట్టి నెహ్రూగారు ల్యాంప్ మినిస్ట్రి ద్వారా సేకరించిన క్లుప్త సాక్ష్యము. నేను పాట రాసిన సంధర్భమేదనగా నా ఆత్మీయ నాయకుడు చెప్పిన ఒక ప్రసంగంలో తృప్తికరంగా వాక్యబోధ చేయని సంధర్భంలో, నాకు భారం కలిగి యేసు నామము చాలా గొప్పదని గుర్తింపుగా రాయగలిగాను. నేడు ఈ పాట ద్వారా రక్షణ పొందారని తెలిసి చాలా ఆనందిస్తున్నాను. ప్రభువు మరలా శక్తినిస్తే సేవ చేయగలను. సాక్షి దీపాలనే పేరున సేకరించిన ఈ నా సాక్ష్యము అనేక సంఘాలలో పాడుకుంటూ పాట తెలియని క్రైస్తవులు ఉండరు. నేను ఈ పాటను 1973లో రాసాను. ప్రసంగికుడు ఆత్మీయ నాయకుడు బలమైన నామం బలహీనంగా ప్రకటించిన సమయంలో

రాసాను. దేవుని సేవకులు నన్ను ఆత్మీయంగా ఆదుకున్నారు. ఆ రోజుల్లో దేవుడు నన్ను తన సేవకు రమ్మని పిలిచారు. నేను లోబడ్డాను, నా ద్వారా దేవుడు 60 పాటలు రాయించారు. నేను రాసానని తెలుసుకొని చాలా మంది నా దగ్గరకు వచ్చి నన్ను కలిసారు చాలా ఆనందించాను. నా పాటను తెలుగు వారు అనేక దేశాలలో పాడుకుంటున్నారని విని చాలా ఆనందించి దేవునిని స్తుతించాను. నేను జీవించిన స్థలం చిలకలూరి పేట దగ్గర ఉన్నవ అనే చిన్న గ్రామము కాని అనేక ప్రాంతాలలో సేవ చేసాను.

కృష్ణా జిల్లా, తూరు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆత్మ జాలరిగా సేవ చేసాను. విశాఖ పట్నంలో కూడ సేవ చేసాను. అనేక సంఘాలు దేవుడు కట్టాడు. అనేక మంది ఆత్మీయంగా బలపడుతున్నారు. నేడు శరీరం బలహీనమైనందున విజయవాడ ప్రాంతంలో ఉండవల్లి, నులకపేట దగ్గర ప్రకాశ్ నగర్‌లో నివసిస్తున్నాను. ప్రభువు ఈ ప్రాంతంలో సేవ చేయమన్నాడు. ఎలీము ప్రార్ధనా మందిరం నిర్మించాము. అల్లుడుతో పాటు సేవ చేస్తున్నాను. నా సేవలో అనేక మంది విశ్వాసులు స్థిరపడ్డారు. దేవుడు నన్ను బలంగా వాడుకున్నారు. నా ద్వారా కొందరు సేవకులుగా తర్ఫీదు పొందారు. నా పాటను నంద్యాలలో ఇమ్మానుయేలు గారు రికార్డు చేసారు. ఒకరు రాసిన పాటను మరొకరు స్వంతం చేసుకొనగా దేవునితో అనుభవాలు ముఖ్యమని తెలిపాను. నా పట్ల దేవుడు అనేక అద్భుతాలు చేసి దీవించారు. మొదటి భార్య ఒక సంవత్సరంలో మరణించగా రెండవ వివాహం చేసుకున్నాను.

నేను రాసిన పాట

యెహోవా నీ నామము ఎంతో బలమైనది ఎంతో బలమైనది
యేసయ్య నీ నామము ఎంతో ఘనమైనది ఎంతో ఘనమైనది

1. మోషే ప్రార్ధించగా మన్నాను కురిపించితివి (2)
   యెహొషువా ప్రార్ధించగా సూర్యచంద్రులనాపితివి (2) ॥యెహోవా॥



2. నీ ప్రజల పక్షముగా యుద్దములు చేసిన దేవా (2)
   అగ్నిలో పడవేసినా భయమేమి లేకుండిరి (2) ॥యెహోవా ॥
3. సింహాల బోనుకైనా సంతోషముగా వెళ్ళిరి (2)
   ప్రార్ధించిన వెంటనే రక్షించె నీ హస్తము (2) ॥యెహోవా ॥
4. చెరసాలలో వేసినా సంకెళ్ళు బిగియించినా (2)
   సంఘము ప్రార్ధించగా సంకెళ్ళు విడిపోయెను (2) ॥యెహోవా ॥
5. పౌలు సీలను బంధించి చెరసాలలో వేసినా (2)
   పాటలతో ప్రార్ధించగా చెరసాల బ్రద్దలాయే (2) ॥యెహోవా ॥

నా అభిప్రాయంలో క్రీస్తునందు రక్షణ పొందుట ఒక భాగ్యమైతే, దేవుని పిలుపు నందుకొని కొనసాగుచూ, ఆత్మల భారం కలిగి, దేవుని సేవ చేయుట ధన్యతగా భావించి, నా తోబుట్టువులు, బిడ్డలు దేవుని సేవలో కొనసాగుతున్నారు. ఈ పాటను బట్టి రచయిత ఎక్కడ ఉన్నారో అని నన్ను కనుగొని, వివరాలు తెలుసుకొని షాలువతో సన్మానించారు. ఒక కవరులో బహుమతిని ఇచ్చి అభినందించారు. దేవుని సేవకులను గుర్తించి గౌరవించుట వారు ఈ తరంలో ఉన్నారని చాలా ఆనందించి, దేవుని స్తుతించి ఘనపరుస్తున్నాను. నా సాక్ష్యం చదువుతున్న మిమ్ములను దేవుడు దీవించును గాక. ఆమెన్

## 33. అన్య కుటుంబంలో జన్మించాను. నా బిడ్డకు రక్త క్యాన్సరు రాగ ప్రార్థన ద్వారా రక్షణ లభించింది. క్రీస్తును నమ్మి నామకార్థంగా జీవించగా శోధనలు ఎదుర్కొన్నాము. దర్శనం ద్వారా ఆత్మీయ అనుభవాలు నేర్పారు. నేను సంఘం నడిపిస్తూ కుటుంబమంతా యెహోషువ వలె సేవిస్తున్నాము. ప్రభువుకే మహిమ.

సిస్టరు దెబోరా గారు,
సింగ్ నగర్, విజయవాడ,
ఫోను : 9642579811

మై విట్‌నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.

**నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు లోకమునకు వచ్చెను. లూకా 19:10**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనములు. నా పేరు ఆదిలక్ష్మీ. ప్రభువును నమ్మిన తరువాత దెబోరాగా మార్చారు. బట్టలు నేత చేయు వంశంలో జన్మించాను. వివాహం అయిన తరువాత పాప పుట్టింది. పాపకు రక్త సంబంధమైన క్యాన్సరు వల్ల బాధలో ఉండగా, అనేక మంది వైద్యులను సంప్రదించాము. కొందరు స్నేహితులు క్రైస్తవ ప్రార్థనా మందిరంలో భక్తులు చేయు ప్రార్థనల ఫలితంగా స్వస్థత లభిస్తుంది. మీ పాప ఒక సాక్షిగా మారగలదని ఆశ చూపారు. హిందూ ఆచారాలనుండి మేము మందిరము ఆశ్రయించాము. దైవజనులు యేసు నామంలో ప్రార్థించిన వెంటనే రక్త స్రావం ఆగిపోయింది. మాకు స్వస్థతనిచ్చిన క్రీస్తు శక్తిని గ్రహించాము. ఈ దేవుడు గొప్ప దేవుడని నమ్మాము. క్రీస్తే నిజమైన



దేవుడని నమ్మినా నామకార్థంగా జీవించాము. నాకు పాప తరువాత బిడ్డలు లేరు. క్రీస్తు నామంలో ప్రార్థించగా బాబు కలిగాడు. ఆ తరువాత లోకాశలలో లీనమయ్యాము. ఆయన చేసిన అద్భుతాలు మరచిపోయాము. అయితే నామకార్థ జీవితం వ్యర్థమని చాలా బాధకరమైనదని గ్రహించాను. క్రీస్తును చేరి లోతైన భక్తి జీవితం కావాలని కోరాము.

శ్రమలు వచ్చినా దేవుడు తప్పించాడు. నేను బాబును ప్రసవించే సమయంలో గుఱ్ఱపువాతం వలన ప్రమాద స్థితికి చేరాను. బాబు లేదా నేను ఒక్కరు మాత్రమే బ్రతరుకుతారని డాక్టరు తెలిపారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా బాబును పొందగా నా గర్భ సంచి తీసివేసారు. కోమాలోకి వెళ్ళాను. మరణ స్థితికి చేరాను.

**ప్రభువు నన్ను దర్శించారు :**

కోమాలో 3 రోజులుగా మరణంతో పోరాడే సమయంలో దేవుడొక దర్శనమిచ్చారు. నేను బస్టాపులో నిలబడ్డాను. ఒక బస్సు కూడ ఆగలేదు. ప్రక్కన ఉన్న వ్యక్తిని అడుగగా నీకు ఆయుష్షు ఉంది. ఇక్కడ ఎందుకు ఉన్నావు వెళ్ళిపో అన్నారు. దీని అర్థం నాకు మరలా జీవం ఇస్తారని గ్రహించాను. అదే విధంగా మూడు రోజుల్లో పూర్తిగా స్వస్థత పొంది ఇల్లు చేరాను. సాతాను బాధించిననూ క్రీస్తు నన్ను కాపాడి రక్షించారు. దేవుడు నన్ను బ్రతికించాడు. ఈ సంఘటన 1988లో జరిగింది. దేవుడు చేసిన మేళ్ళను పదే పదే మర్చిపోయాను. నా బాబు మరణించాడు. నా భర్త నీవు నమ్మిన దేవుని మర్చిపో అన్నారు. మా పాపకు యవ్వనంలో రక్త స్రావం ఎక్కువయింది. గర్భ సంచి 13 యేట తీసివేయదలిచారు. తిరిగి దేవుని చేరాము. ఆమెకు స్వస్థత లభించింది. తిరిగి దేవునికి దూరంగా జీవించ సాగాము. నాలుగు ఆటోలు కొని వ్యాపారం చేయగా నష్టం వచ్చింది.

చాలా అప్పులపాలయ్యాము. అవసరాల కొరకు దేవుని వాడుకునేవారము. 2006లో సెప్టెంబరులో నలుగురం పురుగుల మందు తాగాము. పక్క ఇంటివారు చూచి శవాల గదిలో చేర్చాలన్నారు. శవ పరీక్ష చేయాలన్నారు ఒక పెద్దాయన వచ్చి తలలో వెన్నెముకలో విషం చేరిందని తెలిపారు. నలుగురికీ చికిత్స చేసి మందు కక్కించగా బ్రతికాము. 15 రోజులు ఆసుపత్రిలో ఉన్నాము. తెలిసిన వారు వచ్చి మమ్ములను చూచి చనిపోయారు అని అనుకున్నారు. అద్దె ఇల్లు సీలు వేయగా, పోలీసువారు అద్దె ఇల్లును మాకు అప్పగించారు. నరాలు దొరకలేదు నీరసంగా మారాము. ప్రభువును పూర్తిగా ఆశ్రయించాము. నన్ను ప్రభువు అభిషేకించగా నా ప్రార్థన ద్వారా పక్క ఇంటి వారికి స్వస్థతలు కలిగాయి. నాకు తెలియకుండానే ప్రార్థన శక్తిగా మారింది. అన్యభాషల వరమిచ్చారు. నాలుగు లక్షల అప్పు ఏ విధంగా తీర్చగలమని తలంచగా, అద్భుతంగా ప్రార్థన ద్వారా నేనే తీర్చగలను అని వాగ్ధానమిచ్చారు.

నిద్ర ఉండేది కాదు. ప్రార్థన చేయుచుండగా నా అప్పులు దేవుడ తీర్చాడు. నన్ను సేవ చేయమని ప్రభువు నాకు తెలిపారు. నేను అసహాయు రాలిని సేవ చేయలేను అనగా హెల్దాను, దెబోరాను చూపించారు. నీకు సేవా పిలుపు ఉంది నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఏదో విధంగా వాక్యం బోధించుటకు సిద్ధపరిచారు. నాకు సర్టిఫికేటు కావాలంటారు గనుక దహించు అగ్ని సహవాసంలో 40 రోజులు ట్రయినింగు ద్వారా వాక్యం బోధించుట నేర్పారు సేవలో ప్రవేశించాను. 1500 మంది మారుటకు ప్రభువు నన్ను వాడుకున్నారు. 2013లో సేవలో ఉన్నాను. ఒక సంఘమిచ్చారు ప్రభువు నామంలో అద్భుతాలు జరుగుటకారంభమయ్యాయి. సింగ్‌నగర్‌లో సేవ చేయగలుగు తున్నాను. సాక్ష్యం చెప్పాలనే తపన ఉండేది. లోతైన భక్తిలో ఉండగా దేవుడు దీవించారు. ఆసుపత్రి జోలికి పోలేదు.



చర్చికి పేరు కూడ ఇచ్చారు. మా నాన్న గారు గుడిలో పూజారిగా ఉండేవారు. మా బంధువులు మమ్ములను ఇష్టపడక, మమ్ములను రావద్దని నిందించారు. ఎందుకు చనిపోవాలనుకున్నారు అని కూడ బంధువులు అడగలేదు. మా నమ్మకాన్ని ఇష్టపడలేదు, వారి కొరకు ప్రార్థించుట మానలేదు. ఎయిడ్స్, క్యాన్సరు రోగుల కొరు ప్రార్థించగా దేవుడు స్వస్థత నిచ్చారు. గతంలో లోతైన భక్తి లేనందున ఆత్మహత్య ప్రయత్నం చేసాము. ఆ తరువాత ప్రభువు నామమునకు అవమానం రాకుండా బ్రతికించారు. దేవుని దగ్గర పశ్చాత్తాపపడ్డాము. నేను నా ఇంటివారంతా సేవలో ఉన్నాము. మా కులస్థులు దగ్గర బంధువులు చాలా విసిగించి బాధించారు. గానీ మేము కలదక స్థిరంగా ప్రభువులోనే ఉన్నాము. నా కుమార్తె వివాహం క్రైస్తవ పద్ధతిలో ఘనంగా జరిగించారు. అల్లుడు కూడ దైవ సేవలో ముందుకు కొనసాగుతున్నారు. వారికి శోధనలు వచ్చినా దేవునిలో స్థిరంగా ఉన్నారు. ఇల్లు మందిరం ఒకే దగ్గర ఉన్నాయి. అద్దె కట్టి మందిరం నడిపిస్తున్నాము. ఈ నా సాక్ష్యం చదువరులకు మేలు కలుగాలని నా దీన ప్రార్థన. ఎన్నో బాధలలో ఉన్నపుడు దేవుడు రక్షించి నేడు ఆత్మల జాలరిగా నిలిపారు.

దేవ దేవునికే స్తుతి, మహిమ, ఘనతా కలుగును గాక. ఆమెన్

## 34. సాంప్రదాయ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. అపజయం ద్వారా ఆత్మహత్య ప్రయత్నం చేయగా దేవుడు వాక్యం ద్వారా రక్షించారు. చేతబడి ప్రభావం అని దైవజనుని ద్వారా తెలిసింది. ప్రార్థన ద్వారా విడుదల పొందాను. అమ్మ నాన్న భక్తి ఆధారంగా కుటుంబంగా నేడు దేవునిని సేవిస్తున్నాము.

**శ్రీమతి సునీతా రమేష్ గారు,**
**గుణదల విజయవాడ,**
**ఫోను : 7981117129**

**రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. యెషయా 59:1**

### 1. పరిచయం:



ప్రభువు నామములో అందరికి వందనములు. నా పేరు సునీత, దేవుని పరిచర్యలో ఉన్నాము. పాస్టరు సత్యంగారి నా సాక్ష్యం సేకరించబడింది. అవకాశమిచ్చిన దేవునికి సంఘానికి కృతజ్ఞతలు. అనుదినం నూతన క్రియలు చేయు దేవునికి స్తుతి. నా సాక్ష్యం అందరికి మేలుకరంగా ఉండాలని నా ప్రార్థన. గొప్ప దైవజనుడు సువార్త టి.వి. కల్వరి టి.వి.లో స్పీకరుగా ఉండి 500 పాటల రచయితగా ఒక సంఘ కాపరిగా గుర్తించబడిన పాస్టరుగారైన శ్రీ గంటా పీటర్ సింగ్ గారు, శ్రీమతి ఎలిజబెత్ దేవదర్శని గార్లకు ముగ్గురు కుమార్తెలలో చివరి కుమార్తెగా 1963 నవంబరులో జన్మించాను. మా తల్లి ఉద్యోగ రీత్యా విజయవాడలో స్థిరపడ్డారు. నేను పుట్టినప్పుడు నా తల్లికి అనారోగ్యం వచ్చింది. 12 సంవత్సరాలుగా బాధపడింది. ఒక స్త్రీ సువార్త ద్వారా తన సాక్ష్యం చెప్పగా



అమ్మ నామకార్థ స్థితి నుండి రక్షణానుభవం కలిగి, విశ్వాసిగా స్థిరపడగా వెను వెంటనే స్వస్థత లభించింది. దేవుడు నన్ను బాగు చేసాడని తెలిపింది. నా తల్లి దండ్రుల విశ్వాసం నాపై ప్రభావం చూపింది. నా తండ్రిని వివాహం చేసుకునే సమయంలో చెంపమీద కొట్టి ఇది మంచి ఆఫర్ అని తెలిపారు. ఆమె అంగీకరించింది. మా నాన్న తల్లిదండ్రులు నాన్న జీవితం సరి అవుతుందని ప్రయత్నించగా, మా అమ్మ నచ్చినందున మా అమ్మమ్మ కూడ ప్రభువును అంగీకరించారని ప్రోత్సహించినందున, వివాహం నిశ్చయమైంది. నాన్న అలవాటులలో మార్పు లేదు. మరుసటి రోజు పేకాట కొరకు వెళ్లిపోయారు. తరువాత తాగుట అలవాటయింది. కొందరు స్త్రీలు ఇంటికే వచ్చేవారు. మా అమ్మ దేవునిని అడిగారు. ఇది మంచి సంబంధమని చెప్పావు. వ్యసనపరుడిని నాకిచ్చావని చాలా భారంతో ప్రార్థించింది. దేవునితో పోరాడి ప్రార్థించేది.

మా నాన్న నీవు నాకు పుట్టలేదని అంటే బట్టలు సర్దుకొని మా తల్లిదండ్రులు ఎవరు అని అడిగేదాన్ని. మా అమ్మ నన్ను ఓదార్చేది. నేను పుట్టినపుడు మా నాన్న మళ్ళీ ఆడపిల్ల పుట్టిందని చూడడానికి రాలేదు. మా అత్తలు వచ్చి చూచి చాలా ముద్దుగా ఉందని చెప్పగా అపుడు వచ్చి చూసారు. బాల్యం నుండి నాకు అనారోగ్యంగా ఉండేది. 7వ తరగతిలో బ్లీడింగు 2 నెలలు కొనసాగింది. అమ్మ మా నాన్నను పూర్తిగా దేవునికి అప్పగించింది. 12 సంవత్సరాలుగా బాధపడుతూ కొందరు విశ్వాసులతో భర్త రక్షణ కొరకు ప్రార్థన చేయమని కోరేది. వారు భారంతో ప్రార్థించేవారు. మా అమ్మ చాలా బాధపడేవారు, భర్త కొరకు కన్నీటి ప్రార్థన చేసేది. మా నాన్న మందు తాగడానికి బయటికి వెళ్ళగా అమ్మ మాత్రం డాబా మీదకు వెళ్ళి ప్రార్థించేది. ఒక విశ్వాసి అమ్మను ఆదరించి, ఆమెతో కలిసి ప్రార్థించింది. ఆమె ప్రేమ గల మాటలు వినగానే అమ్మకు ఆదరణ కలిగింది. నాకు మంచి సహవాసం ఇవ్వండని ప్రార్థించింది. మా ఇంటి పక్కనవారు విశ్వాసులు. అమ్మ నన్ను గారాభంగా చూచేది. అమ్మ సాక్ష్యం,

వాక్య పరిచర్య ద్వారా పరిసరాల్లో ఉన్న స్త్రీలు 12 మంది రక్షణ పొందగా సహవాసంలో ప్రార్థించేవారు. 10వ తరగతిలో సప్పి అనే రోగంతో పాటు కోరంత దగ్గుతో బాధపడేదాన్ని. స్కూలు తప్పించుకుంటానని మా అక్కలు విమర్శించేవారు. అమ్మ తన తోటివారితో నా రక్షణ కొరకు ప్రార్థించాలి అని కోరింది. నాతో అమ్మ చెప్పనదేమనగా చిన్నీ, దేవునికి చిన్న పిల్లలంటే ఇష్టం, దేవునికి ప్రార్థన చేసుకో అని నేర్పించేది. నేను ప్రార్థన చేసి ప్రభువును నా హృదయంలోకి ఆహ్వానించాను. రక్షణ అనుభవం గురించి తెలియదు. నన్ను మా పెద్దమ్మ దగ్గర ఉంచారు. ఆమె టీచరుగా పని చేసేది. రోజు మా పెద్దమ్మ నన్ను సినిమాకు తీసుకొని వెళ్లేది. సాతాను నడిపింపు ద్వారా జీవించేది. నిన్ను చంపడానికి సాతాను ప్రయత్నించుచున్నదని హెచ్చరించారు. హెబ్రోను సహవాస ప్రార్థనలు మా ఇంట్లో జరిగేవి. అందరి కోసం ప్రార్థనలు చేసేవారు.

నా మనసు అశాంతిగా, అవిశ్రాంతిగా ఉండేది. గంగాధర్ అంకుల్ ఆంటీ మా సహవాసంలో ఉంటూ, చాలా ప్రేమగా ఉండేవారు. బైబిలు రెఫరెన్సులు చెప్పగా శ్రద్ధతో నేర్చుకునేది. నాకు చాలా సన్నిహితురాలిగా మారింది. మా అమ్మ నా వివాహ సమయంలో లేదు. పెద్దబాబు పుట్టినపుడు ఆంటీ తన ప్రేమను చూపుతూ నన్ను చేరి ఆదుకున్నది. ఇండోర్‌కు వచ్చి అంకుల్ ఆంటీ ఇద్దరు ఒక నెల రోజులు నాదగ్గర ఉన్నారు. నన్ను చాలా ప్రేమగా చూసుకునేవారు. తృణీకరించబడిన రాయి తలకు మూల రాయి అయింది. రాజస్థాన్ సహవాసంలో దైవజనులు నాకు చేతబడి చేసారని తెలిపారు. నాన్న రక్షణ పొందినందుకు నా మీద చేతబడి చేసి నాన్నను దూరం చేయాలని చూసారు. నాన్నను భక్తి నుండి చెదరగొట్టాలని చూసారు. మా నాన్న వదిలిపెట్టిన స్త్రీలు నా మీద చేతబడి చేసారు. అయినను దేవుని కృప దయవల్ల నాకు కృపావరాలను దయచేసారు. నా వివాహం గురించి దేవుని చిత్తం తెలుసుకోవాలని తల్లి మరణ సమయంలో నాకు తెలిపింది. మా నాన్న అమ్మ చనిపోయినపుడు గదిలో ఉండి ఒక పాటను రాసారు. ఆ



పాట నాకు మాత్రమే తెలుసు నాకున్న కృపావరాల గురించి అందరికి అవగాహన లేదు. నాటి నుండి నేటి వరకు ఆయన ప్రత్యేకతలో ఘనంగా వాడుకుంటున్నారు. నాన్న రాసిన పాట చాలా విలువైనది. కలిసి ఉన్నాములే అనే పాట గొప్పగా రాసారు.

అమ్మ నాన్న మారిపోయారు. ప్రభువు ప్రేమలో సాగిపోయాము. నాన్న పాట

కలిసి ఉన్నాములే కలిసి నడిచాములే కొంతకాలం ఈ లోకమందు

తోడు నీడగా ఉన్నాములే

1. నీదు రూపముమారిపోయే నీదు శ్రమలు ఆగిపోయే

నన్ను మార్చగ యేసయ్య పాదములు కన్నీటితో తడిపావులే

సాటియైన సహకారిగాను కొంత కాలము గడిపావులే

చేయి విడిచి పోయావులే అని పాడారు.

నేను నాన్న కలిసి ఉన్నాము. నన్ను హత్తుకొని ఏడ్చారు.

ఆ సంవత్సరం నేను 10వ తరగతి ఫెయిల్ అయ్యాను. నా జీవితం వ్యర్థమని తలంచి నిద్ర మాత్రలు మింగి చనిపోదలిచాను. నా తండ్రిని అమ్మ మార్చింది.

**రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. యెషయా 59:1**

వాక్యం ద్వారా సూటిగా మాట్లాడారు. నేను కాపీ కొట్టినందువల్ల ఫెయిల్ అయినట్లు తెలిపారు. తరువాత చూడకుండ రాయగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందాను. ఇంటర్‌లో ప్రభువు యువతి యువకుల మధ్య బలంగా వాడుకోసాగారు. నేను బి.ఎ. వరకు చదివాను నన్ను వివాహం చేసుకోవాలను

కున్న రమేష్‌గారు ఇంజనీరుగా పని చేసేవారు. తనకు కాబోయే భార్య భక్తిగా ఉండి పాటలు పాడాలి. అని షరతులు పెట్టుకున్నారు. ఒక యూత్ మీటింగులో నన్ను చూచి వివాహం చేసుకున్నారు. నేను కూడ దేవుని చిత్తం తెలుసుకున్నాను. నేను వాక్యం ద్వారా స్థిరత కోరాను.

1 సమూ 16లో మనుషులు లక్ష్యపెట్టు దానిని దేవుడు లక్ష్యపెట్టడు. ఆకృతి కోరవద్దని తెలిపారు. నీవు కోరుకున్నవాడు ఇతడే అని తెలిపారు. చాలా విషయాలు కలల ద్వారా బయలు పర్చేవాడు. నేను కలలో చూసిన డ్రస్ వేసుకొని మరుసటి రోజు నాకు కనిపించారు. దేవుడు సూచనలు చూపించి వివాహానికి సిద్ధపరిచారు. నేను వివాహం చేసుకొని ఆయన ఇల్లు చేరినపుడు ఆయన బాప్తిస్మం తీసుకోలేదు. యవ్వనంలో రక్షణ పొందారు. దేవుని బిడ్డగా ఉండేవాడు. వారు సియస్ఐ చర్చికి వెళ్ళేవారు. నామకార్థ విశ్వాసులుగా ఉండేవారు. వివాహం అయిన తరువాత ఇండోరులో కాపురం పెట్టాము. ఒంటరితనం ప్రతి వ్యక్తిని దేవునికి సమీపస్తులుగా చేస్తుంది. నన్ను దేవుడు ఆత్మీయ లోతుల్లోకి నడిపించుటకు తీవ్రంగా నలుగగొట్ట సాగాడు. కొన్ని అనుభవాలు నేర్పించారు. ఎన్నో అనుభవాలు దైవ సేవకుని వాక్యం ద్వారా గ్రహించాను.

ఆయన నాకు చాలా బంధకాలున్నాయి విడుదల కావాలన్నారు. అప్పటికే నాకు ఆత్మ తాకిడి వల్ల అన్యభాషల వరమిచ్చారు. దేవునిలో ఎదుగుతూనే ఉన్నాను. అయితే కొన్ని అనుభవాల ద్వారా లోకాన్ని దూరం చేసుకొని ప్రత్యేకంగా ఉండటకు నేర్పుటకారంభించారు. నాకు విడుదల కావాలి అని ప్రశ్నించగా, ఆ దైవజనుడు కొందరు విశ్వాసులతో నన్ను చుట్టుముట్టి నన్ను ఆరాధించమని చెప్పారు. నేను ఆరాధించే సమయంలో నా బాల్యం నుండి జరిగిన సంగతులు గుర్తు చేసారు. ఇందును బట్టి చేతబడి శక్తులు ఉన్నాయని, దుష్ట ప్రభావం మనుషులలో చేరి విభిన్న వ్యాధులు కలిగించి, మరణానికి చేరునంతగా బాధించగలవని నా జీవితమే సాక్ష్యం అని రూఢీగా చెప్పగలను. మా నాన్న గారు చెడు జీవితం జీవించగా



అమ్మకు దేవుడు ఆయన గురించి వివరించారు. నాన్న అంతా నిజమే అని ఒప్పుకున్నారు.

దేవుడు వాక్యం ద్వారా మాట్లాడారు. ఇదిగో నేనొక నూతన క్రియ చేయు చున్నాను. ఇపుడే అది మొలచును, వెనుక ఉన్నవి మరిచిపో నిన్ను నేను సాక్షిగా వాడుకుంటాను. అని వాగ్దానమిచ్చి ఆదరించారు. పౌలును ఏర్పరచుకున్నప్పుడు మాట్లాడినట్లుగా నాకు దర్శనం ద్వారా మాట్లాడారు.

అపో 22 లో అన్యజనులకు వెలుగుగా ఉండుటకు ఆ నీతిమంతుని చూచుటకు ఆయన చిత్తము చేయుటకు, నోటి మాట వినుటకు నిన్ను ఏర్పరచుకున్నానని తెలిపారు. ప్రతి వ్యక్తికి వ్యక్తిగత తీర్మాణం కావాలి. క్రీస్తు సహాయం ఆదరణ విడుదల కోరాలి, అనుదినం దేవుని మాటను అనుసరిస్తే దేవునిలో జీవించగలం. వాక్యం మన హృదయంలో ఉన్నపుడు దేవుడు కార్యాలు చేస్తాడు. నేను కొన్ని సార్లు కోపంతో మాట్లాడేదాన్ని. బుద్ధిహీనుడు తన ముఖం మాడ్చుకొనును దేవుడు తన బిడ్డలతో మాట్లాడి, సమాధానం కలిగించి సరిచేస్తాడు. ఆత్మ ప్రబోధం ద్వారా సరిచేసుకునేదాన్ని. వాక్యం అనుసరించుటకు దేవుడు నేర్పిస్తాడు. పొరుగువాని ఇంటికి తరచుగా వెళ్ళరాదని నేర్పారు.

2 కొరింథీ 6:14లో విశ్వాసికి అవిశ్వాసికి పొత్తు ఉండకూడదు.

అలా ఉన్నప్పుడే సర్వశక్తిమంతునికి కుమారులుగా, కుమార్తెలుగా ఉండగలం. రాజస్థాన్ వెళ్ళిన తరువాత వ్యక్తిగత సాక్ష్య అనుభవాలు అమ్మ ద్వారా నేర్చుకోగలిగాను. వాక్య బోధన ప్రార్థన అనుభవాలన్నీ నాన్న ద్వారా తెలుసుకోగలిగాను. సేవకులను ఆత్మీయంగా ప్రోత్సహించు పరిచర్య నేర్పించారు. నాకు వ్యక్తిగతంగా అనేక అనుభవాలు నేర్పారు. దేవుడు న్ను పోషించేవాడు. వాక్యంతో ఖండించే అనుభవం మా నాన్న నేర్పారు. విజయమిచ్చువాడు ఆయనే. నాకు సమాధానకర్తగా నిలిచాడు. ఈ విధంగా రాజస్థాన్‌లో నా ఆత్మీయ అనుభవాల ద్వారా పరిచర్య ఆరంభమయింది.

పరిచర్య వెయ్యి రూపాయలతో ఆరంభమయింది. చర్చికి వెళ్లడానికి పెట్రోలుకు డబ్బు లేదు. దేవుడే చూచుకుంటాడు అన్నాను. నా భర్త నాతో నీలాంటి విశ్వాసం నాకు లేదు అన్నారు. పక్క విశ్వాసిని 200 అడిగి తీసుకోవాలనుకున్నాను. ఒక పాటతో లేదా వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడగలరని చూచాను. మేము వెనుక కూర్చున్నాము హిందీలో పాట పాడుతున్నారు.

నన్ను అడుగుము నేను ఇస్తాను. లోటు పాటులన్నీ నేను తీరుస్తాను, మనసుతో అడిగితే ఇస్తాను. మనసుతోనే చేయగలను. సంతోషంతో ఉండి స్తుతి గీతం పాడుకో చింత వదులుకో. నీ దేవుడు సజీవుడు నీ గోడు వింటాడు. నాకు 50 రూపాయలు కావాలి ప్రభువా అని దేవుని అడిగాను. ప్రార్థన ముగించగానే నా దగ్గరకు వచ్చి పాస్టరమ్మగారు నా చేతిలో సొమ్ము పెట్టారు. దేవునిని 50 రూపాయలు అడిగాను పెట్రోలు బంకు దగ్గర డబ్బు చూడగా 500 రూపాయలు ఉన్నవి. పాస్టరమ్మకు ఫోను చేసి ఎందుకు డబ్బు ఇచ్చారని అడుగగా పాస్టరు గారికి దేవుడు అన్ని బయలుపర్చగలడు.

నీకు 500 ఇమ్మని పాస్టరు గారు నాకిచ్చారు. అని చెప్పింది. మన నోటి నుండి మాట రాకముందే ప్రభువుకు మన విషయాలు, అవసరాలు తెలుస్తాయని దేవుని నమ్మి స్తుతించాము. ఎన్నో గొప్ప అనుభవాలిచ్చారు. నా భర్త పరంగా వాగ్దానమిచ్చారు. ఆ రోజు పాస్టరు గారు నా భర్తతో మీకు నాలుగు చక్రాల బండిని కొత్తది మీకు దేవుడిస్తాడన్నారు. మీకు ఏ రంగు కారు కావాలి ఏ పేరు గల కారు కావాలో దేవుని అడగండి అన్నారు. మేము దేవుని ప్రార్థించాము మారుతి 800 బూడిద రంగు కావాలని అడిగాము. సరిగ్గా మూడు రోజుల్లో జరిగిన అద్భుతం నన్ను ఆశ్చర్య పరిచింది. మా ఆయన స్నేహితుడు గిఫ్టు ఇస్తూ కారు కొన్నాడట. మా ఇంటి ముందు కారు ఆగిందని ఫోను వచ్చింది. ఆ వ్యక్తి నా భర్తతో నేను కొంత సొమ్ము కట్టాను, నెల నెలకు 4000 రూపాయలు కట్టుకో అన్నారు. ఈ కారు నీదే అన్నారు. కారుతో 13 సంవత్సరాలు చర్చి సభ్యులకు



సహకారిగా ఉండేవారం. మనకు ఏది కావాలో దేవునికి చెప్పాలి దేవుడు మన అవసరాలు తీర్చగలడు మరొక కారు ప్రభువిచ్చారు. ఫిలిప్పి 4:4 ప్రకారం దేని గురించి చింత పడకుండ దేవుని అడగాలి, దేవుని స్తుతించాలి. ఆ తరువాత హెబ్రీ 11:6 ఆయన వద్దకు వచినపుడు ఫలితమిస్తాడని నమ్మాలి. సమాధానము ఘనత విజయమిచ్చి దీవిస్తాడు. క్రీస్తు మా జీవితాలలో అడుగడుగునా అద్భుతాలతో దీవించి, నడిపించి బలమైన సాక్షి జీవించే ధన్యతనిచ్చారు. అమ్మ నాన్నల ప్రార్థనా జీవితం నిస్వార్థ సేవా ఫలితాలు మీకు అందగా ఉండి క్రీస్తు పరిచర్యలో అనేకులకు మార్గదర్శకులుగా జీవించు ధన్యతనిస్తున్నాయి. మన జీవితాలు క్రీస్తుకు అంకితం చేసి జీవించాలని మా ప్రార్థన.

దేవుడు మిమ్ములను దీవించును గాక. ఆమెన్

# 36. అగ్ర కులంలో జన్మించాను. సంపదతో జీవించిన నా జీవితం అప్పల పాలయింది. దరిద్రతలో ఉండగా విశ్వాసుల ద్వారా సువార్త విని క్రీస్తు దర్శనాల ద్వారా ధైర్యపరచి ఆదుకున్నారు. ప్రమాదాలలో స్వరంతో మాట్లాడి స్వస్థపరిచారు. నా కుటుంబమంతా దేవుని సేవిస్తూ సాక్షులుగా జీవిస్తున్నాము

**శ్రీమతి యం.ఎ. కళా ప్రకాష్ గారు,**
**మై విట్‌నెస్ టి.వి. ద్వారా సేకరించబడింది.**
**ఫోను : 9444914422**

**నన్ను బలపర్చువానియందు నేను సమస్త చేయగలను. ఫిలి 4:13**

**1. పరిచయం:**

ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు కళా. నా సాక్ష్యం వివరించడానికి దేవుడిచ్చిన అవకాశాన్ని బట్టి యూటూబ్ వారికి నా కృతజ్ఞతలు. నా భర్త పేరు ప్రకాశ్ గారు అగ్ర కులంలో వ్యాపారస్తులుగా నా భర్త సినిమా ప్రొడ్యూసర్‌గా పని చేసేవారు. సంపద, గుర్తింపుతో మా జీవితాలు గడిచేవి. పరిశుద్ధాత్మ సహాయంతో నా జీవిత వివరాలు చెప్పుట నా ఆశయం.



కీర్తన 4:3 యెహోవా తన భక్తులను తన కొరకు ఏర్పాటు చేసుకున్నారు.

2002 సంవత్సరంలో నా భర్త అనుభవం. మేము క్రీస్తువైపు ఆకర్షించబడు ధన్యత లభించింది. భక్తిగా హిందు దేవతలను పూజించేవారం. సువార్త వలన క్రీస్తును నమ్మి సేవిస్తున్నాము. క్రీస్తును ఘనపర్చు కృప నిచ్చినందుకు క్రీస్తుకే స్తుతి మహిమ కలుగును గాక.



**నా భర్త వ్యాపారంలో నష్టపోవుట :**

నా భర్త డాన్ సినిమా తీయు సమయంలో హైదరాబాదులో షూటింగ్ జరిగింది. ఆ నిర్మాణంలో మా ఆస్తి నగలు సమస్తం పెట్టాము. 60% మాత్రమే పూర్తయింది. ఇంకా కోటి రూపాయలు ఖర్చు చేస్తే సినిమా పూర్తి అవుతుందని అంచనా వేసారు. ఎంతో ఘనంగా జీవించిన మేము ఇంట్లో బియ్యం పాలు, నిత్యావసర సరుకులు కొనడానికి డబ్బులు లేని స్థితికి వచ్చాము. చాలా ఇబ్బందులు పడ్డాము. ఆ రోజుల్లో గొల్డెన్ బీచ్ ఓనరు గారు మాఇల్లు దర్శించారు. ప్రథమంగా క్రీస్తు సువార్తను ప్రకటించి, క్రీస్తు సజీవుడు, అవసరాలు తీర్చువాడని, శక్తిమంతుడని తెలిపారు. దేవుడు నాకిచ్చిన జీవితాన్ని బట్టి క్రీస్తుపై ప్రేమతో బైబిలు శ్రద్ధగా చదువుట కారంభించాను. వృద్ధులతో చేరి ఆరాధించేదాన్ని. నేను నర్సింగు కోర్సు పూర్తి చేసుకొని ఉస్మానియా ఆసుపత్రిలో ఉద్యోగిగా చేరాను. ఆ ప్రాంతాలలో 6 నెలలు ఉద్యోగం చేస్తే పర్మినెంటు ఉద్యోగి కాగలవన్నారు. రోజు పనికి వెళ్ళినా నాకు నెమ్మది లేదు, శాంతి ఉండేది కాదు.

నేను కేవలం ఉద్యోగం చేయుట కాదు గాని దైవసేవ పిలుపు ఉందని, నా హృదయంలో పరిశుద్ధాత్మ ప్రభోదాన్ని వినేదాన్ని. దైవభక్తి గల ఒక సేవకురాలిని చేరి భోనపల్లెలో ఆమెతో సంప్రదించాను. నాకు సేవ చేయాలని ఉందని తెలిపాను. ఆమె ప్రార్థించగా ఐ.యి.యం. కాలేజిలో బైబిలు ట్రయినింగు పూర్తి చేసుకున్నాను. కోయ ప్రాంతంలో సేవకురాలిగా నన్ను నియమించారు. దేవుని చిత్తంలో ఒక సేవకునితో నా వివాహం జరిగింది. విశ్వాసంపై ఆధారపడి జీవించుట సాధ్యమా? అని ప్రార్థించాము ఆత్మల భారం ముఖ్యమని తోచింది. నా భర్త గ్రామం కృష్ణా జిల్లా నందిగామ మేము యాత్ర ప్రాంతాలుగా మధ్య ప్రదేశ్ విజయనగరం, విశాఖ తిరిగాము. చేతబడి చేసే ప్రాంతాలు దర్శించి, ప్రార్థనా పూర్వకంగా గొప్పగా సేవను కొనసాగించాము. ప్రభువు మహా కృప వల్ల హైదరాబాదులో స్థిరపడి 15 సంవత్సరాలు సేవ చేసాము. ప్రభువు సేవానుభవాలు నేర్పారు. తరువాత

నందిగామలో సేవ చేయాలని ప్రభువు చెప్పారు. దేవుని చిత్తం మనుషులకు అర్థం కాదు. దేవుడు ఎవరితో సూటిగా మాట్లాడుతారో ఆ వ్యక్తికి అర్థం కాగలదు. నా కొక కుమార్తెను ప్రభువు అనుగ్రహించారు. నా ప్రభువు నాతో మాట్లాడిన విషయం భర్తతో, నా కుమార్తె చెప్పగా వారిద్దరు ప్రభువు మాటకు లోబడి నందిగామలో సేవ చేద్దామన్నారు. ప్రతివారము నందిగామలో సేవలో నిలిపారు. విజయవాడలో ఒక సెంటరులో ప్రార్థనా గోపురం ఆరంభించాను. నందిగామలో నివాసం ఏర్పరచుకున్నాను. బాల్యంలో దర్శనం ఆధారంగా కొన్ని గంటలు ప్రార్థనలో గడుపుచూ దేవునికి అతి సన్నిహితంగా జీవిస్తున్నాను. ఎందరో ప్రార్థన లేమిలో ప్రార్థన అవసరతలు అనారోగ్యం గురించి సమస్యలతో పీడింపబడువారు ఫోనులో వారి సమస్యలు చెప్పగా నమ్మకంగా ప్రార్థించగా అందరికి జవాబులు, విడుదల లభించింది. దానిని బట్టి దేవునిని స్తుతించి మహిమ పరచుచున్నాను. సేవ కొరకు బాల్యంలో చేతులు చూపి ప్రార్థన నేర్పారు.

హైదరాబాదు ఎల్‌బి నగర్‌లో ప్రార్థనా గోపురం ఆరంభించాను. నేను ఆ రోజుల్లో ఏ ప్రాంతం దర్శించినా, ఏ గృహంలో ప్రార్థన చేసినా, ప్రార్థనా గోపురంలో ప్రార్థన చేసినా దేవుడు జవాబు దయచేస్తూ సంతృప్తి నిస్తున్నాడు. నా సేవలో ప్రోత్సాకరంగా అధికంగా ఫోను కాల్స్ స్వీకరిస్తున్నాను. దురాత్మలచేత పీడించబడుతున్నవారు, చేతబడిచేత బాధపడుతున్నవారు అనేకులు ప్రార్థన ద్వారా విడుదల పొందుచున్నారు. అనేక సమస్యలలో ఉన్న వారి కొరకు ప్రార్థన చేస్తున్నాను. వివాహాల కొరకు, బిడ్డలు కలగని వారి కొరకు, ఆర్థిక అవసరాల కొరకు, ఎందరో ప్రార్థన కోరగా వారి కొరకు భారంగా ప్రార్థన చేసేదానిని. వారికి ఊరట కలిగించి, వారిని ఆత్మీయంగా బలపర్చి, రక్షణానుభవంలో నిలిపి, ప్రభువును సేవించుటకు ప్రోత్సహించుచున్నాను. సేవ పరిచర్య కొరకు ప్రార్థించడి.

ప్రభువా నాకు ప్రార్థన రాదు, నీవు శక్తి గల దేవుడవని చెప్పగా వచ్చాను. నేను చాలా అసహాయ స్థితిలో, దీన స్థితిలో ఉన్నాను. ఏదో ఒక



అద్భుతం చేయండని ఏడ్చి ప్రార్థించాను. ఈ సహాయం చేయకపోతే విష తాగి మరణించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపాను. అప్పులవారు వచ్చి సామానులు తీసుకెళ్ళి గోల చేస్తారనే బాధలో ఉన్నాను. నాకు క్రీస్తు శక్తి తెలియదు. ఏదో విధంగా ప్రార్థన చేసాను. దైవజనుడు లేచి నిబడమన్నారు 60 పైగా పేర్లు చెప్పాడు. ఒక్కసారిగా కళావతి అని వినిపించింది. నా శరీరం కంపించి పక్కగా పడ్డాను. ప్రభువు నీకు సహాయం చేస్తారు. ప్రభువు శక్తి నిన్ను తాకింది అన్నారు. కొన్ని లక్షల మంది ఉండగా దేవుడు నాతో మాట్లాడుతారా? అని అనుమానం కలిగింది.

అమ్మా, ఎందుకు సందేహ పగుతున్నావు? అప్పుల బాధలో ఉన్నాను. నన్ను, నా కుటుంబాన్ని చంపు బాధలు భరించలేనని అని ప్రార్థన చేసావుకదా? అద్భుతం చేస్తావా? లేదా చనిపోమంటావా? అని అడిగావు కదా. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని. అందరికి సమృద్ధిగా జీవం ఇవ్వడానికి ఈ లోకానికి వచ్చాను. ప్రాణాలు తీయుటకు కాదు. నమ్మికయుంచు అద్భుతము చూస్తావు అని తెలిపారు. నా ఇంటి పరిస్థితి నలుగురికి మాత్రమే తెలుసు. నలుగురము వచ్చాము. నీతోనే ప్రభువు మాట్లాడారని నా భర్త అన్నారు. దేవునికి చాలా దగ్గరవుతున్నావు అన్నారు. ఆ తరువాత ఆదివారం మా ఇంటి ముందు ఎ.సి. కారు ఆగింది, మాకు మంచి స్నేహితులైన యాజక కుటుంబీకుడు సుబ్బారావుగారు కనిపించారు. రోజు కలిసి గడిపేవారు.

ఒక సినిమాలో ఆ ఊరు ఉంది. మంచి నీతిని ద్రర్శించే సినిమా. నాలుగు భాషలలోకి చేయాలని చెప్పగా మాకు చాలా ఇబ్బందులున్నాయి నేను ఈ పెద్ద ప్రాజెక్టు భరించే స్థితి లేదని చెప్పారు. నా భార్య చాలా కష్టపడుతుంది అన్నారు. స్నేహితులు విడిచినా దేవుడు నా చేయి విడువలేదు. అంతలో పండిట్ గారు, హిందీ భాష మాట్లాడే వ్యక్తి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎడిటరుగా ఉండేవారు. రోమన్ కాథలిక్ మతస్తుడు. బొంబాయిలో స్టార్ హోటల్‌లో ఉండగా ఒక తెల్లని వస్త్రములు ధరించిన వ్యక్తి ఆ హోటల్ గది

బెల్ కొట్టారట. నీవు సినిమా తీయాలనుకున్నావు కదా. అది ఎవరికి ఇయ్యదలిచావు సుబ్బారావు మంచి ప్రొడ్యూసర్లు ఆయనకు తెలుసు అని తెలిపాడట. శ్రీ యం.ఎ. క్రాష్ గారు అని అడ్రస్ చెప్పి ఆయన మంచి వ్యక్తి ఈపని ఆయనకు ఇవ్వండి. బాధ్యతగా పని చేస్తారని తెలిపాడట. ఓనరు మెనేజరుకు చెప్తే తప్పకుండ చేయగలరు గనుక 3 గంటలకు కారులో వచ్చి రెండు లక్షల డి.డి. ఇచ్చారు. సుబ్బారావుగారు స్వయంగా సహాయపడినట్లు నటిస్తూ నీవు అవసరంలో ఉన్నావు కదా. ఈ అడ్వాన్సు 2 లక్షల డి.డి. తీసుకో పని ప్రారంభించు అన్నారు. ఆ రెండు లక్షలు లేమి గొప్ప సంపదగా తోచింది. ఆ ధనం ద్వారా మంచి సందేశం సినిమాల ద్వారా 25 లక్షల లాభం వచ్చింది. ఈ అనుభవంతో యేసును నమ్మితే డబ్బులు వస్తాయని చెప్పాను. కష్ట కాలంలో పెంటకుప్ప ఉండిన మమ్ములను లేవనెత్తి దయచూపారని దేవుని స్తుతించాము. నా భర్త బెంగళూరు, విశాఖపట్నం, బొంబాయి వెళ్ళి వ్యాపారం వృద్ధి చేయగా నాకు తోడుగా మా నాన్న సహకరించేవారు.

నా భర్తకు పెద్ద పెద్ద హోటలులో వసతి కల్పించి, మంచి భోజనం పెట్టేవారు ఎంతో లేమిలో ఉన్న మాకు దేవుడు మంచి స్థితిని ఇచ్చారని దేవుని స్తుతించేవారం.

**నీటి బాప్తిస్మం అనుభవాలు :**

నేను బాప్తిస్మం తీసుకుంటానని నా భర్తతో తెలిపేదానను. విశ్వాసంతో స్త్రీలు ఇంటికి వచ్చినపుడు ఎగతాళిగా అమ్మా వచ్చారా నా భార్య కానుక ఇచ్చిందా? ఇక వెళ్ళి రండి అనేవారు. బాప్తిస్మం తీసుకొని తెల్ల బట్టలు వేయించి, నా బిడ్డలకు వివాహం చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబంలో సహించరని నా భర్త చాలా బాధపడ్డారు. నా పెద్దకుమార్తె మీటింగుకు వెళ్ళినపుడు ఒక దైవజనుడు ప్రవచించారు. అమ్మా, నమ్మి బాప్తిస్మం తీసుకుంటే రక్షణ పొందగలవు. అది అవసరం అన్నారు. ఆమె నాతో అమ్మా నేను బాప్తిస్మం తీసుకొనుటకు నిర్ణయించుకున్నాను. నా ఆత్మను



నేనే కాపాడుకోవాలి కదా. నీవు రాకపోయినా నేను వెళ్ళి తీసుకుంటానని తెలిపింది. నేను ఒప్పుకోలేదు. బాప్తిస్మములు నెలాఖరున జరుగును అని ప్రకటించారు. నాన్నగారితో పాటు నలుగురం ఒకేసారి బాప్తిస్మం తీసుకోవాలని ప్రార్థన చేద్దాం అని తెలిపాను. ప్రార్థన ద్వారా అసాధ్యాలు సుసాధ్యం కాగలవు, నమ్మి బాప్తిస్మం తీసుకున్నవారు రక్షింపబడతారు. కొంత కాలం ఓపిక పట్టు అని ప్రార్థించాను. నాదగ్గర బైబిల్ ఉంది కాని లూకా సువార్త ఎక్కడ ఉందో తెలియదు. లూకా 16 అధ్యాయం చదువు అన్న దేవుని స్వరం వినిపించింది. చుట్టు చూస్తే ఎవరు లేరు, ధనవంతుడు లాజరు కథ చదివాను. పరలోకం నరకం గురించి తెలిసాయి. దేవుడు నాతో మాట్లాడిన విధానం నాకు ఆనందాన్ని ఆశ్చర్యాన్ని కలిగించాయి. నేను మనసులో అనుకున్న విషయాలు ప్రభువు నెరవేరుస్తుండగా చూడగా నాకు ఆనందం ఆశ్చర్యం కలిగేది. గతంలో మా అమ్మ నీకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంత సొమ్ము దాచి వారికి వివాహాలు చేయాలని తెలిపింది.

నీ భర్త డబ్బు నికిచ్చినప్పుడు దాచుకో అన్నది. దాచిన డబ్బులు నా భర్త అడిగితే ఇచ్చేదానిని, అలా చేయవద్దని అమ్మ చెప్పింది. నేను దాచిన 10 వేలు నా భర్తకు తెలియకుండా బంగారు కొట్టుకు వెళ్ళాను. నాకుమార్తెకు ఒక నగ కొన్నాను. నా మనసులో నేరాభావం కలిగింది. నా భర్తకు తెలియకుండ చేస్తున్నాని నేరాభావం కలిగింది, అదే బంగారం షాపులో ఒక భార్య భర్త వచ్చారు. భర్త భార్యకు 50 వేలు ఇస్తూ నీ ఇష్టమైన వస్తువు కొనుక్కో అన్నారు. ఆయన పేపరు చదువుతున్నారు. నాకు ఆదృశ్యం బాధ కలిగించింది. నాకు క్రీస్తు గురించి ఏమి తెలియదు నాకు రేపటికి 2 లక్షలు కావాలన్నారు. నాకు పరిశుద్ధాత్మ ద్వారా మెల్లని స్వరం వినిపించగా తప్పక దేవుడు ఇస్తాడు అన్నాను.

ప్రవచనం చెప్పినట్లు చెప్పావు అన్నారు. అనుకోని రీతిగా డబ్బులు వచ్చాయి అన్నారు. అనుకోని రీతిగా డబ్బులు పొందారు. నాకు ఒక లక్ష ఇచ్చారు ఆయన ఒక లక్షతో అప్పులు తీర్చారు. నీకు ఇష్టమైనవి కొనుక్కో

అన్నారు. ఆనందిస్తూ లాజరు ధనవంతుడు కథ నా భర్తకు తెలిపాను. నాకు దేవుడు స్వంతం అన్నట్టు జీవించేదానిని. ఆయన మహిమలు అనుభవాలు ఎవరితో పంచుకోలేదు. ఆ తరువాత ఆదివారం దైవజనుడు తన ప్రసంగంలో దేవుడు మీకు చేసిన మేలులు సాక్ష్యం చెప్పాలన్నారు. సాక్ష్యాలు ఎవరు చెప్తారు అని అడుగగా, మా ఇంటివారందరం చేతులు ఎత్తాము. ఆ సమయంలో మా తెల్ల కారుపై నల్లని అపాయమని నల్లగా మారినట్లు చూచి చాలా భయపడ్డాను. నీకు ఆపద వచ్చును అని తెలుపగా, సాతాను తంత్రమంని ఎరిగి నిరీక్షణ యేసని నమ్మాను. పెద్ద ఆయుధం మనకు ప్రార్థన ఉంది. అపాయము కలుగదన్నాను. ఎవరి మనసు దేవుని మీద ఆనుకుంటుందో వానిని దేవుడు పూర్ణశాంతి గలవానిగా చేస్తాడు. ప్రభవా నేను బాప్తిస్మం తీసుకుంటానని ప్రార్థించాను.

నా భర్త కారులో వెళ్లగా తిరిగి రాలేదు. నాకు ఆందోళన కలిగింది. అంతలో లాండులైన్ ఫోను మోగింది. తెల్లఅంగితో నాతో ప్రార్థించినట్లు నా తలపై చేయి ఉంచిన భావం కలిగింది. యెహోవా నా పక్షమున ఉండగా నాకు విరోధి ఎవరు? అని తలస్తూ ముగ్గురం పాటలు పాడి దేవుని స్తుతిస్తున్నాము. పిల్లలు భయపడి ఏడుస్తున్నారు. నేను నా భర్తను జాగ్రత్తగా తీసుకురండి, నేను బాప్తిస్మం తీసుకుంటాను. అని నిబంధన చేసుకున్నాను. నిన్ను ధైర్యపరుస్తున్నాను, భయపడకు. నీకు విరోధముగా యుద్ధం చేస్తారు గాని జయించరు అని స్వరం విన్నాను. ఆ గొంతు నా భర్త స్వరం వలె ఉంది. నేను ప్రాకారంగా ఉంటాను అన్నారు. నా భర్తకు నామీద ప్రేమ ఉన్నది. ఒప్పించి బాప్తిస్మం తీసుకుంటాము అన్నాను. రాజ బహదూర్ వీధిలో పాండి బజారులో నా భర్త ఉన్నట్లు తెలిపారు. ప్రేయర్ టవరుకు ఫోను చేసాను. నా కళ్ళు తెరువగానే కారు కనిపించింది. నేను చూచిన దర్శనం చెప్పగా ఇది ఎలా సాధ్యం అన్నారు. మంచి నీరు తాగడానికి ఇచ్చాను.



**నా భర్త సాక్ష్యం :**

ఆదివారం దైవజనుడు చెప్పిన వాక్యం పని చేసింది. క్రీస్తు పేరట సాక్ష్యం చెప్పదలిచి నాతో పని చేసే ఇద్దరి స్నేహితులతో క్రీస్తే గొప్ప దేవుడని చెప్పాను. అదే సమయంలో కారును ఆటోలో ఉన్న రైడిలు గుద్దారట. ఎందుకు అలా చేసారని అడుగగా నాలుగురు కత్తులు తీసి చుట్టు నిలబడ్డారు వెంటనే ప్రభువా సహాయం చేయండని ప్రార్థన చేసాను. నలుగురు దూతలు వారిని తరిమి కొట్టి, నా చుట్టు అగ్ని కంచె వేసారు. క్రీస్తు గొప్ప దేవుడన్నారు. నా దగ్గర సెల్‌ఫోను లేదు అప్పటికే నేను ఫోలీసు వారికి ఫోను చేసాను. నేను బాప్తిస్మం తీసుకోవాలని తీర్మాణం చేసుకున్నాను. బాప్తిస్మం తీసుకుంటానని నా భార్య తెలిపింది. నేను ముందు తీసుకుంటానని తెలిపాను. నలుగురం శుక్రవారం బాప్తిస్మం తీసుకున్నాము. నా నుదిటిపై రక్తపు గుర్తు ఉండగా ఇది ఏమని పాస్టరుగారిని అడిగాను.

ప్రభువు నిన్ను రక్తం ద్వారా ప్రక్షాళన చేసారని తెలిపారు. ఈ విధంగా క్రీస్తు శక్తిని గ్రహించాను. నేను నా కుటుంబం సదా దేవుని సేవించుటకు నిర్ణయించుకున్నాను. నా విశ్వాసాన్ని పాస్టరు గారు అభినందించారు. నా పూజ గదిలో 70 విగ్రహాలుండేవి. 6 రోజులు విగ్రహాలకు పూజిస్తూ 7 వ రోజు ఆదివారం క్రీస్తును ఆరాధించు అని బంధువులు స్నేహితులు సలహా ఇచ్చారు. నేను అసహాయ స్థితిలో ఉన్నపుడు నన్ను ఆదుకున్నది యేసయ్య. గనుక నేను ఆయనను వదులుకోను అన్నాను. నా ఇద్దరు కుమార్తెలకు క్రైస్తవులతో వివాహం చేస్తావా? అంటే క్రీస్తును నమ్మివారికిచ్చి చేస్తాను అని చెప్పాను. కుమార్తెకు మంచి విశ్వాసి బెంగళూరు వాసితో వివాహం ఘనంగా చేసాను. నా కుమార్తెకు పాప పుట్టింది. ఆమెకు చాలా అనారోగ్యం కలిగింది. మేమంతా విడువక ప్రార్థన చేసాము. దేవుడు చనిపోయిన లాజరును లేపాడు. విశ్వాసంతో ఏడ్చి ప్రార్థించగా అమ్మా, ఎందుకు ఏడుస్తావు? నీ హస్తం బిడ్డపై ఉంచి ప్రార్థించు అన్నారు. పాప కన్ను తెరిచింది. దేవునికే మహిమ కలుగును గాక. అనేక

చోట్ల సాక్ష్యం చెప్తూ సేవలో ఉండేవారం. విశాఖలో తెలుగు సంఘం వారు నన్ను సాక్ష్యం చెప్పమని ఆహ్వానించారు. నా ఫోటోలు పోస్టర్లు అతికించారు. చిన్న అమ్మాయి నాతో వస్తానన్నది. పెద్ద ప్రమాదం ఎదుర్కొన్నాము కన్నీరు రాలేదు. ఒక విశ్వాసి ఫోను చేసి ఆదరించింది. దేవుడు నీతో ఉన్నారని తెలిపింది. ఒక అబ్బాయి మోటరు సైకిలు నడుపుతూ నాకాలిని గాయ పర్చాడు. కాలు వాచింది. నా కూతురు ఏడ్చింది. ఆసుపత్రిలో 50 వేలు కట్టవలసి వచ్చింది. తరువాత 3 లక్షలు ఖర్చు అవుతుంది అన్నారు. 20 వేలు ప్రమాదం చేసిన వ్యక్తి ఇచ్చారు. 2 లక్షలు స్నేహితులు ఇచ్చారు. బంధువులు ఆదరించారు. నా ఇంటికి వెళ్లాలని ఆశించాను. ప్రమాదంలో కూడ సాక్ష్యం చెప్పాను. ఒక పాస్టరుగారు జనవరి 1 తేది ఆసుపత్రికి వచ్చి ప్రార్థించాడు. 15 రోజులుగా ఆసుపత్రిలోనే ఉన్నాను నేను. పాప తమ్ముడు నాతోనే ఉన్నారు. ఆధార్ కార్డు ద్వారా విమాన టికెట్లు కొంటాను అన్నారు. దైవ సేవకులు చాలా ప్రేమ చూపారు.

2011లో వ్యాను ద్వారా మరొక ప్రమాదం ఎదుర్కొన్నాను. ఆసుపత్రిలో చేరాను. నన్ను అంబులెన్సులో తెచ్చినపుడు నా చుట్టు ఉన్నవారు చనిపోయానని తలంచారు క్రింద పడుకోబెట్టారు. లేవలేని స్థితిలో నా గదికి తెచ్చారు. నా కాలు, చేతుల గాయాలు బాగు కాకపోతే ఆపరేషను చేయాలన్నారు. నన్ను ఎవరు లేపలేరు అని బాధపడ్డాను. ఆ రాత్రి ప్రార్థనలో గడిపాను. నలుగురు కలిసి నిలబెట్టాల్సి వచ్చేది. అయినా దేవుని స్తుతించు అనే స్వరం విన్నాను. నాకు దు:ఖం రాలేదు ప్రార్థన చేస్తూ యేసు గొప్ప దేవుడని చాటి చెప్పాను. ఈ లోకంలో ఉన్నవాటికంటే యేసు గొప్ప దేవుడని ధైర్యంగా చెప్పాను. నా విశ్వాసం బాధలో పోగొట్టుకోలేదు. నాకు ఆపరేషను అవసరం లేదని డాక్టరు చెప్పగా యేసయ్య చేసిన స్వస్థతను బట్టి ఏడ్చాను. ఆనంద బాష్పాలతో దేవుని స్తుతించాను. నీ కోసం పరుగెత్తి సేవ చేస్తానని ఆపరేషను తొలగించమని ప్రార్థన చేయగా నా మనవి ఆలకించి స్వస్థపరిచాడు. ఒక హస్తము నన్ను తాకింది. లేవలేని స్థితిలో ఉన్న నేను లేచి నడిచాను, నా కుమార్తె లేచి చూచి ఆశ్చర్యపడింది. అమ్మా దేవుడు గొప్పవాడు అన్నది. పాస్టరు గారిని లోపలికి పంపారు. పాస్టరు ప్రార్థన చేసి దేవుడు మీతో ఉన్నాడని తెలిపారు, నేను మెట్లు దిగుట చూచి నా తమ్ముళ్లు ఆశ్చర్యపడ్డారు. నా దేవుడు నాతో ఉండి ఎక్కలేని కొండ ఎక్కించగలడు అన్నాను. దేవుని సేవ చేయాలనే తపన నన్ను బ్రతికించింది డాక్టరు ఎక్సరే చూచి బాగయిందాన్నరు. నిజమైన ప్రేమ ఎక్కడ లభించదు. గొప్ప ప్రేమ గల దేవుడు నాతో ఉన్నారు.

2019లో డిసెంబరులో ప్రమాదం జరిగింది దేవుడు బాగు చేసారు. కరోనా సమయంలో నా పని నేను చేసుకోగలిగాను. నన్ను బలపర్చు వానియందు సమస్తం చేయగలనని నమ్మి దేవుని స్తుతించాము. ఇంటి పనులు చేసుకోగలిగాను. నా భర్త మరణం ఎదుర్కొనన్నాను. నీవు క్రీస్తును నమ్మినందున నీ భర్త మరణించారని కాకులలాగ పొడిచారు. 2020లో చిన్న పాపకు కూడ వివాహం చేసాము. అళ్ళుల్లు నన్ను తల్లిలాగ చూసుకుంటారు. నేను వారిని కుమారులుగా చూసుకుంటాను. క్రైస్తవులకు పరీక్షలు వచ్చినపుడు తట్టుకోవాలి. బంగారమును అగ్నిలో పరీక్షించినట్లు దేవుడు మనలను పరీక్షిస్తారు. ఎన్నో అనుభవాలతో అనేక చోట్ల వాక్యం, సాక్ష్యం చెప్తూ, అద్భుత కార్యాలు వివరిస్తూ అన్ని నామములకన్నా ఘనమైన నామం యేసు నామం అని చాటి చెప్తున్నాను. అందరిని ప్రేమించేవాడు, ఆదరణ కర్త, ప్రాణ నాథ యేసు ప్రభువు మనకున్నారు.


ప్రభువు అందరిని దీవించును గాక. ఆమెన్

## 37. పల్లెటూరులో జన్మించాను. కులమును గౌరవించి అనేక దేవతలను పూజించాము. భయంకర వ్యాధుల వల్ల ఇద్దరు కుటుంబీకులను పోగొట్టుకున్నాము. కటిక దారిద్ర్యము అనుభవించాము. క్రీస్తు విశ్వాసి పాడిన పాటకు ఆకర్షించబడి క్రీస్తును నమ్మి అద్భుతాలు చూచాను. నా కుటుంబీకులందరిని క్రీస్తు రక్షించారు. ఆత్మల జాలరిగా ఉన్నాను.

శ్రీమతి ఉపేంద్ర గారు,
పాస్టరు ఏలియా ఎలిషా
ఫోను : 7672001887

**నీవెరుగని జనులను నీవు పిలిచెదవు నిన్నెరుగని జనులు యెహోవా నిన్ను మహిమపరచగా చూచి నీ దేవుడైన యెహోవానుబట్టి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి నీయొద్దకు పరుగెత్తి వచ్చెదరు. యెషయా 55:5**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు ఉపేంద్ర. నా సాక్ష్యం దేవుని యెదుట మీకు తెలియ పర్చాలని కోరుకుని ప్రార్థించి ప్రభువును మహిమ పర్చాలని నా ఆశ తండ్రి పేరు సత్యనారాయణ, నా తల్లి పేరు రామ బాయమ్మ. మేము సాలె పని చేసేవారం. విగ్రహారాధన కుటుంబంలో విపరీత పూజలు చేసేవారు. అనేక దేవతలను నియమ నిష్టలతో పూజించేవారం.

రాముడు, వెంకటేశ్వర స్వామి, సత్యనారయణ స్వామి, దర్గకు పూజిస్తూ ఉప్పలమ్మ గుడికి పూజ చేసేవారం. మా గృహ దేవత ఎల్లమ్మ



ఉండేది. మా ఇంటి ముందు ఎల్లమ్మ పుట్ట మొలిచింది. అ ఊరి వారు చెప్పారు. అందరిని పిలిచి చూపగా కుడుములు గుగ్గిళ్లతో పూజించాలన్నారు. దేవుళ్లకు ముడుపులు కట్టేవారం. పసుపు బియ్యం మూట కట్టి కొలిస్తే నూనె రాసి ఉంచగా అది ఎక్కువైతే ఎల్లమ్మ ఉంది అనేవారు. మా తల్లికి 8 మంది అన్నలు ఉండేవారు. అందరు వచ్చి విగ్రహాలను పూజించేవారు. నాన్న రోడ్డు కాంట్రాక్టు పని చేసి డబ్బులు పోగొట్టుకున్నారు. శ్రమలు ఆరంభ మయ్యాయి. ఏ దేవునికి తక్కువ చేయడంవల్ల శ్రమలు వచ్చాయో అని అప్పులు చేసి అందరు దేవుళ్ళను పూజించేవారం. శ్రమలు ఇంకా ఎక్కువయ్యాయి. మా పొలం అప్పుల వారికి ఇచ్చాము. నల్లబల్లి ప్రాంతం వెళ్ళాము.

మా అన్నయ్యను, మమ్మలను ఎవరు పట్టించుకోనందున అన్నయ్య చదువు మాని, మాతో పాటు కూలి చేసి డబ్బులు సంపాదించి, జీవనం కొనసాగించే వారం. అమ్మ, నాన్న, అన్న కూలిపనికి వెళ్ళినపుడు నేను మా గొడ్ల పాక దగ్గర ఉండి చెల్లిని చూచుకునేదాన్ని. చెల్లికి కామెర్ల రోగం ఉంది. చెల్లికి ప్రాణపాయం కలిగి, మరణించే స్థితికి చేరింది. అమ్మ దగ్గర ఒకచెల్లి ఉంది. ఒక చెల్లి మరణించింది. మరొక చెల్లి మరణావస్థలో ఉండగా, వాగు దాటి పాపను ఆసుపత్రిలో చూపించాలా? లేదా అందరం కలిసి వాగులో పడి మరణించాలా? అని తల్లిదండ్రులు తలంచారు. వాగు నీరు పొంగి పారుచుండగా జనాలు రావద్దు అని అరిచారు. ఇద్దరు చెల్లెలు చనిపోయారు వారిని భూస్థాపన చేసాము. మా నాన్న సైకిలు మీద బట్టలు తీసుకెళ్ళి అమ్ముకునేవారు. తాగుడు అలవాటుండేది. కడుపులో గడ్డ అయింది. గుంటూరులో చికిత్స చేయించాలనుకున్నాము. నా చిన్నతనంలో మా ఇంట్లో ఇన్ని కష్టాలు ఎందుకు వస్తున్నాయి. ఇద్దరు చెల్లెల మరణం, నాన్న అనారోగ్యం, చేతిలో డబ్బులేదు. ఎందరో దేవతలకు పూజలు చేసాము. ఎవరు దయ చూపలేదేమి? అమ్మ నేను చాలా ఏడ్చేవారము. నాకు 13 సంవత్సరాల వయసులో నాకు మించిన దు:ఖాలన్ని గమనించి

దేవుళ్ళ ముందు నిలబడి ప్రార్థించేదాన్ని. ఆ రోజుల్లో విశ్వాసులు పక్క ఇంటిలో పాట పాడుట వినిపించింది. ఆ దైవజనుడు నడిపించు నానావ నడిసంద్రమున దేవా అన్న పాట వినగానే ఈ దేవునిని నమ్మి చూద్దాం అని తల్లితో చెప్పగా, మనం పెద్ద కులమునకు చెందినవారము. ఎందరో దేవుళ్లు ఉన్నారు. వేరేవాళ్ళ దేవుడు మనకు వద్దు అని నా తల్లి చెప్పింది. ఆ తరువాత నాకు వివాహం జరిగింది. మా అత్తగారి బంధువులు క్రీస్తును నమ్మారు. నామకార్థంగా జీవించేవారు. ఒక రోజు మా ఇంటి సమీపంలో దైవజనుడు వెంకటేశ్వరరావు గారు క్రైస్తవ ప్రార్థన కూటమి ఏర్పాటు చేసారు. నాకు వెళ్ళాలని ఆశ కలిగి వెళ్ళాను. నా ఇంట్లో సమస్యలు పోవాలన్న ఆశతో క్రీస్తును నమ్మాలని ఆశించి, ప్రార్థించుట రాకపోయినా వచ్చి రాని మాటలతో దేవుపేరట అడిగాను.

నేను ప్రార్థన చేయుట నేర్చుకున్నాను. నేను నా భర్త పుట్టింటికి వెళ్ళాము. మా అన్నను క్రీస్తును నమ్ముకో అన్నాను. నా అన్నకు వివాహమయి ఏడు సంవత్సరాలు గడిచినను పిల్లలు లేరు. నాన్న ఇంకా తాగుడుకు బానిసగా జీవిస్తున్నారు. అమ్మకు ఆరోగ్యం లేక మంచం మీద పడుకున్నది. నేను ఈ పరిస్థితుల గురించి మా ఇంట్లో ప్రార్థన చేసాను. నాకు క్రీస్తు పట్ల నమ్మకం కలిగింది. నా తల్లి కొత్త దేవుని సంగతులే చెప్తున్నావు అన్నది. నేను ప్రార్థించిన తరువాత అన్నయ్యకు కుమారుడు పుట్టాడు. మరి ఇద్దరు పిల్లలు కలిగారు. నేను చెప్పినందుకు అమ్మ దేవుని నమ్మింది. ఆ తరువాత ఒక విశ్వాసి మా అమ్మ దగ్గరకు వచ్చి, చిన్నమ్మ నీవు ఆయాసంతో బాధపడుతున్నావు. కడుపులో గడ్డ ఉందని తెలిసింది. నీవు నేను నమ్మిన క్రీస్తును నమ్ముకుంటే నీ రోగం నయం కాగలదు. అని చెప్పిన మాటలు అమ్మకు పని చేసాయి. ఆ తరువాత ఆదివారం మందిరానికి వెళ్ళింది. దైవజనుడు అమ్మకు నూనె రాసి ప్రార్థన చేయగా నెమ్మది కలిగింది. ఆ ఉదయం గమనించగా కడుపులో గడ్డ కరిగింది. నా తల్లికి దేవుడు స్వరంతో మాట్లాడినా అర్థం కాలేదు అన్నది. క్రీస్తులో రక్షణ కార్యం పశ్చాత్తాప ప్రార్థన



ద్వారా క్రీస్తు గొప్ప కార్యాలు చేసాడని, మారుమనసు పొంది, నీటి బాప్తిస్మమునకు ఒప్పుకున్నాము. మా ఇంట్లో ఉన్న విగ్రహాలన్ని గోనె సంచిలో చేర్చి పారవేసాము. ఉప్పలమ్మ పొద తవ్వి పాడుచేసాము. క్రీస్తే సజీవుడైన దేవుడు సర్వశక్తి గలవాడని నమ్మి అందరం ప్రార్థనలో ఉండి, దైవచింతనలో గడిపేవారం. అన్నయ్య కూడ అమ్మకు జరిగిన స్వస్తతను బట్టి రక్షణ పొందాడు. దైవజనుని వెంబడించి, దేవుని పరిచర్యలో పాల్గొని, ఆత్మీయంగా బలపడ్డాడు. నాన్నకు ఉన్న క్యాన్సరు వ్యాధిని క్రీస్తు స్వస్థపరిచారు. అమాయక భక్తిని దేవుడు ఘనపర్చునని నమ్మాము. నా తండ్రికి 30 సంవత్సరాలు ఆయుష్షు పొడిగించాడు. యోబు రెండంతలు మేలు పొందినట్లు మా కుటుంబాన్ని దేవుడు దీవించాడు. దేవునికే మహిమ కలుగును గాక. గతంలో కఠిన పేదరికంలో జీవించాము. అనారోగ్యంతో మా చెల్లెల్లను మరణానికి అప్పగించాము. నాన్నకు కాన్సరు, అమ్మకు కడుపులో గడ్డ క్రీస్తు నామంలో ప్రార్థన చేయగా స్వస్థత కలిగింది.

నేను గతంలో ఒక్క పాట ద్వారా ఆకర్షించబడి క్రీస్తును నమ్మినందున, నా ఇంటివారందరిని సజీవుడగు క్రీస్తుకు పరిచయం చేయగా, అందరు నమ్మి దేవుని నామంలో బాప్తిస్మం పొంది, క్రీస్తును వెంబడిస్తున్నాము. నేను పొందిన అనేక మేలులను బట్టి దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. అనేక మంది క్రీస్తును గురించి తెలియనివారికి మాట్లాడే దేవుడు, సృష్టికర్త గనుక ఆయననే సేవించాలన్న సత్యాన్ని అనేకులకు సాక్ష్యం చెప్తూ దేవునిని ప్రేమిస్తున్నాను. ఎందరో నశించిన ఆత్మల కొరకు భారంతో ప్రార్థించి మనో నేత్రాలు వెలిగించబడాలనేది నా ఆశయం. కుటుంబమంతా నీటిలో మరణించాలనుకున్న సమయంలో క్రీస్తు మమ్ములను బ్రతికించి రక్షించారు. మా కుటుంబమంతా గొప్ప కార్యాలు అనుభవించాము. అందరినీ దీవించి గొప్ప స్థితిలో ఉంచారు. అనేకులు ఆశ్చర్యపడే రీతిగా దీవించారు. మా తల్లి, అన్న కుటుంబంలో వారికి దేవుడు చేసిన కార్యాల గురించి చెప్పగా రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొని క్రీస్తును వెంబడిస్తున్నారు.

చీకటిలో జీవించే మమ్ములను ఆయన గుణాతిశయములను ప్రకటించుటకు, రాజులుగాను, యాజక సమూహంగా చేసారు. మూగ విగ్రహాలను సేవించి, నశించి పోవుచుండగా వారి మనో నేత్రములు తెరువబడాలని నా ప్రార్థన. మాకు ఇచ్చిన గొప్ప రక్షణకు ఏమి ఇవ్వగలను. నన్ను రక్షించిన క్రీస్తుకు నా జీవితాన్ని అంకితం చేసుకున్నాను. ప్రభువు మిమ్ములను దీవించును గాక! నా తల్లి నేడు 50 మందికి పైగా రక్షించి ఆత్మల జాలరిగా మారింది. మా తల్లి చివరి దశలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా నీదేవుడేమాయెను అని చాలా మంది ప్రశ్నించారు. మేమంతా ప్రార్థన చేసాము. అద్భుతంగా ఆమెను దేవుడు బ్రతికించాడు. ఆమె తిరిగి ఇంటికి వచ్చి ఆమెకు చేసిన కార్యాన్ని అనేకులకు తెలిపగా రక్షణ పొందారు. క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేసి, ఘోరమరణానికి అప్పగించి, నన్ను రక్షించి అనేకులను రక్తం ద్వారా కడిగి, రక్షించిన రీతిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

అనేకులు రక్షణ పొందాలనేది నా ఆశ. క్రీస్తు అందరికి ప్రభువు కులం, మతం అనేది కాదు. క్రీస్తును నమ్మితే చాలు నిత్య జీవాన్ని ఉచితంగా ఇస్తారు. ఈ సాక్ష్యమును దేవుడు దీవించి, అనేకులు క్రీస్తును నమ్మాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్



## 38. భక్తి గల క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. విద్యాభ్యాస సమయంలో లోకాశలకు లోనయ్యాను. బంధువుల హెచ్చరికతో క్రీస్తు స్వరం విని రక్షణ పొందాను. వివాహం కొరకు ఉపవాసంతో ప్రార్థించాను. దేవుని చిత్తంలో సేవకు సమర్పించుకొని ఆత్మల జాలరిగా మారాను.

సిస్టర్ సుధా సెల్వికా పాల్ గారు,
మెదక్ తెలంగాణ
ఫోను : 9390565392

**ఏశరీరియు అతిశయపడకుండునట్లు జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములో ఉండు వెర్రివారిని ఏర్పరచుకున్నాడు. 1కొరింథీ 1:26**

### 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు సెల్వికా పాల్. నా సాక్ష్యం దేవుని యెదుట మీకు తెలియ చేయడానికి దేవుని స్తుతిస్తున్నాను. నాన్న గారి పేరు ప్రసాద్ గారు, మా తల్లికి చాలా కాలము బిడ్డలు లేరు. ప్రార్థించిన తరువాత మొదటి సంతానముగా నేను జన్మించాను. మొదటి సంతానము దేవుని సేవకు ఇస్తానని అమ్మ తీర్మాణం చేసుకున్నారు. క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. 10వ తరగతి వరకు సినిమా పాటలు నేర్చుకొని డాన్సు చేస్తూ గడిపాను. తలాంతులు గలదని స్కూల్లో పేరు పొందాను. అమ్మ సండేస్కూలు టీచరుగా ఉండేవారు. పిల్లలకు పాటలు, యాక్షన్ సాంగ్స్ నేర్పేవారం. నా చెల్లి పేరు శ్రేష్ట. ఇద్దరం ప్రార్థన చేసుకునేవారం గాని లోకంతో స్నేహం చేస్తూ, ఎక్కువగా సినిమాలు చూచేదాన్ని. మా నాన్న సోదరి శ్రీలత ఆమె భర్త అబ్రహాము సామేల్ గారు ఒక భక్తుని వద్ద సేవలో ఆత్మీయంగా బలపడేవారు. సేవలో పాల్గొనేవారు. నా తల్లి మంచి

విశ్వాసి. ఏ అవసరం ఉన్నా దేవునిని అడగాలని నేర్పించారు. మా అత్త శ్రీలతగారి ద్వారా మా కుటుంబంలో ఆధ్యాతిక చైతన్యం ఆరంభమయింది. సేవకులను మా ఇంటికి పిలిచి ప్రార్థన కూడిక ఏర్పాటు చేసారు. సేవకుడు చాలా మంచి వాక్యం బోధించారు. సేవకుని సందేశంలో నీ పాపం నుండి నీవు బయటకు రావాలి. నీవు దేవుని మాట వినకపోతే పర్యావసనం అనుభవిస్తావు అని చెప్పగా నాకు ఆ మాటలన్నీ హృదయాన్ని తాకాయి. నా పాప స్థితి నాకు గ్రహింపు కలిగింది. ఆయన ప్రార్థన చేయునపుడు నా నడినెత్తిపై నూనెతో అభిషేకించబడిన భావన కలిగింది. దేవుడు నూనెతో అభిషేకమిచ్చారని తలంచాను.

ఆ దైవజనుడు ప్రవచనాత్మకంగా మాట్లాడారు. అమ్మా! నిన్ను దేవుడు యువకుల మధ్య బలంగా వాడుకుంటారని తెలిపారు. సిద్ధపడు అని తెలిపారు. నీకు దేవుని పిలుపు ఉంది అన్నారు. ఇది నిజమైన ప్రవచనమా అని తలంచాను. మా స్నేహితులను 6 మందిని ఇంటికి పిలిచి ప్రార్థించు కుందాం అన్నాను. ఆ రోజు అమ్మా, నాన్న పని నిమిత్తం బయటికి వెళ్ళారు. సరదగా కబుర్లు చెప్పుకొని ప్రార్థించుకున్నాము. మరికొద్ది సేపు ప్రార్థన చేసుకుందామని అందరము గుండ్రంగా కూర్చున్నాము. పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించుకుందామని తెలిపాను. ప్రభువా నీవు మాకు కావాలి. ఆత్మతో నింపండి అని ప్రార్థించాము. ఆ సమయంలో భాషలతో మాట్లాడుట, దర్శనాలు చూచుట ఆత్మ దేవుని అనుభవించాము.

దేవదూతల ఉనికి గమనించాము. ఆ దూతలు మాతో పాటు స్తుతించుట వింత అనుభవాన్ని పొందాము. ప్రార్థన ముగించాక అందరం కలిసి చాలా ఆనందించాము. ఒకరోజు నేను ఒంటరిగా ప్రార్థించే సమయంలో అన్య భాషలతో ప్రార్థించసాగాను. అమ్మ ఆ అనుభవంలో ప్రార్థిస్తే నేను చాలా విమర్శించేదానిని. నాకు ఆ అనుభవం కలుగగా దేవుని ప్రేరేపణచేత కల్గిందని అర్థమయింది. నేను కాలేజి చదువులో లీనమయినపుడు ప్రార్థనలో వెనుకబడ్డాను. ఫిజిక్స్ పరీక్షలో తెలిసిన ప్రశ్నలకు జవాబు రాయలేక పోయాను. నేను ఆ సంవత్సరం ఫెయిల్



అయ్యాను. నా స్నేహితులు నాకన్నా వెనుకబడినవారు ఉత్తీర్ణులయ్యారు. నా క్లాస్ టీచర్లు ప్రిన్సిపాల్ గారు కూడ ఆశ్చర్యపడ్డారు. నీవు చాలా బాగా చదువుతావు అని తెలుసు ఎలా ఫేయిల్ అయ్యావు అని అడిగారు. నా పట్ల దేవుని ప్రణాళిక గుర్తించి దేవునిలో కనిపెట్టుటకు ఆరంభించాను. సాతాను నన్ను శోధించగా ఆత్మహత్య ప్రయత్నం చేసాను. అయినా బ్రతికాను. తల తిరిగుట జరిగేది బ్రతుకలేను జీవించలేకపోతున్నాను. నేను పనికి రాని పాత్రగా ఉన్నానని ఏడ్చి ప్రార్థించగా దేవుని స్వరం విన్నాను. రెండు సంవత్సరాలకు దేవుడు నన్ను ప్రేమిస్తునని తెలిపి నా తప్పులన్ని ఎత్తి చూపారు. క్షమించమని అడిగాను.

కన్నీటితో పశ్చాత్తాపంతో పరిశుద్ధపరచు. అని నా పాపాలన్ని ఒప్పుకొని నెమ్మది పొందాను. దేవునికి దగ్గరగా జీవించసాగాను. డిగ్రీలో తరువాత చేరాను. ఫిజిక్స్‌లో 60కి 59 మార్కులు వచ్చాయి. నా జూనియర్స్‌తో డిగ్రీలో చేరాను. ఈ అవమానంతో ఆయనకు దగ్గరగా ఉండాలని ప్రార్థన చేయగా, అందరు మంచి స్నేహితులయ్యారు. నా జీవితంలో మార్పు గమనించారు. కాస్త సమయం దొరికితే బైబిలు చదివేదాన్ని. నన్ను కలిసిన ప్రతి ఒక్కరు రక్షణ పొందాలని భారంతో ప్రార్థించేదాన్ని. కాలేజిలో తరగతులు సరిగ్గా జరిగేవి కాదు, కెమిష్ట్రి అర్థం కాలేదు. అందరం కలిసి చదివి పరీక్ష రాయగా ప్రథమ స్థానంలో ప్రభువు ఉంచారు. నా ఫోటో కటౌట్స్ పెట్టి ఘనపర్చారు. అందరిలో గొప్ప స్థాన మిచ్చినందున నీవు నమ్మిన దేవుడే నిన్ను ఘనపర్చారని ఒప్పుకున్నారు. నేను నమ్మిన క్రీస్తు గురించి ఎక్కువగా తెలుసుకొని, వారి కొరకు ప్రార్థనలు కోరారు. క్రీస్తును నమ్మి నేటికి నాకు మంచి స్నేహితులుగా ఉన్నారు. దేవునికే మహిమ కలుగును గాక. నా కాలేజిలో ఘనత తెచ్చారు. దేవుని కృప నాతో ఉంది. నేను డిగ్రీ పూర్తి చేసాను. నా ఆత్మీయ తల్లిదండ్రులను చేరి వారి ఆరాధనలలో పాల్గొన్నాను. బి.ఎ. తరువాత యం.బి.ఎ లో చేరాను. గతంలో దేవుడు నా దైవ పరిచర్యకు ఇచ్చిన వాగ్దానం మర్చిపోలేదు. యెహెజ్కేలు 1,2 అధ్యాయాలు నాకిచ్చారు. నీ ఒంటరి జీవితంలో నీకు

సహాయం చేస్తాను, నీవు ఎవరితో పంచుకుంటావో వారిని దీవిస్తాను. నీ పరిస్థితుల గుండా వచ్చిన వారిని నేను సమకూరుస్తాను. నా సృష్టిలో ఏది అనవసరంగా సృజించలేదు. వారిపట్ల నాకు ప్రత్యేక ప్రణాళిక ఉంది. నీతో ఉన్న ఇద్దరు స్నేహితులతో ప్రార్థన గుంపు ఆరంభించు. మరి కొంత మందిని ఇస్తాను అని తెలిపారు. గాడ్స్ సీజన్ ఒక ఆత్మీయ సహోదరిని చూపారు. నలుగురుతో ఆరంభించగా వారంతా అనేకులను బలపర్చుటకు ఆరంభించారు. ఆత్మహత్య ప్రయత్నం చేయువారికి నిరీక్షణ ఇచ్చే పరిచర్య గురించి ప్రభువు సిద్ధపరిచారు.

యం.బి.ఎ.లో ప్రగతి సాధించాను. నా ఆత్మీయ తల్లిదండ్రులతో నివసించుచూ వారు తిరిగే ప్రాంతాలకు వెళ్ళేదానిని. వారు ఆత్మీయంగా విశ్వాసంతో అడుగులు ముందుకు వేసేవారు. డబ్బుకు ఆశపడేవారు కాదు. ప్రతి అడుగు దేవుని చిత్తం ప్రకారం వేసేవారు. నేను దేవుడు చెప్పినదే చేయాలని నేర్చుకున్నాను. నా ఆత్మీయ స్థితికి తల్లిదండ్రుల సహకారంతో పాటు, ఆత్మీయ తల్లిదండ్రులు చాలా సహాయం చేసారు. రాత్రంతా ప్రార్థనలో ఉండి ఉదయం వెళ్ళి పరీక్ష రాసేదాన్ని. కాలేజిలో ఏ కార్యక్రమంలో పాల్గొన్న నాకు విజయమిచ్చేవారు. విద్యాభ్యాసంలో చాలా మందికి సువార్త చెప్పి క్రీస్తు కొరకు రక్షించాను. ఆత్మీయంగా బలపర్చాను. పరీక్షలలో కొన్ని ప్రశ్నలు ప్రార్థించి రాయగా ప్రథమ స్థానంలో విజయమిచ్చారు. నాకు యాంకరింగ్ చేయుట ఇష్టము. అంత్యాక్షరిలో పని చేసాను.

మ్యూజిక్ డైరెక్టర్లు, ప్రముఖులను ఇంటర్వ్యూ చేసేదాన్ని. నేను ఏమి చేయలేనని ఆత్మనూన్యత భావంతో ఉండగా, దేవుడు వేలాది ప్రజల మధ్య నన్ను వాడుకున్నారు. ఎంత మంది ఉన్నా దేవుని పని చేయుటకు తర్ఫీదు పొందాను. దేవునికి పనికిరాని వ్యక్తిగా ఉన్న నన్ను దేవుని దృష్టిలో ఉపయోగపడే పాత్రగా చేసారు. నన్ను వాడుకుంటున్నారు. విరిగిన పాత్రను తన హస్తాలతో మంచి పాత్రగా మార్చారు. అనేకుల కొరకు ప్రార్థించినపుడు అవి నేరవేర్చబడుట దేవుని కృపగా భావించేదాన్ని. దేవుని స్తుతించి ఘనపరుస్తున్నాను.



**నా వివాహ అనుభవం :**

నేను వివాహానికి ముందు ఇది నీ చిత్తమా కాదా అని తెలుసుకోవడానికి ముందు 70 రోజులు ఉపవాసమున్నాను. మా అమ్మకు దర్శనంలో నాకు కాబోయే భర్త పేరు బయలుపర్చి దేవుని చిత్తం కొరకు స్థిరపర్చారు. వాక్యం ద్వారా ధైర్యపరిచారు. నా వివాహం దైవజనుడు జయపాల్‌గారు చేసారు. నా వివాహం తరువాత మరింత గొప్ప సేవ చేయగలిగాము. దేవుని చిత్తంలో ఉన్న భర్త కుటుంబం సహకరించినచో దేవునికి మరింత సన్నిహితంగా జీవించే కృపను ఇస్తారు. నేను దేవుని చిత్తం ప్రకారం ఎబినేజర్ పాల్ గారిని వివాహం చేసుకున్నాను. నేను అమేజాన్ కంపనీలో పని చేసేదాన్ని. ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు. నా ఉద్యోగం రిజైన్ చేసి భర్త సేవలో సహకరించమన్నారు. నేను నిన్ను సేవ చేయడానికి పిలిచాను అన్నారు. నేను ఉద్యోగం రాత్రి వేళ చేసేదాన్ని ప్రియులు నిద్రించగా ఫలమిస్తాదన్న వాక్యం నన్ను తాకింది.

మేము ఇద్దరం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాము. అద్దె కట్టడానికి, పప్పులు ఉప్పు, బియ్యం కొరకు ఇబ్బంది పడేవారం. ఇద్దము భారంగా ప్రార్థించేవారం. చాలా విమర్శలు, నిందలు ఎదుర్కొన్నాము. హైదరాబాదు నుండి తణుకు మామయ్యగారి ఇల్లు చేరాము. మామయ్య సేవలో సహకరించాము. తణుకులో సేవ ఆరంభించాలని దేవుడు తెలిపారు. ఉపవాసంతో ఉండి నా భర్త నేను ప్రార్థన చేసాము.


యెషయా 35 ద్వారా దేవుడు నా భర్తతో మాట్లాడారు. మై ఫాదర్స్ హోమ్ పరిచర్యను ఆరంభించాము. మన జీవితాలు దేవునికి సమర్పిస్తే వాడుకోగలరు. ఎంత పాపినైన రక్షించి వాడుకోగలరు. నాకు వాగ్ధానమిచ్చి నెరవేర్చారు. నన్ను వాడుకున్న దేవుడు నిన్ను కూడ వాడుకోగలడు. ఆయన ప్రేమ నన్ను పట్టుకొని హత్తుకొని నడిపించింది. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్!

## 39. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. తల్లిదండ్రుల విడాకుల వల్ల కఠినమైన బాధతో కూడిన బాల్యం అనుభవించి వ్యసనాలకు గురయ్యాను. భక్తి గల భార్య ద్వారా రక్షింపబడ్డాను. ఉన్నత విద్య తరువాత ఉద్యోగం పొంది తరువాత దేవుని సేవ పిలుపుతో సేవలో ఉన్నాను.

బ్రదర్ దయాకర్ గారు,
సూళ్లూరుపేట
ఫోను : 8331917891

**యెహోవా నా కాపరి నాకు లేమి లేదు. కీర్తనలు 23:1**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు దయాకర్. నేను పుట్టి పెరిగిన ప్రాంతం సూళ్ళూరుపేట సమీపంలో చిన్న గ్రామం. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. నా సాక్ష్యం మీకు తెలియ చేయడానికి దేవుని స్తుతిస్తున్నాను. అమ్మ నాన్న విద్యావంతులే. కాని కొన్ని విషయాల్లో విభేదించడం వలన విడిపోయారు. నా బాల్యం అమ్మమ్మ దగ్గర గడిచింది. 1974లో జన్మించాను. నాన్న డిగ్రీ కాలేజిలో హెడ్ క్లర్కుగా పని చేసేవారు. అమ్మమ్మ గారింట్లో చదివాను. నేను పాలిటెక్నిక్ కాలేజిలో డిప్లొమా చదివాను. మా నాన్న రెండవ వివాహం చేసుకున్నారు. నేను అమ్మ సంరక్షణలో పెరిగాను. నా చదువుకు ఈ పరిస్థితులు ఆటకం కలిగించాయి. యవ్వనం వరకు అమ్మ దగ్గర ఉండి, ఎలక్ట్రికల్స్‌లో డిప్లొమా పూర్తి చేసి, గుమ్మడిపుడిలో చిన్న ఉద్యోగంలో చేరాను. నా తల్లి వృద్ధాప్యానికి చేరింది. ఆమె మానసికంగా కృంగుదలలో ఉండగా, ఆమెను గమనించి ప్రేమించు బాధ్యత కల్గి



ఉన్నాను. నాకు వివాహం చేయాలని మా తల్లి తలంచింది. అమ్మకు తెలిసిన విశ్వాసులకు నా వివాహం కొరకు ప్రార్థన చేయమని అడిగింది. మా అమ్మ వెళ్లే చర్చిలో శ్రావ్యంగా పాటలు పాడే ఎస్తేరును నేను వివాహం చేసుకుంటే మంచిదని సలహా ఇచ్చింది. అమ్మ నిన్ను బాగా చూసుకుంటే చాలు నీ ఇష్టం అన్నాను.

**నా వివాహ జీవితం :**

నేను వివాహం చేసుకున్న ఎస్తేరు అనే వనిత చాలా మంచి విశ్వాసి. నా ఇంట్లో మొదటిగా కుటుంబ ప్రార్థన ఆరంభించింది. ఆమెను వివాహం చేసుకున్నందుకు నా భాగ్యంగా తలంచాను. నాలో చాలా దురాత్మలు ఉండుటను బట్టి చాలా బలహీనుడనయ్యాను. రాత్రిపూట నిద్రపట్టేది కాదు. నేనెందుకు బాధిస్తున్నానో తెలియకుండగనే నా భార్యను చిత్ర హింసల పాలు చేసేవాడిని. చాలా ఓర్పుతో సహించి ప్రార్థన చేసేది. ఆమె చూపించే ఓర్పు సహనమును బట్టి నాలో మార్పు కలుగుట ఆరంభమయింది. క్రైస్తవులకు ఇంతటి భక్తి, ఇంత గొప్ప సహనం ఉంటుందా? అని చాలా ఆశ్చర్యపడేవాడిని. నా తల్లిదండ్రులు లూథరన్ మిషన్‌కు చెందినవారగుట వల్ల చర్చికి వెళ్ళెవాడిని, కాలేజి జీవితంలో యూత్ ప్రోగ్రామ్‌లకు వెళ్ళెవాడిని.

నాతో ఉన్న యవ్వన స్నేహితుల ప్రభావం వల్ల త్రాగుడు, సిగరెట్లకు బానిసయ్యాను. నా భార్య భక్తిని బట్టి నాలో ఉన్న దురాత్మలు మాయమ య్యాయి. నేను 7వ తరగతిలో ఉండగా మానసిక వ్యాధి చాలా కాలం అమ్మను బాధించగా నా భార్య ప్రార్థన వల్ల అమ్మకున్న మానసిక వ్యాధి స్వస్థత లభించింది. నాలో ఉన్న వ్యసనాలు క్రమంగా విడిచిపెట్టాను. ఆమె ప్రోత్సాహం వల్ల పాస్టరుగారు నాకు బాధ్యతలు అప్పగించారు. ప్రార్థనలు చేయుట కొనసాగించాను. నా భార్య పాట పరిచర్య క్రమంగా కొనసాగింది. పాస్టరు గారు లేని సమయంలో వాక్యం బోధించు బాధ్యత వహించేవాడిని. మా పాస్టరుగారు ఏపని చెప్పినా ఇద్దరం సహకరించేవారం. చిన్న సంఘంలో పాటలు పాడగా నేను వాక్యం బోధించుటకు ఆరంభించాను. సేవలో ఇద్దరము ఆసక్తిగా కొనసాగాము. అప్పట్లో నా జీతం 2 వేల 300 మాత్రమే

ప్రభువు సేవలో ఉన్నందున ఆర్థికంగా మమ్ములను హెచ్చించారు. ప్రతి సంవత్సరం ప్రమోషన్ లభించేది. దేవుని వెంబడించిన 8 సంవత్సరాల తరువాత మీటింగులు నిర్వహించాము. చెన్నై నుండి ఒక దైవజనుడు మా మధ్యకు వచ్చి వాక్య పరిచర్య చేసారు. ఆయన పేరు జాన్ జోసఫ్ గారు. నా ఉద్యోగానికి సెలవు పెట్టి, అన్ని కార్యక్రమాలు సరిగ్గా చేయగలిగాను. ప్రతి సంవత్సరం పాస్టరు గారు మీటింగులు నిర్వహించేవారు. మంచి దైవజనులను ఆహ్వానించేవారు. ఈ క్రమంలో జాన్ జోసఫ్ గారు నాకు పరిచయమయ్యారు. రెండు పాటల ఆల్బమ్స్ చేసాము. 2000లో మిలినియం మీటింగులలో దినకరన్‌గారు నిర్వహించగా వెళ్ళాము. మా చర్చి నుండి మేము దినకరన్ గారి మీటింగులకు వెళ్ళాము. 2002లో నా పరిచర్య తరువాత నాతో జాన్ జోసఫ్ గారు నీవు పెద్ద ఉద్యోగంలో స్థిరపడుతావని తెలిపారు. అప్పట్లో చిన్న జూనియర్ ఇంజనీరుగా ఉన్నాను. ఇది సాధ్యమా అని తలంచాను. నేను పట్టించుకోలేదు 2008లో టాటా కంపనీలో డిప్యూటి మేనేజర్‌గా ఎంపికయ్యాను.

ఆ గతంలో ప్రవచనం నెరవేరుట గమనించాను. నాకు అప్పట్లో సరైన రక్షణ లేదు. చివరి రోజు మీటింగు సమయంలో కొందరిని పేరు పెట్టి పిలుస్తున్నారు. నాకు నమ్మకం లేకపోయింది. ఇది ఒక ట్రిక్ అనుకున్నాను. నేను నా భార్యను ఇబ్బంది పెట్టగా చాలా ఏడుస్తుంది. అపుడే దినకరన్ గారు ప్రిస్కిల్ల అని పేరు పెట్టి పలిచారు. నేను ఉలిక్కిపడ్డాను నీ కన్నీరు నేను చూస్తున్నాను. ఒకపుడు వెలుగుతో నక్షత్రంగా ఉన్నావు. భయపడకు దేవుడు నీతో ఉన్నాడు. మా గొడవ గురించి తెలిపాడు. అపుడే నేను దేవుని నమ్మాను. అప్పటి నుండి నా విశ్వాసంలో మార్పు వచ్చింది. దేవుడున్నాడని సేవలో లీనమయ్యాను. జాన్‌గారు చెప్పిన ప్రవచనం నెరవేరింది. కలకత్తా వెళ్ళాను. బాల్యంలో టాటా వారి గురించి వివరాలు గుర్తుకు వచ్చాయి. అక్కడ కారులో స్టీలు ప్లాంట్ అంతా తిరిగే సమయంలో దేవునిని స్తుతించాను. జంషడ్‌పూర్ ట్రైనింగు సెంటరులో చాలా ఆనందించాను. దేవుడు ఆయనను నమ్మిన వారిని తలగా చేస్తానన్నాడు. లేమిలో ఉన్న నా జీవితంలో దేవుడు అద్భుతాలు చేసారు. నేను ఆర్థికంగా స్థిరపడ్డాను. నీవు



వాక్య పరిచర్యలో స్థిపడ్డావు. నీ భార్య పాటలు పాడగలదు గనుక మీరిద్దరు పరిచర్య ఆరంభించవచ్చు అని తెలిపారు. నాకు ధైర్యం లేదు, వాక్చాతుర్యం లేదన్నాను. వాక్యంలో నేర్పు, సామర్థ్యం లేవు. సేవలో ఎన్నో నిందలు అవమానాలు ఎదుర్కొంటున్నారు. చూస్తూనే ఉన్నాను. నేను చేయలేను అన్నాను. అప్పటికే నేను దేవుని పాటలు వ్రాయుటలో నిమగ్నమయ్యాను. 40 పాటలు రాసాను. నా తల్లికి 3 లక్షల పెన్షన్ సొమ్ము రాగ 10 పాటలు ఆల్బమ్ చేసాను. దేవుడే నన్ను సేవలో నడిపించసాగాడు. నన్ను దీవించాడు. పరిచర్య పిలుపును గ్రహించాను.

**క్రీస్తు పిలుపును అందుకొనుట :**

మేము 2010లో ప్రార్థనా పూర్వకంగా **హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రి** పేరున మినిస్ట్రి ఆరంభించాము. నాకిద్దరు బిడ్డలనిచ్చారు. చెన్నై నుండి పశ్చిమ గోదావరి జిల్లా వరకు చాలా ప్రాంతాలలో మీటింగులు నిర్వహించాను. నెల్లూరులో రెండు సంవత్సరాలు లోకల్ చానల్‌లో సువార్త ప్రకటించాను. దేవుడిచ్చిన 30 లక్షల రూపాయలు పరిచర్య కొరకు ఖర్చు పెట్టాను. నా ఉద్యోగంలో ఉన్నత స్థానంలో నిలబెట్టారు. నెల జీతం 1 లక్ష 13 వేలకు చేరింది. నాకు 13 కోట్ల ప్రాజెక్టు అందించగా సమర్థవంతంగా ముగించాను. నాపేరు కలకత్తాలో మంచి గుర్తింపు వచ్చింది. నాకు వచ్చిన అవార్డులను బట్టి చిరాకులు కలిగాయి. 2020లో నా ఉద్యోగానికి రాజీనామా చేసి, దేవుని సేవ కొనసాగిస్తున్నాను. రెండు పాటల ఆల్బమ్ తయారు చేసాను.

సేవలో దేవుడు మంచి ఫలితాలనిస్తున్నాడు. స్వస్థత వరమిచ్చి దీవించారు. అనేక మందికి సువార్త ప్రకటించాము. అనేక మందిని దేవుడు ఆశీర్వదించారు. నేనున్న ప్రాంతంలో చాలా వరకు అన్యులే చాలా మర్యాద ఇచ్చేవారు. మనుషుల దయ వల్ల వర్థిల్లాము. మా తల్లిదండ్రులకు లేని పేరు నాకు నాకుటుంబానికి దేవుడిచ్చారు. నీతితో, యథార్థంగా జీవించిన జీవితమును బట్టి దుర్వ్యసనాలు లేని వ్యక్తిగా ఉండుటను బట్టి సూళ్ళూరు పేట పరిసర ప్రాంతాలలో భక్తి గల దైవజనునిగా మంచి పేరు దేవుడిచ్చారు.

అందంతా దేవుని కృపగా భావించి స్తుతించగలను. నా పెద్ద కుమారుడు మెడికల్ కాలేజిలో బియస్సి కోర్సు పూర్తి చేసాడు. పాప బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతుంది. ఆరోగ్యంగా ఉన్నారు. పాప కూడ తల్లివలె శ్రావ్యంగా పాటలు పాడగలదు. ఇద్దరు సేవలో సహకరిస్తారు. ఒకపుడు నా జీవితం చూచి నాకు అమ్మాయిని ఇవ్వడానికి భయపడ్డారు. గాని దేవుడు కృప చూపారు. ఈ దినాల్లో నన్ను చూచి దేవుని స్తుతిస్తున్నారు. మోషేను సేవకు పిలిచిన రీతిగా క్రీస్తు నిమిత్తం నింద విలువైనదిగా టాటాలో ఉద్యోగం మానుకొని దేవుని సేవ కొరకు సంపూర్ణంగా సమర్పించుకొని దీవెనలు పొందాను. గతంలో దేవునికి నా జీవితాన్ని ఇవ్వలేదు, నేను ఇంటరులో ఉండగా నా స్నేహితుడు రఘునాథ రెడ్డి చాలా రూడ్‌గా ఉండేవాడు. గాని త్వరలో ప్రభువును నమ్ముకొని ఆరాధనలో పాల్గొన్నాడు. అతను నన్ను ఒక సారి హెచ్చరించాడు.

దయాకర్ నాకు అన్ని సబ్జెక్టలలో 95% వచ్చాయి. అది క్రీస్తును నమ్ముటను బట్టి సాధ్యమయిందని తెలిపాడు. నేను కూడ బాగా చదివేవాడిని. నాకు 75% మార్కులు వచ్చాయి. చాలా కాలం తరువాత పాస్టరుగా జీవించే సమయంలో కలిసాడు. చాలా ఆనందించాడు. అతని సాక్ష్యం మరియు వాక్యం మా మందిరంలో చెప్పించగా ఆనందించాము. నా జీవితంలో వచ్చిన శోధనలను బట్టి ఆత్మహత్య ప్రయత్నం చేసాను. అది 10వ తరగతిలో అమ్మ వాడే మాత్రలు చాలా మింగాను. ప్రమాద స్థితిలో ఉండగా చెన్నై తీసుకొని వెళ్ళారు. తాత ఏడ్చి సహాయపడ్డారు. నాన్న తల్లి మీద కోపం నాపై చూపేవాడు. రైలు క్రింద పడాలని వెళ్ళి తిరిగి వచ్చాను. నేను ఉద్యోగం సంపాదించాను. ఎక్కడ సువార్త చేయాలి, ఏ ఆల్బమ్ చేయాలని ఆలోచించే వాడిని. మంచి ఇల్లు కట్టుకున్నాను. అక్కడే మందిరం నిర్మించాను. ఎవరిని డబ్బు అడిగే స్థితి లేదు. దైవ సేవ దృక్పథముతో సేవలో నేను, నా భార్య లీనమయ్యాము. యెహోషువ వలె నేను నా ఇంటివారు దేవునిని సేవిస్తున్నాము. క్రీస్తుకు మీ జీవితాలు సమర్పించి దీవెనలు పొందాలని నా ప్రార్థన. ఆమెన్!



## 40. పూర్వీకులు కవులుగా ఉండినందున క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన తరువాత పాటలు రచించి దేవుని ఘనపర్చాను. ఉద్యోగంలో నమ్మకంగా ఉంటూ విమర్శలు ఎదుర్కొన్నాను. ఆత్మల భారంతో జీవించాను. దేవుడు నా కుటుంబాన్ని దీవించాడు భక్తసింగ్ గారి పరిచర్యలో సేవ చేస్తూ డాక్టరేటు పొందాను. దేవునికే స్తుతి చెల్లిస్తున్నాను.

డాక్టర్ పాస్టర్ మోహన్ రావు గారు,
సీయోను గీతాల రచయిత
ఫోను : 9848872109

*ఒక దివ్యమైన సంగతితో నా హృదయము ఉప్పొంగెను. నా నాలుక త్వరా రాయువాని కలము వలె ఉన్నది. కీర్తనలు 45:1*

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శభములు. నా సాక్ష్యం వివరించుటకు ధన్యతనిచ్చిన ప్రభువుకు స్తుతి కలుగును గాక. నేను పుట్టి పెరిగిన ప్రాంతం నెల్లూరు సమీపాన తాళ్ళూరు గ్రామం. నా పేరు బంటుపల్లి మోహన్ రావు. చిలకలూరి పేట సమీపాన బొల్లాపల్లిలో పని చేస్తున్నాను. 1947లో పుట్టాను. బాల్యం నుండి దేవునిని చూడాలను కున్నాను. హెబ్రోను సహవాసంలో ఉన్న మామయ్య గారి దగ్గరకు భక్తసింగ్ గారి సహవాసంలో దైవజనులు వచ్చేవారు. ప్రప్రథమంగా మేము అగ్రకులానికి చెందినవారం. క్రీస్తును నమ్మిన తరువాత బి.సి.సిగా మారాము. లూథరన్ సంఘ సభ్యులుగా ఉండగా మామయ్యగారు హెబ్రోను సహవాసంలో ఉండగా ఆ విశ్వాసంలో నిలిచాము. నా బాల్యంలో 7వ తరగతిలో ఉండగా, సినిమాలు చూడడం తప్పని తెలుసుకొని మానేసాను. భక్తిగా

జీవించుటకు ఆరంభించాను. ఆ ఊరిలో ఒక షాపులో లెక్కలు రాయుటకు పని చేయసాగాను. ఆ రోజుల్లో ప్రార్థనా కూటములకు వెళ్ళాను. దైవజనుడు ఆజ్ఞ అతిక్రమం పాపమని తెలిపారు. ఈ మాట పదే పదే జ్ఞాపకానికి వచ్చింది. నెల్లూరులో ఇదే వాక్యం బోధించారు అప్రయత్నంగా మోకరించాను. చాలా కన్నీరు కార్చాను, పశ్చాత్తాపపడి ప్రార్థన చేసాను. ఆ రోజు దర్శనంలో పైనుండి రక్తపు చుక్క వచ్చి కిందకు వచ్చే సరికి నల్లగా మారింది. నా హృదయంలో రక్షణానుభవం కల్గినందున మంచి సహవాసంలో ఎదగాలని ఆశించాను. ఆ రోజుల్లో సురేంద్ర మరియు స్నేహితులు హెబ్రోను సహవాసానికి రమ్మని ఆహ్వానించారు. అక్కడకు వెళ్ళిన తరువాత బాప్తిస్మం గురించి ప్రకటన చేసారు. వెంటనే బాప్తిస్మం తీసుకున్నాను. దైవ సేవకుడు నన్ను వాక్యం చెప్పుటకు ప్రోత్సహించారు.

1973లో ఎలిమెంటరీ స్కూలులో టీచరుగా ఉద్యోగం వచ్చింది. పగలు స్కూలు, రాత్రి గొర్ల పాకగా వాడేవారు. నా అనేవారు లేరు. వసతులు లేవు. దేవునిని మనం ప్రశ్నించలేము. దేవుని సేవకులు యోహాను గారికి నా పరిస్థితి వివరించగా అక్కడే ఉండమని సలహా ఇచ్చారు. దేవుడే గొప్ప కార్యం చేయగలనన్నాడు. మా బంధువులు సమీపంలో ఉండగా వారమంతా వారితో గడిపేవాడిని. ప్రభువు నాతో మాట్లాడారు. నాకు వసతులు ఉన్నాయా? ఇల్లు ఉందా నావారున్నారా? అని ప్రశ్నించారు. ప్రభువు ధైర్యమిచ్చారు. క్రీస్తును సణిగినందుకు క్షమాపణ అడిగాను.

అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నాను. కొత్త మాస్టరుగారు వచ్చారని నా పట్ల గురి ఏర్పడింది. గేదెలు పోయినా, ఏది జరిగినా ప్రార్థన చేసేవాడిని. అద్భుతాలు చేయువాడని చుట్టు పక్కల వారికి నమ్మకం కలిగింది. అగ్రకులస్తులు కొందరు ప్రభువును నమ్ముకున్నారు. ప్రక్క ఊరులో సేవ చేయమని మా ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. యేసును దేవుడని



ఎందుకంటారని అడిగేవారు. 8-8-1981లో వివాహం జరిగింది. 1976లో యేసుపాదం గారు హార్మోనియం వేసేవారు. భక్తసింగ్ గారి అనుచరుడు కీర్తన 45లో ఒక దివ్యమైన సంగతితో నా హృదయం ఉప్పొంగెను. అంశంపై ప్రసంగమిచ్చారు. నాన్నమ్మ తండ్రి కవిత్వం తెలిసిన వాడు. గాయక కుటుంబీకులు. అనేక పాటలు రాయటానికి ప్రభువు కృప చూపించారు. నీ నామమును కీర్తించి స్తుతించి ఘనపరిచెదను శ్లాగించి కొనియాడెదను నీ కృపకై ఉప్పొంగె నా హృదయం అనే పాట రాసాను.

1979లో పావనుడా మా ప్రభువా నీ రక్షణకై అనే పాట రాసాను.

1978లో యవ్వనస్తుల కొరకు పాటలు రాసాను.

1979లో ఆరాధించెదను నిను మది పొగడెద, మార్గం నీవే సత్యం నీవే జీవం నీవే నా ప్రభువా అనే పాట రాసాను.

కీర్తన 136:4 రాజా నా దేవా నిన్ను సేవించెదను ఆయన ఒక్కడే మహత్కార్యములు చేయువాడు అనే పాట

కీర్తన 143లో నీవే నీ చిత్తానుసారము ప్రవర్తించుట నేర్పుము

నడిపించెదవు సమభూమి గల ప్రదేశములో అని మార్చారు

కీర్తన 118:24 యెహోవా ఏర్పాటు చేసిన దినము అనే పాట రాసాను

నోరారగా చేతును దైవారాధనను దారాళముగా పాడెదను స్తోత్ర గీతమును అనే పాట రాసాను.

స్తుతియు మహిమ ఘనత నీకే యుగయుగముల వరకు అనే పాట మా పెండ్లి పాట. ఈ పాట పెండ్లి పాటగా మారుమ్రోగి పోయింది. హెబ్రోను సహవాసంలో ఒంగోలు దైవసేవకులు బ్రదర్ యోహాను గారు, బ్రదర్ యేసుపాదం గారు చాలా ప్రోత్సహించేవారు.

సీయోను గీతాలలో 10 పాటలు రాసాను. మొత్తం పాటలు 56

రాసాను. నాకు ఒక కుమార్తె ఉంది. యం.ఎ., బి.ఇ.డి చదివింది. అల్లుడు కంపెనీలో ఉద్యోగం చేస్తాడు. బాబు, కోడలు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు ఆస్ట్రేలియాలో ఉన్నారు. నా ఉద్యోగంలో శ్రద్ధగా పని చేసేవాడిని. నన్ను బదిలీ చేయాలని ప్రయత్నించారు. నా బంధువు ప్రధానోపాధ్యాయుడుగా ఉండి నన్ను ఆపాడు. 2003లో 'ఇదిగో' అనే దానిపై థీసీస్ రాసాను.

2017లో మానవ మనస్సు క్రీస్తు మనస్సు అనే దానిపై థీసీస్ రాయగా డాక్టరేట్ ఇచ్చి ప్రశంశించారు. అమెరికా నుండి సింగపూర్ నుండి నేను రాసిన పాటను ప్రశంశించారు. ప్రతి మాట బైబిలు వాక్యానుసారంగా రాసాను. నా పాటల ద్వారా చాలా మంది మేలులు పొందారు. గొప్ప పాట ద్వారా ఘనతనిచ్చిన దేవునికే ఘనతా ప్రభావం కలుగును గాక. ఈ సాక్ష్యం చదివిన వారికి నా దీవెనలు. ప్రభువు అందరిని దీవించును గాక. ఆమెన్!





# 41. ప్రభువును ప్రేమించుటకు నా తల్లి భక్తి జీవితం స్ఫూర్తినిచ్చింది. చిన్న గ్రామంలో జన్మించాను. పాటలు పాడాలనే శ్రద్ధతో ప్రముఖ గాయకులను అనుసరించి నేర్చుకున్నాను. సువార్త సభలో రక్షణ పొంది అనేక ప్రాంతాలలో పాటల రచయితగా గాయకునిగా దేవుని ఘనపరచి సేవిస్తున్నాను .

బ్రదర్ ప్రభు భూషన్ గారు,
పాటల రచయిత, గాయకుడు
ఫోను : 9848607868

**సర్వలోక నివాసులారా దేవుని గూర్చి సంతోష గానము పాడుడి. ఆయన నామ ప్రభావమును కీర్తించుడి. కీర్తనలు 66:1**

## 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు ప్రభుభూషణ్ నేను విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా తల్లి కొన్ని పరిస్థితుల వలన క్రీస్తును నమ్మిన విశ్వాసులు సువార్త బోధించగా అమ్మ నమ్మకం ద్వారా నేను క్రీస్తును గురించి తెలుసుకున్నాను. క్రీస్తు పాటల పట్ల ఆసక్తి కలిగింది. పాడలు పాడే వరం కొరకు ప్రార్థించాను. పొలాల్లో ఖాళీ సమయంలో పాటలు ఎలుగెత్తి పాడకునేవాడిని. మొదట్లో అంత ఆత్మీయంగా లేను. పాటలు పాడి సేవ చేయాలని ఆశ ఉండేది. మా ప్రాంతంలో సి.యస్.ఐ. చర్చి ఉండేది. గొప్ప గాయకులు మీటింగుకు వచ్చినపుడు బిల్ మోరియా గారు, కమలాకర్ గారు వచ్చి పాడినప్పుడు వారిని గమనించి నేర్చుకునేవాడిని. 1994లో వివాహం జరిగింది. శీతానగర్‌లో సేవలో స్థిరపడ్డాము. 1990 నుండి పాటలు పాడడం ఆరంభించాను. జె.కె. ప్రసన్న కుమార్ గారితో కలిసి పాలు పాడేవాడిని.

ఓ క్రైస్తవ యువక, నిజమెంతయో అనే పాటలు పాడేవాడిని. నాదు జీవితం మారిపోయినది వంటి పాటలు పాడేవాడిని. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు చాలా పాడేవాడిని. విజయవాడలో బెన్‌గ్రహం గారితో కలిసి 3 పాటలు ఆల్బమ్‌లో పాడాను. సినిమాలో పాడమని అడుగగా సొమ్ము రావచ్చు గాని పాడనని తెలిపాను. దేవునిలో కొనసాగాలి అనుకున్నాను. క్రైస్తవులకు డబ్బులు ఎక్కువ ఇవ్వరు. ఆర్థిక ఇబ్బందులుండేవి. 1993లో కుట్టు కుట్టుట నేర్చుకున్నాను. రెడిమెడ్ షాపులో చేరి చొక్కాలు కుట్టేవాడిని. ఆర్థింకంగా పోషించుకోవడానికి రోజుకు నాలుగు చొక్కాలు కుట్టేవాడిని. మీటింగులలో పాట పాడితే 50 రూపాయలు ఇచ్చేవారు. బస్సు చార్జిలు చాలేవి కాదు. తల్లికి అమ్మ లేదు. నా భార్య చాలా ప్రార్థనా పరురాలు. పెద్దబాబు ఫిజికల్ థెరపీ కోర్సు చదివాడు. మరొక అబ్బాయి యం.సి.ఎ చదివాడు. దేవుడు దీవించగా చిన్న మందిరం నిర్మించుకున్నాము. నాకు 1999లో కామెర్లు వచ్చి చాలా సిరియస్‌గా ఉండగా నాలో పల్లవి ఆవిర్భవించింది. ఆ రోజుల్లో దేవుడే బ్రతికించాడు. నా జీవితానుభవంలో నుండి వచ్చిన పాట రాసాను.

దినమెల్ల నే పాడినా కీర్తించినా నీ ఋణం తీర్చగలనా

కొనియాడి పాడి నీ సాక్షిగా ఇలలో జీవించనా

నా బలహీనతయందు నా సిలువ మోస్తూ నిన్ను పోలి నే నడిచెదన్

వెనుకున్నవి మరచి ముందున్న వాటికై సహనంతో కనిపెట్టెదన్

ఉన్నత బహుమానం నేను పొందాలని కొనియాడి పాడి ఇలలో జీవించగా

ఈ పాట వల్ల చాలా మంది మేలులు పొందారని సాక్ష్యాలు విన్నాను.

15 మందికి పైగా రక్షణ పొందగా దేవుని స్తుతించాను. గాయకులెందరో ఉంటారు. రాజకీయాల వలన కొన్ని సార్లు పాడకుండ తప్పించేవారు. అవకాశాల లోపాలు అధిగమించాను. కొంత మార్పు వచ్చిన తరువాత నన్ను గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. విదేశాలలో కూడ అవకాశాలు



లభించాయి. దుబాయి, కువైట్ వారు ఆహ్వానించగా దేవుని పరిచర్యలో పాటలు పాడి, దేవుని మహిమ పర్చాను. మహారాష్ట్ర, తమిళనాడు, ముంబాయి, ఈస్టు కోస్టులో చాలా గ్రామాలు తిరిగి సేవలో పాల్గొన్నాను. చాలా మారుమూల ప్రాంతాలకు వెళ్ళి, పాటలు పాడి దేవుని స్తుతించాను. కొందరు నిర్వాకులు చాలా తక్కువ సొమ్ము ఇచ్చేవారు. చార్జీలు ఇచ్చేవారు కాదు. నేను కృంగిన సమయాలో నా భార్య విశ్వాసంతో బలపర్చేది. దేవరపల్లి మణి ప్రకాష్ గారు, నిస్సి జాన్‌గారు చాలా ఆప్యాయంగా నాతో ఉంటారు. చక్కగా ప్రోత్సాహమిచ్చేవారు. స్టీవెన్‌సన్ గారు ప్రముఖ గాయకులు సుపరిచితులు. పుట్టి పెరిగినది మారుమూల గ్రామంలో అయినా అనేకుల ప్రముఖుల పరిచయాలు దేవుడే సమకూర్చారు. డబ్బు ఆశ లేదు, సేవ చేయాలనే తలంపుతో డబ్బు మీద ఆశలేదు.

కొండ కోన లోయల్లో వినబడుతుంది మన యేసుని స్వరం యేసే నిజదైవం ప్రభు యేసే మన రక్షణ ప్రాకారము.

ఒక ప్రయాణంలో క్షేమం కోసం

జగములనేలే శ్రీయేసే రక్షణ ప్రాకారమా

మా అనుదన జీవాహారామా వేల్పులలో నీవంటి దేవుడు లేడు ఎవరున్నారు ప్రభు పూజ్యులలో పూజార్హుడవు నీవే మా ప్రభువా

అడిగినవి ఇచ్చే దాతవు నీవే దేవా

అవధులు లేని నీ ప్రేమ వర్ణించలేనయ్యా

మరొక పాట శ్రీలేఖ గారితో పాడించాను.

ప్రశస్త రాజ్య నీదు మహిమ పాడనా అనే పాట పాడారు.

కనీసం 80 పాటలు రాసి ఉంటాను. నింగిలోన మహిమ చూడగా అనే పాట రాసాను.

వీచేగాలుల్లో ప్రతిరూపం నీవే మా మంచి యేసయ్యా

ప్రవహించే సెలయేరువై నీవు తాకయ్యా

నీవే మా ప్రాణము నీవే మా సర్వము

ఎలా చెప్పను ఎన్ని రోజులుగా వివరించినా మాటలు చాలవని రాసాను

నా చెల్లి పాట పాడింది. చాలా ప్రాచుర్యం పొందింది. నా పాటల కొరకు వెబ్‌సైట్ ఉంది. వాంబే కాలనీ విజయవాడలో నా పరిచర్య ఉంది. నా పాటలు విని నన్ను ప్రోత్సహించగలరు. మీ సలహాలు, సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను. ఎన్నిక లేని వాడిని దేవుడు ఎన్నుకొని ప్రముఖుల మధ్య గాయకునిగా నన్ను నిలువబెట్టిన క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించుకున్నాను. బాల్యం నుండి నా దృక్పథం క్రీస్తు కొరకు జీవించాలని క్రీస్తు పాటలనే పాడాలని కోరినందున నేడు అనేక ప్రాంతాలలో రచయితగా, గాయకునిగా ప్రభువే నన్ను నిలిపారు. ఆయనకే మహిమ కలుగును గాక ఆమెన్



# 42. ప్రభువు శక్తిని బాల్యంలో తెలుసుకోలేదు. యుక్త వయసులో పెంతెకోస్తు సంఘంలో భక్తి నేర్చుకొని రక్షణ పొంది బాప్తిస్మం తీసుకొని ఎదిగాను. రైలు కింద పడగా దేవుని హస్తం రక్షించింది దేవునికి సాక్షిగా జీవిస్తున్నాను.

**సిస్టర్ సత్యవతి గారు గారు,**
**ల్యాంప్ మినిస్ట్రీ**
**ఫోను : 9491443335**

**భయపడకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను. యెషయా 43:1**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు సత్యవతి నేను నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మా తల్లిదండ్రులకు 7 మంది పిల్లలము. బాల్యంలో ప్రార్థన నేర్చుకోలేదు. పెంతెకోస్తు చర్చికి వెళ్ళుట ద్వారా రక్షణ గురించి తెలుసుకొని పశ్చాత్తాప ప్రార్థన ద్వారా రక్షణ పొంది, క్రీస్తు ప్రేమలో నిలిచాము. క్రీస్తు నిజ దేవుడని గ్రహించి క్రీస్తును నమ్మాము. భక్తిలో సాగిపోయే రోజుల్లో ప్రతి సంవత్సరం 2020 మార్చి 13వ తేదిన సువార్త సభలకు నా కుమార్తె, అల్లుడు వెళ్ళదలిచారు. నేను కూడ మీటింగ్‌కు వెళ్ళదలిచాను. టికెట్టు లేకపోయినా జనరల్ కంపార్టుమెంటులో వెళ్ళదలిచాను. మనుమడు నా దగ్గర ఉన్నాడు. నా భర్తతో చెప్పి బయలు దేరాను. కుక్కలు బాగా అరిచాయి, నా ఇంటి వైపు చూచి ఏడ్చుట గమనించాను. నాలో ఎందుకో భయం కల్గింది. రైలు నా కొరకు వచ్చి ఆగినట్లు అర్థమయింది. నేను చనిపోతానని ఆలోచన కల్గింది. నేను నా హృదయం శుద్ధిగా ఉంచుకొని మరణించి దేవుని రాజ్యం చేరాలని తలంచి ప్రార్థించుకున్నాను. మార్చి 14వ తేది రాజమండ్రిలో దిగి టిఫిను

తీసుకున్నాము. ఒక ఖాళి రైలు నిలిచి ఉంది. వాష్ రూముకు వెళ్తారా అత్తయ్య అని అడిగారు. ఆ రైలు ఎక్కు అన్నట్లు విన్నాను. ఆ రైలు కదిలింది మా చర్చి వారంతా కేకలు వేస్తున్నారు. రైలు కదిలింది కాలు జారి రైలు కిందకు వెళ్ళిపోయాను. ఎవరు కనబడలేదు ఎవరి మాట వినబడలేదు. రైలు గోడకు మధ్య పడిపోయాను. నా చేయి వదిలి పెట్టుట తెలిసింది. నా కుమార్తె అల్లుడు గట్టిగా ఏడుస్తున్నారు. ఆ నిమిషంలో నాకు జరిగిన సంఘటన అర్థం కాలేదు. మెళకువ వచ్చింది. దేవుడు రెండు చేతులలో ఒక చేయి నొక్కి పెట్టాయి. ఒక చేయి నా కండ్లు మూసాయి. రైలు ఆపారు, ఒక్క బోగి ఉంది అక్కడ రైలు ఆగింది. నేను ముక్కలయిపోయాను అనుకున్నారు. ఎలా తీయాలని ఆలోచించసాగారు.

నాపై ఉంచిన చేతులు వదిలాయి. నేను చూడగలిగాను. బ్రతికే ఉన్నదని అరిచారు. నేను బ్రతికే ఉన్నానా? పడిన సందులో నుండి ఎలా బయటికి వచ్చానో అర్థం కాలేదు. బోర్లా పడుకుని పట్టాల మీద పాకుతూ బయటికి వచ్చాను. నాకు గాయాలు కాలేదు. ఆ రైలును చూచి చాలా ఏడ్చాను. చెన్నై నుండి రాజమండ్రిలో జరిగిన సంఘటన ద్వారా మీటింగుకు వెళ్తున్న నన్ను దేవుడు బ్రతికించిన రీతిని బట్టి అందరు ఆశ్చర్యపడ్డారు. దేవుని చేతులు నాకు అడ్డు పెట్టి బ్రతికించాయని సాక్ష్యం చెప్పాను. ఏ మంచి లేని నన్ను దేవుడు బ్రతికించారు. ఎవరికి చెప్పాలని తలంచి నిద్ర రాలేదు. రెండు నెలలుగా బాధపడ్డాను.

షాలేము రాజుగారు ఫోనులో మాటలు వినిపించి సాక్ష్యం చెప్పండి అన్నారు. నా సాక్ష్యం చెప్పగా వారు దానిని యూటూబ్‌లో పెట్టారు. నా మీద నుండి రైలు పోవుట రెండు కళ్ళను చేతులతో కప్పి కాపాడుట కొన్ని లక్షల మంది ఆ సాక్ష్యం ద్వారా నమ్మలేక పోయారు. దైవజనుడు అబద్ధ సాక్ష్యం చెప్పారన్నారు. నేనే స్వయంగా రైలు కింద పడ్డాను. బ్రతికి బయటపడ్డాను, దేవుని హస్తం బ్రతికించింది. ప్రత్యక్ష్యంగా చూచిన కుమార్తె నా తల్లి సాక్ష్యం ద్వారా ఈ సాక్ష్యం వివరించుటను బట్టి దేవునిని స్తుతిస్తున్నాను.



**కుమార్తె మాటల్లో తల్లి సాక్ష్యం :** మేము మీటింగుకు ప్రయాణం చేయు సమయంలో స్టేషనులో టిఫిన్ చేసే సమయంలో నా తల్లి ఆగిన రైలులో వాష్‌రూమ్ వెళ్ళగా రైలు కదిలింది, దిగవద్దని అరిచాము. రైలులో ఎవరు లేరు. ఎక్కడికి వెళ్తుందో అని చూడగా ప్లాట్ ఫాం కిందకు వెళ్ళింది. చాలా భయం వేసింది. అమ్మ రైలు కింద పడినందున ఆమె శరీరం ముక్కలుగా అయిందని తలంచాము. దేవుడు అమ్మను సజీవంగా బ్రతికించారు. దేవునికి మహిమ కలుగును గాక. ఇతరులు దేవుని నిందించకుండ దేవుడు కాపాడాడు. దేవుడు చేసిన అద్భుతం బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించాము.

**అల్లుడు గారి మాటల్లో సాక్ష్యం :**

సువార్త కూటములకు చెన్నై వెళ్ళుచుండగా ఒక స్టేషనులో దిగి టిఫిన్ చేసే సమయంలో మా అత్తగారు ఆగి ఉన్న రైలును ఎక్కారు. మేము టిఫిన్ చేస్తున్నాము. అది కరెంటు రైలు గనుక వేగంగా కదిలింది. మమ్ములను దాటి వెళ్ళిన బోగిని చూచాము. దిగుటకు ప్రయత్నించి కిందకు పడిపోయారు. గట్టిగా గుండెలు బాదుకొని ఏడ్చుటకు ఆరంభించాము. రెండు హస్తాలతో దేవుడే ఆదుకున్నారు. ఏ గాయం తగలకుండ దేవుడు కాపాడారు. దేవునికే మహిమ కలుగును గాక ఆమెన్.



# 43. విగ్రహారాధన చేసే కుటుంబంలో జన్మించాను. నాన్న డాక్టరు బిజీగా ఉండేవారు. నేను డాక్టరు చదివే రోజులలో సీనియరు విశ్వాసి ద్వారా మందిరానికి వెళ్ళి రక్షణ పొందాను. బాప్తిస్మం పొందాను. ఆత్మల జాలరిగా దేవుని సేవిస్తున్నాను.

**సిస్టర్ తనూజ యం.బి.బియస్,**
**నెల్లూరు**
**ఫోను : 9440278239**

**యెహోవాయందు నమ్మికయుంచువారు నిత్యం కదలక సీయోను కొండవలె యుందురు. కీర్తనలు 125:1**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు తనూజ నేను విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా నాన్న పేరు పెంచలయ్య, తల్లి మాధవిగారు. నాన్న చిన్న పిల్లల డాక్టరు, ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో ఉద్యోగిగా ఉన్నారు. మేము హిందువుల ఇలవేల్పు పెంచలయ్య స్వామిని మ్రొక్కేవారము. నాన్నమ్మ, తాతయ్య, నాన్న అందరి పేర్లు పెంచలయ్య అని ఉండేవి. ఆ దేవుడు వరప్రసాదంగా మా నాన్న జన్మించారంటా. పూజలతో పాటు వాస్తుపై చాలా నమ్మకంతో ఉండేవారు. రాహు కాలాలు గమనించేవారు. నేను డాక్టరు కోర్సు చదువుతూ ఇంటికి వచ్చి వెళ్ళే సమయంలో 7.30కు రాహు కాలం వస్తుందనగా నా సూట్‌కేస్ బయట పెట్టేవారు నన్ను త్వరగా పంపేవారు. వాస్తు బాగ లేదని ఇల్లు పగుల గొట్టి మరలా కట్టేవారు. నాకు విగ్రహారాధన అలవాటయింది. పెంచలయ్య విగ్రహం లేదు రాయికి పాలతో పూజ చేసేవారు. పెంచలయ్య వెంకటేశ్వర స్వామి నుండి పడి శిల అయ్యారు అన్నారు. నాకు ఆయన దేవుడు ఎలా అవుతాడు అనే ఆలోచన వచ్చేది. నేను వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళినపుడు సరిగా చూడలేదు. జనాలు నెట్టేవారు. దేవుడికి ఇద్దరు భార్యలు ఉంటే దేవుడు మాదిరి ఎలా అవుతాడని ఆలోచించేదాన్ని. దగ్గరకు రానీయనిచో దేవుడు ఎలా అవుతాడు. నాన్న సామాన్యముగా ఉంటూ సాయిబాబను పూజించేవారు. నేను కూడ సాయిబాబను నమ్మి గురువారాలు పూజించేదాన్ని. సచరిత్ర 20 సార్లు చదివాను. మాంసాహారం మానేసాను. ప్రతి సంవత్సరం షిరిడి వెళ్ళేదాన్ని. న్యూమరాలజి చదివే నాకు 9 సంఖ్య కలిసి వస్తుందనేవారు. నా వారఫలాలు నమ్మేదానిని. నేను చాలా కోపిష్టిగా ఉండేదాన్ని. త్వరపడే మనసు ఉండేది. నాకు స్నేహితులు ఎక్కువగా ఉండేవారు. కొత్త సినిమా వస్తే చూడడానికి వెళ్ళేదానిని. బ్యూటి పట్ల చాలా శ్రద్ధ ఉండేది. డాక్టరు కోర్సు తిరుపతిలో చదివాను. నాన్న చాలా బిజిగా ఉండేవారు.

నాన్నతో మాట్లాడేది చాలా తక్కువ. రోగులతో నాన్న ఎక్కువగా గడిపేవారు. అన్న వివాహ సమయంలో ప్రైవేటు కాలేజిలో కౌన్సెలింగుకు వెళ్ళిన స్నేహితులు నన్ను సంప్రదించారు. నాతో కనిపెట్టే అమ్మాయి నన్ను ఆపింది. లోపలికి పిలిచారు. ఎన్నో కోర్సులు ఉన్నాయి. ఒక్కసారి నాన్న గారితో మాట్లాగలనా అన్నాను. నీ మనసుకు ఏది తోస్తే అది చేసుకో అన్నారు. అనాటమిలో మొదటి సంవత్సరం యం.బి.బియస్‌లో చేరాను. కర్నూలు కాలేజిలో చేరదలిచాను. నాన్న ఒకసారి కాలేజికి వెళ్ళి చూసి రమ్మన్నారు. పి.జి ఆసుపత్రికి వెళ్ళాను. నాకు తెలిసిన సీనియరు నన్ను ప్రోత్సహించింది. నేను సీనియరుతో సంప్రదించుటకు వెళ్ళాను. అందరు ప్రార్థనకు వెళ్ళారు నాకు ఇష్టం లేకపోయింది. క్రైస్తవులంటే ఇష్టం లేదు గాని సీనియరుతో అవసరం ఉంటుంది. వారు పాటలు పాడి, వాక్యం చదివి ప్రార్థన చేసేవారు. నాకు చాలా సందేహాలున్నాయి. నాకు ఇష్టంలేని సంగతి ఆమెకు చెప్పాలనిపించింది. క్రీస్తు సిలువ వేయబడిన వ్యక్తి దేవుడు ఎలా అవుతాడు ఆయనను రక్షించుకోలేడా అని అడిగాను. నరకం నుండి

మనలను తప్పించుటకు మనం పాపం చేసినందుకు మన కొరకు సిలువలో మరణించాడని తెలిపింది. ఆయన రక్తం ద్వారా మనకు పాప విమోచన రక్షణ కలుగుతుందని తెలిపింది. నా గదికి వెళ్ళాను. గదిలో ముస్లిం వనిత తన సాక్ష్యం తెలిపింది. నాకు బైబిలు ఇస్తాను అన్నది. ఎవరో బైబిలు ఇచ్చినందున కీర్తనలు చదువుకో అన్నది. నా సీనియర్ విశ్వాసి నన్ను ప్రార్థనకు పిలిచింది. నీ సందేహాలు దేవునికి తెలియచేయి జవాబు ఇచ్చే దేవునిని ప్రార్థన చేసుకో అని సలహా ఇచ్చింది. నా గది చేరాను కళ్ళు మూసుకోగానే నా పాపాలు అన్ని కనిపించాయి. అల్లరి చేసినది చూపారు, ప్రార్థన చేసే అమ్మాయిని కఠినంగా మాట్లాడింది చూపారు. నా పాపాలు అన్ని ఒప్పుకున్నాను. తిరిగి ఎలా జవాబు పొందాలని ఆమెను అడిగాను. ఆమె దేవునికి ప్రార్థన చేసుకో ఆయన జవాబు ఇస్తాడు అన్నది. గదిలో క్యాలెండరు చూడగా దేవుని వాక్యం ఉంది.

నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించు వారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను. యెహె 36:26

రక్షణ స్థిరతకు సంబందించిన వాక్యం అని తెలిపారు. హెబ్రోను సహవాసంలో మంచి వాక్యం నెహెమ్యా గారు చెప్తారని సలహా ఇచ్చింది. నాకు ఆత్మీయంగా పునాది అక్కడనే పడింది. బాప్తిస్మం కొరకు సిద్ధపాటు కావాలని తెలిపారు. ఒక శుక్రవారం మా బాసు కూడ మారిపోయారు. ఒక స్త్రీ వచ్చారు. ఆదివారం కాలేజిలో పని ఇచ్చారు. నాకు బాప్తిస్మం ఉందని చెప్తే ఒప్పుకోలేదు. ఈ వ్యతిరేకత కొరకు మోకరించి ప్రార్థన చేసాను. నన్ను బాప్తిస్మంకు వెళ్ళమని తెలిపారు. నా ప్రార్థనకు జవాబు లభించింది. గతంలో పూజ గదిలో సాయిబాబ విగ్రహానికి పూజ చేసేదాన్ని నా చెల్లి నా దగ్గరకు వచ్చి నా విశ్వాసాన్ని నమ్మింది. నేను మా చెల్లి



ఇద్దరం క్రీస్తును విశ్వసించిన తరువాత ఇంటికి వెళ్ళాము. మా నమ్మకం గురించి ఇంట్లో అర్థమయింది. సీయోను గీతాలు పాటలు పాడి ప్రార్థన చేసుకునేవారం. నాన్న ఇంట్లో లేని సమయంలో ప్రార్థన చేసుకునేవారం. నాన్నమ్మ నమ్మకంలో పెంచల స్వామి ఆగ్రహము వల్ల వంట గది కాలింది. పని అమ్మాయికి కొద్దిగా కాలింది. పని మనిషి నాన్నమ్మ మా దగ్గరకు వచ్చి సువార్త విని క్రీస్తును నమ్మారు. మా మేడం నాకు చెప్పినదేమనగా మీ బంధువులు, ఇరుగు పొరుగువారి రక్షణ కొరకు ప్రార్థన చేయాలని తెలిపింది. ప్రభువు వాగ్ధానమిచ్చారు. నాన్నమ్మకు స్వరంతో తట్టి, లేపి మీ దగ్గరకు నడిపించారన్నది. క్రీస్తు సంకల్పంలో నాన్నమ్మ పని మనిషి రక్షణ సువార్త విని నమ్మారు. ఎవరు నశించి నరకానికి వెళ్లకూడదు అనేది దేవుని చిత్తం. అందుకు వారు ప్రభువైన యేసు నందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటివారును రక్షణ పొందుదురని చెప్పిన వాక్యం బట్టి నా పట్ల నిజమయింది.

నేను పట్టుదలతో స్వకీయుల రక్షణ కొరకు ప్రార్థించగా, ఇంట్లో పూజలు ఎక్కువయ్యాయి. అనుమానం కలిగి అసాధ్యమనుకున్నాను 2 పేతురు 3:9 అందరు మారుమనసు పొందాలని దేవుడు దీర్ఘశాంతం కలిగి యున్నాడు. దేవుడు వాగ్ధానమిచ్చాడు నెరవేరుస్తాడని నమ్మాను. ఒక కల వచ్చింది నా ముందు బస్సు దిగగానే సమాధి పెట్టెలో తెల్లగా ఉన్న క్లాత్ తొలగిపోయింది. నాన్న కనిపించగా ఏడ్చాను. వెంటనే లేచాను. ప్రభువా వాగ్ధానమిచ్చావు నాన్న చనిపోతే రక్షణ లేదు కదా అని ప్రార్థన చేసాను. నేను వెళ్లవలసి కాన్ఫరెన్సుకు కారు మాట్లాడాను. ఏదో ఒకటి తిన్నాను నా వస్తువులు లేవు అని తెలిపారు. నాన్న లేచారు గనుక బ్రతుకుతారు అని నమ్మదగిన దేవుడని నమ్మాను. నాలో బలహీనతలు ఒక్కొక్కటి సరి చేసుకొనుటకు ఆరంభించాను. ఆనందంగా విశ్వాసంలో కొనసాగుతున్నాను. మాకు తెలిసిన ఆంటీ కర్మెలు ప్రార్థనా మందిరానికి వెళ్ళేది. నన్ను చెల్లిని ఆహ్వానించింది. నాకు దేవుడు ఇచ్చిన వాగ్ధానాలు చార్టు రాసి గోడకు

తగిలించాను. నాన్న ఆ పేపర్లు చింపేసారు. నా దేవుని నీవు నమ్మాలని నాన్నమ్మతో కోపపడ్డారట. నా కొడుకుతో ఉండాలి ప్రార్థనలకు రాలేను అన్నారు. మేము నెల్లూరు మీటింగులకు వెళ్ళాము. క్రొత్త సంవత్సరంలో వాగ్ధానాలిస్తారు. నేను చెల్లి కర్మెలు చర్చికి వెళ్ళగా దైవజనుని వాక్యంలో నీ క్రియలను నేనెరుగుదును. ప్రక 3:8 దేవుడు తెరచిన ద్వారాన్ని ఎవరు మూయలేరని నమ్మాను. ఇంటి దగ్గర నాన్నమ్మ బలపడ్డారు. నాన్నమ్మ చెల్లితో కూడికలకు వెళ్లి బాప్తిస్మం తీసుకున్నారు. నాన్నమ్మ గతంలో బలహీనంగా ఉండేది ప్రార్థన చేసుకొనగా స్వస్థత లభించింది. మందిరంలో మెట్టు ఎక్కగలిగారు. దేవునిని ఎరుగక ముందు వేషదారణ జీవితం సినిమాలు చూచే జీవితం కోపం అన్ని తగ్గి పోయాయి. అందరిని క్షమించుట నేర్చుకున్నాను. సినిమాలు చూచే ఆశ పోయింది. నా బలహీనతలన్నీ చూపించారు. ప్రతి ఒక్కరి కోసం ప్రార్థించుట నేర్పించారు.

మందిరంలో ప్రార్థన అవసరత కొరకు రాసుకొని ప్రార్థన చేసేదాన్ని. ఆటో డ్రైవరుకు కూడ వాక్యం చెప్పేదాన్ని. దేవుడు నాతో మాట్లాడారు అతనికి వాక్యం సువార్త చెప్పమని అలాగే చెప్పాను. నా గమ్యం గురించి నాకు దేవుడు తెలిపారు. క్రైస్తవ్యం మతం కాదు దేవుని రాజ్యానికి మార్గం అని పరిశుద్ధ గ్రంథం వివరంగా తెలుపుతుంది. ఉపవాసం చేయుట మంచిదని తోటి విశ్వాసులు తెలుపగా అర్థం కాలేదు. మా సీనియరు మేడమ్‌ను అడుగాలనుకున్నాను.

ఆమె దగ్గరున్న పుస్తకంలో ఉపవాసం గురించిన వివరాలు చదివి తెలుసు కున్నాను. దేవుని చిత్తం కనుగొనుట అవసరం అని తెలిసింది. ఆత్మీయతలో వెనుకకు మళ్ళినపుడు దేవుడు సరిచేసేవాడు. విమాన ప్రయాణంలో కొన్ని నియమాలుంటాయి. లగేజికి పరిమితం ఉంటుంది. అవసరమున్నవి తీసుకొని వెళ్తాము. అలాగే దేవుని గమ్యం చేరుకోవడానికి కొన్ని వదులుకోవాలి. నా కుటుంబంలో అందరు రక్షణ పొందాలని ప్రార్థన చేయండి. క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షించి నూతన మార్గంలో నడిపించింది. దేవునికే స్తుతి మహిమ కలుగును గాక, మా కొరకు ప్రార్థన చేయండి ఆమెన్.



# 44. పెంచలయ్య దేవుని పూజిస్తూ పూజలు చేసే కుటుంబంలో జన్మించాను. క్రైస్తవులను ద్వేషించాను. గొప్పగా చదివి డాక్టరయ్యాను. నా కుమార్తె స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మి రక్షణ పొంది సాక్షిగా జీవిస్తున్నాను.

**డాక్టర్ పెంచలయ్య గారు**
**చిన్న పిల్లల వైద్యులు**
**నెల్లూరు**
**ఫోను : 9440278239**

**నీ ఆవరణములలో నివసించునట్లు నీవు ఏర్పరచుకొని చేర్చుకొనువాడు ధన్యుడు నీ పరిశుద్ధాలయముచేత నీ మందిరములోని మేలుచేత మేము తృప్తిపొందెదము. కీర్తనలు 65:4**

## 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు పెంచలయ్య. నెల్లూరు జిల్లాలో పదునుకూరు మండలంలో ఒక చిన్న గ్రామం. నేను బాగా చదివి పిల్లల డాక్టరుగా ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో ఉద్యోగిగా ఉన్నాను. నేను విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా నాన్న పేరు పెంచలయ్య, తల్లి పెంచలమ్మ. మేము పెంచలయ్య స్వామిని మ్రొక్కేవారము. ఆ దేవుడు వర ప్రసాదంగా నేను జన్మించానని నమ్ముతారు. పూజలతో పాటు వాస్తుపై చాలా నమ్మకంతో ఉండేవారు. రాహు కాలాలు గమనించేవారు. మాది సామాన్య కుటుంబం, మా తల్లిదండ్రులు హిందూ సాంప్రదాయంలో ఉండేవారు. అందరు ఎక్కువగా చదువుకోలేదు. నేను ప్రథమ సంతానము. నాకు ఇద్దరు చెల్లులు ఉన్నారు. నేను క్రైస్తవులను బాగా ద్వేషించేవాడిని. మా ప్రాంతంలో వారంటే తక్కువ కులం వారని ఏదో ఆశపెట్టి వారిని

మతంలో చేర్చుకుంటారని భ్రమలో ఉండేవాడిని. మా వీధిలో క్రైస్తవ పాటలు పాడేవారు. చాలా కొద్ది కుటుంబాలు ఉండేవి, వారితో కలిసేవారం కాదు. మా గ్రామంలో 5వ తరగతి వరకు చదివి పక్క గ్రామంలో 10 వ తరగతి పూర్తి చేసాను. నెల్లూరులో ఇంటర్ చదవి మొదటి ప్రత్నంలో 1972లో తిరుపతిలో మెడికల్‌లో సీటు సంపాదించి డాక్టరునయ్యాను. పి.జి. కోర్సు పూర్తి చేసాను. చిన్న పిల్లల డాక్టరుగా జిప్‌మర్ అనే కాలేజిలో యం.డి. చేసాను. ఆ తరువాత సేవా భారంతో నెల్లూరులో బాప్టిస్టు క్రైస్తవ ఆసుపత్రిలో కొంత కాలం 200 రూపాయల జీతంతో తల్లిదండ్రులను, చెల్లెలను, పిల్లలను పోషించేవాడిని. ప్రైవేటు ఆసుపత్రి పెట్టడానికి ఆర్థిక స్తోమత లేదు. అనుకోని రీతిగా బ్యాంకు మేనెజరు బిడ్డలకు వైద్యం చేయగా ఆయన ప్రోత్సాహంతో ప్రైవేటు ఆసుపత్రి నర్సింగ్ హోము పెట్టమని సలహా ఇచ్చారు.

డాక్టరు వృత్తిలో ఏకాగ్రత, బాధ్యత, ప్రజాసేవ దృక్పథం ఉండుట వలన వెంటనే ఇల్లు అద్దెకు తీసుకొని, నర్సింగు హోము ఆరంభించాను. 1900 అద్దె కట్టవలసి వచ్చింది. నేను ప్రాక్టీసు ఆరంభించాను. నా పనితనం వలన చిన్న పిల్లల డాక్టరుగా జిల్లాలో మంచి గుర్తింపు లభించింది. జిల్లాలో మంచి పేరు గడించాను. తెలుగు దేశం తరపున రాజకీయాలలో ఉండాలని కృషి చేసాను. డబ్బు వెచ్చించి యన్.టి. రామారావుగారు అడిగినందున మూడు సంవత్సరాలు పని చేసాను. వారు చెప్పిన ఫలితాలు రానందున చాలా నష్టపోయాను. 1993 నుండి సాయిబాబ భక్తుడనయ్యాను. అందరినీ అక్కడికి తీసుకొని వెళ్ళేవాడిని. పుస్తకాలు చదివి అందరికి పంచేవాడిని. నవగ్రహ పూజలు చేసేవాడిని. నవంబరులో గుండె ఆపరేషను జరిగింది. అనుభవం ద్వారా ఆస్ట్రాలజి 30 మందిని దర్శించి 3 లక్షలు ఖర్చు పెట్టాను. గతంలో నర్సింగు హోము, పొలాలు, ఇల్లు సంపాదించాను గాని రాజకీయాల వల్ల చాలా నష్టపోయాను. ఆస్తులు, పొలాలు ఖర్చయ్యాయి. చివరకు నర్సింగు హోము అమ్మి అప్పులు తీర్చాను. 1996లో కడుపు



నొప్పి వచ్చింది, 16 రోజులు ఆసుపత్రిలో ఉన్నాను. పెంక్రియాస్ ఇన్‌ఫెక్షన్ అన్నారు. కాస్త కోలుకున్న తరువాత 2007లో బైపాస్ ఆపరేషను జరిగింది. తరువాత బలహీనుడనాయ్యను. తిరిగి మరలా డాక్టరుగా పని ఆరంభించి సిరియస్ కేసులు కాక న్యాయంగా వైద్యం చేస్తూ ఎంత సొమ్ము ఇచ్చినా స్వీకరించేవాడిని. వారిని స్వస్థపరచుట నా ధ్యేయం.

**క్రీస్తును కనుగొనుట:**

నా ప్రథమ పుత్రిక డాక్టరు కోర్సు చదివే రోజుల్లో క్రీస్తును నమ్మిన విశ్వాసి ద్వారా క్రీస్తును నమ్మింది. ఆ తరువాత ఆమె ద్వారా మా తల్లి, నా చిన్న కూతురు క్రీస్తును నమ్మారు. వారు చర్చికి వెళ్ళగా వారి గదిలో బైబిలు కాగితాలు చించి చాలా కోపగించుకున్నాను. క్రీస్తును గురించి అవగాహన లేనందున వారిని బెదిరించి వ్యతిరేకించిననూ, నా కూతుళ్ళు మా అమ్మ కలిసి పాటలు పాడి, వాక్యం చదివి ప్రార్థన చేసుకునేవారు. నన్ను ఎదిరించుటను బట్టి వారికి భక్తి ఎక్కువైందని అర్థమయింది. నేను టి.వి. చూస్తుండగా సతీష్ కుమార్ గారి వాక్యం విన్నాను. మా పెద్దమ్మాయి నాకు ఇష్టం లేకపోయినా క్రైస్తవ విశ్వాసిని కోరుకున్నది. క్రైస్తవ వివాహం గురించి ఎవరికి చెప్పలేక ఇష్టం లేని వివాహం చేసాను. తరువాత రెండవ అమ్మాయికి క్రైస్తవ వివాహం చేసాను.

అంతలో మాతల్లి మరణించింది. మా అమ్మకు హిందూ సాంప్రదాయం ప్రకారం కర్మ చేసాను. కారు పార్కింగు దగ్గర పాస్టరును పిలిచి సమాధి కార్యక్రమం చేసాము. నేను అపుడపుడు క్రైస్తవ సందేశాలు వినేవాడిని. 2018 నారాయణ ఆసుపత్రిలో వసతి క్వార్టరు ఇచ్చారు. రోజుకు 5గంటలు వాక్యం వినేవాడిని. 2018 జూలై నాటికి 500 సందేశాలు విన్నాను. సందేశాలలో క్రీస్తును నమ్మావా, నరకం తప్పించుకో అని, యేసును నమ్మి రక్షణ పొందు అని చెప్పేవారు. దేవుడు మాట్లాడుతాడని నా కుమార్తె తెలిపింది. 2018 జూలై 12 తేదినా పంచాంగం తెలుసు

ముహూర్తాలు సరిచేయగలను. ఆ రోజు అమావాస్య మంచి రోజు కాదు, నేను మారుమనసు పొందాలా, లేదా? అనే సమస్యను ఎదుర్కొన్నాను. మీరు మారు మనసు పొంది ఇంటి వారిని రక్షించుకోవాలని తెలిపారు. నిజమైన దేవుని నమ్మాలని భార్యతో చెప్పాను. వెంటనే సమ్మతించింది. రోజు ఒక గంట వాక్యం వినేవాడిని, ఆదివారం చర్చికి ఎందుకు వెళ్ళాలని తలంచేవాడిని. వాక్యం ద్వారా దేవుడు మాట్లాడారు. ప్రతి ఆదివారం తప్పకుండా మందిరానికి వెళ్ళాలని తెలిపారు.

నా తల్లి నా కొరకు ప్రార్థన చేసింది. నా బిడ్డలు, తల్లి ప్రార్థన వలన 7 సంవత్సరాల తరువాత ఎవరు చెప్పనప్పటికీ క్రీస్తును అన్వేషించి నమ్మాను. కొడుకు కోడలు దూరంగా నివసించేవారు. శత్రువును ప్రేమించడం నేర్చుకున్నాను. విశ్వాసికి బాప్తిస్మం అవసరమని తెలిపారు. ఆ రోజుల్లో ఆసుపత్రివారు డబ్బు పెంచి చిత్తూరులో హెడ్ మాస్టరుగా దేవుడు సిద్ధపరిచారు. మంచి జీతం సదుపాయాలిచ్చారు. దేవుని నమ్మిన వారికి గొప్ప దీవెనలు కలుగునని దేవుడు చూపారు. 2018 డిసెంబరులో రక్షణ పొంది నీటి బాప్తిస్మం తీసుకున్నాను. నేను నెల్లూరు నుండి వచ్చాను దేవుడు గొప్ప స్థానంలో ఉంచారు. దేవుడు నాకు గొప్ప మేలులు చేసాడు. నెల్లూరులో ఉంటే క్రైస్తవుడిగా ఎదిగేవాడిని కాదు. చిత్తూరులో అనేక మందికి సాక్ష్యం తెలిపాను. 3 సంవత్సరాలలో దేవుడు దీవించారు. నా ద్వారా పరిచర్య చేయించుకుంటున్నాడు. నా సాక్ష్యం యూటూబ్ ద్వారా వివరించమని సలహా ఇచ్చారు.

భానుప్రకాష్ గారు సేకరించిన సాక్ష్యాలు విన్నాను. ఆయన మీటింగులో రికార్డు చేయగలను అన్నారు. నాకు చేసిన అద్భుతాలలో రికార్డింగు కూడ ఒక అద్భుతంగా భావిస్తాను. నేను క్రైస్తవుడుగా మారుటకు కారణం, పెంచలయ్యను ప్రేమించి, పూజించగా నా కుమార్తె, అమ్మ సువార్త విని విశ్వాసులుగా మారిపోయారు. స్వర్గం నరకం గురించి ఆలోచించే



స్పష్టత లేదు. బైబిలులో సరైన సత్యాలున్నాయి. పూజలకై గతంలో లక్షలు ఖర్చు చేసాను. క్రీస్తును నమ్మడానికి పైసా ఖర్చు లేకుండ ఉచితంగా రక్షణ పొందగలమని నమ్మాను. విశ్వాసికి శ్రమలలో తట్టుకునే శక్తిని ఇవ్వగలరని నమ్మాను. నా భార్య వ్యాధికి గురైనపుడు దేవుడు స్వస్థపరిచాడు. ధైర్యం ప్రభువిచ్చారు. సమస్యలలో మనం ప్రార్థించగా దేవుడు జవాబిస్తాడు. సమస్యలలో మంచి ఆలోచనలు ఇస్తాడు. రక్షణ పొందిన తరువాత నన్ను పరిశుద్ధాత్మ దేవుడు నడిపిస్తున్నాడు.

నా డిగ్రీ సర్టిఫికెట్లు ఉన్న సంచి పోయింది. దైవజనులు ప్రార్థన చేయగా సి.సి. కెమెరాలలో చూచినా కనిపించలేదు. ఆఫీసులో బల్ల కింద పడిఉండగా పనివాడు చూచి తెచ్చాడు. ఆ రోజు అధికారులకు పంపకపోతే జైలుకు వెళ్ల వలసి వచ్చేది. నాకు కలిగిన శ్రమలు, శోధనలు, బాధలు, అనారోగ్యాలలో దేవుడు అద్భుతంగా సహాయం చేసాడు. సంతోషం కలిగించే వారు. డాక్టరుగా అనేకులకు ఆరోగ్యం ప్రసాదించేవాడిని.

అందరు దేవుని సృష్టియే, ఎవరైతే జ్ఞానవంతుడను అనుకుంటారో వారికి జ్ఞానం లేదని గ్రహించాలి. ఆసుపత్రిలో నా సాక్ష్యం తెలియచేయాలని ఆశ కలిగి ఉన్నాను. అడ్డంకులను అధిగమించి సేవలో కొనసాగిపోయే వాడిని. విశ్వాస జీవితం ముళ్ళ బాట నడవాలి తప్పదు. నేను వాక్యం విని మారాను. చాలా మందికి బైబిల్లు పంచాను. ఆసుపత్రిలో విజయం దేవుడిచ్చాడు. దేవుని హస్తం నన్ను నడిపించింది. 39 సంవత్సరాలు డాక్టరు వృత్తి చేసాను. నేను 1955లో క్రైస్తవ డాక్టరు ద్వారా పుట్టాను. నా రూమ్‌మెట్ క్రైస్తవుడు. దేవుడు నన్ను అక్కడకు నడిపించాడు. నేను మా ఊరిలో ఒక వ్యక్తికి రోగం కుదిర్చి నా సాక్ష్యం వివరించాను. రక్షణ పొంది సాక్షిగా మారాడు. అతను చిన్న సంఘం ఆరంభించాడు. బాల్యంలో మా ఊరిలో నడిపించు నానావా నడిసంద్రమున దేవా, పరిశుద్ధ పరిశుద్ధ అనే పాటలు

వినేవాడిని. తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడను అని దేవుని వాక్యం సెలవిస్తుంది. మొదటిగా క్రైస్తవ ఆసుపత్రిలో పని చేయుటకు దేవుడే నడిపించాడు. ప్రతి ఒక్కరిని దేవుడు పిలుస్తాడు. ఆయన మాట విన్నపుడు మేలులు చేస్తాడు. దీన స్థితిలో నుండి డాక్టరుగా ఉన్నత స్థానానికి ఎదిగించారు. మా ఊరిలో చర్చి కట్టాలని ఆశ ఉండేది.

మా స్థలం ఉన్న దగ్గర డబ్బు పంపాను. మంచి మందిరముగా నిర్మించ దలిచారు. 200 –300 మంది వస్తారు. నా సహకారం పూర్తిగా అందిస్తున్నాను. ఆ ప్రాంతంలో నా సాక్ష్యం చెప్పుటకు ఆనందిస్తున్నాను. ఎవరైనా, ఎలాంటి స్థితిలో ఉన్నా, దేవుని కృప లేకుండ జీవించలేరు. మన హృదయంలో క్రీస్తును స్వీకరించాలి. రక్షణ పొంది, నీటి బాప్తిస్మం తీసుకొని జీవించాలి. మారుమనసు అనుభవం మీకు ఉందా? యేసును నమ్మితే మీ కుటుంబాలు రక్షణ పొందుతాయి. బలవంతం లేదు. నమ్మితే పరలోకం. నమ్మకపోతే నరకం అని తెలుసుకో. క్రీస్తును నమ్మి గొప్ప దీవెనలు పొందాలని కోరుచున్నాను. కృపా సమాధానములు మీకు లభించును గాక. ఆమెన్ !



## 45. విగ్రహారధన, జాతకాలు చూచుట మా కుటుంబంలో ప్రాముఖ్యంగా జీవించాము. అమ్మ ఇల్లు విడిచి పోవుటకు కారణం క్రీస్తును నమ్ముట, నాన్న తాగుడుకు బానిసగుట వల్ల అతి పేదరికం అనుభవిస్తూ అడుక్కునే స్థితిలో దొంగలుగా జైలు పాలయ్యాము. ఒక పోలీసు విశ్వాసి ద్వారా సువార్త విని రక్షణ పొంది సేవలో ఉన్నాను.

పాస్టర్ జోషి గారు
ఉయ్యూరు
ల్యాంపు మినిస్ట్రి
ఫోను : 9948087049

**నీ పరిశుద్ధాలయముచేత నీ మందిరములోని మేలుచేత మేము తృప్తిపొందెదము. కీర్తనలు 65:4**

### 1. పరిచయం:



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు జోషి. చెల్లపల్లి రామానగరం జిల్లాలో నేను విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. జాతకాలు చూచుట, అంత్రాలు కట్టుట, మా నాన్న చేసేవారు. యేసు క్రీస్తు వేరే కులానికి, మతానికి చెందినవారని తలంచేవారము. శివపూజ చేసేవారం. త్రాగుడు అలవాటుగా ఉండేది. కఠిన పేదరికంలో జీవించాము. మా అమ్మది ఉయ్యూరు దగ్గర మంటాడ గ్రామం, ఆ ఊరిలో క్రీస్తు సువార్త సభలకు వెళ్ళి రక్షణ పొంది విశ్వాసిగా మారింది. మా ఇంటికి వచ్చాక ఆదివారం చర్చికి వెళ్ళుటకు ఆశపడింది. అమ్మ క్రీస్తును నమ్మిందని కుల పెద్దలు నీ భార్య మనకు నచ్చని దేవుని నమ్మింది గనుక మార్చుకో అన్నారు. నీవు క్రీస్తును నమ్మితే విడాకులు కావాలన్నాడు మా తండ్రి. మా అమ్మతో

దేవుడు మాట్లాడడని తెలిపింది. నాన్న చాలా బాధించినా ఓర్చుకున్నది. శివాలయంలో మేము పూజ చేసిన తరువాత వేరే వాళ్ళు పూజ చేసేవారు. వేరే ఇంట్లో మంచి నీళ్ళు కూడ తాగేవారం కాదు. అలా చేస్తే జరిమాన వేసేవారు. నా తల్లి జవాబుగా క్రీస్తును వదలను నీవు అవసరం లేదని తెలిపింది. మా కులాచారం ఒక పుల్ల విరిస్తే విడాకులు జరిగినట్లే. ఆ విధంగా మా అమ్మ క్రీస్తు కొరకు అన్నీ వదిలి అమ్మమ్మ గారింటికి వెళ్ళింది. నాన్న చాలా వివాహాలు చేసుకొని తాగుడుకు బానిస అయినందున ఊపిరితిత్తులు పాడయ్యాయి, మంచం మీద పడ్డాడు.

మమ్ములను పోషించే స్థితి లేదు, ఆకలి బాధ తట్టుకోలేక నాన్న అన్నం కావాలని ఏడ్చేవారం. నన్ను మా అన్నను దగ్గరకు తీసుకొని ఏడ్చేవారు. అన్నయ్య నేను కలిసి అడుక్కోవడానికి బజారులో నిలిచాము. దున్నపోతుల్లా బాగానే ఉన్నారు కదా! పని చేసుకొని బ్రతకండి అనేవారు. కొందరు ప్రేమతో పెట్టేవారు. గేదెల దగ్గర పెండ ఎత్తమనేవారు. కడుపు నిండా నీరు త్రాగేవారం. రాములవారి గుడి దగ్గర సినిమాలు చూచేవారం. బాలకృష్ణ దొంగతనం చేయుట చూచి దురాలోచన కలిగి దొంగలుగా మారాము. సారా పాకెట్లు తాగి నాన్నకు, స్నేహితులకు ఇచ్చేవారం.

తలుపులు పగులగొట్టి డబ్బులు, బంగారం దోచుకునేవారం. ఎలక్షన్స్ సమయంలో జెండా పట్టుకొని తిరిగితే అన్నం పెట్టి, డబ్బులు ఇచ్చేవారు. రౌడీలతో పరిచయం ఏర్పడింది, చల్లాపల్లిలో 17 మందిని చంపిన పెద్దబాబు ఉండేవాడు. వారితో జతచేసి మమ్ములను పంపేవారు. కొందరిని గొడవలలో కొట్టవలసి వచ్చేది. కొన్ని సార్లు జైలుకు పరిమితం చేసేవారు. ఆకలి బాధ కలిగి దొంగతనం చేయగా పట్టుబడ్డాము, మమ్ములను నాన్న దగ్గరకు తీసుకొని వచ్చి గద్దించారు. నాన్న బాధపడి జాతకాల విద్య నేర్పించారు. ఎవరు జాతకాలు చూపించుకోలేదు. ఇంటి



పక్కన ఒక అక్క క్రీస్తును నమ్మింది. చర్చి నిర్మాణమునకు రసీదు బుక్కు ద్వారా డబ్బులు అడిగి వాడుకునేవారం. దేవుని పేరట మోసం చేస్తే ఆయన ఉగ్రత తప్పించుకోలేరని హెచ్చరించింది. హైని హాస్టలు వారు అనాథలను ఆదరిస్తారు అక్కడికి వెళ్లమన్నారు. ఆ పేరు చెప్పి చందాలు పోగు చేసేవారం, హైని గారికి ఈ విషయాలు తెలియగా, ఒక వ్యక్తి వచ్చి అన్నను, నన్ను కొట్టి బందరు హైని స్కూలులో రూములో కట్టి ఉంచారు. చాలా కొట్టారు మా స్కూలు పేరు చెడగొడుతున్నారని బాధించారు. ఇద్దరము ఏడ్చి చనిపోవాలని తలంచాము. బల్లిని తిని చనిపోవాలనుకున్నాము. నిత్యం పూజలు చేసే దేవుళ్ళను మొక్కాము. బందరు జిల్లా కోర్టుకు అప్పగించగా 7 సంవత్సరాలు జైలులో వేసారు. దొంగ కేసులన్ని మాపై మోపారు. రాజమండ్రికి పంపదలచి బేడిలు వేసారు. చల్లపల్లి జైలులో పోలిసు మమ్ములను గమనించి మా బంధువులను పిలిచారు. వారు తెలియదని తప్పించుకుని వెళ్లారు.

క్రీస్తును నమ్ముకో బాబు అని మాకు  పోలీసు అన్న తెలిపారు. నశించిన మనలను రక్షించడానికి క్రీస్తు వచ్చారు. రాత్రి ప్రార్థన చేసుకోండి అని తెలిపారు. మరొక పోలీసు రక్తం వచ్చేటట్లు కొట్టారు. చేతులపై బల్ల పెట్టి దానిపై 6 మంది కూర్చునేవారు. తల పగిలి రక్తం కారేది. ఏడ్చి కింద పడిపోయాము. రాత్రి అవనిగడ్డ సబ్ జైలులో వేసారు. గదిలో గండు చీమలు కుట్టాయి, రాత్రి చనిపోతానని అర్థమయింది. యేసయ్య నన్ను బ్రతికించు నీ కోసం జీవిస్తాను అని ప్రార్థన చేసాను. ఆ చీకట్లో వెలుగుగా క్రీస్తు నాకు దర్శనమిచ్చారు. నా కుమారుడా భయపడవద్దు! నశించిన దానిని వెదకి రక్షించడానికి వచ్చాను అన్నారు. అయ్యా! నీవు నన్ను విడిపించగలవా? రక్షించగలవా? అని అడిగాను. 21 రోజులలో నిన్ను విడిపించగలనని తెలిపారు. నా శరీరంలో లేచి కూర్చునే శక్తి వచ్చింది. నన్ను అన్నయ్యను జడ్జిగారి దగ్గరకు తీసుకెళ్లారు, సంతకాలు పెట్టాము.

రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపదలిచారు. నేను ఏడ్చుచుండగా మా బంధువులు వచ్చి. మీ దేవుడు మాతో మాట్లాడారు. మిమ్ములను విడిపించమని తెలిపారు అని చెప్పి విడిపించారు. నా స్నేహితులంతా తప్పించుకున్నారు. మేము దొంగలమని స్మశానం దగ్గర పాక వేసుకొని జీవించాము. నాన్నను కూడ తీసుకొని వెళ్ళాము. మమ్ములను లేపి పొమ్మన్నారు. మా బాబాయి కుమార్తె ఓణి ఫంక్షన్‌కు అన్నం తినాలని వెళ్ళాము. మమ్ములను లేపి వెళ్ళగొట్టారు. తిని వేసిన విస్తర్లలో ఉన్న అన్నం తినేవారము. నాకు కిడ్నీల వల్ల బాధ కలిగి ఏడ్చేవాడిని. ప్రభువు మా తల్లితో మాట్లాడి, నీ బిడ్డల దగ్గరకు వెళ్ళమని చెప్పారట. శరీరంలో నీరు వచ్చింది. ఉయ్యూరు ఆసుపత్రికి వెళ్లగా మేము చేయలేము. నాగార్జున ఆసుపత్రికి వెళ్లండి అన్నారు. నా దగ్గరకు ఒక నర్సు వచ్చి ప్రభువును ప్రార్థించమన్నది. నేను పడకపై ఉండి ప్రార్థన చేసాను. ఒక దర్శనం చూపారు మా తల్లితో చెప్పాను.

రక్షింపనేరక యుండునట్లు నా హస్తము కురచ కాలేదు. యెషయా 59:1

అమ్మ వెళ్ళే మందిరానికి నన్ను తీసుకొని వెళ్ళింది. నా నోటి నుండి రక్తం పడి వాసన రాగా ఎందుకు మరణావస్థలో ఉన్నవాడిని తెచ్చావు అన్నారు. దైవజనులైన దావీదుగారు ప్రేమతో నీ పాపములు ఒప్పుకో. దేవుడు నిన్ను రక్షించగలడని తెలిపారు. వెంటనే మోకరించి నా పాపాలన్ని గుర్తుకు రాగ క్షమించమని పశ్చాత్తాప ప్రార్థన చేసాను. ఒక దర్శనంలో పుల్లలు మోపు తీసుకొని వెళ్తుండగా మోయలేక కింద పడేసాను. ఒక వ్యక్తి తగలబెట్టారు. మూడు మూటలు మోస్తూ అగాధ జలములలో పడేసారు.

డాక్టర్లను చేరి పరీక్షలు చేయించగా ఏడాక్టరు ఆపరేషను చేయాలన్నారో ఆయన అవసరం లేదన్నారు. ఆరోగ్యంగా ఉన్నావు అన్నారు, ఏ వైద్యం చేయించుకున్నావని అడిగారు. నా రక్షకుడు క్రీస్తు నన్ను స్వస్థపరిచారని



తెలిపాను. క్రీస్తు సజీవుడని సాక్ష్యం తెలిపాను. వ్యాపారం చేయమని ప్రభువు తెలిపారు. సేవ చేయమన్నారు కాని నాకు చదువు రాదు, ఏ వాక్యం ఎక్కడ ఉండో తెలియదు. నేను ఏ రీతిగా ప్రభువు సేవ చేయగలనని ప్రార్థించాను. నాకు విశ్వాసితో వివాహం జరిపించారు. ముగ్గురు బిడ్డలను బహుమానంగా ఇచ్చారు. గతంలో తాయత్తు కట్టుకోవాలని చెప్పిన నేను నా జీవితాన్ని ప్రభువు మార్చారు. నేను ఆకలితో అడుక్కునే ప్రాంతంలో అందరికి ఆకలి తీర్చే కృపనిచ్చారు. సంవత్సరానికి 200 మంది పేదలకు వస్త్రములనిచ్చే స్థితిని ఇచ్చారు. నన్ను కొట్టిన యస్సై గారు నా సాక్ష్యం విని నీపై తప్పుడు కేసులు పెట్టాను అని మోకరించి ప్రార్థించమని అడిగారు.

నన్ను అందరి ముందు బాధించిన పాస్టరుగారు సభలలో సాక్ష్యం చెప్పించి గౌరవించారు. నన్ను ఘనపర్చువారిని ఘనపరుస్తాను అన్న మాట నెరవేరింది. నా తల్లి కన్నీటి ప్రార్థన చేసినందున మేము రక్షింపబడ్డాము. నా తండ్రి తాగుడు వల్ల దొంగలమయ్యాము. జైలుపాలయ్యాము. తాగుడు వ్యసనాలకు బానిస కావద్దని మిమ్ములను వేడుకుంటున్నాను. తల్లిదండ్రులను గౌరవించండి. గుడివాడ దగ్గర గుడ్లవల్లేరులో దేవుని పరిచర్య కొనసాగిస్తున్నాను. హనుమాన్ జంక్షన్ మరి కొన్ని ప్రాంతాలలో వాక్యం సాక్ష్యం చెప్పాను. వాక్యం చెప్పుట ప్రభువు నేర్పిస్తున్నారు. ఈ విధంగా నన్ను రక్షించి బలపరుస్తున్నాడు. పెంట కుప్ప మీద నుండి లేవనెత్తాడు. మా సేవ కొరకు ప్రార్థన చేయండి. మందిర నిర్మాణం కొరకు ప్రార్థించండి. దేవుడు మిమ్ములను దీవించి సాక్షులుగా నిలబెట్టి వాడుకొనును గాక. ఆమెన్ !

## 46. విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా అన్న టి.బి. వచ్చి మరణ స్థితిలో ఉండగా క్రైస్తవ విశ్వాసుల సువార్త ద్వారా స్వస్థత పొంది దర్శనం పొంది సేవకుడయ్యాడు. అన్నయ్య హెచ్చరిక ద్వారా ప్రభువు వాగ్ధానం ద్వారా రక్షించారు. పాటల రచయితగా దేవుడు దీవించారు. నేడు దేవుని సేవలో ఉన్నాను.

బ్రదర్ ముత్యాల సునిల్ గారు
హైదరాబాదు
ల్యాంపు మినిస్ట్రి
ఫోను : 7729046127



**హనోకు 300 సంవత్సరములు దేవునితో నడచుచు కుమారులను కుమార్తెలను కనెను. ఆది 5:21**

**1. పరిచయం:**

ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు సునిల్. మొదట కొద్ది మందికే తెలుసు. క్రీస్తును నమ్మి మొదటి పాట పాడిన తరువాత అనేక దేశాలవారు ప్రభావితం చేయబడ్డారు. క్రీస్తు ప్రేమ వల్ల సాధ్యపడింది.

పాట: నీతో నేను నడవాలని నీతో కలిసి యుండాలని

ఆశయ్యా చిన్న ఆశయ్యా నీవే తీర్చాలయ్యా

నా జీవితానుభవం చాలా వింతగా ఆరంభమయింది. నేను విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా అన్న స్నేహితుల ద్వారా సువార్త విని విశ్వాసిగా మారాడు.



**నా రక్షణ సాక్ష్యం :**

మేము హిందువులం. మా తాత గారు మా ఊరిలో ప్రెసిండెంటుగా ఉండేవారు. నందేలమ్మ, కుంతెలమ్మ అనే పండుగలు చేసేవారం. మట్టి తెచ్చి బొమ్మలు చేసి పంట పొలంలో పంటలో ఉన్న వరి కంకులను అందంగా పేర్చి, ఆ బొమ్మలను మా ఇంటి నుండి ఊరేగించి, అందరం పూజించేవారం. మా అన్న దేవుని నమ్మి ముత్యాల యేసుపాదంగా పేరు మార్చుకున్నారు.

**అన్నయ్య రక్షణ అనుభం :**

అన్నయ్య క్రీస్తు అనే పదం ఇష్టపడేవాడు కాదు. క్రైస్తవ ప్రార్ధనలు చేయువారికి ఆంటంకంగా చిన్న రాళ్ళు విసిరేవాడు. చాలా అల్లరి చేసేవాడు. ఒకసారి క్షయవ్యాధి సంభవించింది. డాక్టర్లు బ్రతకడం కష్టం అన్నారట. ఏ దేవుడు నన్ను బ్రతికించగలడని దు:ఖంలో ఉండగా, తెల్లని వస్త్రములతో క్రీస్తు దర్శించాడట. ఆ ఉదయమే అన్నయ్య లేచాడట, అమ్మా ఆకలిగా ఉంది ఇడ్లీ పెట్టు అన్నాడట, ఆయన తలపై క్రీస్తు చేయి వేసారట. తనకు జరిగిన దానిని అమ్మకు తెలిపాడు. ఒక వ్యక్తి వచ్చి క్రీస్తును నమ్ముకో అని సువార్త చెప్పి వెళ్ళాడట. అన్నయ్య నన్ను బ్రతికిస్తే నీ సేవ చేస్తానని అన్నాడట. డిగ్రీ పూర్తి చేసి లా కోర్సు చదువుతున్న అన్న చదువు మాని పాస్టరుగా ఉంటున్నాడు.

నేను జూబ్లిహిల్స్ దగ్గర గుడి ఉండగా రోజు వెళ్ళి పూజలు చేసేవాడిని. డిసెంబరు 31 తేది ఆరాధనకు అన్నయ్య పిలిచాడు. పాటలు పాడారు, వాక్యం చెప్పారు, వాగ్ధానాలు ఇచ్చారు. నేను రాను క్రీస్తు ఇష్టం లేదన్నాను. కాని అన్నయ్య మీద ప్రేమ కొద్ది నేను అఇష్టంగా మందిరానికి వెళ్ళాను. అందరికి వాగ్ధానాలు ఇస్తున్నారు నన్ను తీసుకోమని అన్నయ్య హెచ్చరించాడు. మనసులో తలంచాను. నీవు నిజమైన దేవుడవు అయితే ఈ కార్డు ద్వారా నా జీవితాన్ని మార్చండి అన్నాను.

కార్డు తీసుకొనగా నీ పనుల భారం యెహోవా మీద మోపుము అని వచ్చింది. ఆ మాటకు నాకు అర్థం తెలియదు. మా అన్నయ్య నన్ను పిలిచి కార్డు చూచాడు. నీవు ఉద్యోగ అన్వేషణలో ఉన్నావు కదా దేవుడు నీకు దయచేస్తాడని తెలిపాడు. నేను వెంటనే నీ దేవుడు నిజమైన దేవుడు అయితే ఒక వారంలో ఉద్యోగం వస్తే నీ దేవుని నమ్ముతాను అని చెప్పాను. రెండు రోజులలో ఉద్యోగం లభించింది. 2010లో సాఫ్ట్‌వేర్ కంపనీలో చేరాను. రోజు బైబిలు ఆఫీసుకు తీసుకొని వెళ్ళేవాడిని. ఖాళీ సమయంలో బైబిలు చదువుటకు ఆరంభించాను. ఆదికాండంలో హనోకు చరిత్ర నన్ను చాలా ఆకర్షించింది. హనోకు దేవునితో 300 సంవత్సరాలు నడిచాడా అని పాస్టరు గారిని అడిగాను. దేవునితో నడుస్తూ కుటుంబాన్ని చూసుకున్నాడా? దేవా నేను కూడ నీతో నడుస్తాను అని తలంచాను. దగ్గర ఉన్న కరుణాకర్ తమ్ముడు గమనించి ఏమి చేస్తున్నావు అని అడిగాడు. పాట రాస్తున్నానని తెలిపాను.

పాట: నీతో నేను నడవాలని నీతో కలిసి యుండాలని
ఆశయ్య చిన్న ఆశయ్యా నీవే తీర్చాలయ్యా

బాల్యం నుండి పాటలు ఇష్టపడి పాడేవాడిని. వివాహ సమయంలో సినిమా పాటలు పాడేవాడిని. చాలా శ్రావ్యంగా పాడేవాడిని. హనోకు దేవునితో నడిచాడు అన్న భావం నాలో నాటుకున్నది. నేను కూడ నడవాలని ఆలోచనతో పాట రాసాను. ఆ పాట రూప కల్పన దేవుని చిత్తమని నమ్మాను. ఒక వివాహంలో పాడాను నేనే రాసానని చెప్పలేదు. మా అన్నకు కుటుంబస్తులకు మాత్రమే చెప్పాను. బిలీవర్ చర్చిలో ట్రయినింగు పూర్తి చేసుకొని నేను కూడ సేవలో నిమగ్నమయ్యాను. క్రమంగా నా పాటలు పాడకునే వాడిని. సింగారి కోట అనే ఊరిలో 100 మందితో సేవ ఆరంభించాను. నా పాటలు బాగున్నాయి సి.డి. చేయాలన్నారు.

జె.కె క్రిష్టఫర్ గారికి ఆఫీసు ఉంది. అక్కడ చేయదలిచాను, ఎవరి దగ్గర సి.డి. చేయాలి సంగీత దర్శకులు తెలియదు. అందరు చెన్నైలో



చేయమన్నారు. జయరావు గారి ద్వారా జె.కె. సుధాకర్ గారు బాగా చేస్తారని తెలిపాడు. వారిని కలిసి రెండు ఆల్బమ్స్ ఆయనతో చేసాను. మొదటి పాట నీతో నేను నడవాలని పాడాను. నా పాట ఆదరణ పొందాలని బాలు గారి దగ్గరకు వెళ్ళాము. రెండు నెలలు బిజీగా ఉన్నాను. తరువాత కలవండి అన్నారు. యం.యం. కిరవాణి గారు డబ్బులిస్తే పాడుతాను అన్నారు. అడిగినంత ఇచ్చాము. ఆయన పాట పాడారు. 2011లో సి.డి. చేసి హైదరాబాదులో పబ్లిష్ చేసాము. సి.డి. ధర 30 రూపాయలు మాత్రమే. బాలు గారి దగ్గర పని చేసే ఒక వ్యక్తి వెంకటేష్ గారు మా చర్చికి వచ్చేవాడు. నా పాట అందరికి చేరాలంటే ఆదిత్య స్టూడియో వారికి ఇవ్వాలని సలహా ఇచ్చారు. అక్కడ చేస్తే ప్రపంచమంతా వ్యాపిస్తుందన్నాడు. కుమార్ ఆదిత్యా ద్వారా డబ్బులు ఇప్పించారు. కాపిరైట్సు ఇమ్మన్నారు. ఆ తరువాత వారి ద్వారా చాలా పబ్లిసిటి కోరాను. నేను మౌనంగా ప్రార్థించేవాడిని. నాకు అన్ని కొత్తగా ఉండేవి. ఒక రోజు రాజమండ్రిలో సువార్త మీటింగులకు వెళ్ళాను. ఐస్ క్రీం బండివాడు నా పాట పెట్టగా నాకు ఆశ్చర్యం ఆనందం కలిగింది. అక్కడ పాస్టరు గారిని అడుగగా అది చాలా పాపులర్ అయిందన్నాడు.

ఆ పాట నేనే రాసాను అని చెప్పగా ఆనందించి అభినందించాడు. యూటూబ్ ద్వారా ఫేస్‌బుక్ ద్వారా పాట చాలా ప్రబలిపోయిందని చర్చిలో చెప్పారు. చాలా ఆనందించి సంఘస్తులంతా అభినందించారు. 2011లో రిలీస్ చేయగా 2012లో ఆదిత్య వారికి పాట ఇవ్వగా చాలా ప్రజాదరణ పొందింది. ఆ పాట ద్వారా దుబాయి, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు లో ఉన్న తెలుగు వారు ఫోను చేసి అభినందించారు. అదే పాట జాన్‌వెస్లీ అన్న భార్య, ఇమ్మానుయేల్ అన్న భార్య పాడారు. చాలా ఆనందించి దేవుని స్తుతించారు. ఒక సోదరి కువైట్ నుండి ఫోను చేసింది ఆత్మహత్య ప్రయత్నంలో మీపాట విని ధైర్యపడ్డాను అని తెలిపింది. నన్ను ఒక వ్యక్తి మోసం చేసాడు అన్నది. ఆమె నివసించే ప్రాంతం పాపముతో నిండి సోదొమా గొమోఱ్ఱావలె ఉందని తెలిపింది. ఆమె ప్రాణాన్ని దేవుడు నా

పాట ద్వారా బ్రతికించాడని తెలిపి కృతజ్ఞత తెలిపింది. తరువాత ఇండియా వచ్చినపుడు నన్ను కలిసింది. చిన్న గిఫ్ట ఇచ్చింది ఆమె కొరకు ప్రార్థన చేసాను. 2010లో పాట ఆరంభించినపుడు 40 రోజులు ఉపవాసమున్నాను. ఆ తరువాత బైబిలు క్రమంగా చదివేవాడిని సౌలును పౌలుగా మార్చిన విధానం నన్ను ఆకర్షించింది. రెండవ చరణం రాయడానికి మరొక 40 రోజులు ఉపవాసమున్నాను. రాజేంద్ర 3వ చరణం రాసాడు, యాకోబును ఇశ్రాయేలుగా మార్చిన దేవా అని రాసాడు, క్రీస్తు మనకు తోడుగా ఉంటే ఆయన గుణ లక్షణాలు మనకు వస్తాయని గ్రహించాను. కొన్ని పాటలు కొందరు స్వతంత్రించుకుంటారు. విలువైన మాటలు ప్రభువు గుండెలోతులో నుండి ఇచ్చినందుకు వ్రాయగలిగాను. ప్రపంచం వ్యాప్తంగా ఆదరణ కల్గించింది. ప్రభువు కీర్తనీయుడు, ఆయనలోని ప్రేమ నాలోకి వచ్చి ఆయన గుణ లక్షణాలను నాలో రావాలని నేను కోరుకున్నాను.

ప॥ నీతో నేను నడవాలనీ నీతో కలిసి ఉండాలని ॥2॥
ఆశయ్య చిన్న ఆశయ్యా
ఓ యేసయ్యా నీవే తీర్చాలయ్యా ॥2॥ ॥నీతో॥

1. నడవలేక నేను ఈ లోకయాత్రలో
బహు బలహీనుడనైతినయ్యా ॥2॥
నా చేయిపట్టి నీతో నన్ను
నడిపించుమయ్యా నా యేసయ్యా ॥2॥
నీతో నడవాలని నీతో ఉండాలని
చిన్న ఆశయ్యా ఓ యేసయ్యా ॥ఆశయ్యా॥

2. సౌలును పౌలుగా మార్చిన నాగొప్ప దేవుడా ॥2॥
నీలో ప్రేమా నాలో నింపి
నీలా నన్ను నీవు మార్చుమయ్యా ॥2॥
నీలా వుండాలని నీతో ఉండాలని
చిన్న ఆశయ్యా ఓ యేసయ్యా ॥ఆశయ్యా॥



8వ నెలలో బాబు పుట్టాడు. బ్రతుకుట కష్టమన్నారు, 80 రోజులు ఉపవాసమున్నాను. మరొక పాట రాయడానికి 2 సంవత్సరాలు పట్టింది. మా మొదటి బాబు అభిషేక్ 8 నెలలో పుట్టాడు నాకు కావాలి ప్రభువా, లేదా తీసుకో అని యోబువలె ప్రార్థించాను. డాక్టరుగారు ఉదయాన్నే నన్ను చూచి మీ దేవుడు బాబును బ్రతికించాడయ్యా అన్నాడు. నాతో దేవుడు మంచి పాట రాయించాడు. ఆ పాటను ఎందరో అభిమానించుట దేవుని కృపగా భావించాను. ఒకసారి నేను, మా అత్త కుమారుడు తెల్లవారు జామున చీకటిలో వెళ్తుండగా లారి వెళ్ళేంత దారి మాత్రమే ఉంది నేను 100 వేగంతో వెళ్తున్నాను లారి వచ్చి గుద్దింది. నేను యాక్సిడెంటును ఎదుర్కొనగా దేవుడు నన్ను అద్భుతంగా కాపాడాడు. బండి 10 సార్లు ఎగిరిపడింది మా అల్లుడు కిందకు దూకాడు, నేను బండి కింద పడ్డాను ఒక కిమీ. వరకు లాక్కెల్లింది. కోమాలోకి చేరాను. కలలు వస్తున్నాయి నన్ను లేపుచుండగా నేను లేవలేకపోయాను. నా హెల్మెట్ తలకు గట్టిగా ఇరుక్కు పోయింది. 10 మంది నా హెల్మెటును లాగి తీసారు. ఆ రోజు ప్రభువే బ్రతికించారు.

మాది చిన్న సహవాసం దేవుని సేవ చేస్తూ దేవుని ఘనపరుస్తున్నాను. 30కి పైగా పాటలు రాసాను. పాటల వెనుక గొప్ప అనుభవాలున్నాయి.

నడువలేక బహు బలహీనుడనయ్యానయ్యా

నా చేయి పట్టి నన్ను నీతో నడిపించుమయ్యా

నా గుండెలోతుల్లో నుండి వచ్చిన భావాలన్ని పాట రూపంలో రాయగా ఆ పాటలు నాకు చాలా గుర్తింపునిచ్చాయి. దేవుని మహిమపర్చాను. ఒక హిందువుగా జన్మించిన నన్ను పాటల రచయితగా, గాయకునిగా సేవకునిగా తీర్చిదిద్దిన యేసుకు నా జీవితం అంకితం చేసాను. దేవుని ప్రేమిస్తే వాడుకుంటారని చెప్పగలను. దేవుడు మిమ్ము దీవించును గాక. ఆమెన్!

## 47. హిందూ సాంప్రదాయాలు పాటించే కుటుంబంలో జన్మించాను. ధనవంతులుగా జీవించి చివరకు పేద స్థితికి చేరాము. క్రీస్తు ప్రేమ అనుభవించి రక్షణ పొంది బాప్తిస్మం పొందాను. కామెర్ల వ్యాధిలో బాధలో ఉండగా క్రీస్తు స్వస్థపరిచారు. సేవకుని వివాహం చేసుకొని సేవలో ఉన్నాను.

**సిస్టర్ యేసు కుమారి గారు**
**ఆంధ్రప్రదేశ్**
**మైవిట్‌సెన్ టి.వి మినిస్ట్రి**
**ఫోను : 7036298762**

**నీవు కన్నీరు విడుచుట చూచితిని నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను.**
**యెషయా 38:5**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు యేసు కుమారి. మేము హిందూ పూజలు చేసేవారం. అగ్ర కులస్తులం, నిష్ఠతో విగ్రహారాధన చేసేవారం. మా నాన్నగారి పేరు మహంకాళి కృష్ణమూర్తి గారు. తల్లి పేరు కోటేశ్వరమ్మ. తాతగారి పేరు నాగభూషణ చారి. వారికి 15 మంది సంతానంలో 8 మంది చనిపోగా 7 మంది ఉన్నారు. నాన్న గారికి ముగ్గురు సోదరీలు ఉండేవారు. ముగ్గురు తమ్ముళ్ళు, ఒక చెల్లి ఉన్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండేవారు. నా తల్లికి 6 మంది తోబుట్టువులున్నారు మగ సంతతి లేదు. 1958లో మా తల్లిదండ్రులకు వివాహం జరిగింది. అమ్మ ఊరు ఖమ్మం సమీపంలో ఉంటుంది. ఆ రోజుల్లో పెద్ద కుటుంబాలకు చాలా విలువనిచ్చేవారు. అందరికి వివాహాలు జరిగాయి. వారికి పిల్లలు కలిగారు. నా తల్లిదండ్రులకు సంతానం కలుగలేదు. మా



అమ్మకు చాలాసార్లు గర్భస్రావం జరిగేదట. 6 మంది మగ సంతానం జన్మించినా మరణించారని తెలిపింది. 18 సంవత్సరాల వరకు పిల్లలు లేరు. పెద్దనాన్న పిల్లలో ఒకరిని పెంచుకుందామంటే అమ్మ బాధపడేదట. క్రీస్తు సువార్త గురించి ఎవరో తెలిపారు. 1999 వరకు వ్రతం చేయించారు. క్రీస్తు మా తల్లిని దర్శించారు. ఆమె గర్భం దాల్చింది. 9 నెలలు ఆసుపత్రిలో ఉంచగా మే 15వ తేదీన నేను జన్మించాను. 14 సంవత్సరాల వరకు విగ్రహాధన చేసాము. నా తరువాత చెల్లి ఉదయాన్నే పుట్టినందున ఉదయకుమారి అని పేరు పెట్టారు. నేను పుట్టినపుడు దేవుని అనుగ్రహం ఉందని యేసు కుమారి అని పేరు పెట్టి దేవునికి అంకితం చేసారు.

అపుడు అమ్మ వయసు 54 సంవత్సరాలు. వృద్ధాప్యంలో గారాభంగా పెంచారు. 8వ తరగతిలో ఉన్నపుడు కరెంటు వచ్చింది. కాథలిక్ చర్చికి వెళ్ళి కొవ్వొత్తులు వెలిగించేది. గతంలో పూజలు చేస్తూనే ఉండేది. మడి కట్టుకుని వంట చేసేది. నాన్న నాగళ్ళు తయారు చేసేవారు. ఇనుప వస్తువులు అన్ని జాతులవారు చేసేవారు. అమ్మతో మేము గడిపేవారం. కాథలిక్ చర్చి నన్ను ఆకర్షించింది. మా ఇంట్లో టి.వి. లేదు, న్యూస్ పేపరు లేదు. కాథలిక్ ఆరాధన నేర్చుకున్నాను. రేడియోలో వచ్చే ప్రోగ్రాములు వినేవారం. నే సాగెద యేసుని మార్గంలో ఏ కష్టం వచ్చినా దీర్ఘ వ్యాధులు నన్ను చుట్టుముట్టినా నిన్ను విడువను. ఆ మాట నాకిష్టమయింది. నా ఆత్మీయ తల్లితండ్రి భక్తసింగ్ సహవాసంలో ఉన్నవారు. మా తల్లి ఊరులో రెడ్డి బజారులో ఉండగా నా తల్లి అక్కడ సహవాసంలో ఏకీభవించగా మిలిటరి పని చేసేవారు. క్రీస్తు పరిచర్యలో నిమగ్నమయ్యారు. చిన్న సంఘమును స్థిరపరిచారు. నా తల్లితో నేను ఆ సంఘమును చేరేసరికి ఆలస్యమైననూ వాక్యం బోధించుచుండగా నాన్న మాతో సమయం గడిపేవారు కాదు. దేవుడు గొప్పవాడు సర్వశక్తిమంతుడని తెలిపారు. వారింటి పక్క పూరిల్లుగా ఉండేది. మా పనులు చేసుకొని పూజలు చేసేవారం. వాక్యం గురించి

తెలిసిన పాస్టరు గారికి కుష్టు రోగం రాగ దేవుడు స్వస్థపరిచారు. సేవకు సమర్పించుకున్నారు. పాస్టరమ్మ గర్భవతిగా ఉండగా నమ్మారు. వాక్యం సహవాసం గురించి తెలిపారు. నాకు హృదయానికి హత్తుకున్నాయి. 1992లో కొత్త చర్చికి వెళ్ళాము. చివరగా కుర్చునేవారం 5 నెలల తరువాత ముందుకు వచ్చి కూర్చున్నాను. పాస్టరమ్మగారు శ్రావ్యంగా పాటలు పాడేవారు, నాకు బైబిలు లేదు. పాటలు నేర్చుకున్నాను. 1993లో పాస్టరు గారు నాకు బైబిలు ఇచ్చారు. చదువుట నేర్చుకున్నాను పాస్టరుగారు రెఫరెన్సు చెప్పగానే తీసి చదివేదాన్ని.

నా దగ్గర ఉన్న బైబిలులో 27 పుస్తకాలను పదే పదే చదువుటకారంభించాను. 265 అధ్యాయాలు 25సార్లు చదివాను. ఎన్నో మేలులు పొందాను. ఆలస్యంగా జన్మించినందున ప్రత్యేకంగా ఉండేవారం. మాకు వివాహలు చేయాలని ఇరుగు పొరుగువారు ఒత్తిడి చేసేవారు. మేము దేవుని చిత్తంలో ఉన్నామని ప్రార్థన చేసేవారం. నేను చెల్లి కలిసి విగ్రహారాధన మానాలని రెండు రకాలు పూజించరాదని అమ్మ కొరకు ప్రార్థన చేసాము. సామెతలలో చెప్పినట్లుగా కట్టెలు లేని యెడల అగ్ని ఆరిపోవును. వృద్ధాప్యంలో మమ్ములను ఇచ్చారు. దేవుడే మంచి చేస్తాడని చెప్పి నులివెచ్చగా ఉండరాదన్నారు. మా కులంలో క్రీస్తును నమ్మినవారు దొరుకుతారా? అని తల్లి బాధపడింది.

గతంలో గొల్ల చావిడి సమీపంలో నివసించేవారము. తరువాత గృహం నిర్మించుకున్నాము. 2003లో గృహ ప్రవేశంలో మనమే ఆయన ఇల్లు అని బోధించారు. బాగా ప్రార్థన చేసాము. 10వ తరగతి పూర్తయింది. నేను బాగా చదివి టీచరుగా పని చేయసాగాను. స్కూలు పెట్టాలని ఆలోచించాను. ప్రతి గ్రామంలో స్కూలు పెట్టాలని తలంచగా చిరిగిన బట్టలు వాడేవారము. 3000 రూపాయలకు లెక్కలు రాసే ఉద్యోగంలో చేరాను. కొన్ని సార్లు అమ్మను ఎదిరించరాదని తలంచేదానిని. ప్రార్థనకు



వెళ్ళవచ్చు గాని నగలు పెట్టుకోవాలనే సంబంధం తీసుకొని వచ్చారు. శ్రమలు ఆవరించగా శ్రమదినమున కృంగిన యెడల చేతకానివారగుదురు అని తలంచి ప్రార్థన చేసేదానిని. 2006లో ఇంటిపై గడ్డి వేయాలని తలంచి నీరు ఉన్నందున జారిపడ్డాను. మరణం నుండి దేవుడు తప్పించారు. మేము అందరం కలిసి బాప్తిస్మం తీసుకోదలిచాము. అమ్మమ్మ తాతయ్య చనిపోయారు. మా తల్లికి ఆమె భాగం రెండున్నర లక్షలు డబ్బు రాగ దశమ భాగం పాస్టరు గారికి ఇచ్చాము. ఆ రోజుల్లో నాకు కామెర్ల వ్యాధి రాగ ఊర్లో వైద్యం చేయించారు. చెల్లి కూడ చిన్న ఉద్యోగం చేసేది. నాకు చాలా సీరియస్‌గా ఉంది చేర్చుకున్న తరువాత చనిపోతే మాకు సంబంధం లేదన్నారు. సంతకాలు తీసుకున్నారు. రక్త పరీక్ష చేయాలన్నారు. ఆయన లెక్కలేనన్ని గొప్ప కార్యాలు చేయువాడు.

హిజ్కియాకు మరణకరమైన రోగం వచ్చిన వాక్య భాగం చూపించారు. హిజ్కియా గోడ తట్టు తిరిగి ప్రార్థన చేయగా 15 సంవత్సరాలు వయసు పొడిగించినట్లు నీకు 10 పాయింట్లు తగ్గిందన్నారు. పేతురు అత్తకు జ్వరం వచ్చినపుడు ప్రార్థన చేయగా బాగయింది. గుండె చెదరిన వారిని దేవుడు బాగు చేయువాడు. దేవుని వాక్యం నన్ను బాగు చేసింది. ఆసుపత్రిలో 15 రోజులున్నాను. నా కడుపులో పెద్ద ఫైబ్రాయిడ్ ఉందన్నారు. 2010లో చాలా బాధపడ్డాను. నన్ను బలపరచు స్వస్థపరచు అని కన్నీటితో ప్రార్థన చేసాను. నా శరీరమంతా చాలా నలిగిపోయింది. నా రిపోర్టులన్ని వేరే డాక్టరుకు చూపగా భద్రాచలం రమ్మన్నారు. ఫైబ్రాయిడ్ కోటి మందిలో ఒకరికి వస్తుందని నా దగ్గర డబ్బు తీసుకోలేదు.

చాలా అరుదుగా వచ్చిన రోగానికి మందులు, డాక్టరు ఫీజు, రూము రెంటు ఉచితంగా ప్రభువే సమకూర్చారు. మేము క్షేమంగా ఇల్లు చేరాము. ఆయన సెలవు లేకుండ ఏ ప్రమాదం జరుగకుండ నా ఆరోగ్యం పట్ల కృప చూపారు. 2011లో నాన్న చనిపోయారు. మాకు వివాహం కాలేదు.

2006లో తాత స్వాస్థ్యం మాకిచ్చారు. దానిలో దశమ భాగం ప్రభువుకు ఇచ్చాము. దానియేలును రక్షించినట్లు మమ్ములను దేవుడు రక్షించారు. మా బంధువులు మా నమ్మకాన్ని బట్టి చాలా నిందించారు. అప్పటికే నాకు 29 సంవత్సరాల వయసు వచ్చింది. వివాహం కానందున అందరు విమర్శించేవారు. ప్రభువు కృప గల దేవుడు ఆయనను నమ్మిన వారికి కేడెముగా ఉంటాడు. తన బిడ్డలను సిగ్గునొందనీయడు. తన బిడ్డల పట్ల గొప్ప దయచూపారు. నేను తల్లి సహోదరి జీవిస్తుండగా దైవ సేవకునికి వివాహం కావాలన్న సంబంధం వచ్చింది. అనేక జనములకు తల్లిగా 2009లో డిసెంబరు 27వ తేది బాప్తిస్మం తీసుకున్నది. శ్రమలకు నిలబడిందని ఆశ్చర్యపడ్డారు. నాకు దైవ సేవకునితో వివాహం నిర్ణయించారు. మంచి దైవజనుని కుటుంబంతో నిర్ణయించిన వివాహంలో మామగారు పోలీసు ఉద్యోగం చేస్తూ సేవకు వచ్చారు. నేను భర్తగా స్వీకరించిన సేవకునికి ఇద్దరు తమ్ముళ్ళు ఒక చెల్లి ఉన్నారు. మామగారు మరణించగా సేవాభారంతో పాటు కుటుంబ భారం ఆయన మీద పడింది. మందిరాలు నిర్వహించుట, కట్టుట, వివాహాలు జరిపించుట బాధ్యతలు విధులు సక్రమంగా నిర్వహించేవారు. నేను సేవకుని భార్య ఆయన సేవలో సహకరించేదానను. ఒకసారి వెలిగించబడి వెనుకకు జారకుంగ కంటికి రెప్పలా కాపాడేవారు.

నన్ను తన రెక్కల నీడలో భద్రపరిచారు, దావీదు మాటల్లో నీ సహాయం వలన సైన్యమును జయించాను అన్నాడు. దావీదు దేవునితో సంప్రదించి అతని రాజ్యాన్ని చక్కగా స్థిరపరిచాడు. మమ్ములను ఆవిధంగా నడిపించాడు. మా బంధువులు మాతో బ్రహ్మం గారిని పూజించాలని నిర్భందించారు. దేవుడు నాకొక వాక్యమిచ్చారు. కొట్టువానికి తన వీపును అప్పగించాడు. ముఖము పెరుకు వానికి ముఖం అప్పగించాడు అని వ్రాయబడిన రీతిగా క్రీస్తును గురించి బోధించి సువార్త ప్రకటించాను. మా బ్రతుకులో వెలుగున్నది. మేము సేవించే క్రీస్తు దవళవర్ణుడు, రత్నవర్ణుడు



పదివేలలో అతికాంక్షణీయుడు అని తెలిపాను. వింతైన ప్రశ్నలతో విగ్రహారాధనవైపు తిప్పాలని ప్రయత్నించేవారు. అమవాస్యనాడు కొమ్ము ఊదుడి అనేవారు. ప్రభువు విశ్వాసంలో నిలబెట్టి జ్యోతులుగా ఉంచారు. అమ్మ చెల్లి బాప్తిస్మం తీసుకోవాలని అడిగాను. 2012 డిసెంబరు 31 తేదిన ప్రభువును నమ్మి 80 యేట ఎప్రిల్ 20 తేదిన మరణించింది. భూసంబంధమైన ఆస్తులు సంపాదించకపోయినా క్రీస్తులో ఐశ్వర్యవంతులుగా ఆనందించేవారము. ఒకసారి 1999లో ఆడుకుంటున్న సమయంలో ప్రభువు స్వరం వినిపించింది. టీచరు ఉద్యోగం చేయు రోజుల్లో బైబిలు ఇంపోజిషను రాయమనగా విన్నాను. నీ మీద దృష్టి యుంచి నీకు ఆలోచన చెప్పెదను అన్న మాటలను బట్టి లోబడ్డాను. ఆ సంవత్సరంలో ఇల్లు కట్టుకున్నాము అమ్మ నాన్న మరణించారు.

నాకు 2020లో చికెన్ ఫాక్స్ వచ్చి శరీరంలో పొక్కులు వచ్చాయి. చాలా బాధలో ఉన్న సమయంలో బైబిలు ఇంపోజిషను రాయమనగా నెలలో తగ్గింది కాని నల్లని మచ్చలు ఏర్పడ్డాయి. 2020లో సెప్టెంబరులో ఒకరికొకరు ప్రార్థించసాగారు. ఆత్మలో 45 నిమిషాలు ప్రార్థించాను. దేవుడు చెప్పినట్లు ఉపవాస ప్రార్థన చేసాను. ఇంతసేపు ప్రార్థన చేసిందని పాస్టరుగారు ఆశ్చర్యపడ్డారు. ఆ రాత్రి కీర్తనలు 23, ఫిలొమోను పత్రిక గురించి రాసాను. అప్పటికే 4 ఆపరేషన్లు జరిగాయి. నడుముకు ఇంజక్షన్లు వేయడం వల్ల బలహీనంగా ఉండగా బలం దయచేయమని ప్రార్థన చేసాను. ఆదికాండం నుండి యోబు వరకు కీర్తనల నుండి మలాకీ వరకు రాయ గలిగాను. 3 నెలల తరువాత 2021లో దు:ఖంతో ఏడుస్తూ రాయసాగాను.

2021 జనవరిలో ఉపవాసముండి అక్టోబరు వరకు 30 వరకు పూర్తి చేసాను. కాలేబు 80వ సంవత్సరంలో పర్వతం ఎక్కే శక్తి ఉందన్నాడు అట్టి శక్తి కాలని 45 పుస్తకాలు రాసాను. ఇంకా రాయాలని తెలిపారు. నిర్గమ కాండంతో ముగించాను. బలులు అర్పించుట కన్న మాట వినుట

శ్రేష్ఠం గనుక వెనుదిరుగలేదు. 48 గ్రంథాలు పిల్లలు చదివారు. వారికి డబ్బు పొదుపు చేయడం నేర్పించాను. పిల్లలు చక్కగా ఆడగలరు. మీరు కొత్త మతం పట్టారని అనేవారు. అది మతం కాదు మార్గమని తెలిపాను. 1994లో నీకు జీవకిరీటమిస్తానని వాగ్దానమిచ్చారు. అందరు నా కొరకు ప్రార్థన చేయమంటారు. నేను పెద్ద కోడలు కావాలని కోరుకున్నాను. పెద్ద కోడలు అడ్డుబండ అనేవారు. నా భర్త తన తండ్రి విడిచిన సేవను కొనసాగించారు. యోసేపు బాధలు మరచినపుడు దీవించాడు. కొన్ని జ్ఞాపకాలను మీకందించగలను.

1988లో మామగారు సేవ ఆరంభించారు, ప్రార్థన చేయు కుటుంబంలో పెద్ద కోడలుగా దీవించారు. ఎలియాజరు ఫ్రాంక్లిన్ గారు నా భర్తగారు వరాలు గల దైవజనులు స్వస్థత వరం గలవారు. 2010లో హెబ్రోను సహవాసంలో టెక్సాస్‌వారు డాక్టరేట్ డిగ్రీతో సన్మానించారు. ఆయన తమ్ముళ్ళు తోబుట్టువులు సేవలో ఉన్నారు. నా భక్తిని ప్రభువు గుర్తించి దైవజనునితో 2012 జూన్‌లో వివాహం జరిగింది. 3 నెలల తరువాత యెకెబెత్ వలె ఆడపిల్ల, ఇద్దరు మగ పిల్లలు పుట్టారు. అక్షయ అని పేరు పెట్టాను. బాబు పేర్లు ఫ్లాంక్లిన్ దైవిక్ మూర్తి ఈ సాక్ష్యం చదివిన వారిని దేవుడు దీవించును గాక. ఆమెన్!




## 48. అగ్ర కులంలో జన్మించాను. శివ భక్తుడుగా చాలా పూజలు చేసేవాడిని. సాతాను శక్తుల వలన 14 యేట నుండి బాధింపబడగా స్నేహితుడు బైబిలు చదివి నమ్మగా స్వస్థత పొందాను. నాటి నుండి నేటి వరకు బైబిలు వాక్యం నేర్చుకొని నా బిడ్డలు నేను మేలులు పొందాము. ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

**పాస్టర్ గాలి గంగరాజు గారు**
**తిరుపతి**
మైవిట్‌సెన్ టి.వి మినిస్ట్రి
**ఫోను : 9704585258**

**నీ ఆజ్ఞలన్నియు న్యాయములు, నీ వాక్యం గూర్చి నా నాలుక పాడును.**
**కీర్తనలు 119:172**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు గంగరాజు, మా స్వంత ప్రాంతం అనంతపురం జిల్లా హిందూపురం. మేము హిందూ పూజలు చేసేవారం. అగ్ర కులస్తులం, శివ భక్తిలో మంత్రాలు నేర్పించి నాన్న ధ్యానించేవారు. నన్ను కూడా ధ్యానించాలనేవారు. యేసు క్రీస్తుతో పరిచం లేదు. 20 సంవత్సరాల వరకు ఆయన పేరు వినలేదు. 1980లో విన్నాను. నా 14వ యేట మోహిని శక్తులు బలంగా ఆవరించాయి. మా అవ్వ మంత్రాలు వేస్తే పోతుందన్నారు. దాదాపు మాత్రికులు ఉన్న చోటున చూపించినా మార్పు రాలేదు. చివరకు ఒక పెద్ద మాంత్రికుడు వచ్చాడు ఇక రాదన్నాడు. కాని ఆ రాత్రి మరలా దురాత్మ వచ్చింది. నా మంత్రానికి శక్తి ఉంది కానీ నీకు పట్టిన మోహిని పిశాచీకి బలం ఉందన్నాడు. ఆయన తప్పించుకున్నాడు. చాలా నిరాశ ఆవరించింది. నేను గుడికి వెళ్ళేవాడిని

గనుక పూజారికి నేనంటే ఇష్టం. నా బాధను పూజారికి చెప్పాను. ఇది కర్మ పాపం వలన వచ్చింది గనుక భక్తిలో ఉండు అన్నాడు. నాది చాలా చిన్న వయసు నా జీవితమంతా దయ్యాలతో గడపాలా అని నిరాశ చెందాను. చివరి ప్రయత్నంగా ఊరి బయట దేవాలయంలో చేరాను. పూజారివలె పూజలు చేసి చేయి కోసుకొని రక్తం అర్పించాను. నీవు దేవుడివి కదా నాకు విగ్రహాల బాధ తప్పించమని ప్రార్థన చేసాను. ఏమి మార్పు రాలేదు, ఎంతో దయనీయమైన స్థితికి మారాను. ఒక పిచ్చి తలంపు కలిగింది. దేవతలు మాంత్రికులయిపోయారు. ఇక మసీదు దగ్గరకు వెళ్ళాను. మార్పు రాలేదు ఇక దయ్యాలనే వేడుకోవాలని స్మశానాల దగ్గరకు వెళ్ళి ఇక నన్ను పీడించకండని వేడుకున్నాను. పేకాట మొదలు పెట్టాను. గంజాయి వ్యసనానికి అలవాటుపడ్డాను. దొంగతనం చేయడం పాల్పడ్డాను. క్లబులో డాన్సులు చేసేవాడిని. నా జీవితం చాలా పతనమయింది.

ఒక వ్యక్తి ఎంత భయంకరంగా పతనమవుతాడో అంతగా పతనమయ్యాను. నేను డిగ్రీలో ఉండగా మందు తాగి కాలేజికి వెళ్లే రోజుల్లో ఒక వ్యక్తి నాకు సువార్త బోధించాడు. ఒక అమ్మాయి చదువుకునే రోజుల్లో నా స్థితి చూచి నా కొరకు ప్రార్థన చేసింది. గంగరాజు జీవితంలో దెబ్బ తిన్నట్లున్నాడు. ఆయనను రక్షించండి అని ప్రార్థన చేసింది. ఆ అమ్మాయి అన్న నాకు సువార్త తెలిపాడు. గతంలో శివుడు గొప్ప దేవుడని నమ్మాను. ఆయన సహాయము చేయకపోయినా అంత గుడ్డిగా నమ్మాను. భక్తి పరవశంతో మునిగిపోయి నేను నమ్మిన దేవుడు సర్వసృష్టికి దేవుడు అనుకున్నాను. ఆ రోజుల్లో ఆకాశం నుండి ఒక శబ్దం వినిపించింది. నీ భావన తప్పు మరొక దైవ శక్తి ఉందని తలంచి కలవరం కలిగింది. సువార్త విన్న తరువాత విజ్ఞాపన ప్రార్థన అద్భుతమైనదని గ్రహించాను. నా కొరకు అతని సోదరి ప్రార్థన చేసినట్లు అతనికి తెలియదు. సువార్త చెప్పిన వ్యక్తి గతంలో అన్ని అలవాట్లు ఉండి నాతో పంచుకున్నాడు. నేను సిగరెట్టు



ఇవ్వగా గంగరాజు నేను క్రీస్తును నమ్మి సిగరెటు మానేసాను అన్నాడు. ఆయనతో చర్చికి రమ్మని నన్ను ఆహ్వానించాడు. ద్వేషభావంతో నిరాకరించాను. ఒక వ్యక్తి క్రీస్తును నిరాకరిస్తే అతని పట్ల జాలి చూపాలి. నా స్థితి దయనీయంగా ఉన్ననూ క్రీస్తు పట్ల ద్వేభావం పోలేదు. స్నేహితుడు చెప్పిన సువార్త నా మదిలో మెలిగింది. ఆ రాత్రి ప్రభువు నన్ను దర్శించారు. ఎవరి ఖర్మ వారు అనుభవించాలని తలంచి పడుకున్న సమయంలో వెలుగుతో క్రీస్తు కనిపించారు. సువార్త విన్న తరువాత దేవుడు దయ్యాల నుండి విడిపిస్తాడా అని అడిగాను. సిలువ వెలుగులో క్రీస్తు కనిపించారు. వెంటనే గడియన్ బైబిలు ఇచ్చారు. నన్ను వెదకని వారికి నేను దొరికితిని. అన్న మాట నిజమైంది, బైబిలు చదువుటకారంభించాను. బైబిలు చదువునపుడు నాలో దయ్యాల గడిబిడి ఆరంభమైనట్లు గ్రహించాను. పోలీసులు చూచిన వెంటనే పేకాట ఆడువారు పరుగెత్తిన భావన కలిగింది. ఈ బైబిలులో ఏదో శక్తి ఉన్నట్లు అర్థమైంది. కొంత భక్తి ఏర్పడింది.

నేను హైందవుడను గనుక అందరిలో క్రీస్తు ఒక దేవుడు అనుకున్నాను. క్రైస్తవ సమావేశాలకు వెళ్ళేవాడిని కాని అర్థరాత్రి హైందవ దేవుళ్ళకు ప్రార్థన చేసి నిద్రపోయేవాడిని. పాస్టరు గారు నాపై ఆశ వదులుకున్నారు. నాలో వితండవాదమున్నదని క్రైస్తవుడుగా మారడని తలంచారు. యేసును ప్రార్థించిన తరువాత స్వస్థత పొందిననూ అందరిని మొక్కితే అందరు తోడుంటారని నమ్మకము కలిగింది. హైందవ మిత్రుడు అంత్రము ఇస్తే ధరించాను. ద్వితియోపదేశ కాండంలో ఒకసారి దేవుని నమ్మిన తరువాత ఇట్టి అంత్రాలు వాడరాదన్నారు. వెంటనే దుష్ట శక్తి నాపై కూర్చొని బాధించింది. క్రీస్తు కనిపించి అంత్రము కట్టుకున్నందుకు అలా జరిగిందన్నారు. నేను చేసిన పొరపాటు గ్రహించి ప్రభువా క్షమించండి అన్నాను. గతంలో బైబిలు చదివి మార్కు సువార్త వరకు చదివాను.

యోహాను 14:6లో నేనే మార్గం, సత్యం, జీవమని ప్రభువు మాట్లాడుట గమనించాను. అనేక దర్శనాల ద్వారా ప్రభువు మాట్లాడారు. నేను తప్ప వేరొక దేవుడు లేడని తెలిపారు. నేను సంపూర్ణంగా క్రీస్తును నమ్మాను. ఆ తరువాత ఆగష్టు 31వ తేది క్షమాపణ, పశ్చాత్తాప ప్రార్థన ద్వారా క్రీస్తు రక్షణ దయచేసారు. నా పాత అలవాట్లన్నీ దూరపరిచారు. 1980లో రాత్రి కాలేజి లేదు. నైట్ జాబు చేసుకుంటు పగలు కాలేజికి వెళ్ళేవాడిని విరామం లేకుండ గడుపుటకు నిర్ణయించుకున్నాను. నా తల్లి నా చెడు అలవాట్లను బట్టి ఇంటి నుండి తరిమేసారు. రాత్రిపూట వీధి దీపాల వద్ద అరుగుల మీద నిద్రపోయేవాడిని. నేను మారిపోమానని పాత అలవాట్లు మానుకున్నాని నా తల్లిదండ్రులు తెలుసుకొని నన్ను ఇంటికి రానిచ్చారు. రాత్రి 2 గంటలకు ఇంటికి చేరి కీర్తన 91 చదివి నిద్రపోయే వాడిని. ప్రతి రోజు నిద్రకు ముందు కీర్తన 91 చదివేవాడిని. లైటు వేస్తే తల్లి గద్దించేది నాకు బాధ కలిగించేది. అయినా ప్రభువు ప్రేమించేవాడు. వాక్యం కంఠత పెట్టాలని 5000 వాక్యాలు నేర్చుకున్నాను. కీర్తన 105 చాలాసార్లు చదివాను.

ఇతరులు మాట్లాడే సమయంలో నేను బైబిలును ధ్యానం చేసి నెమరు వేసుకునేవాడిని. వాక్యంలో ఆనందించేవాడిని. ఒకసారి డిల్లీ నుండి హైదరాబాదు వచ్చే సమయంలో 57 కీర్తనలు నేర్చుకున్నాను. ఒక వరంగా భావించాను. క్రీస్తు నా కొరకు సిలువలో రక్తం కార్చారని నమ్మాను. ఆయన ద్వారానే రక్షణ లభిస్తుందని నమ్మాను. నా పాప కర్మ విమోచకుడు అని తలంచాను. బాప్తిస్మం పొంది క్రీస్తు బిడ్డగా మారాను. 1980లో రక్షణ పొందాక దేవుడు దీవించాడు. కాలేజిలో ఇంగ్లీషులో ప్రథమ స్థానం లభించింది. ఉద్యోగంలో జీతం పెరిగింది. ఎప్పుడో మరణించవలసి ఉండగా, ఇంతగా ప్రేమించి, రక్షించి ఆనందమిచ్చావు. నీవు నాకు ఇచ్చిన రక్షణను బట్టి సంతోషిస్తున్నాను. ఒక పాపి మారుమనసు పొందితే



పరమందు దూతలు సంతోషించగలరని నమ్మాను. ఇతరులను రక్షించడం నిజమైన ఆనందమని ప్రభువు తెలిపారు.

రోజు క్రీస్తు సువార్త చెప్పాలి, నా సాక్ష్యం వివరించాలని 1981వ సంవత్సరంలో ఒక తీర్మాణం చేసుకున్నాను. కరపత్రాలు పంచడం, సువార్త చెప్పడం ద్వారా క్రీస్తుకు నా జీవితాన్ని అంకితం చేసుకున్నాను. ఒకసారి అపొ॥కార్యములు చదువుతుండగా పౌలుగా మారినపుడు 3 దినాలు అన్న పానములు పుచ్చుకోలేదని చదివాను. నేను కూడ నీరు అన్నం మానేసి 3 రోజులు ఉపవాసం ఉన్నాను. ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు. నీవు చేస్తున్న పని శ్రద్ధగా చేయి ఒకరోజు నిన్ను పిలుస్తాను అన్నారు. నీవు నా సేవ చేయాలన్నారు. మామిడి తోటలో ప్రార్థన చేయగా గాలికి బైబిలు పేజిలు ఎగిరి యెషయా 49లో నీవు నా సేవకుడవు అని రెండు సార్లు వాక్యం చూపించారు. నిన్ను ఏర్పరచుకున్నాని తెలిపారు. అందరికీ ఈ విధంగా జరుగకపోవచ్చు సేవకుల ద్వారా, వాక్యం ద్వారా ఏదో విధంగా దేవుని చిత్తాన్ని బయలుపరుస్తారు. నేను దేవుని సేవ చేయాలనుకున్నపుడు దేవుడు వాక్యం చూపారు. నేను పని చేస్తూ అందరికి సువార్త బోధించేవాడిని. క్రీస్తు బోధకుడు వస్తున్నాడని పిలిచేవారు.

ఈ అనుభవాలు మరి ఎక్కువగా దేవునితో మారిన అనుభవాలున్నాయి. నేను మారక ముందు చదువుకునే రోజుల్లో ఒంకు పెన్నుల్లో ఒత్తడి, ఇనుము పాళీలు ఉండేవి. మొన ఉండేది ఎవరు గొడవపడినా దానితో పొడిచేవాడిని. టీచర్లను కూడ ఎదురించేవాడిని. అమ్మాయిలను ఏడిపించి గొడవ చేసేవాడిని. వారు నన్ను తరువాత ఏడిపించారు. ప్రభువును నమ్మిన తరువాత అపహాస్యం చేసేవారు. ఇంగ్లీషు మాస్టారు సుబ్బారావు గారితో మాట్లాడిన తీరు నాకు బాధ కలిగించింది. క్షమాపణ అడగాలని వెళ్ళి కలిసాను. ఆయన భయపడ్డాడు కొట్టడానికి వచ్చానని తలంచాడు. నన్ను క్షమించండి సార్ అనగా నీవు ఏమి తప్పు చేసావు పర్వలేదులే అన్నాడు. సున్నితమైన మనసాక్షి

కలిగి బైబిలు సిద్ధాంతాలను కనుగుణంగా జీవించుటకు సిద్ధపడ్డాను. నేను చాలా మారిపోయాను. నేను ఆర్కియాలజి సబ్జెక్టును బి.ఎ.లో చదివే రోజుల్లో ఎక్స్‌కర్షనుకు వెళ్ళాము. నేను ప్రభువును నమ్మకముందు స్త్రీగా వేషాలు వేసేవాడిని. నేను క్రీస్తును నమ్మానని అందరు గుర్తించారు. ఎలక్షన్లు జరిగే సమయంలో ఎవరికి విరోధంగా ఉండరాదని రక్షించమన్నాను. శత్రువులను ప్రేమించమన్నాడు. రెండు గుంపుల వారికి సహాయపడమన్నారు, నేను ఎవరికి సహాయం చేయలేదు. ఓడిన వారిని ఓదార్చగలను అన్నాను. బైబిలు సిద్ధాంతాలను ఉన్నది ఉన్నట్లు నేర్చుకోగలిగాను, పాటించాను. ప్రభువు చెప్పినది చేయాలి అందరు చేస్తున్నారని చేయకూడదు. 1985లో నన్ను సంపూర్ణంగా సేవకు పిలిచారు. జైలు పరిచర్య చేయమన్నారు. కలలో ఖైదీల మధ్య సేవ చేయమన్నారు. ప్రభువు పక్కనే ఉన్నారు. ఖైదీల కొరకు 5 భాషలలో కరపత్రాలు ముద్రించాము. కొన్ని జైళ్లలో ప్రసంగం చేసాను. 1987లో ఖైదీల కొరకు కరపత్రాలు 1200 జైళ్లకు పంపాము. డిల్లీలో తీహార్ జైలుకు వెళ్లాము. ఖైదీల వివరాలు తెలుసుకొని కరపత్రాలు పంచేవాడిని. నీవు చెరసాలలో ఉన్నా ఇశ్రాయేలీయుల మధ్య సేవ చేయగలిగితే భూదిగంతముల వరకు వాడుకుంటాను అన్నారు.

1987లో మదనపల్లెలో రక్షించబడినవారికి ప్రత్యేకంగా ఆహ్వానించాను. ప్రముఖుల మధ్య వారికి ఆత్మీయంగా బోధించాను. 15 దేశాలలో వాక్యం బోధించడానికి ప్రభువు కృపనిచ్చారు. నమ్మకమైన దేవుడు సేవ వివరాలు పేపరులో ప్రచురించారు. ఇంగ్లీషు తెలుగు వాక్యాలు నేర్చుకున్నాను. నూజిలాండు వెళ్లగా ప్రపంచంలో భూదిగంతాలవరకు వచ్చారన్నది. క్రీస్తు ఇచ్చిన మాట ప్రకారం అందరికొరకు ప్రార్థన చేసేవాడిని. నిత్య శాంతి అనే కరపత్రం సిద్ధపరచాను. యేసే దేవుడని ఆయనే ఆధారమని నమ్ముతాను. వాక్యం నేర్చుకోవాలని హెచ్చరించేవాడిని. 1985 నుండి 1995 వరకు మదనపల్లెలో సేవ చేసాను. అక్కడ సువార్తికుడిగా ఉండగా దేవుడు



సేవ కొరకు సిద్ధపరిచారు. కొండ ఎక్కగా ప్రార్థన ద్వారా వాక్యం తమిళం, హిందీ, కన్నడ, ఇంగ్లీషు, తెలుగులో వాక్యం నేర్చుకున్నాను. సమయం నష్టపర్చలేదు. తిరుపతికి సేవకై పిలిచారు. గతంలో తిరుపతిలో 3 సార్లు తలనీలాలు ఇచ్చాను. దేవునికి పూర్తిగా సమర్పించుకుంటే దేవుడు తన చిత్తం ప్రకారం నడిపిస్తాడు. మదనపల్లెలో పాస్టరుగారు ఇల్లు కొందామని రిజిస్ట్రేషను నియమించాము. వాక్యం మనలో ఉంటే వాక్యం ద్వారా మనం మాట్లాడగలం. ఆ రోజు పదే పదే గుర్తుకు వచ్చింది. ఉప్పు నిస్సారమైతే దేనివలన సారం పొందును. ఎందుకీ వాక్యం వచ్చిందని తలంచగా ఇల్లు కాక స్థలం వరకే రిజిస్ట్రేషను చేయించుకుందామని అడిగారు. నా సాక్ష్యం నిస్సారం కాగలదని నమ్మి ఇల్లు వద్దన్నాను. అందరు చాలా కోపపడ్డారు సారం కొల్పోవద్దని ప్రభువు తెలిపారు. అది దేవుని చిత్తం కాదని అర్థమయింది. ప్రభువుతో నా పరిస్థితి తెలిపాను. ఆ వాక్యం కేంద్రంగా మత్తయి 5 లో మీరు లోకమునకు వెలుగైయున్నారు. కొండమీదున్న దీపం మరుగై యుండనేరదు. నేను నిన్ను తిరుపతి పంపుతున్నాను అన్నారు. ఒక వ్యక్తి వచ్చి నన్ను కలిసాడు. నాకొక కల వచ్చింది. మీతో చెప్పాలనిపిస్తుంది అన్నాడు. ఒక కలలో ఆయనకు రథం కనిపించింది. అది విగ్రహంలా ఉంది. కదిలి చక్రం జనాలపై పడితే మరణించవచ్చు. ఆ రథానికి అడ్డుపడిన క్రీస్తు వీరు నశించడానికి ఇష్టం లేదు. వ్యతిరేకించు వారిని క్రీస్తు ప్రేమిస్తారని తెలిపాడు. 70 వేల కరపత్రాలు కొని పంచాము. నా పిలుపు సువార్తికుడు. ప్రభువు చిత్తంలో నా దర్శనం విశ్వాసులను బలపర్చాలి.

బైబిలు ఫౌండేషను ఆరంభించాను. పేదరికంలో ఉండగానే పిల్లలు ఇంటరు చదివేనాటికి 1000 వాక్యాలు కంఠత చేయాలని నిర్ణయించాను. పిల్లలకు ఎల్.కె.జి నుండి సెలవులలో వాక్యం నేర్పించాను. పెద్దమ్మాయి ఇంటరులో 97% ఉత్తీర్ణత పొందింది. డాక్టరు కోర్సు చదివింది, అబ్బాయి

యం.టెక్ చదివాడు. అమ్మాయి డెంటల్ డాక్టరు అయింది. ఒక కుమారుడు తిరుపతిలో సేవలో ఉన్నాడు. నీ పిల్లలకు వాక్యం నేర్పించాలని ప్రోత్సహిస్తున్నాను. 70 వాక్యాలు రెఫరెన్సులతో సహా చెప్తే బహుమతి 5000 రూపాయలు ఇచ్చేవాడిని. పిల్లలను ప్రోత్సహించాను. ఆ తరువాత 500 వచనాలు నేర్చుకుంటే మరొక గిఫ్టు ప్రకటించాము. గ్రాడ్యుయేషన్ సిద్ధపరిచాను. వాక్యాలు ధ్యానం చేయుటకు సెలెక్టు చేసాను. ఎఫెసిలో కృతజ్ఞతా వచనాలు కావాలన్న మాటలు మననోట రాకూడదని జాగ్రత్తపడుతాము. యాకోబులో విలువైన వాక్యాలాధారంగా విమర్శలకు దూరంగా ఉండగలం. ఆత్మీయంగా బలపడుటకు అన్నింటిలో ఖండించే భారం కావాలి. నీ కంటిలో ఉన్న దూలమునెంచక ఎదుటివారి కంటిలో నలుసును ఎంచరాదు. కొండ మీది ప్రసంగం అవలంభిస్తే గొప్ప విశ్వాసులముగా నిలుస్తాము. దేహం ముఖ్యమా, వస్త్రం ముఖ్యమా దాని కంటే వాక్యం ముఖ్యము. నేను క్రీస్తును నమ్మినపుడు మా తల్లి చాలా విమర్శించింది. ప్రభువును నమ్మిన అమ్మాయిని ఇష్టపడి వివాహం చేసుకున్నాను. భార్యను తీసుకొని పెద్దనాన్న ఇంటికి వెళ్ళగా గెంటేసారు. 6 మంది సంతానం పొందాను. అమ్మ మారింది. అమ్మకు, అత్త గారికి నేనే బాప్తిస్మం ఇచ్చాను. నన్ను హిందూ మతం గొప్ప మార్చుకో అన్నారు. నా స్నేహితుడు కృష్ణ మోహన్ మా దేవతలను విమర్శిస్తే కొడతాను అనేవాడు నన్ను నా దేవుని దూషిస్తే సహించను నిన్ను దూషించను అన్నాను.

ప్రభువు దయ వల్ల క్రీస్తులో నిలబెట్టారు. 42 సంవత్సరాలుగా సేవలో నడిపించారు. క్రీస్తును నమ్మిన తరువాత నెమ్మది కలిగింది. ప్రతి విషయంలో ప్రార్థన చేసుకుని నిర్ణయం తీసుకునేవాడిని. ఆయన ప్రత్యక్షత ఆయన స్వరం విన్నాను. ఆయన మాటలపై మీ జీవితాలు కట్టుకోవాలని నా ప్రార్థన. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్!



## 49. విగ్రహారాధన పూజలు జోతిష్యము అంత్రాలు చేస్తూ చాలా కాలం జీవించాను. శాంతిలేని జీవితంలో విశ్వాసి పరిచయం ద్వారా మందిరం చేరి ప్రార్థన చేసుకొని వాక్యం ద్వారా స్వరం ద్వారా ప్రభువు దర్శించి సేవకై పిలుపునిచ్చారు. ఆత్మల జాలరిగా జీవిస్తున్నాను.

**బ్రదర్ అబ్రహాము గారు**
**యథార్థ వార్త టి.వి.**
**మైవిట్‌నెస్ టి.వి మినిస్ట్రి**
**ఫోను : 9000083219**

**అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును తట్టుడి మీకు తీయబడును. మత్తయి 7:7**

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు అబ్రహాము, ప్రభువుకు ఘనతా మహిమ కలుగును గాక. తండ్రి పేరు పూర్ణచంద్రరావు, తల్లి పేరు సుబ్బలక్ష్మీ నా అసలు పేరు వెంకట కోటేశ్వరరావు. దేవతల భక్తిలో అమ్మగారు పెంచారు. నేను పూజలు, శ్లోకాలు, దండకాలు చదివేవాడిని. ఇంటరు, డిగ్రీలో దేవుడు లేడనే కమ్యునిస్టు సిద్ధాంతాలలో పెరిగాను. మావోయిస్టు సిద్ధాంతాలను నమ్మి దేవుడు లేడని వాదించేవాడిని. ఆ రోజుల్లో డిగ్రీ పాసయ్యాను. ఉన్నపాటున నాన్నగారు గుండె పోటుతో మరణించారు. నాకు పైచదువుల కొరకు అవకాశాలు వచ్చాయి. ఒక కంపెనీ వారు యం.బి.ఎ సీటు స్పాన్సరు చేసారు. ఆ కంపనీలో ఉద్యోగం వచ్చే అవకాశాలున్నాయి. గతంలో 15వ యేట మత్తయి సువార్త చదివాను.

స్నేహితులు ఇచ్చిన బైబిలులో వాక్యాలు బాగా గుర్తు పెట్టుకున్నాను.

అడుగుడి మీకియ్యబడును వెదకుడి మీకు దొరుకును తట్టుడి మీకు తీయబడును. మత్తయి 7:7

రెండవ వాక్యం నాకు ఇష్టమైనది.

ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేస్తాను. మత్తయి 11:28

ఈ వాక్యం కంఠత చేసాను. గనుక ఎవరైనా సువార్త చెప్తే వాటికి అర్థాలు అడిగేవాడిని. నేను కోరిన జవాబు రాకపోతే తిట్టి వారిని దూషించే వాడిని. క్రీస్తును గురించి నాకు తెలియదు. మా తండ్రి మరణించాక నేనే భారము వహించి అమ్మ తోబుట్టువులను పెంచవలసి వచ్చింది. నేను చదువు ఆపి ఉద్యోగం చేయదలిచాను. సరైన అవకాశాలు లేవు. త్రిలోక నాథ రావుగారు మాస్టరు గారి దగ్గరకు వెళ్ళాను. దేవుడు కావాలి ఏ దేవుడిని ఆశ్రయించాలని అడిగాను. గతంలో దేవుడు లేడని అరిచావు కదా ఇపుడు దేవుడు కావాలని అంటున్నావా? అని అడిగారు. రాఘవేంద్రస్వామి శక్తివంతమైన దేవుడని విన్నాను. ఆయనను ఆశ్రయించు అన్నారు.

ఆ పూజలు చేసినా ఫలితం లేనందున శిరిడి సాయిబాబును పూజించు అన్నారు. నీవు పెద్ద కలెక్టరు అవుతావని తలంచాను. ఇలా అయిపోయావని అడిగారు. నీవు బిల్ కలెక్టరు కూడ కాలేనట్లున్నావు. ఎందుకైనా మంచిది జాతకం చూపించుకో అన్నారు. వెంటనే ముట్లూరు సాంబయ్య గారికి నా జాతకం చూపించాను. నా జాతకం చూచి చాలా దరిద్రమైన జాతకం అన్నారట. మరొకరి దగ్గర చూపగా నీ జాతకం బాగుంది. నీ ఆయుష్షు బాగుందన్నారు. నాకు మంచి ఉద్యోగం వస్తుందని, వివాహం అవుతుందని తెలిపారు. నా భార్య నల్లగా ఉంటుందని తెలిపారు. నాకు అప్పటికే నా మేనమామ కూతురుతో చదువులో ఉన్నపుడే నిశ్చిత్తార్థం జరిగింది. నేను శ్రీకాకుళం దగ్గర పలాసాలో ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటులో



ఉద్యోగంలో చేరాను. ఇద్దరు విభిన్న జాతకాలు చెప్పగా నేనే జోతిష్యం నేర్చుకోవాలను కున్నాను. చాలా పుస్తకాలు చదివాను. సమాధి దగ్గరకు వెళ్ళి దయ్యాలను చేరి నేను జాతకాలు రాసి ముహూర్తాలు పెట్టేవాడిని. ఆ తరువాత మా మేనమామ కుమార్తె తెల్ల అమ్మాయితో వివాహం జరిగింది, బిడ్డలు పుట్టారు. ఫోను రాగానే ఎవరు చేసారు, ఎందుకు చేసారో చెప్పగలిగేవాడిని. ఒకరోజు బంగారు రంగు స్త్రీ కనిపించింది. చేయి వచ్చి నన్ను బలంగా కొట్టగా, ఒక గంట తరువాత నా ప్రాణం నాలోకి వచ్చింది. ఆ దేవత రక్త దేవత అన్నారు. ఆయన దొంగ గురువు బాబ అని తలంచాను. నేను కాలేజి చదివే రోజుల్లో పట్టాభి గారితో పరిచయం పెరిగింది. మీటింగుకు వెళ్లవద్దన్నాడు.

ఆ రోజు నక్సలైటు అన్నలు నన్ను తీసుకోనిపోవాలను కున్నారు. నేనే తప్పించుకున్నాను. జగత్తు పునాది వేయబడకముందే నన్ను ఏర్పరచుకున్న దేవుడు నన్ను ప్రతి సమయంలో తప్పించి కాపాడారు. ఆ చీకటి నుండి కాపాడినందుకు దేవుని స్తుతించాను. మా అత్తగారింటికి వెళ్ళాను. అక్కడ నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో సిలువలో ఒక వ్యక్తి కాళ్ళ చేతులలో మేకులు కొట్టబడి, నేత్రాలతో జాలిగా చూస్తున్నట్లుగా చూచాను. మా పెద్దమ్మను అడుగగ ఆమె క్రీస్తును నమ్మినందున ఆయన క్రీస్తు అని తెలిపింది. ఆ ప్రభువే నిన్ను దర్శించాడు నీవు ధన్యుడవు అని తెలిపింది. నిన్ను పిలిచాడు చాలదా మతం మార్చుకొని మా పరువు తీసావు కదా అన్నాను.

రెండవసారి 2 నెలల తరువాత అదే కల వచ్చింది. చులకనగా పెద్దమ్మతో మాట్లాడాను. అదే ఇంట్లో నేను బొట్టు పెట్టుకొని, ఉంగరాలు ధరించి జాతకాలు చెప్పుటకు ఆరంభించాను. అమ్మగారి ప్రార్థన కావాలని ఒక చేపలు పట్టే వ్యక్తి పలానా భోగం చేప కావాలన్నాడు. వెంటనే చిటిక వేసాను. నీవు వెళ్ళు రెండు చాపలు దొరుకుతాయన్నాను. ఆయన నా వలలో పడ్డాడు చేపలు పడ్డాయి. యేసుదేవుడు కాదని సంఘస్థులను

చెడగొడుతున్నాని పెద్దమ్మ బాధపడింది. మా పెద్దమ్మ ఇంట్లో గృహ కూడికలు ఆరంభమయ్యాయి. నన్ను కూడ రమ్మని ఆహ్వానించింది. సరే చూద్దాం అని సమ్మతించాను. నేను ఒక మూలన కూర్చుని, హిందూ జపాలు చేస్తున్నాను. ఒక స్వప్నము చూచాను ఒక కొండలో నుండి ఒక బండ రాయి వచ్చింది. తెల్లని వస్త్రములతో వచ్చిన వ్యక్తి హస్తాలు నన్ను తాకాయి. పునరుత్థానుడైన క్రీస్తు నన్ను తాకారని పెద్దమ్మ చెప్పింది. ఆ తరువాత ఉద్యోగం కొరకు నర్సీపట్నం వెళ్ళి మంత్ర జాతకాలతో కాలం గడిపాను.

నేను మా ఆఫీసరు ఒక గదిలో ఉండగా ఒక దయ్యం కాలు వేసి పడుకున్నది. దయ్యం బాధిస్తుంది పంపివేయి అన్నాడు. అది ఆత్మ రూపము వెళ్ళిపోయింది. ఒకసారి మెట్లు దిగుతుండగా ఒక బలమైన హస్తము నన్ను తాకింది. ఒక పచ్చి కొబ్బరి బొండం నా కాలుపై పడగా గాయమైంది. ఆ చేయి ఎవరిదో తెలియదు లాగకపోతే తలపై పడేది. ఆ రాత్రి నన్ను దయ్యం పడవేసింది అన్నాడు. క్రీస్తు కరుణా హస్తం అని తరువాత నమ్మాను. నన్ను రక్షించిన నా రక్షకుడే కార్తి పురాణంలో మానవుడు. పాపం చేస్తే కుక్కగా పుడతాడని నమ్మాను. సత్యమే భగవంతుడు. సత్యం ద్వారా మోక్షం అని తెలుసుకున్నాను.

రోడ్డు మీద వాక్యం చూచాను. నేనే మార్గం సత్యం జీవం అనే వాక్యం రాయబడింది. బ్రతుకుపై విరక్తి కలిగింది. ఉద్యోగం చేసుకుంటూ జాతకాలు చెప్పేవాడిని. ఒకసారి ముహూర్తము పెట్టమని అడుగగా నా బిడ్డను చూడకుండ వివాహం చేసుకుంటానన్నాడు 50 రూపాయలు ఇచ్చాడు. ప్రతి ఒక్కరికి చెడ్డ ముహూర్తాలు పెట్టేవాడిని. కానీ అందరికి మంచి జరిగేది. ఎలా జరుగాలో అలాగు జరుగుతుందని నమ్మాను. జోతిష్య శాస్త్రం సాతానుకు సంబందించనది అని నమ్మాను. నాలో పాప భారం తీవ్రంగా పెరిగిపోయింది. అశాంతి పాలయ్యాను, అప్పటికీ క్రీస్తును నమ్మలేదు. అంతలో మా తల్లికి కాన్సరు వ్యాధి కలిగింది. విశాఖ తీసుకొని



వెళ్ళాము, మీ తల్లి పది రోజులకన్నా ఎక్కువ బ్రతకదు అన్నారు. నేను నమ్మిన మంత్రాల జోలికి పోరాదనుకున్నాను. నాకు మనశ్శాంతి లేదు నాకు దిక్కు ఎవరు తలంచగా ఆకాశం నుండి నాకు మెల్లని స్వరం వినిపించింది. నీవు యేసుప్రభువును నమ్మితే నీకు మనశ్శాంతి లభిస్తుందని విన్నాను. ఆ స్వరానికి లోబడ్డాను, నిజంగా మనశ్శాంతి ఇస్తే నీ కొరకు బ్రతుకుతానని తీర్మాణం చేసుకున్నాను. అమ్మ దగ్గరకు ఆసుపత్రికి వెళ్ళి రూములో కుర్చీలో కూర్చొని యేసును ధ్యానించసాగాను. యేసు ప్రభువా నాకు మనశ్శాంతి దయచేమని ప్రార్థన చేసాను. ప్రయాసపడి భారము మోయువారలారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతిని ఇస్తాను అన్నావు. నాకు శాంతి ఇవ్వండని అడిగాను. నా పాపభారం తీసివేయండని అడిగాను. ఆశ్చర్యంగా నాలో ఉన్న భారం తొలగిపోయింది. నెమ్మది కలిగింది. అంతలో మా తల్లి మరణించింది. కర్మకాండలు ముగించాను, క్రైస్తవ స్నేహితుడి దగ్గరకు వెళ్ళి బైబిలు అడిగాను. అతని పేరు రాజ్‌కుమార్, ఆ బైబిలు చదువుట కారంభించాను. నా దగ్గర ఉన్న 8 ఉంగరాలు రుద్రాక్ష మాలలు ముఖానికి మూడు బొట్లు తీసివేసాను.

నా శరీరంపై ఉన్న జంధ్యము కూడ తీసివేసాను. ఆచారాలు మానేసాను. నా భార్య మౌనంగా నన్ను అనుసరించింది. గత 20 సంవత్సరాలుగా ఏ వాక్యాలు తెలిసి క్రైస్తవ్యాన్ని తిరస్కరించానో, ఆ వాక్యాలు నాకు అవసరమయ్యాయి. వాటి ద్వారా ధ్యానిస్తూ నా పాపాలు ఒప్పుకొని మనశ్శాంతి పొందాను. నేను, నా భార్య కలిసి ప్రార్థించాము. ఆ రోజుల్లో నర్సీపట్నంలో 32 చర్చిలు ఉండగా ఏ చర్చికి వెళ్ళాలని రాజకుమార్‌ను అడిగాను. ప్రభువును అడగండి అని తెలిపాడు. ఫిబ్రవరి 1999లో సాల్మన్‌రాజుగారు మందిరానికి ఆహ్వానించారు. క్రమంగా వస్తామని నమ్మకం లేదన్నాను. గతంలో వారానికి 3 రోజులు దేవాలయానికి వెళ్ళి 11 కొబ్బరికాయలు కొట్టేవాడిని. మేము క్రీస్తును నమ్మినట్లు ఎవరికి చెప్పవద్దని చెప్పాను. నా భార్యకు భక్తసింగ్‌గారి సహవాసంలో ఉన్న వారు పరిచయం

అయినారు. ఆ మందిరానికి వెళ్ళాము. అప్పుడే చక్కని అర్థవంతమైన పాటను విన్నాను. హానికరుడ, హింసకుడను దేవదూషకుడను, అవిశ్వాసినైన నన్ను ఆదరించినావుగా ఎంత జాలి యేసువా ఎంతయని వర్ణించగలను. అనే పాట పాడగా నా జీవిత సాక్ష్యాన్ని పాటగా పాడుతున్నారని తలంచాను. వాక్యం విని దేవుని సన్నిధిని సంపూర్ణంగా అనుభవించసాగాను. పరమానంద భరితులమై ఇల్లు చేరాము. భోజనం తిన్నామో లేదో గుర్తించ లేదు. హెర్మోను ప్రార్థనా మందిరముకు 1999లో వెళ్ళాము, ఫిబ్రవరిలో యోహాను 3:3–5 ద్వారా దాసుని ద్వారా మాట్లాడారు. నీటి మూలముగా ఆత్మ మూలముగా జన్మించాలని వివరించారు. నా చిరకాల వాంఛ నెరవేరింది. ఒరే కోటేశ్వరరావు నీవు పాపివి, నీ పాపాలు ఒప్పుకో. మనశ్శాంతి లభిస్తుంది, యేసు రక్తము ప్రతి పాపమునుండి పవిత్రులను చేస్తుందని ఆత్మలో తెలిపారు. నా పాపాలు బహిరంగంగా ఒప్పుకున్నాను. నా పాపాలన్ని కడిగి పవిత్రపరిచారు, నా హృదయం వెలుగుమయం చేసారు. నేను చనిపోతే పరలోకం వెళ్ళగలను. అని నా భార్యతో తెలిపాను. నాకు భోజనం పెట్టి ఆమె తినలేదు. నీవు పడుకో నా సంగతి ఎందుకు అని దురుసుగా మాట్లాడింది.

2 కొరింథీ 12:14 ఆమె ఉపవాసం ఉండి ప్రార్థన చేసింది. దేవుడు మిమ్ములను కోరుకున్నాను అని తెలిపారంట. నా పాపాలు దేవుడు క్షమించారు. నీతో నేను పరలోకంచేరగలను అన్నది. క్రీస్తు అపార ప్రేమతో ఇద్దరిని ఒకే రోజు రక్షించారు. నాతో చెప్పకుండా నా చెల్లి ఇష్టంగా మందిరానికి వచ్చింది. పరలోకంలో సంతోషించే విషయం ఏమనగా ఒక పాపి రక్షణ పొందితే మహాఆనందం కలుగుతుంది. నేను నా భార్య మా చెల్లి ముగ్గురము బాప్తిస్మం తీసుకున్నాము. మన హృయద వాంఛలను దేవుడు తీరుస్తాడు. మేము ఇద్దరం కలిసి ప్రార్థన చేయుట అభ్యాసం



చేసుకున్నాము. నా పేరు అబ్రహాము నా భార్య పేరు మాధవి. శారాగా మార్చారు. నా చెల్లి పేరు నాగేశ్వరి మేరీగా మార్చారు. ఆశ్చర్యపడ్డాను. నా చెల్లి వివాహం దేవుడు ఘనంగా జరిగించారు. ఒక బ్రాహ్మణ యువకుడు వివాహం చేసుకుంటాను అన్నాడు. కట్నం వద్దన్నాడు దేవుని సూచన అడిగాము. ప్రార్థించాము సిగరెట్లు తాగేవాడు, మందు అలవాటు ఉంది. త్వరలో మరణించవచ్చు అని దేవుని అడుగగా

యెషయా 48:15 నేనే అతనిని రప్పించాను. అతని మార్గము తేజరిల్లును అని వాగ్దానం ఇచ్చాడు. ప్రభువు చిత్తంలో వివాహం చేసాము. సెప్టెంబరు 19 తేది 1999న వివాహం జరిపించాము. మరొక చెల్లి భర్త కూడ మారుమనసు పొంది బాప్తిస్మం తీసుకున్నాడు. నా సేవకు సిద్ధపడు అన్నారు. రెండు సంవత్సరాలు వాదించి చివరకు ఒప్పుకున్నాను. లూకా 12:47 చదువమన్నారు. సేవ చేయనివారికి దెబ్బలు తగులును అని ఉంది. 2001లో ఉద్యోగానికి రాజీనామా చేసాను. సేవకు సిద్ధపడి ప్రార్థనా పూర్వకంగా సేవ చేస్తున్నాను. నాతోటివారు నన్ను విమర్శించినవారు మీ దేవుడు గొప్పవాడు అన్నారు. గతంలో పక్షవాతం రాగా ప్రభువు స్వస్థ పరిచారు. వాగ్దానం ద్వారా నిన్న, నేడు ఒకే రీతిగా ఉన్నవాడని ఋజువు పర్చారు. జాలి గల దేవుడు నమ్మదగినవాడని సాక్ష్యం చెప్పగలను. దేవునికే మహిమ కలుగును గాక. ఆమెన్!

# 50. హిందూ కుటుంబంలో అంగవైకల్యంతో జన్మించాను. భూతవైద్యం ఆశ్రయించి విఫలమయ్యాము. క్రైస్తవ సంస్థ వద్ద క్రీస్తు శిల్పంను కనుగొని ఆశతో ప్రార్థించగా స్వస్థత పొంది సేవలో ఉన్నాను.

బ్రదర్ లడ్డు లాల్ గారు
పాట్నా, బీహార్.
మైవిట్‌సెన్ టి.వి మినిస్ట్రి
ఫోను : 8340475638

మీలో ఎవనికైన జ్ఞానం కొదువగా ఉన్న యెడల దేవుని అడుగవలెను అపుడు మీకు అనుగ్రహించబడును. మత్తయి 1:5

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు లడ్డులాల్, బీహార్ పాట్నాలో నివసించాము. నాకు 5 మంది సోదరులు, ఒక సోదరి ఉన్నారు. మా పితరుల నుండి మేము హిందువులము. దేవుని ఉద్దేశ్యంలో జగత్తుపునాది వేయబడకముందే దేవుడు ఏర్పరచు కున్నాడని మా తల్లి తెలిపింది. నేను పుట్టిన సమయంలో మరణావస్థలో ఉన్నాను. చాలా బలహీన స్థితిలో ఉన్నాను. చనిపోయిన బిడ్డగ కనిపించానంట. ఆ స్థితిలో నన్ను చూచినవారు కంటతడి పెట్టేవారు అని తల్లి చెప్పింది. చూచినవారు బ్రతుకుతాడా? మరణిస్తాడా? అని ఆలోచన కలిగి ఉండేవారు. ఒక వృద్ధురాలిని దాది అని పిలిచేవారము. ఆమె నా స్థితి విన్నప్పుడు పరుగున నా దగ్గరకు వచ్చింది. ఆమె క్రీస్తును నమ్మింది, ఆ దాది చాతిపై నొక్కి చాతిపై నొక్కుటకు ఆరంభించింది. ఆమె నొక్కుతుందా? ప్రార్థన చేస్తుందా? ఎవరికి అర్థం కాలేదు. ఆమె నొక్కుట వల్ల ప్రార్థన శక్తి వల్ల



ఊపిరి పీల్చుకొని గట్టిగా అరిచానట, చుట్టు ఉన్నవారంతా ఆనందంతో కన్నీరు కార్చారు. నెమ్మదిగా పెరుగుచున్న దశలో దురాత్మలు ఆవరించినట్లు గమనించారు. కొన్ని చేతబడి శక్తులు బలంగా పని చేసేవి. ఈ బిడ్డ పెరిగి పెద్దగా మారితే దేవుని సేవ చేస్తాడని తలంచి సాతాను నాపై దాడి చేసి చంపదలచే సమయంలో రోగాలు చాలా ఎదుర్కొన్నాను. 6 సంవత్సరాలుగా ఇదే బాధలో కొనసాగాను, భయంకర దగ్గుతో పాటు ముక్కులో చీము కారుతుండేది. ఎన్నో మందులు వాడినా ఏమి స్వస్థత పొందలేదు. మంత్రగాళ్లు ధనాశతో గొర్రెలు బలి ఇవ్వాలని, పూజలు మంత్రాలు చేయించే వారు. ఈ విధంగా చేసినా స్వస్థత పొందలేదు. 12 సంవత్సరాలు గడిచాయి. మానసిక స్థితిలో చాలా నిరాశలో కుమిలిపోయాను. బాగా జలుబు చేయడం వల్ల మానసికంగా ఎదగలేదు. డాక్టరు ఎంత కాలంగా ఉంది అని ఆశ్చర్య పడ్డాడు, ఇలాగే ఉంటే మెదడు పాడయి పిచ్చివాడయిపోతాడు అన్నారు.

డాక్టరు మందులు ఇచ్చాడు కాని స్వస్థత కలుగలేదు. తల్లిదండ్రులు చాలా నిరాశలో కృంగిపోయేవారు. 12 సంవత్సరాల వయసు గలవాడిని 3 సంవత్సరాలు గలవారితో ఆటలు ఆడేవాడిని. నేను పాఠశాలకు వెళ్ళలేక పోయాను. మా ఊరికి క్రైస్తవ విశ్వాసి సండే స్కూలు నిర్వహించడానికి వచ్చాడు. చిన్న పిల్లలకు టీచరు ఏమి చెప్పినా అర్థమయ్యేది కాదు, ఫోటోలో క్రీస్తును గొప్ప దేవుడని చెప్పేవాడు. సిలువలో ఉన్న ఉన్న క్రీస్తును చూపారు. నాకు క్రీస్తు నిజమైన దేవుడని నమ్మకం కలిగింది. క్రైస్తవ ఆసుపత్రిలో చూపమని కొందరు విశ్వాసులు సలహా ఇచ్చారు. మా దగ్గర డబ్బులేదు, ఏమి చేయలేకపోతున్నాము. వారు డబ్బులు అడుగరు. ఉచిత వైద్యం చేస్తారని చెప్పారు. ఒక డబ్బాలో ఉమ్మి తీసుకొని రమ్మన్నారు. గేటు దగ్గర సిలువలో చేతులు చాచినట్లు బొమ్మ ఉండేది. సండే స్కూలులో ఆ పటం చూచాను అని తెలిపాను. నా తల్లి నన్ను తీసుకొని వెళ్తుండగా ప్రభువా నన్ను బాగు చేయి అని ప్రార్థన చేసాను. లోపల కాస్త నెమ్మది కలిగింది. బాగు చేస్తాడని నమ్మాను. శుక్రవారం వెళ్ళవలసి ఉండగా 3 రోజులు గడిచాయి. తరువాత

ఆసుపత్రికి బయలుదేరాము. శుక్రవారం వెళ్ళలేదా? అని పక్క ఆంటీ అడిగింది. నన్ను ఆసుపత్రికి తీసుకొని వెళ్ళుటకు తయారు చేసింది. మరలా వారం వెళ్ళండని చెప్పగా మళ్ళీ శుక్రవారం వెళ్ళదలిచాము. అకస్మత్తుగా నాకు దగ్గు జలుబు తగ్గిపోయింది. ఎలా స్వస్థత లభించిందని చాలా ఆశ్చర్యపడ్డారు. యేసును బాగుచేయమని ప్రార్థన చేసానని తల్లికి చెప్పాను.

కీర్తన 103:3 నీ అపరాధములు క్షమించువాడు, నీ సంకటములు కుదుర్చువాడు. ఈ మాట నేను సండేస్కూలులో నేర్చుకున్నాను. నన్ను సండేస్కూలు పంపారు. నేను చదువుకోవాలని రాయాలని ప్రోత్సహించారు నన్ను ప్రైమరీ స్కూలులో 1వ తరగతిలో చేర్పించారు. చదువు అర్థం కావడం లేదు. రెండవ తరగతి కూడ ఫెయిల్ అయ్యాను. పెద్దవాడి నయ్యాను, చిన్న పిల్లలు చురుగ్గా ఉండేవారు, నాకు నిరాశ కలిగేది. అందరు నన్ను అపహాస్యం చేసేవారు. నాకు యేసుప్రభువు జ్ఞానం ఇస్తాడని నమ్మకం కలిగింది. ఇల్లు చేరి తలుపులు మూసి ప్రార్థన చేయుటకు ఆరంభించాను. ప్రభువును బుద్ధి జ్ఞానం ఇవ్వమని అడిగాను.

ప్రభువు నాతో ఎదురుగా వ్యక్తితో మాట్లాడినట్లు మాట్లాడేవారు. ప్రభువా నన్ను బాగు చేసావు నాకు జ్ఞానం ఇవ్వండి అని అడిగాను. చిన్న పిల్లవానివలె ప్రార్థన చేసాను. నాతోపాటు చదివేవారు అపహాస్యం చేస్తున్నారని ఏడ్చాను. స్కూల్లో ప్రశ్నలు వేయగా జవాబిచ్చాను. కాగితం వ్రాయమనగా రాసాను. టీచరుఆశ్చర్యపడ్డారు, క్లాసంతా చప్పట్లు కొట్టారు. దేవుడు నాకు మరొక అద్భుతం చేసారు. టీచరు కొడుతుందని భయపడ్డాను నాకు ప్రభువు జ్ఞానం ఇచ్చాడు.

యాకోబు 1:5 ప్రకారం జ్ఞానం బుద్ధి ఇచ్చేవాడు ఆయనే అని ఉంది. నాకు దేవుని పట్ల విశ్వాసం అధికమయింది. అందరికన్నా ప్రథమ స్థానం పొందాను. నేను పిల్లలతో ఆడుకొనుట మానేసి చదువులో నిమగ్న మయ్యాను. నన్ను 5వ తరగతిలో వేసారు. అక్కడ నుండి 6వ తరగతిలో



వేసారు. చదువుట, రాయుట చాలా చురుగ్గా నేర్చుకున్నాను. 7వ తరగతిలో లెక్కలు బాగా నేర్చుకున్నాను. 9వ తరగతిలో బాగా చదివాను, 10 వ తరగతిలో ఉండగా బాప్తిస్మం తీసుకున్నాను. 2008లో బాప్తిస్మం తీసుకొని విశ్వాసంలో అభివృద్ధిని ఇచ్చాడు. 6000 మందిలో నన్ను దీవించి ఏర్పరచుకున్నారు. దేవుడు నాతో సూటిగా మాట్లాడారు. నా రాజ్యాన్ని వెదకాలి అన్నారు, నేను అంగీకరించాను. నేను తల్లి గర్భంలో ఉండగా దేవుడు నన్ను ఏర్పరచుకున్నాడు. సాతాను నన్ను చంపదలిచింది. కానీ రక్షకుడు నన్ను బ్రతికించాడు. ఈ రోజు నేను సాక్ష్యం చెప్పడానికి అవకాశం ఇచ్చారు. నేను వాక్యం చెప్పగలుగుచున్నాను. నాకు బుద్ధి జ్ఞానం దేవుడు ఇచ్చారు. బైబిలు కాలేజిలో చేరి జ్ఞానం పొందాను. తెలివిగా జీవించ గలిగాను. నేడు ప్రతి చోట సువార్త ప్రకటించుచూ బలమైన సాక్షిగా ఉండి ఆత్మల జాలరిగా జీవిస్తూ దేవునిని మహిమ పరచుచున్నాను. నా సేవ కోసం ప్రార్థన చేయండి. దేవునిని ఆశ్రయించి బుద్ధి జ్ఞానం పొందాలని నా దీన ప్రార్థన. ఆమెన్!

## 51. విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. మా అమ్మ ప్రార్థన ద్వారా యేసయ్యను రక్షకునిగా అంగీకరించాను. మా అమ్మ దైవికంగా పెంచారు. అనారోగ్యంలో దేవుడు స్వస్థపరచాడు. దేవుడు నాతో సువార్త చేయాలని చెప్పగా ఆయన మాటకు లోబడి క్రీస్తు సేవలో కొనసాగుతున్నాను.

**సిస్టర్ ఆశా జ్యోతి గారు**
**మా రక్షకుని స్వరం టి.వి.**

"ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు ఆయన నామము వారి నొసళ్ళ యందుండును"
ప్రకటన 22:4

### 1. పరిచయం:



దేవుని నామమునకు స్తోత్రము కలుగును గాక! మీకందరికి వందనములు. నా పేరు ఆశాజ్యోతి, మాది విశాఖపట్నం. మా తల్లిదండ్రులు ఆనంద్, రూతు. నేను హిందూ కుటుంబం నుండి రక్షింపబడ్డాను. మా ఇంట్లో చాలా విగ్రహారాధన చేసేవారు. మా అమ్మమ్మ, అమ్మ, పిన్ని చాలా విగ్రహారాధన చేసేవారు. వారి ప్రభావం నాపై చాలా వుండేది. చిన్నతనం నుండే నేను చాలా విగ్రహారాధన చేసేదాన్ని. నేను ఎంతగా విగ్రహారాధన చేసేదానినంటే 7,8 సం॥ల వయసులో ఒకసారి ఇంట్లో ఎవరూ పెద్దవాళ్ళు లేని సమయంలో పూజగదిలో నుంచి కొన్ని విగ్రహాలు తీసుకొని వచ్చి ముందుగదిలో లైన్ గా సర్ది వాటికి దీపం పెట్టి, అగరబత్తులు వెలిగించి పూజచేసేదాన్ని. నాకు చిన్నతనం నుంచి బొట్టు అంటే విపరీతమైన ఇష్టం వుండేది. బొట్టు క్రింద కుంకుమ, విబూది పెట్టుకొనే దాన్ని. వీధిలో ఎవరైనా సాధువులు వెళ్ళుతుంటే పిలిచి వారి చేత విబూది, కుంకుమ పెట్టించుకొనేదాన్ని.



అంతగా ఊహ ఏమి తెలియని వయసునుంచే మూఢ భక్తితో విగ్రహారాధన చేసేదాన్ని. అటువంటి సమయంలో మా పిన్ని (శశికళగారు) ఎమ్.ఎ. చదవటానికి యూనివర్సిటీ హాస్టల్లో వున్నపుడు, తన స్నేహితురాలి ద్వారా యేసు ప్రభువును తన స్వంత రక్షకునిగా అంగీకరించటం జరిగింది. తను సెలవులకు ఇంటికి వచ్చినపుడు తన ప్రవర్తనలో ఎంతో మార్పు రావటం గమనించిన మా అమ్మగారు పిన్ని ద్వారా యేసయ్యను రక్షకునిగా అంగీకరించారు. అపుడు మా అమ్మగారు ఇక నుంచి నీవు విగ్రహారాధన చేయకూడదమ్మా, యేసయ్యను నమ్ము అని నాకు చెప్పారు. ఇంతమంది దేవుళ్ళు, దేవతలు ఉన్న మనము ఎందుకు యేసయ్యను నమ్మాలి అని నేను మా అమ్మగారిని అడగటం జరిగింది. మా అమ్మగారు చెప్పిన ఒక్కే మాట నా హృదయంను తాకింది. అదేమిటంటే ఈ లోకంలో ఎంతమంది దేవుళ్ళు, దేవతలు అనబడేవారు ఉన్నా, నా కొరకు చనిపోయినవారు ఎవరూ లేరు, అది యేసయ్య మాత్రమే అని నేను తెలుసుకున్నాను. నేను 10 సం॥ల వయస్సులో నా పాపాల కోసం యేసయ్య సిలువలో రక్తం కార్చి, ప్రాణం పెట్టి, చనిపోయి తిరిగి లేచారని నమ్మి యేసయ్యను నా సొంత రక్షకునిగా అంగీకరించాను. నేను రక్షించబడ్డాను గాని ఆ వయసులో మారు మనసు అనుభవం నాకు లేదు.

స్కూలు నుండి వచ్చిన తరువాత ఇంట్లో పెద్ద వాళ్ళకు తెలియకుండ నా చెల్లి సంధ్యను తీసుకొని ప్రక్క ఇంట్లో టి.వి. చూడటానికి తీసుకొని వెళ్ళిపోయేదాన్ని. (అప్పట్లో మా ఇంట్లో టి.వి. లేదు) తిరిగి వచ్చిన తరువాత ఇంట్లో మా ఇద్దరిని బాగా శిక్షించేవారు (చాలాసేపు ఇద్దరిని మోకాళ్లు వేయించేవారు). ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే చిన్నప్పటి నుంచి దైవికంగా పెంచారు. మా అమ్మగారు కూర్చున్న, చదువుతున్న, ఏ పని చేస్తున్న దేవుని వాక్యంతోనే మమ్మల్ని పెంచారు. చాలారోజులు బొట్టు మీద నుంచి నా మనసు తీసివేయలేక పోయాను. బయటకయితే బొట్టు

తీసేసాను గాని నోటుబుక్‌లో దాచుకునేదాన్ని అద్దం ముందు నిలబడి బొట్టు పెట్టుకొని, మళ్ళీ తీసేసేదాన్ని, తరువాత ఆ విషయంలో దేవుడు నాతో మాట్లాడారు. దేవునికంటే దేనిని ఎక్కువగా ప్రేమించకూడదు అని చెప్పారు.

"ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు ఆయన నామము వారి నొసళ్ళ యందుండును" అప్పటి నుంచి మనసులో ఉన్న కోరికను కూడా పూర్తిగా తీసేసాను. 14 సం॥ల వయసులో ఒక మీటింగులో ఒక సేవకుని ద్వారా మారు మనసు అనుభవం లోనికి నడిపించబడ్డాను. 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ వ్రాస్తున్న సమయంలో విపరీతమైన వాంతులు, విరోచనాలతో ఎగ్జామ్ మధ్యలోనే ఇంటికి పంపి వేసారు. చాలా నీరసించిపోయాను. సం॥ అంతా కష్టపడి చదివింది వృధా అయిపోయిందని, ఎగ్జామ్ ఫెయిల్ అవుతానని మేమంతా చాలా కన్నీరు కార్చాము. కాని దేవుని కృపను బట్టి అద్భుతంగా ఫస్ట్ క్లాస్లో పాసయ్యాను. దేవుని నామమునకు మహిమ కలుగును గాక!

నేను ఇంటర్ చదువుతున్నపుడు ఒక టి.వి. షోలో చిన్న పిల్లల కార్యక్రమంలో రకరకాల టేలంట్స్ గల (పేయింటింగ్, స్విమ్మింగ్) పిల్లలతో ఇంటర్వ్యూ చూసాను. ఆ సమయంలో నాకు ఏ టేలంట్స్ (తలాంతులు) లేవు. దేవా! నేను మీ కొరకు ఏమి చేయుటలేదు, నాకు ఏమిరాదు అని చాలా బాధపడ్డాను. అపుడు దేవుడు నాతో ఈ విధంగా మాట్లాడారు. ఈ లోకంలో అన్ని టేలెంట్స్ కన్నా సువార్త చెప్పటం గొప్ప టాలెంట్. అన్నిటి కన్నా నా పని చేయటం గొప్ప విషయం. నీవు రక్షింపబడ్డావు, చనిపోతే నా దగ్గరకు వస్తావు, మరి నీ చుట్టు వున్న వారి సంగతేంటి? వారికి నా గురించి చెప్పు. అదే నేను నీకిచ్చే టేలంట్ అని పరిశుద్ధాత్మ దేవుడు నాతో మాట్లాడారు. అంతే అప్పటి నుంచి ఇప్పటి వరకు దేవుడు నాకు ఇచ్చిన



అవకాశాన్ని వీలయినంత వరకు ప్రయాణం చేస్తున్నపుడు బస్సులో, ఆటోలో ప్రక్కవారితో, కాలేజ్లో ఫ్రెండ్స్ జాబ్ చేసేచోట, హాస్పిటల్లో అందరికి సువార్త చెప్పటానికి దేవుడు కృప చూపుతున్నారు.

సేవియర్ ఫెలోషిప్ సంఘం విశాఖపట్నంలో స్థాపించినపుడు అనేక సం॥లు వెళ్ళాను. అక్కడ ఫిలిప్పైన్స్ దేశం నుంచి ఒక సేవకుడు వచ్చి మాట్లాడుతున్నారు. నేను సండేస్కూల్ పిల్లలకు బోధించుటకుగాను దేవుడు వాడుకున్నాడు. ఒకసారి ఒక మీటింగ్‌కి వెళ్ళిన రోజు వాక్యాన్ని తెలుగులోకి అనువదించే వ్యక్తి రాలేదు. అక్కడ ఇంక ఎవరూ అనువదించేవారు లేరు. ఆ సమయంలో దేవుని ఆత్మ నేనున్న స్థలం నుంచి నన్ను ముందుకు తోసినట్లైంది. అంతే! దేవుని ఆత్మ సహాయంతో ఆ దైవ సేవకునికి తర్జుమా చేయటానికి కృపను ఇచ్చారు. ఆ సమయంలో ఆ దైవసేవకుడు రాబోయే దినాలలో దేవుడు నిన్ను బలంగా వాడుకుంటారు అని ప్రవచనం చెప్పారు.

నా డిగ్రీ అయిన తరువాత నా భవిష్యత్ నిమిత్తం దేవుని సన్నిధిలో ప్రార్థించినప్పుడు, నీ భవిష్యత్ నా చేతిలో వుంది అని దేవుడు మాట్లాడారు. కొంత కాలం ప్రైయివేట్ స్కూల్లో టీచర్గా పనిచేసాను. ఎం.ఎ. (ఇంగ్లీష్), బి.ఇడి చేసి లెక్చరర్, లేదా మంచి ఇంగ్లీష్ టీచర్ అవ్వాలనేది, చిన్నప్పటి నుంచి నా కోరికగా వుండేది. ఈ రెండు కోర్సులకి ఎంట్రన్స్ రాసినపుడు మంచి ర్యాంక్ వచ్చింది. గాని నేను కోరుకున్న వూర్లో సీట్ రాలేదు, చాలాసార్లు ఎంట్రన్స్ రాసాను. నాకన్నా ఎక్కువ ర్యాంక్ వచ్చిన వారికి సీటు వచ్చింది కాని నాకు రావటం లేదు. నేను చాలా డిప్రెషన్ (నిరాశ) లోనికి వెళ్ళిపోయాను. దేవుని దగ్గర ప్రార్థించినపుడు ఆయన 'నో' అని చెప్పారు. ప్రభువా! చదువు విషయంలో కూడా నీ చిత్తం అడగాలా? అని ఆశ్చర్యపోయాను. నేను ఒక్కటే ప్రార్థన చేసాను. నాకిష్టం వున్నా – లేకపోయినా, ఎంత కష్టమైనా – నష్టమైనా నీ చిత్తానికి లోబడతాను అని నిర్ణయించుకున్నాను.

స్కూల్లో టీచరుగా వర్క్ చేస్తూనే దేవుడు అనేక చోట్ల వాడుకున్నారు. యూత్ క్యాంప్స్, యూత్ మీటింగ్స్, దాదాపు 13 గ్రామాలలో సేవలో వాడుకున్నారు. చిన్న వయసులోనే వాక్యం చెప్పే అవకాశం వస్తుందని నేనెన్నడు అనుకోలేదు. కాని రక్షకుని స్వరము ఎందుకుపనికి రాని నన్ను ఆయన తన మహిమార్థం వాడుకున్నారు.

2003లో నేను చాలా సిక్ అయ్యాను. విపరీతమైన జ్వరం, నీరసం, చాలా తీవ్రమైన కీళ్ళ నొప్పులతో బాధపడ్డాను. డాక్టర్ వైద్య పరీక్షలు అన్నీ చేసి దీనిని టిపికల్ రుమెటిక్ ఫీవర్ అంటారు. 3 1/2 సం॥లు పెన్సిలిన్ ఇంజక్షన్స్ వాడాలి అన్నారు. ఇంతవరకూ ఎన్నడూ ఒక్కసారి కూడా ఇంజక్షన్ వేయించుకోలేదు. దేవా! సహాయం చేయండి అని కుటుంబమంతా ఎంతో కన్నీరు కార్చాము. దేవుడు కీర్తన 121:7 "ఏ అపాయమును రాకుండా యెహోవా నిన్ను కాపాడును, ఆయన నీ ప్రాణమును కాపాడును" అని మాట్లాడి ధైర్యపరచారు. డాక్టర్ దగ్గరకు వెళ్ళి మళ్ళీ టెస్ట్ చేయించినపుడు అద్భుతరీతిగా రిపోర్ట్స్ అన్నీ నార్మల్‌గా వచ్చాయి. లంగ్స్‌లో కొంచెం ఇన్ఫెక్షన్ వుంది, మందులు వాడితే తగ్గిపోతుందని చెప్పారు. ఈ విధంగా ఏ అపాయము రాకుండా యేసయ్య నన్ను కాపాడారు.

2007వ సం॥లో మా అమ్మగారు చాలా హై బి.పి. (200/100) తో హాస్పిటల్ లోజాయిన్ అయ్యారు. ఆ సమయంలో నా చెల్లి కూడా చాలా సిక్ అయ్యింది. కుటుంబమంతా చాలా వేదనలో, కన్నీటిలో వున్నాము. మా అమ్మగారికి విపరీతమైన జ్వరం, వాంతులు. అమ్మ దాదాపు 22 ఏళ్ళ నుంచి షుగర్, 8 ఏళ్ళ నుంచి బి.పి.తో బాధపడుతున్నారు. ఎప్పుడయినా వాంతులు విపరీతంగా వుంటే, అది ఆమెకి చాలా సీరియస్ కండీషన్ అని డాక్టర్ చెప్పారు. అటువంటి సమయంలో హాస్పిటల్ రూమ్లోనే మేము కుటుంబ ప్రార్థన చేసుకుంటే చుట్టు ప్రక్కల రూమ్స్‌లోని పేషెంట్స్ వచ్చి



మా కుటుంబ ప్రార్థనలో జాయిన్ అయ్యేవారు. ఎందుకు ప్రభువా మాకీ వేదన, దుఃఖం, అనారోగ్యం. మేము ఏమయినా పాపం చేసామా? అని దేవుని సన్నిధిలో పరిశీలన చేసుకున్నపుడు ఇక్కడ వారికి సువార్త చెప్పటానికి మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాను అని దేవుడు చెప్పారు. హాస్పిటల్లో 15 రోజులు వున్నపుడు ప్రతిరోజూ అనేక మందికి సువార్త చెప్పటానికి దేవుడు అవకాశం ఇచ్చారు.

హాస్పిటల్లో వున్న రోజులలో ఒక ప్రక్క అమ్మ కండీషన్ నార్మల్‌కి రావటం లేదు. మరొక ప్రక్క చెల్లికి అసలు బాగోలేదు. అలాంటి సమయంలో ఒక రోజు నేను, చెల్లి హాస్పిటల్ టెర్రస్ మీద చాలా దుఃఖంతో, వేదనతో కృంగిన స్థితిలో వున్నాము. సమయంలో ఒక పెద్దావిడ అందరి దగ్గరికి వెళ్తూ మీకు హిందీ వచ్చా? అని అందరిని హిందీలో అడుగుతుంది. దేవుడు నీవు వెళ్లి ఆమెతో మాట్లాడు అంటున్నారు. నేనేమో ప్రభువా ఇపుడు మేమే చాలా దుఃఖంలో వున్నాము. నేను ఇపుడు వెళ్ళి మాట్లాడలేను అన్నాను. కాని పరిశుద్ధాత్మ తొందర చేయటంతో వచ్చీ రాని హిందీలో ఆమెతో మాట్లాడినపుడు ఆమె ఈ విధంగా చెప్పింది. అమ్మా! మాకు తెలుగు రాదు, మా అబ్బాయికి పెద్ద బైక్ యాక్సిడెంట్ జరిగి, ఆపరేషన్ అయి నెల రోజులనుంచి పడక మీద వున్నాడు, చాలా కృంగిపోయి వున్నాడు. ఈ రోజు నుంచి నేను ఇంక భోజనం చేయను చనిపోతాను అంటున్నాడు, ఒక్కసారి వచ్చిమాట్లాడు అని అన్నారు.

ఆ సహోదరుని పేరు సుజిత్. దేవుడు, మీరు వెళ్ళి నా గురించి అతనితో మాట్లాడండి అని చెప్పినపుడు నేను– చెల్లి వెళ్ళి, వచ్చిరాని హిందీలో ఏమయింది సుజిత్ భయ్యా! అని ఆ సహోదరునితో మాట్లాడినపుడు తన వేదనంతా చెప్పారు. డాక్టర్స్ నిన్ను ఈ రోజు రేపు అని, నెల రోజుల నుంచి లేపి నడిపిస్తాం అని చెపుతున్నారు. కాని నేను ఎప్పటికీ నడవలేనేమో

అని చెప్పాడు. నెల రోజుల నుంచి కనీసం పడక మీద ఒక ప్రక్క నుంచి ఇంకొక ప్రక్కకి తిరగలేకపోతున్నాను, నేను చనిపోవాలను కుంటున్నాను అన్నపుడు, నేను చెల్లి సుజిత్ భయ్యాకి సువార్త చెప్పి, ధైర్యపరచి, పాపాలు ఒప్పించి, నూనె రాసి స్వస్థత నిమిత్తం ప్రార్థించాము. ప్రార్థన చేసిన తరువాత ఎంతో చక్కగా నిద్ర పట్టిందని, అంతేకాదు మరుసటి రోజు ఉదయం కల్లా డాక్టర్ వచ్చి లేపి, వాకర్ చేత చక్కగా నడిపించటం మేము చూసి దేవుడు అద్భుతరీతిగా స్వస్థపరచిన విధానాన్ని బట్టి దేవున్ని ఎంతగానో స్తుతించాము.

అమ్మకి అనారోగ్యంగా వున్న సమయంలో చిన్నాన్న పిన్ని (అజర్యా–శశికళ గారు) దూరదేశంలో వున్నారు. అయినప్పటికి వారికి పరిశుద్ధాత్మ దేవుడు మాకు ఫోన్ చేయమని చాలా ప్రేరేపించటంతో ఫోన్ చేసి, విషయం తెలుసుకొని అపుడు ఈ విధంగా మాకు చెప్పారు. దేవుడు పదే పదే మాకు ఫోన్ చేయమని వారిని చాలా తొందర చేసారు అని చెప్పి, మమ్మల్ని ఎంతో ధైర్యపరచి, ప్రార్థించి ఆదరించారు.

నేను ఎక్కువ జనం వున్న స్థలాలలోనికి వెళ్ళినపుడు, నా చుట్టూ వున్న ఈ జనం చనిపోతే ఎక్కడికి వెళ్తారు? వారి నిత్యత్వం పరిస్థితి ఏంటి? అని దిన దినం ప్రయాణిస్తున్నపుడు, ట్రాఫిక్ మధ్యలో జనాన్ని చూస్తున్నపుడు ఆత్మల పట్ల భారం కలిగింది. "నేను నిన్ను ఏర్పరచు కొనియున్నాను గనుక ఆ దినమున నేను నిన్ను తీసుకొని ముద్ర యుంగరముగా చేతును". హగ్గయి 2:23 ద్వారా దేవుడు నాతో మాట్లాడారు చేతును... "ప్రస్తుతం నేను జాబ్ వదిలిపెట్టి గత 4 సం॥లుగా దేవుని సేవ చేయటానికి దేవుడు కృప చూపు తున్నారు. 'సేవియర్స్ ఫెలోషిప్' సంఘం యొక్క బ్రాంచిలు అయిన గ్రామాల పరిచర్యలో సండేస్కూల్, యూత్ మధ్య దేవుడు వాడుకుంటున్నారు. శుభవార్త ఛానెల్, ఆరాధన టి.విలో ప్రసారం అవుతున్న 'రక్షకుని స్వరం'



టి.వి. కార్యక్రమంలోని ప్రసంగాలు (అజర్యా–శశికళగారి) ద్వారా తాకబడు తున్న అనేక మంది ఫోన్‌కాల్స్, రిసీవ్ చేసుకోవటానికి అనేక మందికి ఫోన్ ద్వారా కౌన్సిల్ చేసి ప్రార్థించి, ఆదరించి, బలపరచటానికి సాధనంగా దేవుడు వాడుకుంటున్నారు. అంతేకాదు గాని 'రక్షకుని స్వరం' ద్విమాస పత్రికకు సంబంధించిన ఆఫీస్ వర్క్ అంతా చేయటానికి, మరియు పత్రికలోని 'చిన్న పిల్లల పేజి' అనే కాలమ్‌లో సండేస్కూల్ పిల్లలకు ఆర్టికల్ వ్రాయుటకు దేవుడు కృప చూపుతున్నారు. దేవుని నామమునకు సమస్త మహిమ కలుగును గాక!

ఒకానొక పరిస్థితులలో అమ్మ అనారోగ్యం, నిందలు, అవమానాలు, కన్నీటి లోయలో, ఒంటరి తనంతో, అపజయంతో కృంగిపోయినపుడు వ్యక్తిగతంగా, అగ్నివంటి శ్రమలు గుండా వెళ్తున్నపుడు, కుటుంబపరంగా అనేక శోధనలు అదృశ్యరూపిగా యేసయ్య నా ప్రక్కనే వుండి ఓదార్చి, బలపరచి, చెయ్యిపట్టుకొని నడిపిస్తున్నారు. ఇక నేను విశ్వాసంలో ముందుకు కొనసాగలేనేమో అని అనుకొనే పరిస్థితులలో సహితం ఆయన కృపచేతనే నన్ను నడిపిస్తున్నారు. ఈ రోజు నేను ఇలా వున్నానంటే దానికి రెండే కారణాలు. ఒకటి తన ప్రాణం ఇచ్చునంతగా నన్ను ప్రేమించిన యేసయ్య ప్రేమ, పరలోకంను గూర్చిన నిరీక్షణ. రెండవది నా తల్లి కన్నీటి ప్రార్థన కారణం. నేను నా కుటుంబం కడవరకు యేసయ్యకు నమ్మకంగా వుండి, ఆయన సేవించులాగున ప్రార్థించ మనవి.